సంపుటము XVIII
సం౧ 8

27 సెప్టెంబరు, 1991,
శుక్రవారము,
(శక సం౦ 1913,
అశ్వని - 5)·

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక ·

విషయ సూచిక

		పేజీ సం౦
1·	ప్రశ్నలు - వాయిపు సమాధానములు·	1039
2·	స్వల్పావధి ప్రశ్నలు వాయిపు సమాధానములు	1090
3	సభా కార్యక్రమము	1094
4	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు·	1111
5·	సభా సమక్షంలో ఉంచిన పత్రము	1123
6·	1991-92 సం౦నకు గ్రాంట్లకొరకు అభ్యర్థన	1123
	(1) అభ్యర్థన సం౦ I - రాష్ట్ర శాసనమండలి	
	(2) అభ్యర్థన సం౦ II - గవర్నరు, మంత్రిమండలి·	
	(3) అభ్యర్థన సం౦ IV - ఎన్నికలు·	
	(4) అభ్యర్థన సం౦ XI - సచివాలయము, ఇతర వివిధ పరిపాలక సర్వీసులు·	
	(5) అభ్యర్థన సం౦ XLVII - పర్యాటక శాఖ·	
	(6) అభ్యర్థన సం౦ XXII - సమాచారం, ప్రచారం·	
	(ప్రతిపాదింపబడినవి)	
7·	1991-92 సం౦నకు గ్రాంట్లకొరకు అభ్యర్థన	1124
	1· అభ్యర్థన సం౦ XXXI - వ్యవసాయం·	
	2· అభ్యర్థన సం౦ XXXIV - అడవులు·	
	3· అభ్యర్థన సం౦ XXXV - సహకారం·	
	4· అభ్యర్థన సం౦ XXXII - పశుసంవర్ధక మరియు పారిశ్రామికాభివృద్ధి·	
	(తరువాయి 3వఎతవరులో)	

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది 1991

శుక్రవారము, 27 సెప్టెంబరు, 1991

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది).

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

ఆంధ్రప్రదేశ్ అధ్యయన కేంద్రం

241–

*4804–సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర), వి. రామయ్య (నిడుమోలు), ఎన్ రాఘవరెడ్డి (నక్కికల్):– సాంఘిక సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ మరియు విశాఖపట్నంలలోని ఆంధ్రప్రదేశ్ అధ్యయన కేంద్రాలు పనిచేయుతీరును పటిష్టం చేయుటకు ప్రభుత్వం సంకల్పిస్తున్నారా;

(ఆ) విశాఖపట్నం విభాగాన్ని మూసివేయుటకు ఏదైనా ప్రతిపాదన కలదా; అయినచో, అందుకు కారణాలేవి;

(ఇ) ఆంధ్రప్రదేశ్ అధ్యయన కేంద్రంలో పనిచేస్తున్న ఆయా విజ్ఞానశాఖా సభ్యులకు చెల్లిస్తున్న జీతభత్యాలెంత?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి ఎం. లక్ష్మీదేవి):–

(అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ స్టడీసర్కిలులో పబ్లిక్ అడ్మినిస్ట్రేషను, హిస్టరీ, తెలుగు లిటరేచర్ వంటి ఆప్షనల్ సబ్జక్టులలో ముగ్గురు పూర్తికాలిక అసిస్టెంటు ప్రొఫెసర్లు రూ. 700–1600 స్కేలులో పని చేస్తున్నారు. ఇరవలు స్టడీస్‌ను బోధిస్తున్న చీఫ్ కన్సల్టెంటుకు నెలకు ఏక మొత్తంగా రూ. 5,176/–లు చెల్లిస్తున్నారు. విశ్వ విద్యాలయాల నుండి అనుభవంగల గెస్ట్ లెక్చరర్లతో చాలావరకు కోచింగుకు ఏర్పాటు చేయడం జరుగుతుంది. హైదరాబాదులోవున్న స్టడీ సర్కిలులో గంటకు రూ. 100/–ల చొప్పున, విశాఖపట్నంలోవున్న స్టడీ సర్కిలులో గంటకు రూ. 75/–ల చొప్పున వీరికి ప్రతిఫలాన్ని చెల్లించడం జరుగుతుంది.

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఇప్పుడు మంత్రిగారు విశాఖపట్నం విభాగాన్ని ఎత్తివేయడం లేదని చెప్పాము· ఈ స్పడీ సర్కిలులో అంతటా ఎంతమంది విద్యార్థులు కోచింగ్ తీసుకుంటున్నారు? ఆ కోచింగ్ సెంటర్స్‌లో తగినవిధంగా ప్రిన్సిపాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారా? ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో ఎంతమంది పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలలో కానీ, మిగతా పరీక్షలలో కానీ పాస్ అయ్యారు? ఈ స్పడీ సర్కిలులో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్·ఆర్·ఎ· ఇవ్వడం లేదు· కాబట్టి హైదరాబాద్, విశాఖపట్టణం స్పడీసర్కిలులో పని చేస్తున్న ఉద్యోగులకు మిగతా ఉద్యోగులతోపాటు తప్పనిసరిగా హెచ్·ఆర్·ఎ· ఇవ్వవలసి ఉంటుంది· అది ఇస్తారా?

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు దాదాపు 1980వ సంవత్సరం నుంచీ మా దగ్గర ఎంతెంత మంది, ఏ ఏ సంవత్సరం కోచింగ్ తీసుకున్నారో ఆ పట్టిక మా దగ్గర ఉన్నది· చదవమంటే చదువుతాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అంత చదవడం అంటే చాలా సమయం పడుతుంది· కాపీ సర్క్యులేట్ చేయండి·

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– అలాగే· 1989వ సంవత్సరంలో 84 మంది కోచింగ్ తీసుకుంటే అందులో 9 మంది ఐ·ఎఫ్·ఎస్·, 11 మంది ఐ·పి·ఎస్· 64 మంది అదర్ సెంట్రల్ సర్వీసులలో సెలెక్ట్ అయ్యారు· అలాగే 1990వ సంవత్సరంలో 13 మంది సెలెక్ట్ అయ్యారు· అందులో ఐ·పి·ఎస్· 2, ఇంక మిగతావారు అదర్ సెంట్రల్ సర్వీసులలో సెలెక్ట్ అయ్యారు· హెచ్·ఆర్·ఎ· ఉద్యోగులకు ఇస్తున్నాము·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఇవ్వడం లేదు· తెలుసుకోండి·

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– తెలుసుకున్నాము·

శ్రీ పి· రామయ్య:– ఎస్·సి·, ఎస్·టి· విద్యార్థులకు కాంపిటిటివ్ సర్వీస్ ఎగ్జామ్స్‌కుకానీ, సర్వీస్ కమీషన్ ఎగ్జామ్‌సకు కానీ ట్రెయినింగ్ ఇచ్చేదానికి ఈ స్పడీ సర్కిల్ పెట్టారు· ఇది నిజంగా ప్రోత్సహించాల్సిందే· ఇంకా కొన్ని సెంటర్స్ జిల్లాలలో కూడా పెట్టవలసిన అవసరం వుండగా విశాఖపట్టణంలో పెట్టినదానికి తీనివేస్తామని కొంత ఈదరగొట్టారు· ఆ సందర్భంలో రిప్రజెంటేషన్స్ యివ్వడం జరిగింది· ఎట్టకేలకు ప్రభుత్వం దానిని మూసివేయడం లేదని ప్రకటించినందుకు సంతోషంగా వున్నది· కానీ దానిని ఇంకా పటిష్టవంతం చేయడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉన్నది· విద్యార్థులకు ఇంకా ప్రయోజనకరమైన చర్యలు తీసుకోవలసి వుంటుంది· భవన నిర్మాణం కూడా చేయవలసిన అవసరం ఉన్నది· అసలు భవనం లేకుండా సెంటర్స్‌ను పెట్టడానికి వీలు లేదు· కాబట్టి ఈ భవననిర్మాణం గురించి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– విశాఖపట్టణం స్పడీ సర్కిల్‌ను స్ట్రెంగ్థన్ చేయడానికి తగిన చర్యలు తీసుకొంటున్నాము· హైదరాబాద్‌లో కూడా స్పడీ సర్కిల్‌ను స్ట్రెంగ్థన్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకున్నాము· బిల్డింగ్‌కు కూడా మూడు ఎకరాల స్థలం, ఒక కోటీ రూపాయలు వున్నది· త్వరలోనే ముఖ్యమంత్రిగారితో చర్చించి భవన నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము· ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·, పిల్లలు ఐ·ఎ·ఎస్· ఐ·పి·ఎస్·, ఆఫీసర్లు కావాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం పటిష్టవంతంగా చర్యలు తీసుకొంటున్నది·

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇతరచోట్ల ఇదేవిధంగా స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేస్తారా? ఎందుకంటే విశాఖపట్టణం, హైదరాబాద్ రెండు పెద్ద పట్టణాలు. మూడు ప్రాంతాలకు మూడు అనేవిధంగా అయినా, లేక గుంటూరు, వరంగల్, ఇలాంటి చోట్ల కూడా ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– అధ్యక్షా, ఆల్‌రడీ యూనివర్శిటీలు వున్నచోట కోచింగ్ సెంటర్స్ పెట్టాము. 8 యూనివర్శిటీలు వున్నచోట 8 స్టడీ సర్కిల్స్ వున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతి యూనివర్శిటీకి అటాచ్ అయి ఒక స్టడీ సర్కిల్ వున్నదా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎక్కడెక్కడ వున్నాయో చెప్పమనండి. వరంగల్‌లో కాకతీయ యూనివర్శిటీ, తిరుపతిలో అదేవిధంగా నేను చెప్పిన స్థలాల్లో యూనివర్శిటీలు వున్నవి. మరి అక్కడ ఈ స్టడీ సర్కిల్స్ వున్నాయా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– ఆల్‌రెడీ వున్నాయి.

డాక్టర్ బి. వెంకయ్య (తాడికొండ):– అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు హైదరాబాద్‌లో స్టడీ సర్కిల్ సరైన వసతులు లేక విద్యార్థులు సక్రమంగా చదువుకునే వీలు లేకుండా వున్నది. దీనికి ఎప్పుడో కోటి రూపాయలు శాంక్షన్ అయినట్లు నాకు తెలుసు. మరి అక్కడ బిల్డింగ్ కట్టడానికి మూడు ఎకరాల స్థలం కూడా వున్నది. ఎప్పటిలోగా ఆ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ చేసి అక్కడ వసతులు ఏర్పాటు చేస్తారు?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– ఇప్పుడే మనవిచేశాను. గౌరవసభ్యులు డాక్టర్ వెంకయ్యగారు చెప్పినట్లు బంజారాహిల్స్‌లో మూడు ఎకరాల స్థలం వున్నది. ఒక కోటి రూపాయలు వున్నవి. అతి త్వరలోనే ముఖ్యమంత్రిగారితో చర్చించి తగిన చర్యలు తీసుకొని భవన నిర్మాణం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

శ్రీ కె. భిక్షం(బూర్గంపహాడ్):– ఏదో ట్రెయినింగ్ క్యాంప్‌లను విధిలేని పరిస్థితులలో నడిపిస్తున్నారు తప్పితే క్రావలసిన సౌకర్యాలు కల్పించడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ఈ ట్రెయినింగ్ క్యాంప్‌లలో ఎస్.టి. వాళ్లు ఎంత మంది వున్నారు?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– 14 శాతం ఎస్.టి. వాళ్లు వున్నారు. 1988వ సంవత్సరంలో 5 మంది ఎస్.సి. వాళ్లు సెలెక్ట్ అయ్యారు. ఎస్.టి. వాళ్లు ఆ సంవత్సరం సెలెక్ట్ కాలేదు. బి.సి. వాళ్లు 4 గురు సెలెక్ట్ అయ్యారు. మొత్తం 9 మంది సెలెక్ట్ అయ్యారు. 1989వ సంవత్సరంలో 4 గురు ఎస్.సి., ఎస్.టి. 3 గురు బి.సి. 5 మంది మొత్తం 12 మంది సెలెక్ట్ అయ్యారు. 1990వ సంవత్సరంలో ఎస్.సి.లు 8, ఎస్.టి.లు 3, బి.సి.లు 2 సెలెక్ట్ అయ్యారు.

శ్రీ సి. రామచంద్రరావు (తాళ్లరేవు):– స్టడీ సర్కిల్స్ ప్రోత్సాహకరంగా వున్నట్లు యితే ఐ.పి.ఎస్., ఐ.ఎ.ఎస్. శిక్షణా తరగతులు ఏ విధంగా జరుపుతున్నారో అదే విధంగా గ్రూప్–1, గ్రూప్–2(ఎ), ఎం.సెట్., లాసెట్., వీటికికూడా ప్రతిజిల్లా హెడ్ క్వార్టర్స్‌లో శిక్షణా తరగతులను పెట్టే ప్రతిపాదన ఏమయినా వున్నదా? అలా పెట్టినట్లు యితే ఉపయోగకరంగా వుంటుంది కాబట్టి పెట్టే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

హార్డ్‌వేర్ లక్చరర్స్ ఏవిధంగా ఉన్నారో అదేవిధంగా ఈ సెంటర్స్‌ను ఓపెన్‌చేసి ఇతర కాలేజీల లోని లెక్చరర్స్‌ను తీసుకువచ్చి పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌గా తీసుకుంటే చాలా ఉపయోగంగా వుంటుంది కాబట్టి అది వెంటనే ప్రవేశపెట్టే అవకాశం వున్నదా?

8·40 ఉ· శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– అధ్యక్షా, యూనివర్శిటీలో స్టడీ సర్కిల్స్ నడుస్తున్నవి· అక్కడికక్కడ పేపర్ అడ్వర్‌టైజ్‌మెంట్ చేయడం, అప్లయ్‌చేసిన వాళ్లవి స్క్రుటినీ చేయడం, పర్సంటేజ్ ప్రకారంగా అవకాశాలు ఇస్తూ వున్నాము· ఎం·సెట్ గ్రూప్ వాళ్లకు కూడా అవకాశం ఇస్తున్నాము·

శ్రీ డి· రాజగోపాల్ (ఆచంట):– మీద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, అధ్యయన కేంద్రాలలో ఎస్·టీ·, ఎస్·సీ·, బి·సి·లకు ఫెసిలిటీస్ ఏమిటి? పుస్తకాలు, హాస్టల్ సౌకర్యాలు సక్రమంగా లేవని అందోళన పడుతున్నారు· మరి ఎటువంటి వసతి, జాగ్రత్తలు, పుస్తకాలు, హాస్టల్ ఫెసిలిటీ గానీ ఏ విధంగా మెరుగుపరచడానికి వర్యలు తీసుకుంటున్నారు ఈ బడ్జెట్‌లో?

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– అధ్యక్షా, స్కాలర్‌షిప్‌లు నెలకు రు· 320 లు యిస్తున్నాము· ఫ్రీ లాడ్జింగ్, ఫ్రీ కోచింగ్ ఫెసిలిటీస్, ఫ్రీ స్టడీ మెటీరియల్, ఒక్కొక్కరికీ 2,500 యివ్వడం జరుగుతున్నది· వైద్యసౌకర్యానికి నెలకు 200 ఇవ్వడం జరుగుతున్నది· ఈ సౌకర్యాలు కలిగిస్తున్నాము· సౌకర్యాలు సరిగా అందలేదనే విషయం తెలిస్తే, సభ్యులు మాకు స్పెసిఫిక్‌గా తెలిపితే దీనిమీద యాక్షన్ తీసుకోవడం, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను·

శ్రీ ఎం· ఓంకార్(నర్సంపేట):– అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానం యిచ్చారు· కేవలం ఐ·ఎ·ఎస్, ఐ·పి·ఎస్ కాకుండా ఎమ్‌సెట్ పరీక్షలకు ఇందులో కోచింగ్ యిస్తామన్నారు· సంతోషం· అయితో కోచింగ్‌లో సరైన సంఖ్యలో ఆయా తరగతులకు చెందిన ఎస్·సీ· ఎస్·టీ· బి·సి·లు రాలేకపోతున్నారు· కారణం ఏమిటంటే చాలామందికి ఈ విషయం తెలియదు· అందరికీ తెలిసేవిధంగా ప్రకటన చేస్తారా?

రెండోవిషయం విశాఖపట్నంలో వున్న యూనివర్శిటీలెక్చరర్లకు పార్ట్‌టైం లెక్చరర్లకు గంటకు 75 రు·లు యిచ్చి తీసుకుంటున్నారు· హైదరాబాదులో 100 రూ·లు యిస్తున్నారు· కాస్ట్ ఆఫ్ లీవింగ్ విశాఖపట్నంలో ఉంటుంది కాబట్టి హైదరాబాదులో యిస్తున్న మాదిరి రు· 100 లు చేస్తారా?

శ్రీ పి· వెంచలయ్య (సూళ్ళూరుపేట):– అధ్యక్షా, ఇప్పుడు ఈ స్టడీ సర్కిల్ బిల్డింగ్ నిర్మాణానికి కోటి రూపాయలు వెచ్చించి చేస్తామన్నారు· ఇది డా· అంబేద్కర్ శత జయంతి ఉత్సవాల సంవత్సరం కాబట్టి, ఈ భవనానికి డా· అంబేద్కర్ పేరు పెట్టే ప్రపోజల్ వున్నదా?

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– అధ్యక్షా, పబ్లిసిటీకోసం గౌరవసభ్యులు చెప్పినట్లు ఎక్కువ శ్రద్ధ తీసుకుంటాము· పేపర్లలో ప్రకటనల ద్వారా అందరికీ తెలియజేయడానికి ప్రయత్నం చేస్తాము· తరువాత హైదరాబాదులో చాలా సెంటర్స్ వున్నాయి· డిమాండ్ ఎక్కువగా వుంటుంది లెక్చరర్లకు, ప్రొఫెసర్లు దొరకరు కాబట్టి రు· 100 లు యివ్వడం జరుగుతున్నది· విశాఖపట్నంలో రు· 75 లకు దొరుకుతున్నారు·

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– ప్రపోజల్ లేదు· ముఖ్యమంత్రిగారితో చర్చించి భవన నిర్మాణం త్వరలోనే చేస్తాం, ఆ పేరు పెట్టడానికి ప్రయత్నం చేస్తాము·

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):– ఇటువంటి అధ్యయన కేంద్రాలు కరీంనగర్ జిల్లాలో, తెలంగాణా ఏరియాలలో నిర్మించడానికి అవకాశం కల్పిస్తారా? విద్యార్థులను, అధ్యాపకులను ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·, రోస్టర్ క్రమంలో మెయిన్‌టెయిన్ చేస్తున్నారా?

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– అధ్యక్షా, జిల్లాలో పెట్టడం చాలా కష్టం· యూనివర్శిటీలు ఉన్నదగ్గర అయితే లెక్చరర్లు, ప్రొఫెసర్లు సులభంగా దొరకడానికి వీలుంటుంది· ప్రతిజిల్లాలో పెట్టడం చాలా కష్టం· సర్వెన సిబ్బంది దొరకడం చాలా కష్టం· సభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకొని పరిశీలించుతాము·

శ్రీ డి· చినమల్లయ్య:– ఉన్నవాటిలో అధ్యాపకులను, విద్యార్థులను రోస్టర్‌లో మెయిన్‌టెన్ చేస్తున్నారా? హైదరాబాద్, విశాఖపట్నంలలో వున్నవాటిలో రోస్టర్లు మెయిన్‌టెయిన్ వేస్తున్నారా?

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– రోస్టర్ మెయిన్‌టెన్ చేయడం జరుగుతుంది· ఎస్·సి· లకు 66 పర్సంట్, బి·సి·లకు 20 పర్సంట్, ఎస్·టి·లకు 14 పర్సంట్ చేయడం జరుగుతున్నది·

శ్రీ టి· పురుషోత్తమరావు (వరంగల్లు):– తెలంగాణాలో అధ్యయన కేంద్రాలు లేవని చెప్పడం జరిగింది· తెలంగాణా ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి మంత్రిగారు చర్య తీసుకుంటారా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తెలంగాణాలో యూనివర్శిటీలు వున్న ప్రాంతంలో వుంది·

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:– అధ్యక్షా, ఇది కాలేజ్ కాదు· స్కూల్ కాదు· హాస్టల్ కాదు· లెక్చరర్స్ కావాలి· ప్రొఫెసర్స్ కావాలి· ఐ·ఎ·ఎస్·, ఐ·పి·ఎస్· అవియర్ అయే పిల్లలకు కోచింగ్ యిచ్చే పరిస్థితి తమకు తెలుసు· సర్వెన సమాచారం యిచ్చి కోచింగ్ యివ్వడానికి తగినవారుండాలి· యూనివర్శిటీ వున్న ప్రాంతంలో తప్పకుండా పెడతాము· ఎక్కడ అంటే అక్కడ పెట్టడం కష్టం·

242– **సింగరేణి బొగ్గుగనుల ఉద్యోగులకు ఇండ్లు**

*1106– సర్వశ్రీ డి· నరసయ్య (అసిఫాబాద్), ఎం· నర్సయ్య (మెడారం), టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సింగరేణి బొగ్గు గనుల కంపెనీ తమ ఉద్యోగులందరికీ గృహావసతి కల్పించని విషయం వాస్తవమేనా;

(ఆ) సింగరేణి బొగ్గుగనుల కంపెనీ లిమిటెడ్ పాలకవర్గము ఉద్యోగులకు IVవ వేతన మండలి ఒప్పందము ప్రకారం ఇండ్లను నిర్మించవలసియున్న విషయం వాస్తవమేనా;

(ఇ) ఉద్యోగులందరికి గృహావసతి కల్పించకపోవుటకు కారణాలేవి;

(ఈ) సింగరేణి కాలుకు తీసుకున్న ప్రాంతంలో తమ స్వంత ఇండ్లను మరియు గుడిసెలను నిర్మించుకొనుటకు కార్మికులను పాలకవర్గం అనుమతించెదరా;

(ఉ) వారివారి స్వంత ఇండ్లలో నివసించుచున్న కార్మికుల ఇండ్లకు విద్యుచ్ఛక్తి, త్రాగునీటి వసతిని పాలకవర్గం కలుగజేసెదరా?

ముఖ్యమంత్రి తరఫున కోర్టులు, న్యాయశాఖామంత్రి (శ్రీ డి. కె. సమరసింహారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) (ఇ).– జాతీయ బొగ్గుగనుల కార్మికుల వేతనాల నాల్గవ ఒప్పందంలో చేసిన సిఫార్సుల ననుసరించి సింగరేణి కాలరీస్ యాజమాన్యం తమ రెగ్యులరు ఉద్యోగులలో 50 శాతం మందికి ఇళ్లు సమకూర్చవలసి ఉంది. ఈ లక్ష్యాన్ని సాధించే ఉద్దేశంతో సింగరేణి కాలరీస్ యాజమాన్యం 8వ పంచవర్ష ప్రణాళికా కాలంలో సుమారు 24,700 ఇళ్లను నిర్మించాలని కార్యక్రమాన్ని రూపొందించింది.

(ఈ) కార్మికులు తమ సొంత ఇళ్లను తామే కట్టుకోడానికి వీలుగా వారికి సింగరేణి కాలరీస్ యాజమాన్యం ఇళ్లస్థలాలను కేటాయిస్తున్నది.

(ఉ) కార్మికులు తమ సొంత ఇళ్లను నిర్మించుకొన్న కాలనీలో యాజమాన్యం సాధ్యమయినంత మేరకు నీటిసరఫరా, వీధి దీపాలు, రోడ్లవంటి పౌరసదుపాయాలను కల్పిస్తున్నది. కార్మికుల వ్యక్తిగత ఇళ్లకు విద్యుత్తు, నీటిసరఫరా వంటి సౌకర్యాలను సింగరేణి యాజమాన్యం సాధ్యమయిన సందర్భాలలో విస్తరింపచేస్తున్నది.

శ్రీ డి. నరసయ్య:– అధ్యక్షా, మీనిస్టరుగారు సమాధానంలో ఒప్పుకున్నారు. సింగరేణి కాలరీస్ వారు అక్కడ ఒక లక్షా, నాలుగువేల మంది వున్నారు. 50 పర్సంట్ ఇండ్లు నిర్మించి యివ్వాలి. కానీ 8వ ప్లాన్‌లో 24 వేల యిండ్లు నిర్మించి యిస్తున్నారు. నేషనల్ ఎగ్రిమెంటుకు భిన్నంగా మేనేజ్‌మెంట్ ప్రవర్తిస్తున్నారు. 1 లక్ష, 20 వేల యిండ్లు కట్టించి యివ్వాలని మేనేజ్‌మెంటు, ప్రభుత్వం ఫోర్‌బేస్ ఎగ్రిమెంటు వేసుకొని దీనికి భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. రెగ్యులర్ కార్మికులకు మేనేజ్‌మెంటు యిండ్లు కట్టించి యిస్తున్నది. The SCCL is providing house sites to the workers to construct their houses on their own. మేనేజ్‌మెంట్ కట్టించని పరిస్థితిలో కోఆపరేటివ్ సొసైటీలు ఎంప్లాయీస్ వేసుకొని వారికి భూమి యివ్వడానికి ప్రభుత్వం ఒప్పుకుంటుంది. ఇండ్లు కట్టి యివ్వకపోతే, 45 రూపాయలు హౌస్ రెంట్ యిస్తున్నారు. ప్రపంచంలో ఎవరయినా 45 రూ.లకు కిరాయికి యిస్తారా? కిరాయి పెంచడానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మ్యాన్ పవర్ విషయంలో గౌరవసభ్యులు యిచ్చిన సంఖ్యతో అంగీకరించ లేకపోతున్నాను. నాకున్న వివరాల ప్రకారం As on 1.4.1991 the total man-power of SCCL is 93,700 and it is expected to go up by 1.21% by the end of the VIII Plan వీటన్నిటినీ దృష్టిలోపెట్టుకొని ఈ యొక్క అగ్రిమెంట్ ప్రకారం 50 పర్సంట్ రీచ్ కావాలంటే ఈ రోజున ఉన్న పరిస్థితిలో The housing satisfaction come to 34.6% . 50 పర్సంట్ కావాలంటే లక్ష ఇండ్లకు కార్యక్రమం రూపొందించబడుతుంది అని మనవిచేస్తున్నాను. We will try

to reach the target as far as possible. ఇదికాక, గౌరవసభ్యులు ఇండ్ల ప్రైవేట్ వాళ్ల స్థలాల కేటాయింపు, కోపరేటివ్ సొసైటీస్ గురించి ప్రస్తావించడం జరిగింది· హౌస్ ప్లాట్స్ యీ కాలనీస్‌లో యివ్వడానికి కూడ సింగరేణి కాలరీస్ వర్యలు తీసుకుంది· 8·50 అదే పద్ధతిలో Number of Plots programme to be given at Godavari-ఉ· khani, Srirampur, Ramakrishnapuram are 10,200 plots. యీ మూడు ఏరియాస్‌లో కలిపి 10,200 ప్లాట్స్· Plots are ready. 1729 ప్లాట్స్ ఎలాట్ చేయడం జరిగింది· 974 మంది ఫక్కర్స్‌కు యింతవరకు లోన్స్ యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను· ఈ లోన్స్ కోఆపరేటివ్ సొసైటీ క్రింద వచ్చిన వారికి పదివేల రూపాయల వొప్పున హౌసింగు డెవలప్‌మెంటు ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారా లోన్స్ యిప్పించడానికి సింగరేణి కాలరీస్ తగువిధంగా వర్యలు తీసుకుందని మనవి చేస్తున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవమంత్రిగారు, స్వయంగా గృహ నిర్మాణం చేసుకునే సింగరేణి కార్మికులకు యిండ్లస్థలాలు ప్రభుత్వంవైపు నుండి కేటాయిస్తామని తెలియజేశారు· ఇంతవరకు సింగరేణి కార్మికులు స్వయంగా గృహ నిర్మాణం చేసుకునే పథకము క్రింద ఎంతమందికి యిండ్లస్థలాలు కేటాయించడం జరిగింది? 91-92 ఆర్థిక సంవత్సరములో ఎంతమంది కార్మికులకు యిండ్లస్థలాలు కేటాయించడానికి తమవద్ద ప్రతిపాదనలు వున్నవో తెలుపుతారా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను మనవిచేశాను యీ 50 పర్సంటు ఎచీవ్ చేయడానికి ఎంత చేయవలసి వస్తుందనేది - హౌస్ ప్లాట్ను విషయములో నాకున్న వివరాల ప్రకారము యీ రోజు మొత్తంగా తీసుకుంటే 100స్క్వేర్ మీటర్ను చొప్పున ఒక్కొక్కరికి మేనేజ్‌మెంటు వారు యిప్పించడానికి శ్రీరాంపూర్‌లో 3 వేల ప్లాట్ను, రామకృష్ణాపురంలో 2 వేల ప్లాట్ను, గోదావరిఖనిలో 5,200 ప్లాట్ల స్థల సేకరణ కూడ చేసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను· ఇకపోతే గౌరవసభ్యులు యింకొక అంశం ప్రస్తావించారు· ఈ హౌసింగుకు సంబంధించినటువంటి అంశంలో నేషనల్ కోల్‌వేజ్ అగ్రిమెంటు ఏదైతే చేసుకోవడం జరిగిందో, ఆ అగ్రిమెంటులో నెలకొల్పబడిన ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం కూడ భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తున్నది· అంతకంటే యిప్పుడున్న ఆర్థిక పరిస్థితులలో ఎక్కువగా చెప్పడం భావ్యం కాదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- ఈ స్థలాలు యిప్పించడములో కార్మికులపై ఏమైనా ఆర్థిక భారం వేస్తున్నారా లేకపోతే మేనేజ్‌మెంటు గాని ప్రభుత్వం గాని పూర్తిగా దాని వీలువ భరించి వారికి ఉచితంగా యివ్వడానికి ప్రతిపాదిస్తున్నారా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ప్లాట్ను అయితే వారికి ఎలాట్ చేస్తూ, సబ్సిడీస్ అండ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం ఏ పద్ధతిలో చేయడం జరుగుతుందో ఆ పద్ధతిలోనే ప్లాట్ను యివ్వడం జరుగుతుంది· ఇకపోతే Loans have been arranged from the banks as well as other financial institutions also, but unfortunately the scheme has not been approved. As a matter of fact they are expected to complete the houss and hand them over. There is nothing wrong in their expecting but paucity of finances is one of the things, but even then as per the

agreement 50% will be completed. As far as the rest of the plots are concerned, we will try to keep up our word.

శ్రీ బి· జనార్ధన్(చెన్నూరు):– అధ్యక్షా, ప్లాట్లు గాని, హౌసెస్ గాని అక్కడి ఎంప్లాయీస్‌కు కేటాయించడములో వున్న గ్రైడ్‌లైన్స్ ఏమిటో? ఎన్ని సంవత్సరాలు సింగరేణి కాలరీస్‌లో పనిచేసే ప్లాట్లు కేటాయిస్తారు, ఎన్ని సంవత్సరాలు పనిచేస్తే హౌసెస్ కేటాయిస్తారు? కార్మికులు, వారి స్వంత యిండ్లు కట్టుకొనివుంటే, ఎలక్ట్రిసిటీ గాని వాటరు సప్లయిగాని, రోడ్డు గాని, డ్రైనేజ్ గాని యిస్తున్నామంటున్నారు· వాటికొరకు యీ సంవత్సరం బడ్జెటు ఎలోకేషన్సు ఏమిటో?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– బడ్జెటు ఎలోకేషన్సు ఫిగర్సు అయితే నావద్ద లేవు· ఒకటి మాత్రము గౌరవసభ్యులకు ఎస్యూరెన్సు యివ్వగలను· Singareni Colleries has provided to the existing hutment areas roads, drains and street lights, community water taps and other things. So far as the land is concerned, land cost and development is at the cost of the company.అనికూడ గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను· The allotment is strictly by seniority basis. We are adhering in its letter and spirit. We are not deviating in seniority అని మనవి చేస్తున్నాను·

శ్రీ బి· జనార్ధన్:– ఒకవేళ సింగరేణి కాలరీస్ కంపెనీ సీనియారిటీ ప్రకారము హౌసెస్ కేటాయిస్తున్నదంటే నేను నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను· ఒకవేళ సీనియారిటీ ప్రకారము కేటాయించకపోతే మినిస్టరుగారు ఏమి ఆన్సర్ యిస్తారో చెప్ప మనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాజీనామావరకు పోవద్దు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– గౌరవసభ్యులు అటువంటి స్పెసిఫిక్ యిన్‌స్టెన్సెస్ నా దృష్టికి తెస్తే I will initiate proper action.

శ్రీ బి· జనార్ధన్:– అక్కడి సీనియారిటీ ప్రకారము చేయడం లేదు, వారి ఇష్టము వచ్చినట్లు చేస్తున్నారు· పవర్ మిస్‌యూజ్ చేస్తున్నారు· మినిస్టరుగారిచేత తప్పుడు ఆన్సర్ చెప్పిస్తున్నారు సింగరేణి కాలరీస్‌వారు· ఎక్కడ సర్వెనవిధంగా హౌసింగ్ కార్య క్రమాన్ని చేయడం లేదు· డ్రైనేజ్ లేదు· వాటరు సప్లయి లేదు· ఏమీలేదు· సింగరేణి కాలరీస్ కార్మికులు చాలా యిబ్బందులు పడుతున్నారు· సర్వెన ఆన్సర్ చెప్పకుండా యీ విధంగా ఆన్సర్ చెప్పడం ఏమిటో? దాదాపు లక్షమంది పనిచేస్తూ వుంటే కంపెనీలో కనీస సదుపాయాలు వారికి కల్పించకుండా తప్పుడు ఆన్సర్ యిస్తే ఎట్లా? నేనుచెప్పిన దానికి ప్రామిస్ అవుతున్నాను· వారు చెప్పే ఆన్సర్ వాస్తవం కాదు· ఏ విధంగా ఎలాటి చేస్తున్నారో గ్రైడ్‌లైన్స్ చెప్పమనండి· అలాగే ఎలోకేషన్ ఆఫ బడ్జెటు ఎంతో చెప్పమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దానికి ధైర్యం, రాజీనామా అక్కర లేదు· ప్రతి దాని కనీష్కరేషన్ కావాలని కోరుకోకండి· దయచేసి, మీవద్ద ఏదైనా యిన్ఫర్మేషను వుం చెప్పండి·

Sri B. Janardhan:- Sir, I am the concerned MLA. నా యిన్వర్మేషను ప్రకారం చెబుతున్నాను. అక్కడ గ్రౌండ్‌లెవ్సును ప్రకారం చేయడం లేదు. అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు. దానిమీద ఎంక్వయిరీ చేయమనండి. మినిస్టరుగారిని ఎంక్వయిరీచేసి న్యాయం చేయమని చెప్పండి. ఈ సంవత్సరం బడ్జెటు ఎలోకేషన్ చెప్పమనండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవసభ్యులు వ్యక్తపరుస్తున్న ఆవేదనలో నేను పాలు పంచుకుంటున్నాను ఎందుకంటే అందరికి ఇండ్లు కట్టించాలని వారు కోరుతున్నారు. మాకూ కట్టించాలనే వుంది. అగ్రిమెంటు ప్రకారము 50 పర్సంటు రీచ్ అవడానికి That we will fulfil. యిస్తామని చెప్పాను. ఇకపోతే ఎక్కడైనా, వార్త్స, గ్రౌండ్‌లెవ్సును, సీనియారిటీ, వారు పాటించకపోతే There has been a Committee for allotment. ఆ కమిటీ ఎలాట్‌మెంటు స్పెసిఫిక్‌గా చేస్తూ ఉంటుంది, ఏదైనా మిస్టేక్ జరిగివుంటే Let him come forward with specific allegations, if any, we are not going to shield. We will instruct the concerned to take suitable action against those who erred in following the seniority.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాలనీస్‌లో యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ లేవంటున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను మనవి చేశాను. హాబిటెంట్ ఏరియాస్‌లో రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీటు లైట్లు, పబ్లిక్ ట్యాప్స్ యివన్నీ ప్రొవైడ్ చేస్తున్నామని – I don't think it will be to the satisfaction of one and all.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్ష, మంత్రిగారు 24,700 ఇండ్లు ఎనిమిదవ ప్రణాళికలో కట్టాలని నిర్ణయించామన్నారు, బడ్జెటు ఎలోకేషను ఎంత? C.A.G. has been repeatedly pointing out that Signareni Collieries Company has failed to provide housing. అని చెప్పి, అంతేగాకుండా యిండ్లు కట్టాలనే ప్రతిపాదన ఉంది అన్నారు, బడ్జెటు ఎంత? రెండవది, యీ యిండ్లు కట్టడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు, లోకల్ కాంట్రాక్టరున్నకు యివ్వకుండా ఎక్సస్ రేట్సుమీద ఒక పెర్సెంటేజు ఫర్మ్‌కు అవుట్‌సైడ్ ది సేట్సు, కాంట్రాక్టు యిచ్చినమాట వాస్తవమా? అది లీగల్‌గా కోర్టులో లాకప్ అయిందా? What is the stage of the legal battle?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్ష, నేను మనవి చేశాను. యీ నేషనల్ కోల్ వేజెస్ అగ్రిమెంటు క్రింద సింగరేణి కాలరీస్‌కు అగ్రిమెంటు (4) క్రింద ఎలోకేట్ చేయబడినటువంటి యియర్‌వైజ్ బ్రేకప్ కూడ యిస్తాను. 1986–87 కి 681 ఇళ్లు, 1987–88 కి 9.00 కి. 2,562 1988–89 కి 1,472, 1989–90 కి 1,317, 1990–91 కి 2,662, 1991–92 31 ఆగష్టు 1991 వరకు 309. మొత్తం 9,003 ఇళ్లకే వారికి ఎలోకేట్ చేయబడింది. ఈ ఎగ్రిమెంటు క్రింద Already Singareni Collieries provided 35,844 houses to its employees by 31st August, 1991. ఉన్నటువంటి షెడ్యూల్డ్‌ని పుచ్చుకొన్నప్పుడు 35.9 పర్సంటుకి హౌసెస్ ప్రొవైడు చేయడం జరిగింది. ఇక బడ్జెట్ విషయానికి వచ్చినప్పుడు Budget is provided for

91-92 for the construction of 6007 houses. About Rs.15 crores nas been given by the State Government. There is a Committee for allotment. అని కూడ గౌరవసభ్యులతో మనవిచేశాను· ఇకపోతే హవుసెస్ విషయం లోపల ఏదో అవుట్ సైడు అని చెప్పారు· వివరాలు నా దగ్గర లేవు· గౌరవసభ్యులు ప్రత్యేకమైన ప్రశ్నవేస్తే దానిని గురించి నేను వివరాలు కూడ సేకరిస్తాను· కావాలి అంటే నేను చెకప్‌చేసి వారికి నేను తగు విధంగా జవాబు కూడ ఇస్తాను·

Sri K. Vidyadhara Rao:- Construction of houses is the question. How many houses have been completed? ఎన్ని ఇళ్లు కట్టాలి అనుకుని ఎన్ని కంప్లీట్ చేశారు? కన్‌స్ట్రక్షన్ ఏజన్సీ గురించి నేను అడిగాను· వేరే క్వశ్చన్ అంటే ఎట్లా? The question is about the construction of houses. When I have asked about the agency which is entrusted, he said it is a separate question. How far it is justified?

Mr. Deputy Speaker:- He will circulate.

Sri D.K. Samarasimha Reddy:- Is he justified in saying that? A specific question has been put by the Member. It is a very valid question. This construction of houses has been given to an Agency outside the State of Andhra Pradesh with higher cost. I don't have the material. I told him that I will write to him as to who has done, the estimated cost. I will write to him. వివరాలు ఇచ్చి గౌరవ ప్రతిపక్ష ఉపనాయకులకు వ్రాస్తానని మనవి చేస్తున్నాను·

శ్రీ కి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- ఫ్రీ ఫ్యాబ్రికేటెడ్ హవుసెస్ అని ఇళ్లు కట్టించాలనే ఉద్దేశంతో ఒక మహారాష్ట్ర కంపెనీకి అప్పటి కేంద్రంలోఉన్న ఒక మంత్రిగారి ఇన్‌ఫ్లూయన్సుతో బోర్డు ఆఫ్ డైరెక్టర్సు అతడికి ఏమి క్వాలిఫికేషన్సు లేక పోయినప్పటికి 30 కోట్లు ఎడ్వాన్సు ఇచ్చారు· ఈ లోకల్ కంట్రాక్టర్సు ఇంకా తక్కువకి చేస్తాము అన్నా ఇవ్వకుండా అతనికి ఫ్రీ ఫ్యాబ్రికేటెడ్ హవుసెస్ ఎటువంటిఅనుభవం లేకుండా కూడ ఒక మహారాష్ట్ర కంపెనీకి ఇవ్వడం జరిగింది· ఆ రోజు కేంద్రంలో ఉన్న మంత్రిగారు ఇన్‌ఫ్లూయన్సు చేశారు అనే ఉద్దేశంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్సు అవి అన్ని కూడ చేయడం జరిగింది· ఇది వాస్తవమేనా? మహారాష్ట్ర కంపెనీకి ఇచ్చిన మాట వాస్తవ మేనా? ఇచ్చిన మాట వాస్తవమేనా? 30 కోట్లు ఎడ్వాన్సు ఇచ్చారు?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, క్వశ్చన్ చూడండి· సెపరేట్ క్వశ్చను వేస్తే నేను చెప్పడానికి వీలుంటుంది· ఇప్పటికిప్పుడు నా దగ్గర సమాచారం లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సప్లిమెంటరీకి అవకాశం లేకపోయినా పబ్లిక్ ఇంటరెస్టులో అడిగారు కాబట్టి ఇన్‌ఫర్మేషన్ కన్వే చేయండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అట్లాగే·

సచివాలయానికి ఎదురుగా నిర్మించబడుతున్న హోటలు చెల్లించవల్సిన సొమ్ము మాఫీ

243-

*5274 – శ్రీ సి·హెచ్· విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సచివాలయ భవనాలకు ఎదురుగానున్న, శ్రీ రాజీవరెడ్డికి చెందిన క్రొత్తగా నిర్మించబడిన ఒక హోటలు భవనం తాలూకు చెల్లించవలసిన తొమ్మిది లక్షల రూపాయల మొత్తాన్ని గూర్చి ఇటీవల ప్రభుత్వం రాజీపడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కారణాలేవి?

పురపాలక శాఖామంత్రి (శ్రీ ఎం· నరసింహారెడ్డి):–

(అ) అవునండీ· జోనింగు రెగ్యులేషన్స్‌ను ఉల్లంఘించినందుకు 10 లక్షల 96 వేల 190 రూపాయల అపరాధపు మొత్తాన్ని చెల్లించడానికి సంబంధించి ఆ పార్టీకి, ప్రభుత్వానికి మధ్య రాజీ ఏదీ కుదరలేదు·

(ఆ) అర్జీదారుకు నోటీసును ఇచ్చిన తర్వాత, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను కమీషనరు భవనాన్ని తనిఖీచేసి, అర్జీదారు సమర్పించిన సవరించినట్టి ప్లాన్సును ఉల్లంఘించినట్లు కనుగొన్నట్లయితే, రాజీ రుసుము విధించేందుకు చర్య తీసుకోవలసిందిగా హైకోర్టు 15·6·1989 తేదీనాటి తమ తీర్పులో కమీషనరును ఆదేశించింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, నిబంధనలకు విరుద్ధముగా హైకోర్టు మిమ్మల్ని ఈ రాజీ రుసుము చెల్లించమని ఆదేశించిందా? ఒకటి· రెండవది రాజీ రుసుము అన్నటువంటి నిబంధన మీ మున్సిపల్ రూల్సులో ఎక్కడైనా ఉందా? మూడవది, ఈ విధంగా హైకోర్టు ఎన్ని కేసులలో మీకు తీర్పుపరంగా ఆదేశించింది· అందులో ఎన్ని అమలు చేసినారు? నాలుగవది అదే రాజీవ్‌రెడ్డి అమృతామాల్, అమృతా హిల్సులో కూడ ఇదేవిధంగా అన్నిటిని అతిక్రమించినటువంటి విషయం వాస్తవమేనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అన్నీ ఒకసారి అంటే కన్‌ఫ్యూజ్ అవుతారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– దీనిమీద సప్లిమెంటరీస్ ఉన్నారు· మొత్తం 20 సప్లిమెంటరీస్ ఉన్నాయి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అట్లాగైతే డిస్కషన్ పెట్టుకోవాలి తప్ప –

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– లేదు· He is a disputed person and always he takes disputed lands. The supplementaries are also too many.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చను బ్రీఫ్‌గా ఉంటే సబ్జెక్టు బ్రీఫ్ అనుకున్నాను·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- లేదండి. ఈయన, ఇదే రాజీవ్‌రెడ్డిగారు డిస్ప్యూటెడ్ ల్యాండు తీసుకుని, సెల్లార్‌కి పర్మిషన్ తీసుకుని ఫ్లైవ్ స్టార్సు హోటల్ కట్టడం, హవుస్కకి పర్మిషన్ తీసుకుని కమ్మర్షియల్ కాంప్లెక్సు కట్టడం అవి అన్నీ కూడ మీ దృష్టికి వచ్చినాయా; ఎందుకంటే ఇవి అన్ని సెక్రిటేరియట్ చుట్టుప్రక్కల ఉన్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అదికూడ రిలవెంటు కాదు కదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రిలవెంటు సర్. నేను ఎడ్రస్ ఇవ్వలేదు సర్. I must congratulate the Hon'ble Minister for Municipal Administration that he has taken pains to locate the particular spot. In fact in my question I did give location because he is a disputed and a popular man. Who is this Rajiv Reddy and where are his premises? అంతేకాకుండా ఫైనల్‌గా ప్లాకోర్సు తీర్పును ఆధారముగా దానిని అమలు చేసుకోడానికి ప్రభుత్వం నుంచి జి.ఓ.లు తెప్పించుకోడానికి ప్రభుత్వంమీద అతడు ఒత్తిడి తెచ్చిన సంగతి వాస్తవమేనా? ఆ ఒత్తిడి పరంపరలో ప్రభుత్వ అధికారి ఆఫీసులోనికి ప్రవేశించి బల్లమీద ఉన్నటువంటి గ్లాసును పగల కొట్టింది వాస్తవ మేనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవి అన్నీ రిలవెంటు కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎందుకు రిలవెంటు అంటే హవుసు కమిటీలో ఇదే ఉంది. అది హవుస్‌లో పెట్టారు. మీరే నాకు చెప్పినారు. రిపోర్టు రాత్రి చదువుకున్నాను. అయన ఈ ఆఫెన్సులోనే కార్యదర్శిగారి రూములోనికి వచ్చి గ్లాసులు పగులగొట్టినాడు అని చెప్పారు. అద్దము పగులగొట్టిన మాట వాస్తవమేనా? రాజీ రుసుము యొక్క జి.వో. తొందరగా జారీ చేసుకోవడం కోసం అధికారి గ్లాసు పగలగొట్టిన మాట వాస్తవమేనా? పగల గొట్టిన గ్లాసు ధర ఎంత? దానిచ్చిన మీరు ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- గౌరవ సభ్యులు విద్యాసాగరరావుగారు రాజీవ్‌రెడ్డిగారిని నాకు పరిచయము చేసినారు. వారి ప్రశ్నతో.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది అన్నమాట పరిచయం చేయడం.

9.10 శ్రీ ఎం. నరసింహారెడ్డి:- పూర్వాపరాలు యిట్లాగ ఉన్నాయి. ప్రశ్న వేసినారు. In G.O.Ms. No. 54, dated 29.8.1988 orders were issued for levying penalty at Rs. 500/- per Sq.M. అటువంటి కొన్ని కేసులలో పెనాల్టీ విధించడం జరిగింది. అది ఆచరణలో జరుగుతున్నది. పర్మిక్యులరు క్వశ్చను విద్యాసాగరరావుగారు క్లెజ్ చేసినారు.

This has started in1985. First application for permission for ground floor and three upper floors commercial complex. It was granted on 2.12.1985 with the condition that the petitioners should not proceed with the construction beyond foundation till the elevation treatment is approved by the HUDA as per the undertaking dated 22.11.85. (The elevation treatment was to be approved by Urban Arts Commission then existing in HUDA). హుడాలో ఏ పద్ధతి అయితే ఉందో దాని ప్రకారంగా ఫౌండేషను కట్టిన

తరువాత – ఫర్మిషన్ యిస్తామన్నారు· The party had started construction of 12 R.C.C. columns and two temporary rooms for which notices under Section 461, 452 and 636 of HMC Act, 1955 were issued and the unauthorised construction carried out was removed on 21.1.1987 as the party violated the above said condition. The party had submitted revised plans on 12.3.1987 for proposed construction of sub-cellar, cellar, ground floor with Mezzanine and upper 3 floors for lodging purpose. The M.C.H. by its letter dated 10.4.1987 has declined to examine the proposal as they have not paid the requisite fee as per rules. In reply to M.C.H. letter, the party has submitted a representation dated 13.4.1987 informing that there is no need for them to pay any permit fee as they have already paid requisite permitfee on 29.12.1985 and also informed that they are proceeding with the construction since no approval or dis-approval was communicated to them within the stipulated time of 30 days.

Then the M.C.H. has informed the party on 11.6.1987 to demolish the unauthorised construction made by them. But the party has approached the Hon'ble High Court. The High Court after hearing both parties disposed the petition and issued directions to MCH to examine the construction of the petitioner and after giving an opportunity of being heard to the petitioner and to come to an appropriate conclusion whether there should be any demolition and in such time the MCH shall not demolish any part of the alleged unauthorised construction. The Court also directed that if the petitioner desired to proceed with the construction while the enquiry is in progress with the construction while the enquiry is in progress he may do so at his own risk.

Sir, please see the sentence of the High Court. "... if the petitioner desired to proceed with the construction while the enquiry is in process, he may do so at his own risk...." Taking advantage of the Court stay orders, the party again proceeded with the construction. The construction made on the ground is neither as per sanctioned plan nor as per the revised plan. Further the party has constructed 4th floor and columns were raised upto roof level and centering also was being fixed for laying roof of 5th floor which is completely unauthorised. However on 14.7.1988 the centering was removed by MCH.

Based on the directions of the High Court, the Commissioner, MCH, after hearing the party submitted proposals to Government on 19.8.1987 for relaxation of Z.Rs as per the revised plan. After detailed examination, Government in its Memo No. 2206/M1/86-1 M.A. dt. 31.8.1988 have rejected the proposals in the light of the serious irregularities committed by the party in going ahead with the construction of the building in utter violation of Z.Rs and without proper permission of the competant authority. The Government also directed the MCH to take necessary action to stop further construction of the building and also to bring the existing construction to confirmity with the Z.Rs. Then the MCH had issued notices for demolition on 6.9.1988. Demolition was commenced on 7.9.1988, and a part of the building was demolished. On the

day on which the demolition was to be done, again the High Court had interfered. Meanwhile the party approached the A.P. High Court and the A.P. High Court has deputed the Additional Deputy Registrar of High Court along with docket orders at 11.45 a.m. on 7.9.1988 to the site to stop demolition. Accordingly, the demolition was stopped.

The party has subsequently proceeded with the construction work again and laid the R.C.C. roof for the block, A,B,C and D.

The High Court in its judgment 15.6.1989 allowed the Writ Petition No. 13635/88 and set aside the Government Memo No. 2206/M1/86 dated 31.8.1988 and also the consequential orders issued by MCH on 6.9.1988. The High Court also issued the following directions.

i. With in four weeks from the date of receipt of this order and Commissioner MCH shall inform the petitioner the permit fee liable to be paid under bye-laws No. 5-2(c) and within 10 days there after the same shall be paid.

ii. The Commissioner, MC after notice to the petitioner shall inspect the building, if found to be in violation of the revised plans submitted by the petitioner, action should be taken for levying compounding fee.

While the matter stood thus, the party has applied to the Government on 17.7.1989 for change of theland use of the site from local commercial and special reservation into general commercial. This was granted by the Government and a G.O. was issued for the change of land use.

After the Court judgement, the party had approached the Government throuh his representation dated 17.7.1989 to regularise the deviations as they are minor in nature. Hence the matter was referred to the Commissioner, MCH, after inspection of the site he has sent detailed reports in letter dated 3.8.1990 and 7.9.1990 stating that the building satisfies the F.S.I. plot coverage, parking space, but violates othr Z.Rs and building bye-laws.

When the Commissioner MCH was consulted in regard to penal amount, he has stated that the applicant has to pay Rs. 10,96,190/- towards penal amount for the violated portion. Meanwhile the applicant has represented that out of ABCD blocks there are deviation only in Block 'A' and are liable for payment of penal amount and that his firm had surrendered an extentof 330 Sq.Yds. of their valuable land for road widening for which a nominal compensation was paid. He has further represented that they have surrendered lands at three different places for the purpose of road widening where land value is about Rs. 14,23,780/- and that they have never claimed compensation for their lands already surrendered, and requested to

9 20 set off the penal amount aganst the compensation to be paid

ఉ for those sites. దానిమీద మునిసిపల్ కమీషనరుగారు ఏమన్నారంటే, 'అయ్యా

మీరు ల్యాండు ఏదయితే సరెండర్ చేశారో, అది మీ కాలంలో చేయలేదు· అంతకన్నా మొదలు చేశారు· సరెండర్ చేసిన వారు వేరు· దానికి మేము ఇదివరకే వాళ్ళకు నామినల్ ఏమౌంటు పే చేశాము· దానికి దీనికి ఏదీ కుదరదని చెప్పాము· దాని తరువాత వీరు ఏమన్నారంటే వేరేచోట మూడుకోట్ల ల్యాండును సరెండరు చేశాము· కనీసం 14 లక్షల చిల్లర ఏదయితే ఉందో దాన్నయినా సెటాఫ్ చేయమని అంటే అట్లా కుదరదని కమీషనర్‌గారు అన్నారు· ఎందుకంటే ప్లాన్ శాంక్షన్ కొరకు ఎప్పుడయితే సబ్‌మిట్ చేశారో, అప్పుడే మీరు వాలంటరీగా సరెండర్ చేశారు· అప్పుడు డబ్బు మీరు అడగనప్పుడు ఇప్పుడు డబ్బు అడిగి, దానికి దీనికి సెటాఫ్ చేయమని అంటే ఆనాడే ల్యాండు మా లాండు అయిపోయింది· డబ్బు అడిగే అధికారము ఎక్కడిదని ఆ విధంగా మునిసిపల్ కార్పొరేషనువారు ప్రభుత్వానికి వ్రాశారు· అది ప్రభుత్వము దగ్గర పెండింగులో వుంది· ఇప్పుడు ఏదయితే జి·ఓ·ఎం·ఎస్·నెం· 329 ఇష్యూచేశారో అందులో సిక్స్ కండిషన్స్ ఇచ్చారు· అవి It is pending with the Government. The Government after examining the matter issued orders in G.O.Ms.No. 329, M.A. dated 13.3.1991 relaxing the Z.Rs. subject to the following conditions.

1. The applicant should submit necessary revised building plans and should pay compounding fees and other charges, if any, as may be fixed by the Municipal Corporation of Hyderabad.

2. That the MCH will satisfy themselves that the lands surrendered in premises Nos. 7-1-58, Ameerpet, Pr.No. 8-2-317, and 317-A at Road No. 14, Banjara Hills and Pr.No. 6-3-562, Somajiguda, Hyderabad belong to the applicant i.e., Amrutha Estates·

The matter is still unsettled and the Government after examination of the matter in consultation with the Law Department asked for the information from MCH on the following.

(1) whether the partis have surrendered the required lands on their own volition for road widening purpose in order to get the plans approved.

(2) In regard to the ownership of the premises opposite to Secretariat to obtainand furnish clarification from M/s. Amtutha Estates as to whether the lands in question belong to the partners of the firm and whether by any deed for agreement the said partners have agreed for the utilisation of the lands by the partnership firm, and also to produce the necessary documentaty proof in order to show that the lands are now owned by the partnership firm. నిబంధనలను బట్టి జి·ఓ·ను ఇస్యూ చేశారు· ఈ రెండింటిమీద ఎం·సి·హెచ్· వారిని మరల అడగడం జరిగింది The above information is awaited from MCH and the G.O. has not beeh implemented so far.

This is all my answer to the Hon'ble Member.

Sri Ch. Vidyasagara Rao:- I have forgotten all my supplementaries. మంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను· జి·ఓ· ఇంప్లిమెంటు కాలేదని అన్నారు· ఆల్ పార్టీ లీడర్సుతో ముఖ్యమంత్రిగారు మీటింగు పెట్టిన తరువాత జి·ఓ·ను అబేయన్స్‌లో పెట్టడానికి నిర్ణయం తీసుకుంటారా? G.O. was issued. జి·ఓ· ను

అబేయన్స్‌లో పెట్టండి· అన్ని పార్టీల నాయకులతో మీటింగు పెడతారా? అమృతామాల్ అందులోకూడా ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి· The moment the G.O. is issued, he can go ahead with 5 Star Hotel ఎన్నోసారులు హైకోర్టులో పిటిషన్ పెడితే, ఎప్పుడయినా ప్రభుత్వపరంగా గాని, కార్పొరేషన్‌పరంగా గాని డిమాలిష్ చేయమని వ్యతిరేకంగా పోయారా? This is connected with the same matter. ప్రభుత్వము మీద పత్తిడి తెచ్చిన మాట వాస్తవమే కదా? ముఖ్యమంత్రిగారి ,ప్రిన్సిపల్ సెక్రటరీగారి రూములోకి వచ్చి, గ్లాస్ పగలగొట్టిన మాట వాస్తవమేనా? It is around the Secretariat.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హైకోర్టు ఆర్డర్సు 4–5 సంవత్సరాల నుండి వున్నాయి·

Sri Ch. Vidyasagar Rao:- You have to take some action. If you want to submit to him, what is the fun of functioning as Government here? What action have you taken? అరేబక్ ల్యాండ్ ఎన్‌క్రోచ్ అయితే ఎంటనే ఇక్షన్ తీసుకుంటారు·

Sri M. Narasimha Reddy:- Government has not done anything of its own. The penal fee or levying of compound fee has been done only on the directions from the High Court. The High Court issued the following direction - -

".....The Commissioner, MCH after notice to the petitioner shall inspect the building, if found to be in violation of the revised plans submitted by the petitioner, action should be taken for levying compounding fee." It is not discretionary, it is mandatory.

Sri Ch. Vidyasagar Rao:- Why are you so hurry in issuing the G.O. షెల్ డిస్క్రిషన్ అనేది లేదు· హైకోర్టు గాని, సుప్రీంకోర్టు గాని ఎన్నో ఆదేశాలిచ్చినా, ఖాతరు చేయడం లేదు· ఎందుకు అంత యాంగ్జయిటీ? అమృతామాల్ దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వము ఎప్పుడు కూడా ఎపీల్ చేయలేదు· దీన్నిబట్టి, మీరు వారికి లొంగిపోయారనేది స్పష్టంగా కనిపిస్తున్నది· What are the reasons for that?

Sri M. Narasimha Reddy:- It is only on the directions of the High Court. ప్రభుత్వమేమీ లొంగలేదు· పెర్జర్ రాలేదు· ప్రభుత్వము ఏదయితే ఆర్డరు ఇచ్చారో, అది కోర్టు ఆదేశాల ప్రకారం కాంపౌండు ఫీ ఇమ్మని అడగడం జరిగింది· అది కూడా, The party requested to set it off the penal amount against the compensation to be paid for those sites which they the party had surrendered. It is still pending and no decision has been taken.

Sri Ch. Vidyasagara Rao:- What action has been taken against the person for breaking the glass?

·Mr. Deputy Speaker:- That is not a supplementary question. That is the subject matter of another issue. It was discussed already.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఆయన ప్రవర్తన ఏమాత్రం బాగా లేదు· ప్రతియొక్కసారి కూడా ఆయన బీటింగ్ చేస్తూనే ఉన్నాడు· ప్రతిదానికి క్లాం తీసుకోవడం కోర్టుకు వెళ్ళడం, ఈ రకంగా 5–6 సారులు వెళ్ళడం జరిగింది· ఆయనపైన ఒక్కసారి కూడా కఠినమైన చర్యలు తీసుకోలేదు· 3–4 చోట్ల మునిసిపల్ చట్టాన్ని తప్పించి, ప్రభుత్వ రూల్సును తప్పించి, వ్యవహరించడం జరిగితే, అతని వద్దనుండి డబ్బులు వసూలు చేయడానికి ప్రభుత్వము బలహీనత కాకపోతే మరేమిటని అడుగుతున్నాను? హైకోర్టు ఆర్డరు వుందని అంటున్నారు· అది ఎప్పుడు వచ్చింది? వచ్చిన తరువాత ఎప్పుడు చర్య తీసుకొన్నారు? ఇంత లిటిగేషన్స్ పెడుతున్నప్పుడు, గట్టి చర్యలు తీసుకోవచ్చు కదా? కమీషనర్ పోయి మాట్లాడారు· మంత్రిగారు అర్ధగంట సేపు నుండి జవాబు చెబుతున్నారు· ప్రశ్న వచ్చినప్పుడయినా దాని లోతుకు పోయి, ఏమిటనేది తెలుసుకోకుండా, ఆయనపై ఏమి చర్యలు తీసుకోలేదు· 1–2–3 సారులు ఇదివరకే హౌస్ కమిటీ రిపోర్టులో వుంది· ఇది ప్రత్యక్షంగా కనబడుతున్నది· మరి ఇది మంత్రి బలహీనత కాదా?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– అధ్యక్షా, ఇదివరకు జరిగిన కేసులలో అమృతమాల్ 9·30
కానివ్వండి లేకపోతే వేరే కేసులు కానివ్వండి· అక్కడ ఏమైనా డీవియేషన్సు జరిగినాయా ఉ· అక్కడ ఏమైనా జరిగిందా నేను చెప్పలేను గాని, the particular question which was asked by the Hon'ble Member Sri Ch. Vidyasagar Rao, దీనిలో ఏమాత్రం ఏకోశానా లొసుగులేదు· మొదటిసారి నుంచి as I earlier told you that this was started – i.e., the first application for permission was given in 1985. 1985 నుంచి, it is still prolonging for the six years. But for the Stay Orders, the Government could have demolished it. It should have been certainly demolished. The Government would have definitely and certainly demolished it.

Mr. Deputy Speaker:- Even the previous Government itself would have demolished as per the Court Order.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మీరు ఎందుకు కోర్టుకి పోరు· గవర్నమెంటు ఎందుకు కోర్టుకి పోదు? ఎంతసేపు ఆయనే పోతున్నాడు·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– గవర్నమెంటు దగ్గర డిమాలీష్ చేయడానికి పవర్సు ఉన్న తరువాత కోర్టుకి పోవలసిన అవసరం ఏమిటి? నాకు చెప్పండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మీరు చాల చట్టాలు చేశారు· కోర్టుకు వెళ్ళకుండా కూడ చట్టముచేసి మినహాయించినటువంటి ఉదంతాలు ఉన్నాయి సర్·

శ్రీ వి· నాగేశ్వరరావు (ఖమ్మం):– ఇది చాల ముఖ్యమైన అంశం· ఎందుకంటే ఆ పెర్సన్ అధికారానికి చాల దగ్గరగా ఉండే మనిషి అని అర్థము అవుతూ ఉంది· వేరేమీద

ఇంకా ఇతర అనాధర్నెజుడు కన్‌స్ట్రక్షన్ మీద ఒక హవుసు కమిటీ కూడ వేశాము. హవుసు కమిటీ ఆ రిపోర్టు కూడ సబ్‌మిట్ చేశారు. అమృతా పాల్సు విషయం అన్ని కలిగినటు వంటిది. ఇది మనరాష్ట్ర అధికారం ఎక్కడ్నెతే ఉందో, సెక్రటేరియట్, సెక్రటేరియట్‌కి ఆపోజిట్‌గా ఒక బిల్డింగు అనాధర్నెజుడుగా కట్టడం, ఎంత ధైర్యం ఉండాలి? Unless he is having a very good powers to back him, అందుకని, సర్ మాకు తెలిసిన మేరకు ఈయన సిరీస్ ఆఫ్ ఇన్సిడెంట్సులో అనాధర్నెజుడు కన్‌స్ట్రక్షన్సు చేయడం ఆక్యుపై చేయడం, – ఈయన రామారావుగారి గవర్నమెంటులో చేశాడా, లేకపోతే ఆయన గవర్నమెంటులో లేనప్పుడు ఎప్పుడు కోర్టులకు వెళ్ళాడు అనేది నాకు తారీఖుల అంత ప్రధానం కాదు. But he is an influential person, always occupying disputed areas - always constructing against the wishes of the Government by violating the Rules. సర్, నేను కోట్‌చేసి మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. చీఫ్ మినిస్టరుగారు దయతో ఆలోచిస్తారనే అభిప్రాయంతో ఉన్నాను. ఎందుకంటే ఒక సీనియర్ ఆఫీసర్, ఎటువంటిది ఈయన నేచర్ అని – ఆయన చెప్పిన మాటలే కోటేషన్స్‌లో about Rajiv Reddy - he has serious problems - important projects are all stopped because the Government have not passed orders. అంటే ఒక ఇష్యూ కాదు. ఏదో తగాదా వచ్చింది అని వదిలి పెట్టండి. దాని జోలికిపోను. I don't want to interfere. ఆయనకి చాల ఇస్యూస్ గవర్నమెంటుతో తగాదాలు ఉన్నాయి. చాల వాటిలో డిస్‌ప్యూట్స్ ఉన్నాయి. వీటి అన్నిటిలో గవర్నమెంటుతో తగాదా పడుతూ కోర్టుకి ఇదో పరాకాష్టకి వచ్చింది. సర్, ఎంత పిసుగు పట్టిస్తాడు అంటే మనుషులను – Every now and then he used to ring me and wants to talk to me. I kept telling him that there was point of his coming again and again. At some stage I was not able to handle even the telephone calls about this particular person."

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అతడు చాల లెబిగెంటు, పవర్‌ఫుల్ మెంబరు అని చెప్పారు, చాలు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇది హవుసు ప్రోపర్టీ. ఈ పర్టిక్యులర్ వ్యక్తిని గురించి మీద్వారా మా అందరికి సప్లయి చేసినది. ఇది దీర్ఘకాలంగా చరిత్రలో నిలిచిపోతుంది. మామూలు విషయం కాదు. ఈ పది సంవత్సరాలు పార్లమెంటు ల్నెఫ్, 35 సంవత్సరాలు పొలిటికల్ ల్నెఫ్‌లో ఒక సీనియర్ ఆఫీసరుమీద ఇటువంటిది జరిగినటువంటి అంశాలు నేను చూడలేదు. నేచరు గురించి చెబుతూ ఉన్నాను. నేను అవసరమ్నెతే చీఫ్ మినిస్టరుకి మీ మీద కంప్లయింటు చేస్తాను అని కూడ కంప్లయింటు ఇచ్చారు. అంటే ఈ మనిషియొక్క తత్వం పదే పదే బ్లాక్‌మెయిల్ చేసేటటువంటి తత్వం. ఆయనకి రామారావుగారు అధికారంలో ఉన్నప్పుడు కోర్టుకి వెళ్ళాడు. అది వేరే సంగతి. మొత్తంమీద మన సిటీలో గవర్నమెంటు లాండుని ఆక్రమించడం ఆయనకి అలవాటు. కోర్టులకు పోవడం ఆయనకు అలవాటు. ఆయనకి డబ్బు ఉంది. ఆయనకి ఇంకా ఏదైనా పలుకుబడి ఉండవచ్చు. దానిద్వారా మన ప్రభుత్వం యొక్క అస్త్రంలను ఆయన తీసుకునేటటువంటి పరిస్థితి వస్తూ ఉంది. సెక్రటేరియట్‌కి ఎదురుగా మళ్ళీ చాలండి. అతను మమ్ముల్ని, మిమ్మల్ని అందరిని –

he is challenging the Government - the authority of the Government and the Legislature. సెవెన్ స్టోరీలు కట్టడం, ఏమిటండి? మన ఎదర, సెక్రటేరియట్ ఎదర? అందుకని నేను మనవి చేసేది ఏమిటంటే, ఆయనకి ఏదో మీరు కాంపౌండు వేశారు· నేను ఆయనకి అన్యాయం చేయమని అనడం లేదు· Even this is unauthorised construction according to you ఈ అనాధర్మైజుడు కన్సర్వి క్షన్ తీసుకున్న బిల్డింగుకి ఎక్స్యిర్ చేయండి· ఆయనకికాస్టు కూడ పే చేయండి· నేను ఏమీ వద్దిగా తీసుకోమని అనడం లేదు· ఎందుకంటే మన స్మెటులో మన ప్రభుత్వ స్థలము ఆయన ఆక్రమించి ఆయన బిల్డింగులమీద బిల్డింగులు కట్టుకుని కోట్ల రూపాయలు సంపాదించడానికి కాంపౌండు వేయమని చెప్పేదానికంటే Let us acquire it and let us pay the cost. ఇప్పుడు అమృతాపాల్స్లో ఇంకా ఇతర చోట్ల ఉన్నాయి· మన గవర్నమెంటు ఆఫీసులు పెట్టుకోడానికి అద్దె బిల్డింగులోనికి పోతున్నాము· లేకపోతే మన ఎంప్లాయీస్కి ఇళ్లు కావాలి అంటే వేరు వేరు చోట్లకు పోతున్నాము, ఇవి అన్నీ తీసుకుని మన ఎంప్లాయీస్కి, మన ఆఫీసులు పెట్టుకోడానికి ఇది యూజ్ చేయాలి అవసర మైతే మనందరము ఏక్సెప్టు చేద్దాము అని నా అభిప్రాయము· చీఫ్ మినిస్టరుగారిని దయతో ఆలోచించమని కోరుతున్నాను·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– కాదు· In answering to Sri P. Nageswara Rao's question/querry, he has never encroached any Government land. అమృతామాల్కి గవర్నమెంటు లాండు ఎన్క్రోచ్ చేసినందుకు ఎక్కడా ఎలిగేషను లేదు· అది గాక హవుసు కమిటీ ఏద్దైతే వేసినారో దానిమీద ఎన్·ఎఫ్·ఐ·ని డీవియేట్ చేయడం లేకపోతే జోనల్ రెగ్యులేషన్సు అవి చేయడం దానిమీద ఏవైతే కన్సెషన్సు ఇచ్చినారో, అమృతామాల్ దాంట్లో గవర్నమెంటు అప్పుడు ఏద్దైతే కన్సెషన్సు ఇచ్చినారో దాంట్లో, వారు విద్యాసాగరరావుగారు ఎవర్నైతే ప్రశ్న వేసినారో, ఎవరు అడిగినారో అమృతామాల్ దాంట్లో ఇక్కడ హవుసు కమిటీ వేసినప్పుడు the House Committee has gone in details. దాని తరువాత వారు ఏమి అన్నారు అంటారు లాస్టులో హవుసు కమిటీ రికమెండేషన్సు ప్రకారంగా in the instant case it felt that since the Government has already exercised its powers has granted permission for construction/conversion of residential areas into commercial areas by amending the Master Plan. The Government in future may not adopt similar policy. ఇక్కడ వేరే పాలసీ ఎడాప్టు చేసిన గవర్నమెంటు ఏమీ చేయలేదు· It is on the direction of the High Court, the Government had to do it.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎం· ఓంకార్:– ఇప్పుడు హైకోర్టు యొక్క ఆర్డరు ప్రకారంగానే మేము నడుచుకుంటున్నాము అని గౌరవ మంత్రిగారు చెబుతున్నారు· సచివాలయానికి ఎదురుగా ఉన్నదే దానిమీదనే నేను చెప్పేది· ఇప్పుడు హైకోర్టు ఆర్డర్సు మీద అప్పీలు చేసే అధికారం మీకు ఉంటుందా? అవకాశం మీకు లేదా? అని స్పష్టంగా చెప్పండి· అదే కనుక ఉన్నట్లయితే మనం ఎందుకు పోలేదు? ఏదో రకమ్మెనటువంటి మీటాకత్ లేకుండా, మెత్తదనము లేకుండా ఇది ఎలా జరుగుతుంది? అది చెప్పండి·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– ఈ కేసులో హైకోర్టుకి అప్పీల్ చేయడం కూడ జరిగింది· కాని హైకోర్టు ఇదివరకే ఏదైతే ఆదేశాలు ఇచ్చినారో దానిని బట్టి మళ్లీ సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంటు ఏవైతే ఉన్నాయో హైకోర్టు జడ్జిమెంటు ఏవైతే ఉన్నాయో– I will read out the Judgement of the Supreme Court – This is with regard to the case of Calcutta Corporation Vs Mulchand in which Justice Venkataratnam Iyyer...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అక్కరలేదు లెండి· ఇక – –

శ్రీ సివోచ్· విద్యాసాగరరావు:– నా అబ్జెక్షన్ ఒకటి సర్· మీరు వారిని డిఫెండు చేయడానికి వకాలత్ పుచ్చుకుని వాదించకండి· అసలు ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో అతనిని మందలించినారు· I am not contradicting anything to the Hon'ble Chief Minister also. We can have an Enactment – సి·ఎం·గారు మందలించడం కూడ జరిగింది అని మీ రిపోర్టులో ఉంది స్పష్టంగా, అటువంటి వ్యక్తి అయన· అతనికోసం మీరు సుప్రీమ్‌కోర్టు, హైకోర్టు ఎందుకు వెదుకుతారు· అసలు మీరు మొన్న డెసిషన్ తీసుకుంటే ఎన్‌క్రోచ్‌మెంటు అన్న ఏక్టు, అన్నీ ఉంటాయి· ఎనాక్రుమెంటు ఉంది· లాండు గ్రాబ్ ఏక్టు అవి అన్నీ ఉన్నాయి· అన్నీ వున్నప్పుడు మీరేదో డిఫెండు చేయడానికి పోతారేమిటి? హైదరాబాదు మట్రాపున్న డిస్‌ప్యూటెడ్ లాండ్సులో కడుతున్నాడు· మల్కాజ్‌గిరిడు బిల్డింగు కడుతున్నారు· He is defying the orders. He has broken the glasses of the Secretariat rooms also. Some action deserves to be taken.

(Interruptions)

Mr. Deputy Speaker:– You please leave the matter there. No further probing please.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి):– అధ్యక్షా, యిరోజు రాజీవ్‌రెడ్డిగారు ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చారని అంటున్నారు· ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చారు? రాజీవ్ రెడ్డిగారే కాదు· మరి ఎంత పెద్దవార్నైనా యీ ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చేదానికి ఒప్పుకునేది లేదు· హౌస్ కమిటీవారు యిచ్చిన రిపోర్టును బ్రేపాజు చేసినది కూడా ఏమీ లేదు· కొన్ని కండిషన్స్‌తో కమీషనర్‌గారు ఆర్డరు యివ్వడం జరిగింది· వారిమీద యాక్షన్ తీసుకోవడం విషయంలో యీ ప్రభుత్వం తరఫునుంచి కమిషనర్‌గారు యిచ్చిన ఆర్డరుమీదనే డిస్‌ప్యూట్ ఉంది· దానిమీదనే కాంపౌండింగు కూడా వేసారు· అంతాకూడా చట్టప్రకారంగానే జరుగుతోందని చెప్పి తమ అందరికీ హామీ ఇస్తున్నాను· ఒకవేళ ఆయన ఎంత పెద్దవాడు అయినా యీ సభయొక్క ఉద్దేశాలను మించిపోయేది లేదు· దీనిమీద కోర్టుకు అప్పీలు చేయడం జరిగింది· ఆ ప్రకారంగా చేయడం జరుగుతుంది· దీనిలో డివియేషన్ ఏమీ లేదని మనవి చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో ఫర్‌దర్ డిస్కషన్·

శ్రీ కె· విద్యాధరరావు:– మాకు టైము యిచ్చినారు· నేను కూడా మాట్లాడవలసిన సంగతులు ఉన్నాయి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇపుడు ముఖ్యమంత్రిగారు అస్యూరెన్సు యిచ్చినారు· సాయంత్రందాకా యీ ప్రశ్నతోనే గడుపుతామంటారా?

Sri K. Vidyadhara Rao:- Is it not a subject matter now?

Mr. Deputy Speaker:- Do you feel Amrutha Estates is pertaining to the question? అమృతా ఎస్టేటు విషయంలో యిక్కడ సంబంధం లేదు·

శ్రీ వై· రామకృష్ణుడు (తుని):– ఇపుడు మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడుతూ దీనిమీద హౌస్ కమిటీవారు రికమెండు చేసారని అన్నారు· ఆ హౌస్ కమిటీలో నేను సభ్యుడను· సబ్ కమిటీలో కూడా ఉన్నాను·

(ఇంటరప్షన్)

Sir, let me speak please. ఆ హౌస్ కమిటీలో నేను సభ్యుడను, తెలుగుదేశం తరపునుంచి మరొక సభ్యురాలు శ్రీమతి ప్రతిభా భారతిగారు కూడా ఉన్నారు· హౌస్ కమిటీవారు ఎంక్వయిరీ చేసినపుడు యీ యిస్యూలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇపుడు యీ ప్రశ్న యిక్కడ ఉత్పన్నం కాదు· ముఖ్యమంత్రిగారు దీనిమీద సమాధానం యిచ్చారు కదా?

Sri Y. Ramakrishnudu:- The Sub-Committee consists of Sri Kodanda Reddy, Sri Baddam Balreddy, Sri D. Narsinga Rao, M.L.As, visited the site for an on the spot inspection. It was noticed that there were many violations in respect of road widening, drainline etc. and undoubtedly the construction was made unauthorisedly against the provisions of the bye-laws of the master plan.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు యిస్యూకు డీవియేట్ అవుతున్నారు·

శ్రీ వై· రామకృష్ణుడు:– మంత్రిగారు మాట్లాడుతూ హైకోర్టువారు స్టే యిచ్చినట్లు ఉంది· సబ్ కమిటీవారు అమృతాహిల్స్‌కు వెళ్లినపుడు వారు కాంగారికల్‌గా వయిలేషన్స్ ఉన్నాయని వారు అనాధరైజ్డ్‌గా లాండును ఆక్యుపై చేసినట్లు చెబుతున్నారు· వారు కూడా ఒప్పుకున్నారు· ఆఫీసర్లు ఒప్పుకున్నారు· Since the revised building proposals violated certain items in MS-1-9-FIC-10, 2 and 11 of the building plans, the plans were returned to the applicant duly refusing the permission by the M.C.H., But Government under regulation No. 19 of the MSBR relaxing the regulations partially through No. 8/10/2-11 subject to payment of penal amount as specified in-M.S.No. 154/MA, dt. 29.1.89

issued orders. Detailed report of the Commissioner, M.C.H.-F/158/TP/5/87/327 dt. 4-11-89 was very much clear in regard to the violation of the M.S.B.R., the then Secretary, Municipal Administration and Urban Development had expressed his doubts about the validity of land ceiling clearance, as report by the Commissioner. దీనిప్రకారంగా లాండు సీలింగుకు సంబంధించి వయొలేషన్స్ ఉన్నాయి· అర్బన్ లాండు సీలింగు యాక్టు ప్రకారంగా వారు పర్మిషన్ తీసుకోకుండా యిల్లీగల్‌గా లాండును ఆక్యుపైచేసి అందులో బిల్డింగ్సును కట్టారు· వయొలేషన్ ఆఫ్ రూల్సు ప్రకారం బిల్డింగు కట్టినట్టు ఆఫీసర్సు ఒప్పుకున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీనికి దానికి సంబంధం లేదు· No, I don't allow. I will not allow for any deviation. You are not here to dictate the terms in the House. What is that shouts. First of all, I want to tell Mr. Vidyadhara Rao, you please stop it.

Sri K. Vidyadhara Rao:- You have allowed me Sir.

Mr. Deputy Speaker:- Mr. Vidyadhara Rao, No doubt, the Minister has in his supplementary about Amrutha Estates, also referred to Amrutha Mal and that House Committee Reports are irrelevant for the purpose now. Therefore you may have your opinion and he may have his opinion. You may demand the Government to take necessary action regarding the Report of the House Committee. It is irrelevant for the present purpose. I expunge the statement of the Minister as well as the Member.

(Interruptions)

Because they are irrelevant for the purpose - not pertinent to this purpose and as they are unnecessarily leading to further discussion and are wasting time, I am expunging from the records, the Minister's statement as well as the Member's statement pertaining to Amrutha Estate matters and that House Committee Report.

(Interruptions)

శ్రీ కె· విద్యాధరరావు:- సిగ్గుచేటుగా రూలింగ్సు యిస్తున్నారు· ఇదేనా డెమొక్రసి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- నాది ఒక సబ్‌మిషన్ ఉంది సర్· ఇపుడు రికార్డులోనికి పోకూడదని రూలింగు యిచ్చారు· మేము స్పష్టంగా చెపుతున్నాము· ముఖ్యమంత్రిగారు దీనిని ఒప్పుకున్నారు కాబట్టి పెర్సేజ్ యిన్యూ క్రింద దీనికి తీసుకోకుండా వారికి నేను మనవి చేస్తున్నది ఏమిటంటే యీ ఫ్లోరును స్పీకరుగారు తెప్పించుకొని హౌస్ కమిటీ రిపోర్టును వయొలేషన్ జరిగిందా, లేదా అనేది ముఖ్యమంత్రిగారినే

వెరిఫై చేసుకొని యీ హౌస్‌కు చెప్పమనండి· వారికే మేము వదలి పెడుతున్నాము· అంతే గాని, యిపుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడినది, సభ్యులు మాట్లాడినది అంతా కూడా ఎక్స్‌పంజ్ చేయాలంటే రూలింగు యిస్తే ఎట్లాగు? తమ ఛాంబర్‌లో కూర్చొని వాటికి సంబంధించి రివోర్టు పరిశీలన చేస్తే ఇక్కడ అందరికీ గౌరవంగా ఉంటుంది· లేకపోతే యింత గొడవ జరిగిన తరువాత బాగుండదు· Sir, he has violated all the things and there is clear House Committee Report and it is quite relevant. How can you protect an individual who has defied the Municipal Administration and the Government? Referring to the House Committee also - and he has also quoted the High Court Judgement. He has also misquoted the High Court Judgement. I say - "Misquoted" - because, pertaining to this subject, a senior official (Sir, if you are interested, I don't mind naming also), of whose reply you have tabled here, I was a floor leader to that meeting. He has clearly, categorically raised this matter and told about the speaking Judgement of the High Court. It is totally different. That is why, the Hon'ble Member and the Hon'ble Minister have referred to the House Committee. He (The Minister) has clearly said that he has not encroached any Government land - he has not violated any land ceiling laws etc., There is a clear House Committee Report, I mean, a Report of the Sub-Committee consisting of two Ruling Party Members. They have given a Report clearly saying that a particular person and party has violated all the Rules. అనేది రివోర్టులో ఉంటే మీరు దీనికి సంబంధించినది కాదని రూలింగు యిస్తే ఎట్లాగు? You have allowed the Minister to answer. When he has probed into the matter - when he has raised that matter, we have every right to question it.

Sri M. Narasimha Reddy:- Sir, I have never raised.

Mr. Deputy Speaker:- Please don't go into that -

(Interruptions)

Sri Y. Ramakrishnudu:- Sir, wait for a minute please.

Mr. Deputy Speaker:- So far as the Amrutha Estate Matter and other estates matters of this Rajiv Reddy is concerned - they are not pertinent to this question and

(Interruptions)

Sri Y. Ramakrishnudu:- Sir, one minute please, let me complete.

(Interruptions)

Mr. Deputy Speaker:- No - I don't allow. I don't allow any deviation. You cannot dictate the terms to the House. It has become your habit time and again.

(Shouts)

Sri Y. Ramakrishnudu:- Sir, I am speaking on a pertinent point.

(Mr. K. Vidyadhara Rao was on his legs)

(Interruptions)

Mr. Deputy Speaker:- What is that shouting here? First of all I want to tell you Mr. Vidyadhara Rao - I am asking you. No doubt, the Minister has in his supplementary said about Amrutha Estates which was also referred by Mr.Vidyasagara Rao. The Minister referred to the House Committee Report. But that Amrutha Estate and House Committee matters are irrelevant for the purpose of this Question. Therefore you may have your opinion. He may have his opinion. You may demand the Government to take necessary action regarding that House Committee Report or on Amrutha Estate, in a different matter. But not in this matter. This matter pertains to a building opposite to the Secretariat. Let us confine to that. You have also used half an house for this.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- Sir, I take a strong objection for it. Whenever the Opposition get up to ask questions, you have always been interrupting us. You have never allowed us to complete the question, Sir.

Mr. Deputy Speaker:- Because of your deviation.

Sri K. Vidyadhara Rao;- Sir, you have given me the mike. I have every right to ask. If whatever I say is unparliamentary - undignified or not pertinent, you can expunge it. Secondly, Sir, you have allowed the Minister to give an elaborate answer. He has volunterred to give an answer, అంటే దీని ప్రకారంగా లాండు సీలింగు యాక్టుకు వయిలేషన్స్ జరిగినట్లు ఉంది· అట్లాగే అర్బన్ లాండు సీలింగు యాక్టు ప్రకారం లాండ్‌యూజ్‌కు పర్మిషన్ తీసుకోకుండా బిల్డింగు కట్టినారు· In page 20 it is mentioned: "When the Sub-Committee, consists of Sarvashri M. Kodanda Reddy, Baddam Bal Reddy and D. Narsinga Rao, M.L.As., visited the site for an on the spot inspection, it was noticed that there were many violations in respect of road-widening Drain etc., as against the commitment of the party. Undoubtedly, the construction was made unauthorisedly and against the provisions of the Building-by-laws and the Master Plan.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అమృతా ఎస్టేటుకు సంబంధించి చెబుతున్నారు· కాని దానికి యీ ప్రశ్నకు సంబంధంలేదు· కాబట్టి సభ్యులు చెప్పేవి రికార్డులలోనికి పోవు.

శ్రీ వై· రామకృష్ణుడు:- ఇది దీనికి సంబంధించి కాదని ఎందుకు అంటారు· దీనికి సంబంధించినదే· "Since the revised buildings proposals violated certain items in M.S.B.R-9/FS 1/10, 2 and 11, the Building plans were returned to the applicant, duly refusing permission by the M.C.H.", But Government under regulation No.19 of M.S.B.R., might relax wholly or partially from any of the

regulation, excepting regulation No. 9-10-2 and 11, subject to payment of penal amount, as specified in G.O.Ms.No.154/MA/ dated. 29.1.1989. The detailed Report of the Commissioner, M.C.H., vide letter No. F/158/TP 5/78/322 dated 4-11-1989 was very much clear in regard to the violation of M.S.B.R. The then Secretary, Municipal Administration and Urban Development Department, has expressed his doubts about the validity of the land ceiling clearance as reported by the Commissioner.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ విషయాలన్నీ మీరు యిక్కడ మాట్లాడడానికి లేదు· ఇది దీనికి సంబంధించినది కాదని చెబుతున్నాను·

Sri Ch. Vidyasagar Rao:- How can you protect the individual who is defying the Municipal Administration and the Government Sir? It is quite relevant Sir. Under your residual power you have allowed the Minister to answer. 9·50 ఉ·

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయన గురించి మీరు ఏ ఎలిగేషన్స్ అయినా చేసుకోండి· ఆయన మొఖము ఎరుగను· నాకు సంబంధం లేదు· You hear me for a minute. I am referring to Rule 308.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ముఖ్యమంత్రిగారిని అయినా అడగడానికి అవకాశం యివ్వండి? ఇది ఎక్కడి న్యాయం?

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, నేను మీకు విన్నవించుకొనేది ఏమిటంటే, క్వశ్చన్ అవర్‌లో అది అయినా ఇర్రెలవెంటు పాయింటు ఉంటె రికార్డులోకి పోవద్దు అని అడగడం సబబు కాదు· అన్‌పార్లమెంటరీ వుంటే ఎక్స్‌పంజ్ చేయవచ్చు· దయచేసి, కాని ఏదో ఇర్రెలవెంటు విషయాలు అయినాయి కాబట్టి వాటిని ఎక్స్‌పంజ్ చేయడానికి ఇంతవరకు యీ శాసన సభలో ఉత్పన్నం కాలేదు· ఈ వచ్చిన ఉపప్రశ్నలు కూడా ఇర్రెలవెంటు కాదు· ఇంటర్ కనెక్టెడ్· దయచేసి, మీరు ఇచ్చిన రూలింగు – ఇప్పుడు మొత్తం ఒక సమస్య కాదు· రానున్న కాలంలో చాలా తీవ్రమైన దుష్పరిణామాలకు దారి తీస్తుంది· ఆ పద్ధతి మంచిది కాదని విన్నవించుకుంటున్నాము· మీ ఆర్డర్‌ను ధిక్కరించడం కాదు· ఆర్డర్‌ను రెసోల్వ్ చేయండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా హౌసు కమిటీ రిపోర్టు గురించి ఎత్తారు· ఆ ఎత్తిన సందర్భంలో హౌసు కమిటీ రిపోర్టు ఇక్కడ చదివి వినిపిస్తే రికార్డులోకి పోవద్దు అనడం ఎట్లా ఇర్రెలవెంటు అవుతుంది? ఆ వ్యక్తి ఇదివరకు ప్రభుత్వం మీద ప్రభావం వేసిందని మేము అంటుంటే, కాసకు ఛైర్‌మీద కూడా ప్రభావం చేశాడనే స్థితికి వెళ్తుంది, ప్రజల దృష్టిలో· అన్ పార్లమెంటరీ కాదు· ఆ సందర్భంలో తప్పనిసరిగా కోట్ చేయవలసిన సందర్భం కనుక తమరు దయచేసి రికార్డుకు పోవద్దు అనే మాటను ఉపసంహరించుకోవడం మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను·

శ్రీ టి· పురుషోత్తమరావు:– 'ఛైర్ మీద ప్రభావం చూపుతుంది' అనే మాటను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– చేశారనే అర్థం వస్తుందని అన్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లెట్ ఇట్ బీ రికార్డ్.

శ్రీ పి. నాగేశ్వరరావు:– కమిటీ ఛైర్మన్ మీద ఏదైనా వుంటే, ఎక్స్‌పంజ్ చేయండి. నాకు ఏమీ అభ్యంతరం లేదు. ఆ మనిషి తత్వం ఏమిటంటే, గవర్నమెంటు లాండ్రు ఆక్రమించడం దానివల్ల ప్రాబ్లమ్స్ క్రియేటు చేస్తున్నాడు. అనేక అంశాలలో లాండ్రును ఆక్రమించడము. అటువంటి వ్యక్తి గురించి వర్ణించాము. హౌసు కమిటీ వేసిన తరువాత అసలు అథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ చేశాడని, కొంతమంది డిసిడెంట్స్ ఉన్నా మెజారిటీ మెంబర్సు కాంపౌండు అన్నా, అన్ అథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ చేశాడని, ఏకాభిప్రాయం ఉన్నది. Though it has recommended for compounding it Sir,..... the House Committee itself came to a decision. ఇటువంటి మనిషి గురించి చర్చించేటప్పుడు అవసరం వస్తే, కోట్ చేస్తాము. త్వరపడి దూషిస్తే, భూషిస్తే ఎక్స్‌పంజ్ చేసినా ఫర్వాలేదు. లేకపోతే యిది ఒక సంప్రదాయం అయిపోయి భవిష్యత్తులో మేము ఏమి మాట్లాడినా ప్రమాదకర పరిస్థితి వున్నది. I request you to reconsider it and revoke it Sir.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, యీ ప్రశ్నకు సంబంధించినంతవరకు అన్ అథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ చేశాడు యీ వ్యక్తి అని చెప్పుతూ ఇతర విషయాలు కూడా విద్యా సాగరరావుగారు లేవనెత్తారు. How can you expunge the thing which is on record Sir? The House Committee is on record. దీనికి మంత్రిగారు ఎలాబొరేట్ అన్సర్ ఇచ్చారు. ఇతర కన్‌స్ట్రక్షన్స్ గురించి కూడా ఇచ్చారు. అదే కాకుండా, ఇతర సప్లిమెంటరీస్ మీద సమాధానం చెప్పుతూ – ఈ హౌసులో మీరు అధ్యక్షస్థానంలో కూర్చుని హౌసు కమిటీ వేశారో ఆ హౌసు కమిటీ రెకమెండేషన్స్ గురించి కూడా ప్రస్తావించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. బ్రేపాసు చేయమన్నారు. ఒక సభ్యుడు లేచి హౌసు కమిటీ నివేదికలో వున్న విషయాన్ని క్లియర్ కట్‌గా మెంబర్సు కోట్ చేయడం జరిగింది. మీ సభా కమిటీలో ఎవరయ్యా ఉంది? శ్రీ కోదండరెడ్డి, శ్రీ బాల్‌రెడ్డి, శ్రీ నర్సింగ్‌రావు పాలక పక్షానికి సంబంధించిన సభ్యులు వారు యిచ్చిన నివేదిక చదివి పినిపిస్తుంటే, దీనికి సంబంధించింది కాదనీ అంటున్నారు. పావుగంట చర్చ జరిగాక మంత్రిగారు మీరు చెప్పింది అంతా ఎక్స్‌పంజ్ చేస్తున్నారంటే, it has become patient. Because this man has clearly violated all the rules. మీరు లేరు ఆ రోజు. ఎంతో ఆవేదనతో సీనియర్ సెక్రటరీ చెప్పాడు – ఈ వ్యక్తి గురించి మీరు వింటే ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ వ్యక్తిని ఎవరూ సమర్థించడం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఆ వ్యక్తి గురించి మీరు సమర్థించడం లేదు. ఆ వ్యక్తి నేరస్థుడు. నేరం చేశాడని నిరూపించడానికి అథరైజ్డ్ హౌసు కమిటీ రిపోర్టు కోట్ చేస్తుంటే, తమరు ఎక్స్‌పంజ్ చేస్తుంటే, ఒక పక్క సమర్థించడం లేదని చెప్పుతున్నారు. అతడు చేసే నేరాలను వేలెత్తి చూపుతుంటే, హౌసు కమిటీ రిపోర్టు చెప్పుతుంటే, మీరు సమర్థించినట్లు అవుతుందా? సమర్థించడం లేదని అనుకోవాలా? ఏదో వ్యాఖ్య చేస్తే పురుషోత్తమరావుగారు అది రికార్డులోకి పోకూడదు అన్నారు. పురుషోత్తమరావుగారిని మీద్వారా అడుగుతున్నాను. హౌసు కమిటీ రిపోర్టును ఎక్స్‌పంజ్ చేయడం మంచిదా అని అడుగుతున్నాను. దాని ఫలితంగానే వచ్చింది యీ చర్చ.

శ్రీ టి· పురుషోత్తమరావు:– ఛైర్ యొక్క అస్పర్షన్స్ అని అన్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మీరు ఇచ్చిన రూలింగును ధిక్కరించే అధికారం మాకు లేదు· యీ రూలింగు ప్రకారంగా సవరించుకోవాలంటే, మా విన్నపం కూడా మన్నిస్తే ధన్యవాదాలు తెలుపుతున్నాను· మీరు 308 ప్రకారం ఎక్స్‌పంజ్ చేశారన్నారు· I will read it Sir: "If the Speaker is of the opinion that a word or words has or have been used in debates which is or are defamatory or indecent or unparliamentary or undignified, he may in his discretion order that such word or words be expunged from the official report of the proceedings of the Assembly, and all consequential alterations made in such report and make an announcement in the Assembly of the fact of his having madesuch order."

మిస్టర్ డెప్యూటీ స్పీకర్· 283 చూడండి···· పేజి నెం 142·····

Sri Ch. Vidyasagar Rao:- Yes, Sir. "The Speaker after having called the attention of the House to the conduct of a member who persists in irrelevance or intedious repetition either of his own arguments or of the arguments used by other Members in debate may direct him to discontinue his speech." Sir, ఇది ఇంకా అద్భుతంగా వుంది· మీరు మనవి చేసినటువంటిది డిఫెమేటరీ కానే కాదు· డిస్కషన్ ఎందుకు ఇర్రెలవెటు అండి? హ్యాకోర్ట్‌లో చర్చించడం జరిగింది· You have allowed what the Minister has mentioned. That was my supplementary and on my supplementary - all the discussions are relevant Sir. ఇప్పుడు ఎక్స్‌పంజ్ చేసినట్లయితే మామీద డిఫెమేటరీ సార్· మమ్మల్ని అవమానపరిచినట్లు అవుతుంది· మా రక్షణకు మీరు రావాలి· ఆ వ్యక్తి ఎవరయితే అందరిని అవమానపరుస్తున్నాడో అది చేసుకునేందుకే ఎక్స్‌పంజ్ చేస్తే ఎట్లా? ఎందుకంటే హౌసు కమిటీ క్లియర్‌గా చెప్పుతుంది· మంత్రిగారు క్లియర్‌గా చెప్పుతున్నారు· ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్ చేస్తున్నాడు· డిమాలిషన్ చేసినా చేస్తున్నాడని అన్నారు· హి ఈజ్ ఏన్ ఎంక్రోచర్· పెనాల్టీ కాంపౌండు చేసినా కూడా ··· హి యీజ్ గిల్టీ – లాట్ హావ్ బీన్ ప్రూవ్డ్· ఆ వ్యక్తి గురించి ఇది క్యుములేటివ్ ఎఫెక్టు· మూడు, నాలుగు ఇన్‌సిడెంట్సు వున్నాయి· మీ సమక్షంలో సుదీర్ఘమైన రిపోర్టు మా దగ్గరికి వచ్చింది· అందులో కూడా క్యారక్టర్ గురించి చెప్పడం జరిగింది· అదే ముఖ్యమంత్రిగారు కూడా ధాస్టరయిజ్డ్ చేస్తూ చెప్పడం జరిగింది· ఆ వ్యక్తి – మళ్లీ క్వశ్చన్ వచ్చింది· క్వశ్చన్ రాకపోతే ఏమీ లేదు· ఇన్ని సందర్భాలను పురస్కరించుకొని ఆ వ్యక్తి క్యారక్టరు వున్నది· ఈ విధంగా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నాడు· ప్రభుత్వాన్ని బీటీచేస్తున్నాడు· అతన్ని చూసి మళ్లీ ఒకరు చేస్తారు· జీ·వో·ను అబయెన్సులో పెట్టండి? ఇంప్లిమెంటు కాదు· ముఖ్య మంత్రిగారు అల్ పార్టీ లీడర్స్‌ను ఛాంబర్‌లో పిల్చుకొని నిర్ణయం చేయండి· ఎక్స్‌పంజ్ చేయడం మంచిది కాదు· Kindly once again I request the Hon'ble Speaker - please restore the entire discussion pertaining to this. These two Rules are not at all attracting Sir.

10 00 మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీనిలో ఇర్రెలవెంట్ మ్యాటర్స్ కూడా మామూలుగా
ఉ అయితే చేయవచ్చుగాని ఎక్స్‌పంజ్ చేయవలసిన అవసరం లేదు. చేయవలసిన నెసెసిటీ లేదు. ఇక్కడ వచ్చిన సమస్య ఏమంటే, వీరు ఈ వ్యక్తి యొక్క క్యారెక్టర్ ప్రమాదకరమ్మనదని చెప్పడం కోసము అది రెఫర్ చేశారు. న్యాయంగా ఆ విషయం రెలవెంట్ కాదు. అది ఒక మాటలో అయిపోతుందని తలంచి, నేను ఎత్తా వేశాను. దానిమీద మినిస్టరుగారు కొంత ఎలాబొరేట్ చేశారు. దానిమీద రామకృష్ణుడుగారు యింకో రిపోర్టు చదివి, ఇంకా కొంత ఎలాబొరేట్ చేశారు. అసలు ప్రశ్నకు సమాధానాలు అగిపోయాయి. ఇక్కడ అయన క్యారెక్టరు మీద, అమృతా ఎస్టేట్ మీద, హౌస్ కమిటీ రిపోర్టుమీద మన సమయం అంతా వ్యర్థం అవుతున్నది. ఆయన క్యారెక్టరు మీద ఏమి అన్నా అభ్యంతరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు జాగ్రత్తగా వుండమని క్యారెక్టరు గురించి చెప్పాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఎక్స్‌పంజ్ చేయడానికి కారణం ఏమిటంటే, అది ఇర్రెలవెంట్‌నే. అన్ డిగ్నిఫయిడు కాదు. ఇండిసెంట్‌నూ కాదు. ఫ్యాక్ట్ కూడాను. కంపల్ సరీగా ఎక్స్‌పంజ్ చేయవలసిన నెసెసిటీ ఏమీ కాదు. సబ్జెక్టు డీవియేట్ అయి, యింకో సబ్జెక్టులోకి వెళ్లడంవల్ల, యింకోరకంగా ఆపేదానికి దారి నాకు కనిపించలేదు. పోనీ వేరే సబ్జెక్టులోకి వెళ్లినా అది డిస్కస్ చేయకుండా సమయం వ్యర్థమయి పోతున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- స్పీకరుగారి ఛాంబరులో జరిగిన చర్చల సందర్భంగా వచ్చిన అంశాల గురించి అన్నిటిని పరిశీలించడానికి మేము కోరుతున్నాము. ఇది ఒకదానికే కాదు. అన్ని రిలేటెడ్ అయి వున్నాయి. ఫయిల్స్ అన్నింటిని ముఖ్యమంత్రిగారినే తెప్పించుకోమని అంటున్నాము.

(ఇంటరప్షన్స్)

మీ ఛాంబర్సులోకి ఫయిల్స్‌ను తెప్పించుకొని, ఒకసారి మమ్ములను పిలిపించుకొని మీరు నిర్ణయం చేయండి.

Sri M. Narasimha Reddy:- Sir, you have allowed me to speak and again you are permitting them. Let me clarify that Sir.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎక్స్‌పంజ్ చేయవద్దని మేము విజ్ఞప్తి చేశాము. వేస్తున్నాము కూడా. సబ్జెక్టుకు సంబంధించి వారేమ్మైనా చెప్పవచ్చు. దీనికి సంబంధించి మీరు చెప్పాలి. ఇది నాకు చాలా బాధగా వుంది. నాకు సంబంధించినంతవరకు, ఎప్పుడూ ఎక్స్‌పంజ్ చేయించుకోలేదండి. I have not gone anything against the democratic norms.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఎక్స్‌పంజ్ చేసినందుకు కారణాలు కూడా చెప్పాను. వేరే టాపిక్‌లోకి పోయి, అసలు విషయం సీరియస్ అయి,అసలు విషయం వెనకబడిపోతున్న దనే ఉద్దేశముతో - in that view I have expunged.

Sri K. Vidyadhara Rao:- Sir, we are only commenting about the Report but not about his character. మేము మీకు ఆ హామీ ఇస్తున్నాము.

శ్రీ పి· నాగేశ్వరరావు:– మీ ఛాంబరులో జరిగిన దాన్ని ఎక్స్‌పంజ్ చేస్తే ఎట్లా? దాన్ని రెసోర్ చేయండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాకేమీ అభ్యంతరం లేదు, అంతటితో వదలిపెట్టి, మనము సబ్జక్టులోకి రాగలుగుతామా?

శ్రీ పి· నాగేశ్వరరావు:– వెళ్ళగలమని మేము హామీ ఇస్తున్నాము· లేకపోతే మమ్మల్ను సస్పెండ్ చేయండి· పర్వాలేదు· దానికన్నా ఎక్కువగా బాధగా వుంది ఈ ఎక్స్‌పంజ్ చేయడం· రెసోర్ చేయండి·

Mr. Deputy Speaker:- I give maximum regard to the views of the Members. I am restoring it. I have no prestige regarding that. The House Committee Report is a public property and public document - here, it is driving the House to emotions.

Sri K. Vidyadhara Rao:- Sir, the Ruling Party Members are very much gave their opinion. As such it is being mentioned for .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ చర్చను ఆపడానికి నాకు పద్ధతి కనబడలేదు· It is driving the House to emotions. It is pertaining to Mr. Rajiv Reddy who has violated rules constructed unauthorised buildings. ఆయన అనేక వయొలేషన్స్ చేశారని చెప్పారు· ఇంకెందుకండి రిపిటిషన్?

శ్రీ కె· విద్యాధరరావు:– రామకృష్ణుడు చెబుతున్నది ఆయన స్వంత కవిత్వం కాదు· The House Committee Report in which the Ruling Party Members are very much gave their opinion. Sir, the House Committee Report involved the Ruling Party Members' opinion. So, some portion of it pertains to Mr. Rajiv Reddys' violation - unauthorised construction etc., that is what we are stating...

Mr. Deputy Speaker:- It is there - everybody knew that. Because they said, it went to the notice of the Government. I do agree that there are charges against Mr. Rajiv Reddy that he has violated...

శ్రీ కె· విద్యాధరరావు:– వారొక మాట అన్నారు, హౌస్ కమిటీ రిపోర్టును బ్రేపాస్ చేసే ప్రసక్తే లేదని అన్నారు· అది పొరపాటున ఇక్కడ బ్రేపాస్ జరిగిందేమోనని, మంత్రిగారు సమాధానము చెప్పారు· "He has not constructed anything on encroached land or illegal land - and has got no permission". అని చెప్పారు· ఇపుడు పొరపాటు జరిగింది· దయచేసి, హౌస్ కమిటీ రిపోర్టు ఈ విధంగా వుంది· మీరు సరిదిద్దుకొమ్మని చెప్పి – ఎక్కడయితే వయొలేషన్ జరిగిందో ఆ భాగాన్ని మాపిస్తున్నాము· ప్రభుత్వము ఇప్పుడయినా మార్చుకుంటుందేమోనని·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అయితే ఆ రిపోర్టును ఇపుడు చదవడం రిలవెంటేనా?

(ఇంటరప్షన్స్)

మీ ఇద్దరికీ ఇవ్వను; సభను నడవనీయండి. ఈ ప్రశ్నమీద ముఖ్యమంత్రిగారు ఫయినల్ రిప్లయి ఇచ్చారు. ఆయన రిపోర్టులో వున్న విషయాలు వాస్తవము. ఒప్పుకుంటున్నాము. దాన్ని చదవక్కరలేదు. మీరు హౌస్‌ను నడిపిస్తారనే ఆశతో నేను ఎక్స్‌పంజ్ చేసిన మ్యాటరును, రెసోర్ చేశాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ప్రతిపక్ష ఉపనాయకులు విద్యాధరరావుగారు మాట్లాడుతూ "the relevant portion" he said. Perhaps the Report only on Hotel Banjara Hotel, Krishna Oberoi, Hotel Bhaskara Palace - Hotel Palace Heights - Ushodaya Publications Limited-Amrutha Mall - Amrutha Hills. అని అన్నారు. పర్‌హాప్స్ ఆయన చూస్తే తెలుస్తుంది. This is nothing to do with that. There is no violation relating to నేను అన్నది ఈ పర్టిక్యులర్ కేసులో - There is no violation of the House Committee - because it is not one of the items. That thing has been examined. విద్యాసాగరరావుగారు గాని, రామకృష్ణుడుగారు కానీ, ఇంకెవరయినా గానీ, దీనిలో జరగిందేమైనా వుంటే నాకు చెప్పమనండి. విద్యాధరరావుగారు చెబుతున్నారు. ఫయిల్స్ మరొకసారి చూడటానికి నాకేమీ ఆక్షేపణ లేదు. బట్ వన్ థింగ్. వాళ్లను పిలిచి మాట్లాడడానికి నాకు ఆక్షేపణ లేదు.
10.10 I still stand to my assurance to the House. We will not
a. violate. ఈ హౌసు కమిటీలో చెప్పిన ఐటెమ్స్‌లో మేము ఏమీ వయొలేట్ కాలేదు కానీ ఈ particular case in question - it is not in the House Committee Report. అందువల్ల దయచేసి Let us not drag on. As I said to Mr. Vidyasagar Rao, I have no objection to discuss with them.

(Interruptions)

Mr. Deputy Speaker:- Let us leave it there please.

(Interruptions)

మీరు అడిగింది ఒప్పుకున్నారు కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారి నిర్ణయం తీసుకోండి. ఇప్పుడు ఈ క్వశ్చన్‌లో ఉన్నటువంటి డిస్‌ప్యూట్ ఆఫ్ ప్రాపర్టీ. అదర్ ప్రాపర్టీస్ ఉన్నాయి కదా సర్. ఈ శాసనసభలో ఉన్న అన్ని పార్టీలకు చెందిన లీడర్స్‌ను పిలిపించి ఆ ఫైల్స్ ఎగ్జామిన్ చేసే నిర్ణయం తీసుకోండి. అంతవరకూ ఆ జి.ఓ.ను అబేయన్స్‌లో పెట్టమంటున్నాము. Otherwise he will knock away ₹.10 lakhs....

Sri N. Janardhan Reddy:- Do you want the whole misappropriation to put before you?

Sri Ch. Vidyasagar Rao:- Sir, let us leave the question. only pertaining to Mr. Rajiv Reddy - and absolutely wherever he is involved. There are only three files which are disputed files·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ ప్రశ్నకు సంబంధించి సచివాలయం ఎదురుగా ఉన్న బిల్డింగ్....

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అదే సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ ప్రశ్నకు సంబంధించి మీతో చర్చిస్తామన్నారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మీరు ఒకసారి వినండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు అడిగిన దానికల్లా ఒప్పుకుంటుంటే ఇంకా క్వొత్తవి వస్తున్నాయి·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– వారు హౌసు కమిటీ రిపోర్టు గురించి అడగలేదు· వారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను· బకాయిల గురించి అడిగారు· చెప్పాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– శాసనసభ్యులతో మీ ముందు ఛాంబర్‌లో జరిగిన దానితో తమరు ఒక రిపోర్టు మాకు ఇచ్చారు· ఇది మెన్షన్ చేశారు· ముఖ్యమంత్రిగారికే వుందాతనంగా ఉంటుంది· ముఖ్యమంత్రిగారి గురించి కూడా అందులో రిఫరెన్సు చేయబడింది· ఆ రిపోర్టు అంతా మాముందుంచారు· ప్రెస్‌కి కూడా పోయింది· మీ ఛాంబర్‌లో జరిగిన అంశం· అందులో ఇవన్నీ మెన్షన్ చేశారు· మొత్తం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హౌసు కమిటీలో ఉన్న అన్ని అంశాలు మాట్లాడాలి అనడం లేదు· రాజీవ్‌రెడ్డిగారికి సంబంధించినంతవరకూ – ఆ ఫైలు తెప్పించుకుని పరిశీలించి ఇకముందు మీ ఆఫీసర్సుకు బాధ కలగకుండా చూసుకోండి· దానికి మాకేమీ అభ్యంతరం లేదు· దయచేసి మీ ఛాంబర్‌లో అన్ని పార్టీలకు చెందిన లీడర్సును పిలిచి మీటింగు పెట్టండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు మనముందు ఉన్న ప్రశ్నకు సంబంధించి బిల్డింగు విషయం మీతో చర్చిస్తామన్నారు· తక్కిన వాటికి రిలవెంటా? ఇది అడగడం న్యాయం కాదు· తక్కిన వాటి ఫైల్సు విషయం తేల్చమనడం న్యాయం కాదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఈ క్వశ్చన్‌కి ఇంత ప్రత్యేకత ఎందుకు ఉందంటే – మేరు అన్న విధంగానే – మీ ఛాంబర్‌లో జరిగిన డిస్కషన్స్‌మీద బేబిల్‌మీద పెట్టారు· అందులో దీని మెన్షనింగ్ ఉంది· He was the man ringing and forcing the C.M., for doing all sorts of nonsense, Sir.

Mr. Dy. Speaker:- The question is not against the particular person but pertaining to the building.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అదే, ఆ బిల్డింగ్ ఉంది సర్....

Mr. Deputy Speakr:- The question is not against the person but pertaining to the building please.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఆ బిల్డింగు గురించి రిపోర్టులో ఉంది. అందులో ఇది మెన్షన్ చేయబడింది. మీరు వినడం లేదు. మీముందు చర్చ జరగలేదు. శ్రీపాదరావుగారి ముందు చర్చ జరిగింది. దాని కాంపౌండింగు ఫీ పే చేయడంలో జాప్యం చేయడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మొదటినుంచీ అడుగుతూ వచ్చింది ఈ బిల్డింగ్‌కు సంబంధించిన నిర్ణయం అపోజిసన్ లీడర్స్‌తో కన్సల్ట్‌చేసి తీసుకోమన్నారు. అది కూడా ఒప్పుకున్నారు. గవర్నమెంట్‌ని మీరు రన్ చేయడానికి కూడా ఒప్పుకున్నారు కొంతవరకూ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అయ్యా, మీరు కోపానికి రాకండి. మేము మాట్లాడుతుంటేనే కోపానికి వస్తే ఎట్లా సర్? దాని రిపోర్టు విషయం రిఫరెన్సు ఉంది. ఉంది కాబట్టి రిలవెంట్ అని చెబుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఏదయితే మీ ఛాంబర్‌లో చర్చ జరిగిందో it is pertaining to this building. చూడండి. 'One' was relating to the building near the Secretariat.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందుకే కదా ఈ బిల్డింగ్‌కు సంబంధించి ఫ్లోర్ లీడర్స్‌తో చర్చిస్తామన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– అయ్యా వినండి సర్. కంగారు పడకండి. మీరు మేము మొత్తం....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మొత్తం హౌసుని ఇంకోచోటికి పట్టుకు వెళతారు. అదీ వచ్చింది బాధ. టైం అంతా వృధా అవుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇది అన్యాయం సర్. మేము ప్రతిపక్షం లేస్తేనే మీరు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– స్టార్ట్ చేయడమే డివియేషన్‌లోకి – స్టార్ట్ చేయడమే కొత్తదనంలోకి డైవర్ట్ చేస్తారు.

Sri K. Vidyadhara Rao:– What is the deviation Sir. Is it wrong in saying that the discussions which took place in your chamber, insulting out Secretariat – and pertaining to these buildings – అని, అది మీ దృష్టికి తీసుకు వస్తున్నాము. సర్, ఈ క్వశ్చన్‌కు సంబంధించినంతవరకూ ముఖ్యమంత్రిగారు ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించి చర్చించిన తరువాత నిర్ణయం తీసుకోమనండి. అంతవరకూ జీ.ఓ. అబేయన్స్‌లో పెడతామని చెప్పి ఒక్కమాట చెప్పమనండి. ప్లీజ్.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:– గవర్నమెంటుని నిలిపేయమని చెప్పేయ్. నిలిపేస్తాను. గమ్మున ఉంటారు. What is this? What I told, it is pertaining to this question. As requested by Mr. K. Vidyadhara Rao, I am going to discuss.

(అంతరాయం)

జరిగేది ఏముంది? అబేయన్స్‌లోనే ఉంది· దాని గురించి ఎందుకు చెప్పాలి? నో – అది కాదండీ – You cannot demand. As suggested by you, I have accepted.

శ్రీ కె· విద్యాధరరావు:– మీరు ప్రతిపక్షానికి·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చేసే డిమాండ్ న్యాయం కదు· ఆల్‌రెడీ జి·ఓ· ఆపరేషన్‌లో లేదట· కానీ మారు డిమాండ్ చేయడం న్యాయంగా ఉందా?

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, నేను ఈ క్వశ్చన్‌లోకి పోవడం లేదు· ఒక సజెషన్ తమకు ఇస్తున్నాను· ఎన్నో హౌసు కమిటీలు వేస్తున్నారు· ఎన్నో లక్షలు ఖర్చు పెట్టి హౌసు కమిటీస్ రిపోర్టులు సభలో పెడుతున్నారు· నేను గత 10 సంవత్సరాల నుంచే మాస్తున్నాను·

(అంతరాయం)

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Sir, let me have my submission Sir. Please allow me.

Mr. Dy. Speaker:- Mr. K. Yerran Naidu please.

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– ఐయామ్ ఆన్ మై లెగ్స్· దయచేసి సభ్యులను కూర్చోమనే చెప్పండి·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎర్రన్నాయుడుగారూ మీరు మంచి సలహానే ఇవ్వవచ్చు కానీ ఇంకో పక్కకు సాగుతోంది హౌసు· నేను కాస్త హౌసులో బిజినెస్ నడపాలి కదా·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా,·····

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇంకా ఎంతసేపండీ? టైం అంతా మీరే తీసుకున్నారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– సి·ఎం·గారిని ఒకప్రశ్న అడుగుతున్నాను· ఏమీ ప్రమాదం లేదు· బయటకు ఏదయినా వస్తే·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సమయం అంతా మీరే తీసుకుంటున్నారు·

శ్రీ పి· అశోకగజపతిరాజు:– ఒకప్రశ్న అడగడానికి కూడా అవకాశం ఇవ్వరా?

శ్రీ పి· నాగేశ్వరరావు:– సి·ఎం·గారిని ఒక ప్రశ్న అడగనివ్వండి· ఏదయినా బయటకు వస్తే వస్తుంది· ఇప్పుడు సి·ఎం·గారు మమ్మలను పిలిచి మాట్లాడతాము అన్నారు· సంతోషం· వారికి ఏదయినా సప్లిమెంటరీ ఉంటే అడగనివ్వండి· ప్రశాంతంగా అయిపోతుంది· క్వశ్చన్ అయిపోతుంది· అంతా కో ఆపరేట్ చేస్తాము·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– నేను మాట్లాడతాను అన్న తరువాత సప్లిమెంటరీనా? అది ఒక క్వశ్చనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒక సప్లిమెంటరీ అడగండి·

శ్రీ వై· రామకృష్ణుడు:- సర్, ఇందాక హౌసు కమిటీ గురించి చెప్పడం జరిగింది· ఇంతకు ముందు మంత్రిగారు సమాధానం చెబుతూ హైకోర్టు డైరెక్షన్ ఉంది కాంపౌండ్ ఫీ రెగ్యులరైజ్ చేయమని అని చెప్పారు· నేను ఈ సందర్భంగా ఒకటి అడుగుతున్నాను· హైకోర్టు మొట్టమొదటగా అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్ మొదలు పెట్టినప్పుడు సేం ఇవ్వడం జరిగింది· దానిమీద డైరెక్షన్ ఇస్తి కాంపౌండింగ్ చేయమన్నారు· రెండవ పాయింట్ హైకోర్టు said "At your own risk" - "He may construct Buildings" అటువంటి పరిస్థితులలో అంటే ఫర్దర్ కన్స్ట్రక్షన్ చేయగానే, గవర్నమెంటు గానీ, ఎం·సి·హెచ్ కానీ హైకోర్టు ఏ విధంగానూ డైరెక్షన్ ఇవ్వలేదు· అయినప్పటికినీ పార్టీ అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్ మొదలు పెట్టినప్పుడు గవర్నమెంటు ఎందుకు చూస్తూ ఊరుకుంది· ఎం·సి·హెచ్· ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? అదే విధంగా ఫేండ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ గురించి కూడా చెప్పారు· ఫేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ ఇప్పుడు కూడా ····

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- ఈ క్లారిఫికేషన్స్ అన్నీ, తరువాత ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడినప్పుడు అడగవచ్చుకదా·

Sri Y. Ramakrishnudu:- I am permitted by the Hon'ble Speaker.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను పర్మిషన్ ఇచ్చాను కానీ, నా పర్మిషన్ బొత్తిగా మిస్‌యూజ్ అవుతోంది· ఇప్పటికి మూడుసార్లు అడిగారు· క్రొత్తవి అడుగుతారేమో అనుకున్నాను· మూడుసార్లు దీనిమీద చర్చించడం అయింది· ఫర్దర్‌గా అల్ ఫ్లోర్ లీడర్స్‌తో చర్చిస్తామన్నారు· ఇంకా టైం వృధా చేయడం న్యాయమా? సభా సమయం ఈ రకంగా వృధా చేయకండి·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:- ఒక్క విషయం సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి వద్దండి· <I know your advice will be valuable but it will be misunderstood.

అశ్లీల సాహిత్య పత్రికల ప్రచారము

244-

*5006-శ్రీ ఎ· మాధవరెడ్డి(భోస్నిర్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపరా:

(ఎ) రాష్ట్రంలోని పెద్దనగరాలలో, భోగలాలసతకు పురికొల్పే నగ్న చిత్రపటములు కల్గిన అశ్లీలసాహిత్య పత్రికలు మరియు నీతి బాహ్యమైన దృశ్య, శ్రవణ క్యాసెట్లు పెద్ద ఎత్తున అమ్మబడుచున్న, ప్రచారముచేయబడుతున్న విషయం వాస్తవమేనా?

(బి) అట్టి అమ్మకము/ప్రచారము ప్రజల, ప్రధానంగా యువతయొక్క నైతిక ప్రవర్తనపై దుష్ప్రభావము కల్గియున్న విషయం ప్రభుత్వదృష్టికి తేబడిందా;

(సి) అట్టి ప్రచారాన్ని నిషేధించుటకు, అట్టి విషయాల దుష్ప్రేరణ మరియు పంపిణీల పెంపుకు పాటుబడుచున్న వ్యక్తులను శిక్షించుటకు ఎటువంటి చర్యలు తీసికోదల్చినారు?

ముఖ్యమంత్రి తరఫున వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె· చిత్త రంజన్‌దాస్):– (అ) లేదండీ·

(అ) అశ్లీల సాహిత్య పత్రికలు, నీతిబాహ్యమైన దృశ్య, శ్రవణ క్యాసెట్ల అమ్మకం/ సర్కులేషను ప్రజలు ముఖ్యంగా యువత నైతిక ప్రవర్తనపై దుష్ఫలితాలను కలిగిస్తాయనే విషయం ప్రభుత్వానికి తెలుసు·

(ఇ) రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలలోని వీడియో లైబ్రరీలు, బుక్‌షాపులు, బుక్‌స్టాళ్లు, రైల్వేస్టేషన్లలోను, ప్రధాన కూడళ్లలోను కనుగొన్నపుడల్లా వాటిని స్వాధీన పరుచుకోవడానికి పోలీసులు రెగ్యులర్‌గా, ఆకస్మికంగా దాడులను నిర్వహిస్తున్నారు· ఈ రకం పత్రికల అమ్మకం లేదా సర్కులేషనుకు బాధ్యులయినట్లు కనుగొన్న వ్యక్తులను ఐ·పి·సి· 292 సెక్షను క్రింద ప్రాసిక్యూట్ చేయడమవుతుంది·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ మొదటి ప్రశ్నకు లేదండీ అన్నారు· వాస్తవానికి హైదరాబాదు పట్టణంలో చూసినట్లయితే బ్లూ ఫిల్మ్స్ యొక్క వీడియో క్యాసెట్లు కానీ, బుక్‌షాప్స్‌లోకానీ, బుక్‌షాప్స్‌లో కొన్ని బుక్స్ కూడా అమ్మడం జరుగుతోంది· చాలా షాప్స్‌లో, చాలా వీడియో లైబ్రరీస్‌లో ఇవన్నీ కూడా జరుగుతున్నాయి· మంత్రిగారు లేదంటే అర్థం లేదు· రైడ్స్ చేస్తున్నామంటున్నారు· ఎన్నిసార్లు ఎక్కడెక్కడ రెయిడ్ చేసారు? ఎవరెవరిని అరెస్టు చేసారు? ఎన్ని లైసెన్సులు కాన్సిల్ చేసారు, ఇప్పటివరకూ రాష్ట్రంలో?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ పీరియడ్‌లో? ఎప్పటినుంచీ ఎప్పటివరకూ వెళతారు? 1959, 1960 నుంచా ఏ పీరియడ్‌లో?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఏ పీరియడ్ అయితే ఏమిటి? ఎప్పుడయితే ఏముంది? ప్రభుత్వం మీదే ఉన్నది· మీ పీరియడ్‌లోనే ఈ రెండు సంవత్సరాల నుంచే చెప్పమనండి· కాంగ్రెసు గవర్నమెంటు వచ్చిన తరువాత·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ పీరియడ్‌లోనేనటి· చెప్పండి·

శ్రీ ఎం· రఘుమారెడ్డి (నల్గొండ):– మీరు ఆ ఛైర్‌లో ఉండి ఏ పీరియడ్ ఏమిటీ అని అడగకండి సర్· దయచేసి – యూ ఆర్ ఎబౌ ఆల్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ పీరియడో, ఏ సంవత్సరం తాలూకానో అని అడగకపోతే రిప్లయి ఎట్లా వస్తుంది? ప్రతి దానిని పెడర్థములోకి తీసుకునే ప్రయత్నం చేస్తే ఎట్లా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– 1989–90, 1990–91 సంవత్సరాలకు చెప్పమనండి·

శ్రీ జె· చిత్తరంజన్‌దాస్:– అధ్యక్షా, ఇది పెద్ద ఎత్తున అమ్మబడుతూ ప్రచారం చేయబడుతున్న విషయం వాస్తవమే అన్నారు· అందుకే లేదని చెప్పాను· అయితే అక్క డక్కడ కొన్ని, కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి· దానికి మాత్రం ప్రభుత్వం యాక్షన్ తీసుకున్నది· ఎక్కడెక్కడ రైడ్స్ చేసి ఎన్ని కేసులు బుక్ చేశారు అని వివరాలు అడిగారు·

రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో 1990–91వ సంవత్సరంలో 42 బ్లూ ఫిల్మ్‌లను, 1991వ సంవత్సరంలో 52 లిటరేచర్స్, 1990–91 సంవత్సరంలో 184 వల్గర్ పోస్టర్స్, 1991వ సంవత్సరంలో 179 ఇవన్నీ పట్టుకొని కేసులు పెట్టడం జరిగింది. ఇక కేసుల వివరాలు దాదాపు 42 కేసులు 46 మందిపై పెట్టడం జరిగింది. 100 కాసెట్లు పట్టుకోవడం జరిగింది. 109 కేసులు పెట్టడం జరిగింది. 1991వ సంవత్సరంలో 450 కాసెట్లు పట్టుకొని 114 మందిపై కేసులు పెట్టడం జరిగింది. దాదాపు మాగ్జయిన్స్, 165 పోస్టర్స్, 10 బుక్స్, 50 ఫొటోగ్రాఫ్స్ పట్టుకొని 19 మందిపై కేసులు పెట్టడం జరిగింది. అదేవిధంగా 1991 ఆగస్ట్ వరకు హైదరాబాద్ సిటీలో 12 మందిపై కేసు పెట్టారు. 172 పోస్టర్స్ దొరికాయి. 812 బుక్స్ దొరికాయి. 123 మాగ్జయిన్స్ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా విశాఖపట్టణంలో 11 మందిపై కేసు పెట్టారు. దాదాపు 45 మాగ్జయిన్స్ పట్టుకోవడం జరిగింది. ఈ విధంగా రైడ్ చేస్తున్నాము. పోలీసులు అందరికీ కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడెక్కడ బుక్స్‌వున్నాయో, ఎక్కడ వీడియో ప్రదర్శనలు జరుగుతున్నాయో మాకు ఇమీడియట్‌గా ఎక్కడ నుంచి అయినా ఎవ్వరయినా కంప్లయింట్స్ చేసినప్పుడు కానీ, అనుమానం వున్నప్పుడు కానీ, వెంటనే పోలీసులు రైడ్ చేసి కేసులను బుక్ చేసి ప్రాసిక్యూట్ చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మొదటి ప్రశ్నకు లేదండీ, పెద్ద అవసరం లేదన్నారు. వందల కొలది కేసులు చెబుతున్నారు. ఇదంతా కూడా పెద్ద ఎత్తున వ్యాపారం జరుగుతున్నదని మంత్రిగారు ఒప్పుకున్నారు. కేసులు రిజిస్టర్ చేయడం, అరెస్ట్ చేయడం కాదు. ఇప్పటి వరకు ఎన్ని లైసన్స్‌లు కాన్సల్ చేశారు?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేస్తున్నారు. మొదటి తప్పుకు, రెండవ తప్పుకు ఆ సెక్షన్‌నుబట్టి శిక్ష యివ్వవలసి వస్తుంది. ఐ.పి.సి. 292 సెక్షన్ క్రింద మొదటి నేరంకు 2 వేల రూపాయల జుర్మానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష, అదే రకంగా రెండవసారి అదే తప్పు చేస్తే 5 వేల రూపాయల జుర్మానా, 5 సంవత్సరాల జైలు శిక్ష, సినిమాటోగ్రఫీ సెక్షన్ క్రింద ఏమయినా కేసులు బుక్ చేసినప్పుడు మూడు సంవత్సరాలు కారాగార శిక్ష, లక్ష రూపాయల జుర్మానా వున్నది. రెండవసారి చేస్తే ప్రతి ఒక తప్పుకు రోజుకు 20 వేల రూపాయల జుర్మానా, శిక్ష వేస్తున్నాము. ఈ శిక్షలు అమలు చేస్తున్నాము కాబట్టి లైసన్స్‌ల రద్దువేసే ప్రసక్తి రాలేదు.

బిల్డింగు పద్ధతి సవరణ

245–

*3653–సర్వశ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్), చిక్కాల రామచంద్రరావు, ఎస్. చంద్ర బాబునాయుడు (కుప్పం), ఎస్ వేణుగోపాలాచారి (నిర్మల్), వై. రామకృష్ణుడు, బి. ముద్దుకృష్ణమానాయుడు, బి. గోపాలకృష్ణారెడ్డి:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) విద్యుచ్ఛక్తి వాడుకను గూర్చిన బిల్డింగు పద్ధతిని సవరించుటకు ఏదైనా ప్రతిపాదన కలదా;

(ఇ) ఎ.పి.ఎస్.ఇ.బి. వారు జారీ చేయు కంప్యూటరైజ్డ్ బిల్లులు చాలా తప్పులతో కూడియున్న విషయం మరియు వినియోగదారులు తగిన సాక్ష్యము చూపినప్పటికినీ వాటిని సవరించుటకు తమకు సాధ్యపడుటలేదని రివిస్యూ సిబ్బంది తెలిపిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో విద్యుచ్ఛక్తి బిల్లింగు పద్ధతిలో సామర్థ్యాన్ని పెంచడానికి, వాటిలోని తప్పులను సవరించుటకు తీసుకోదలచిన చర్యలేవి?

ముఖ్యమంత్రి తరఫున న్యాయశాఖామంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి):–

(అ) లేదండీ·

(ఆ) కంప్యూటరైజ్డ్ బిల్లులలో ఈ క్రింది కారణాలవల్ల కొన్ని తప్పులు ఉంటున్న మాట వాస్తవమే:

1· ఫీల్డ్ సిబ్బంది తప్పుడు మీటరు రీడింగులను అందజేయడం;

2· కంప్యూటర్‌కు సమాచారాన్ని అందించిన తేదీ తరువాత, వినిమయదారు చెల్లింపు కోసం కార్యాలయానికి వెళ్లిన తేదీకి ముందే వెళ్లకం చెల్లించడం;

3· వినిమయదారులు స్లాష్ పాసు పుస్తకాలను తమ వెంట తీసుకురాకుండా, తాము చెబుతున్న మాటలను విశ్వసించి చెల్లింపును అంగీకరించవలసిందిగా నిర్బంధం చేయడం;

(ఇ) రాష్ట్ర విద్యుత్ మండలి ఈ క్రింది చర్యలను తీసుకున్నది:

1· సరైన మీటరు రీడింగులను అందజేయవలసిందిగా ఫీల్డ్ సిబ్బందికి ఆదేశాలను జారీచేయడం·

2· విద్యావంతులైన లైను సిబ్బంది తగినంతమంది ఉన్నారా అనే అంశాన్ని సమీక్షించడం;

3· హైదరాబాదు, సికిందరాబాదు జంట్రనగరాలలోను, వరంగల్లు, విజయవాడ, విశాఖపట్టణం వంటి పట్టణాలలోను స్లాబు రేటు రూ·100/– నుండి 500/– వరకు ఉన్న వినియోగదార్ల విషయంలో రెండు నెలలకు ఒకసారి బిల్లులను తయారుచేసే పద్ధతిని ప్రవేశపెట్టడం·

శ్రీ సి· రామచంద్రరావు:– అధ్యక్షా, ఈ విద్యుత్ బిల్లులకు సంబంధించి కంప్యూటరైజ్డ్ బిల్లులు తయారు చేయడంలో అనేక అవకతవకలు వస్తున్నాయని మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు· అన్నీ ప్రాంతాలలోని వినియోగదారులకు చాలా కష్టం, నష్టాలు జరుగుతున్నాయి· అయితే దీనిమీద ఏమి చర్య తీసుకుంటున్నారు అంటే మేము ఆదేశాలు జారీ చేశాము అన్నారు· మేము మొదటి నుంచీ ఏమి అడిగామంటే విద్యుత్ వినియోగ బిల్లింగ్ విధానం సవరించే ప్రతిపాదన వుందా అంటే లేదన్నారు· అయితే గత సంవత్సరం ఇదే శాసన సభలో అప్పుడు విద్యుత్‌శాఖ మంత్రి రోశయ్యగారు సభకు అస్యూరెన్సు ఇచ్చారు· అప్పుడు కూడా అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నప్పుడు క్రొత్త విధానాలు ప్రవేశ పెడుతున్నాం అని చెప్పారు· రికార్డులు వున్నాయి· మీరేమో ఏమీ లేదంటున్నారు· రెండు రకాలుగా ఒకే గవర్నమెంట్‌లో మంత్రులు మారితే కాంట్రవర్శీ కనబడుతున్నది· రు· 100 లు బిల్లు వుంటే రు· 6 వేలో, రు· 7 వేలో కడుతున్నారు· అలా ఎన్ని కేసులమీద ఫిర్యాదులు అందాయి? ఎన్ని కేసులు కోర్టులో పెండింగ్‌లో వున్నవి? విద్యావంతులను వేస్తాము అంటే జరిగే పని కాదు· ఆదేశాలు జారీ చేశాము అంటే జరగదు· ఎన్నిసార్లు వర్షించినా ప్రజానీకం ఆందోళన చెందుతున్నారు· చాలా కష్టనష్టాలు జరుగుతున్నాయి·హైదరాబాద్, సికిందరాబాద్,

విశాఖపట్టణం, విజయవాడ అంటున్నారు. రెండు నెలలకు ఒకసారి బిల్లు ఇస్తున్నాం అంటున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రీడింగ్ తీసి ఈ ప్రజానీకానికి న్యాయం చేస్తారా? అలా అయితే సకాలంలో బిల్లులు వెళ్లించడానికి వీలు వుంటుంది. తప్పుడు బిల్లులు పడకుండా వుంటాయి. కాబట్టి ప్రతి నెల రీడింగ్ తీసుకోవాలి. రీడింగ్ తీస్తే ఎంత బిల్లు వుంటుందనేది వాళ్లకు తెలుస్తుంది. సంవత్సరానికి ఒకసారి స్లాబ్ విధానం మార్చండి. చాలా కష్టం, నష్టాలు ఎదుర్కొంటున్నారు. తప్పుడు మీటరు వస్తున్నది. మీటర్ రీడింగ్ ముందు తప్పు చూపిస్తూ వుంటే క్రొత్త మీటరు పెడితే అది కూడా తప్పు వస్తున్నది. వెయ్యి యూనిట్లు తిరిగేది రెండు వేల యూనిట్లు తిరుగుతున్నది. అనేకమైన అవకతవకలు జరుగుతూ వున్నాయి. ఇది చాలా సీరియస్ ఇస్యూ. మంత్రిగారు ఆలోచించాలి. దీనిమీద క్రొత్తవిధానం ప్రవేశపెట్టాలి. ప్రతినెలా రీడింగ్ తీసుకొని వినియోగదారులకు బిల్లు పంపించే విధానం ప్రవేశపెడతారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఇప్పుడు ఈ కంప్యూటరైజ్డ్ బిల్లింగ్ విధానం 1987-88వ సంవత్సరంలో ఇంట్రడ్యూజ్ చేయడం జరిగింది. ఇందులో వున్న తప్పులను, అలస్యాన్ని అరికట్టాలనే ఉద్దేశ్యంతో దీనిని ఇంట్రడ్యూజ్ చేశారు. కానీ ఇదంతా సంతృప్తికరంగా జరగలేదనే అంశాన్ని నేను ఒప్పుకున్నాను. ఒప్పుకోవడంతోపాటు దానిని కరెక్ట్ చేయడానికి తీసుకున్న చర్యలను కూడా సభముందు వుంచడం జరిగింది. దీనిని సవరించడంలో ఇంటనగరాలకు, అదే ప్రకారంగా విశాఖపట్టణం, వరంగల్, విజయవాడ, ఈ మూడు పెద్ద పట్టణాలలో మంత్లీ బిల్చేయడంవల్ల బాగా ఎఫెక్టివ్‌గా జరగడానికి వీలువుంటుందనే ఉద్దేశ్యంతో దానిని స్టెబిలైజ్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఇది ఇప్పుడు
10.30 స్టెబిలైజ్ అయిపోతుంది. It has been introduced in the Twin Cities of Hyderabad and Secunderabad as well as Vizag, Warangal and Vijayawada Urban areas. Here bi-monthly system is existing. The same system will be extended to other major towns within the State and all the other mistakes will be corrected.

శ్రీ బి. పెంచలయ్య (కోడూరు):– అధ్యక్షా, మంత్రిగారిని ప్రతినెల రీడింగ్ మీరు తీస్తున్నారా అని అడుగుతున్నాను. హైదరాబాద్‌లో 2 నెలలకు అంటున్నారు. టౌన్లలో కూడా ఇదేవిధంగా తీస్తున్నారా? దీనికి సంబంధించి ఎన్ని కేసులు కోర్టులో వున్నాయి? ఎన్ని పెండింగులో వున్నాయి. ప్రతినెల ఈ తప్పుడు బిల్వలన లక్షలాది రూపాయలు ప్రజలమీద భారం పడుతున్నది. దీనికి అనేకమయిన ఎగ్జమ్షన్స్ వున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతినెల రీడింగ్ తీసుకుంటారా అంటున్నారు. దీనికేమయినా సిస్టమ్ పెడతారా అంటున్నారు.

Sri D.K. Samarasimha Reddy:– To make it more effective only we have made it bi-monthly.

Mr. Deputy Speaker:– All right.

శ్రీ బి. పెంచలయ్య:– గత అసెంబ్లీలో కూడా ఇదేవిధంగా జరిగింది. ఇది వినియోగదారులకు న్యాయం కాదు. దీనిమీద నేను ఒక పిటిషన్‌ను పంపుతున్నాను.

(పిటిషన్‌ను ఉపసభాపతికి అందజేశారు).

తడ – ఇచ్ఛాపురం రోడ్డు

246–

*3792–శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (కోవూరు):– రోడ్లు, భవనముల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లా తడ నుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు రోడ్డు నిర్మాణమునకు అంచనా వ్యయమెంత;

(ఆ) విదేశీ సహాయం కొరకు కోరుటకై భారత ప్రభుత్వమునకు వ్రాసినారా;

(ఇ) ఈ పనిని ఎప్పటిలోగా ప్రారంభించి పూర్తిచేస్తారు?

రోడ్లు, భవనముల శాఖామంత్రి (శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి):–

(అ) నెల్లూరు జిల్లాలోని తడనుండి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం వరకు రోడ్డును వేయడానికి అయ్యే అంచనా వ్యయం రూ·730·00 కోట్లు·

(ఆ) అవునండీ· ప్రపంచ బ్యాంకు నుండి సహాయం అర్థించే నిమిత్తం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి, అభివృద్ధికి అయ్యే అంచనా వ్యయం/ప్రాజెక్టు అవశ్యకత, ఆర్థిక నోమత మొదలయిన అంశాలతో నివేదికను పంపవలసిందిగా కేంద్రప్రభుత్వ ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ కోరింది· ప్రాజెక్టు నివేదిక తయారు నిమిత్తం కన్సల్టెంటును నియమించ డానికి సంబంధించిన విషయాలు పరిశీలనతో ఉన్నాయి·

(ఇ) ఈ దశలో ఆ విషయం ఉత్పన్నం కాదు·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, ఈ ఎన్·హెచ్· 5 అనేది మనకు ముద్దాసును కలిపే రోడ్డు· ట్రాఫిక్ కంజెషన్ ఎక్కువగా ఐపోయింది· కోస్టల్ జిల్లాలలో పారలల్ రోడ్డు అవసరం అని దాదాపు 30 సంవత్సరాలనుండి అనుకుంటున్న విషయం· ఈ రోడ్డు ఫామ్ చేస్తే ఇది స్మోక్‌లెస్ ఏరియా కాబట్టి అక్కడవుంటే ఫిషర్‌మెన్‌ను, ఇతర పేదవారిని సురక్షిత స్థలాలకు తరలించడానికి వీలుంటుంది· ఫిష్, ప్రాన్ సముద్రంలో పట్టినవి ఎక్స్‌పోర్ట్ చేయడానికి మార్కెట్ ఫెసిలిటీస్ కల్పించడానికి ఈరోడ్డు చాలా ఉపయోగ పడుతుంది· నేను రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా వున్నప్పుడు ఢిల్లీకివోయి ప్రతిపాదన యిచ్చి వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ కావాలంటే వారు ప్రాజెక్టు రిపోర్టు అడిగారు· ఇంతవరకు వీళ్లు కన్సల్టన్సీ ఏజెన్సీకి ఫిక్స్ చేయాలి· వారు ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయాలి· ఫిక్స్ చేయడానికి టెండర్స్‌ను కూడా పిలువలేదు· కేంద్రప్రభుత్వం నుండి ఎప్పుడు మిమ్ములను ప్రాజెక్టు రిపోర్టు అడిగారు· ఇప్పటివరకు కనీసం కన్సల్టన్సీ ఏజెన్సీని ఫిక్స్ చేయడానికి టెండర్స్ ఎందుకు పిలవలేదు· 100 కోట్ల రూపాయలు 72 సం·లో అనుకున్నాము· ఇప్పుడు 730 కోట్ల రూపాయలు వుంటుంది· ఇంకా రెండు సంవత్సరాలు ఆలస్యం చేస్తే 1000 కోట్లు దాటుతుంది· ఎప్పుడు టెండర్స్‌ను పిలిచి కన్సల్టెన్సీ ఏజెన్సీని ఫిక్స్ చేస్తారు· ప్రాజెక్టు రిపోర్టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఎప్పుడు పంపుతారు? వరల్డ్ బ్యాంక్ సహాయం చేస్తామంటే, బిచ్చం పెడతాను అంటే తీసుకోకపోవడం న్యాయమా? ఎప్పుడు ఈ కార్యక్రమం చేస్తారు?

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– అధ్యక్షా, వారు చెప్పినట్లు ఈ కన్సల్టెన్సీ నియమించి ఎక్సపోరం సాగించాలంటే కనీసం 1 కోటి రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది· అలాగే

దీన్ని పూర్తిచేయడానికి సమగ్రమయిన నివేదికను తయారుచేయడానికి 6 నెలల నుండి సంవత్సరం పట్టవచ్చు· రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో ఈ డిపార్టుమెంట్‌కు వున్న బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకొని అది మా అధికారులతో కన్సల్టెన్సీ లేకుండా మా అధికారులను ఉపయోగించి రిపోర్టు తయారుచేయాలని ప్రభుత్వం నిశ్చయించింది· 6 నెలల నుండి 9 నెలల వరకు ఈ ప్రాజెక్టుకు సర్వే వ్యవహారం అంతా కొనసాగించడ జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– కన్సల్టెన్సీకి యివ్వకుండా డిపార్టుమెంటల్ ఆఫీసర్స్‌తో తయారుచేసి 3 నెలల్లో పంపుతామని ఎవరో చెప్పమని చెబితే దానికి చెబుతున్నారు· ఎవరో చెప్పమని చెబితే దానికి చెబుతున్నారు· ఎవరో మాట్లాడమని ఉండవచ్చు· నేను అంత దూరం పోవడం లేదు· మెయిన్ ఆన్సర్‌కు సప్లిమెంటరీకి తేడా వస్తుంది· కన్సల్టెన్సీ ఏజెన్సీ మెయిన్ ఆన్సర్‌లో వుంది· కానీ మా డిపార్టుమెంట్ వారితో తయారు చేయించుతామంటున్నారు· 730 కోట్ల రూపాయల ప్రాజెక్టు ఎస్టిమేషన్ ఉండగా, 1 కోటి రూపాయలు భర్చుపెట్టలేరా?

శ్రీ జె·సి·దివాకరరెడ్డి:– అధ్యక్షా, మరి మామగారికి తెలీయని విషయం లేదు· ఈ కన్సల్టెన్సీకి 1 కోటి యివ్వడం సర్వనది కాదు· సమంజసం కాదనే అభిప్రాయంతో అధికారులను పంపించి మాట్లాడడం జరిగింది· డిపార్టుమెంట్ టేకప్ చేస్తే ఒక కోటి రూపాయలు మీగిలినా మంచిదే అనే ఉద్దేశ్యంతో స్పష్టంగా చెబుతున్నాను· 6 నెలల నుండి 9 నెలల లోపు సమగ్రమయిన నివేదిక తయారుచేయించి కేంద్రప్రభుత్వానికి పంపడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ ఎమ్· రఘుమారెడ్డి:– ఇది మామ అల్లుడి సమస్య కాదు· మంత్రి, ప్రతిపక్ష నాయకుడి సమస్యగా చెబుతున్నాను·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– ఈ రోడ్డు 50 సీయోజకవర్గాలను టచ్ చేస్తూ పోతుంది· 50 మందికి యింటరెస్ట్ ఉంది· కాబట్టి ఇక్కడితో ఆపండి· జె·కె·రెడ్డిగారూ దయచేసి కూర్చోండి· బీజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో ఉండే మీరు డీవియేట్ అయితే నేనేమీ చేయాలి?

శ్రీ టి· సీతారాం(ఆముధాలవలస):– దివాకరరెడ్డిగారు సమాధానంలో మామగారికి తెలుసు అన్నారు· మామగారు అల్లుడుగారు కలిసి ఏమయినా ప్రయత్నం చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మామగారి కోఆపరేషన్ లేకుండా అల్లుడుగారు తయారు చేస్తారు·

247– సంచార నేత్ర వైద్యశాలలు

*2640–శ్రీ ఎ· మోహనరెడ్డి (మదనపల్లి):– వైద్య, ఆరోగ్యశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సంచార నేత్ర వైద్యశాలలను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయినచో, వాటిని ఎప్పుడు ప్రారంభిస్తారు?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):–

(అ), (ఆ) అంధత్వ నివారణా జాతీయ కార్యక్రమం క్రింద కడప, ఖమ్మం, విజయనగరం, నిజామాబాదు, నెల్లూరులలో 5 కంటి వైద్య జీల్లా సంచార యూనిట్లు పనిచేస్తున్నాయి·

శ్రీ ఎ· మోహన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ సంచార నేత్ర వైద్యశాలలు ప్రతిజిల్లాలో పెట్టడానికి పరిశీలించుతారా?

శ్రీ కె· రోశయ్య:– ఇది కేంద్రప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో పనిచేస్తున్నాయి· 1987–88, 88–89లో మరొక మూడు జీల్లాలలో ఆదిలాబాద్, అనంతపూర్, పశ్చిమ గోదావర్ జీల్లాలలో సాంక్షన్ చేయడం జరిగింది· వెంటనే ప్రారంభం చేయలేక పోవడం వలన, మరల భారతప్రభుత్వం వారినుండి ఎక్స్‌టెన్షన్ యివ్వమని అడుగగా, 15·7·91న ఆమోదించారు· ఇప్పుడు ఫైనల్‌గా పరిశీలనలో వుంది· 5, 3, 8 కేంద్రప్రభుత్వం ఆర్థిక తోడ్పాటుతో పనిచేస్తున్నాయి· అవికాకుండా మరో 8 మనరాష్ట్రప్రభుత్వ ఆర్థికతోడ్పాటుతో పనిచేస్తున్నాయి· ఇంకా మరికొన్ని అవసరమయితే పెంపుదల చేసేదానికి ప్రయత్నం చేస్తున్నాము·

మూసీనది వరదలో 12 మంది మృతి

248–

*5280–సర్వశ్రీ పి· ఇంద్రారెడ్డి, కె· వివేకానంద, బి· సీతారాం, బి· పెంచెలయ్య, కె· కళా వెంకట్రావు, చిక్కాల రామచంద్రరావు, ఎన్· చంద్రబాబునాయుడు:– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1991 సం· జూలై 9వ తేదీన మూసీనదికి వచ్చిన వరదలో దాదాపు పన్నెండు మంది కొట్టుకొనిపోయి మరణించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఎట్టి హెచ్చరిక చేయకుండానే పామయత్‌సాగర్ గేట్లు తొమ్మిదింటిని తెరిచిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఈ ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై ఎట్టి చర్య తీసికొన్నారు?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:–

(అ) నిజమేనండీ· 9–7–1991 తేదీన మూసీనది వరదలో 9 మంది కొట్టుకుపోయి, చనిపోయారు·

(ఆ) లేదండీ· పోలీసు కంట్రోలు రూంకు, ఇతర పోలీసు స్టేషన్లకు ముందుగా తెలియచేసిన తరువాతనే గేట్లను తెరవడం జరిగింది·

(ఇ) ఈ ప్రమాదానికి హైదరాబాదు మెట్రోపాలిటన్ కమిషనర్ధరా, మురుగుపారుదల మండలి అధికారులు బాధ్యులు కారు· ఏమైనప్పటికినీ ఈ విషయంపై విచారణ జరుపవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది·

40 శ్రీ పి· ఇంద్రారెడ్డి (చేవెళ్ల):– జూన్ 20వ తేదీన మూసీనదియొక్క పీమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటిమట్టము సుమారుగా 1563·5 అడుగుల వరకు చేరింది· జనరల్‌గా ఏమి జరుగుతుందంటే రిజర్వాయర్‌లో నీటిమట్టం 1564 అడుగులకు వస్తే, ప్రమాదము దగ్గరవుతున్నదని భావించవలసి వుంటుంది· అధికారుల నిర్లక్ష్యమువల్ల, జూన్ 26 నుండి జూలై 9వ తేదీ వరకు 1562 అడుగులకు నీరు వచ్చినప్పటికి కూడా నీటిని వదలినప్పుడు, ప్రమాద పరిస్థితిని అరికట్టాలనేది చూడకుండా, ఒక్కసారే 9 గేట్లను వదలిన వెంటనే జనరల్‌గా నీటిమట్టము పెరిగినప్పుడు, నీటిని నది నుండి బయటకు వదలకుండా, వుండే సాంప్రదాయం ఒకటుంది· అప్పుడు ఏమి చేస్తారంటే, వార్తా పత్రికలద్వారా, రేడియోలద్వారా, ప్రచారంచేసి, ప్రమాదపరిస్థితిని గురించి హెచ్చరించి, ప్రజలను ఎగువ ప్రాంతాలకు తరలించిన తరువాత, నీటిని వదులుతారు· ఇక్కడ అధికారుల నిర్లక్ష్యమువల్లనే, ఏ ముందు హెచ్చరికలు లేకుండానే ఒకేసారి 9 గేట్లు తెరవడం వల్ల, 8 రజీక కుటుంబాలు, ఒక ట్రాయిబల్ కుటుంబము నీటిలో కొట్టుకొని పోయాయి· 9 మంది మరణించిన తరువాత, టి·ఆర్·ప్రసాదుగారి నాయకత్వములో ఒక స్పెషల్ ఎంక్వయిరీ కమిటీని వేశారు· వారు కూడా అధికారులు తప్పు చేయలేదని రిపోర్టు ఇచ్చారు· 9 మంది చనిపోవడానికి కారకులైన అధికారులను సస్పెండ్ చేయండి· 9 మంది చనిపోతే ప్రభుత్వపరంగా ఏమి చర్య తీసుకోలేదు· 9 మంది చనిపోయినందుకు బాధ్యతను ఫిక్స్‌చేసి, అధికారులపై చర్యలు తీసుకోవలెనని మంత్రిగారిని కోరుతున్నాను· ఈ విషయం గురించి ఎస్·పి· గారికి కూడా చెప్పాము· ఎస్·పి· గారు ఒక స్టేట్‌మెంట్‌లో చెప్పారు· Mr. Bhaskara Reddy observed that sufficient advance notice was not, unfortunately, given at the time of releasing the water by the Hyderabad Metropolitan Water Works & Sewerage Board Officers. The Superintendent of Police, Ranga Reddy District gave a statement in the Press. పోలీసులకు తెలియజేశామని అంటున్నారు· ఎస్·పి·గారు ఏమంటున్నారంటే మాకు సమాచారము లేకుండానే నీటిని వదిలారని, అందువల్ల ప్రమాదము జరిగిందని ఎస్·పి·గారు సమాధానము ఇచ్చారు· అయితే మంత్రిగారి సమాధానములో ముందుగా పోలీసులకు చెప్పడం జరిగిందని చెబుతున్నారు· అది మంచిది కాదు· చచ్చిపోయిన వారికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను· చనిపోయిన కుటుంబ సభ్యులకు ఉపాధి సౌకర్యము కల్పించాలి· కారకులైన అధికారులపై వెంటనే సస్పెండు చేయుటకు చర్యలు గైకొనాలి·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– గౌరవ సభ్యులు ఇంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా During the current monsoon the first flash floods were received on 7th June, 1991 and the reservoir level rose to 1762.50 feet. Sir, full reservoir level is 1763.50 feet. About 1764 feet. 1764 అడుగుల వరకు ఫుల్ రిజర్వాయర్ లెవెల్ వుంటుంది· అంతవరకు మనం మెయింటెయిన్ చేయవచ్చు· వీ్ట్ నో డేంజర్ టు బండ్· అయితే 1762·50 అడుగులు 7–6–91లో వచ్చిన మాట వాస్తవమే· with no damage to the bund and the same level was more or less maintained till 3.00 A.M. on 9.7.91. The water level in the reservoir started building up after 3.00 A.M. on 9.7.91 and reached to full reservoir level by 6.00 A.M. on 9.7.91. ఇప్పుడు గౌరవసభ్యులు ఇంద్రారెడ్డిగారు ఏమన్నారంటే,

1752·50 అడుగుల నీటిమట్టము జూన్‌లో ఎప్పుడయితే మాశారో, అప్పటినుండి చేసినా లాభము కాకపోవు· ఎందుకంటే, ఫుల్ లెవెల్ ఎప్పుడయితే ఉదయం అకస్మాత్తుగా 3 గంటలకు వచ్చిందో, అప్పుడు చాలా త్వరగా చర్యలు తీసుకొన్నారు· The inflows into the reservoir were in the order of 30,000 cusecs and till 6.00 A.M. on 9.7.91 the reservoir level was at FRL and by 7.00 A.M. the level started rising above, the FRL. ఎప్పుడయితే ఎఫ్·ఆర్·ఎల్·కు మీద లెవెల్ రైజ్ అవుతూ వుండేదో ఆ లెవెల్Thereby it warranted to take action to release flood waters so as to ensure the safety of dam structure. Hence the Section Officer in charge of Himayathsagar contacted the Police Control Room, Hyderabad at 7.00 A.M. and also other Police Stations viz., Rajendranagar P.S. at 7.50 A.M. Kulsumpura P.S. at 7.07 A.M. and Chaderghat P.S. at 7.10 A.M. and Afzalgung P.S. at 7.15 A.M. and informed of the likely flood discharge into the Musi River. This information was given to the Police authorities in order to alert and warn the people along the river coast to reach safer places. 5వ తేదీన గేట్లు ఒక్కసారే తెరిచారని అన్నారు· అది వాస్తవము కాదు· The Section Officer released 2,740 cusecs of water by opening two gates of four feet height at 8.00 A.M. This discharge would hardly build up the level in Musi River for about one feet depth and might not pose any danger and a person without any physical disability could cross the river without any difficulty. At 9.00 A.M. on 9.7.91 three more gates were lifted for four feet height and the discharge was of the order of 6,865 cusecs. This action was taken first as the water level in Himayathsagar was rising suddently. The water level in the reservoir was at 1764.80 ft. at 9.00 A.M. as against the FRL of 1763.50 ft. At 11.00 A.M. four more gates were lifted. మొదట రెండు తెరిచారు· తరువాత 3 తెరిచారు· ఆ తరువాత మరల 11 గంటలకు the total nine gates were in lifted condition by four feet height allowing discharge of 15,249 cusecs. The flood gates were opened during day time and after prior intimation to the Police Department. We have taken prompt action to alert the people along the Musi River Coast limits in the City. యింకో విషయం ఏమంటే, This is according to three men Committee Report. After 1970 floods the total discharge...

Sri Ch. Vidyasagara Rao:- Sir, I am on a point of order. If there is such a lengthy and voluminous answer the Minister is supposed to place the answer on the table of the House. టేబుల్‌మీద ఆన్సర్ పెడితే బాగుంటుంది· ఇంతసేపు ఆన్సర్ చెబుతూ పోతూ వుంటే····

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాను. విద్యాసాగరరావుగారు 9 గేట్స్ ఒకేసారి తెరచారని అడిగారు, 9 ఒక్కసారే తెరవలేదు. 2 గేట్స్ ఒకసారి, 3 గేట్లు ఒకసారి, తరువాత 11 గంటలకు 4 గేట్లు తెరచారు. మొత్తం 9 గేట్లుద్వారా ఇన్ని క్యూసెక్కుల నీరు వోయింది. అసలు దీని కెపాసిటీ పురానాపూల్ దగ్గర.....

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):– మీరు 9 గేట్లు తీశారో లేదో అది వదలి వెట్టండి. అన్నింటికన్నా ముఖ్యమైంది. ఈ వనివోయిన 12 కుటుంబాలకు నష్టపరిహారము ఎంత ఇస్తారు? ఇది చెప్పాలి? ఆ గ్రంథమంతా ఎందుకు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– ఒకసారే 9 గేట్లను తెరచే సాంప్రదాయం ఏనాడూ లేదు. వోలీసుకు ఇన్‌ఫర్మేషన్ లేదు. ఎస్.పి.గారు తనకు సమాచారము లేదని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి, త్రీమ్యాన్ కమిటీకి ప్రాణం విలువ తెలియదా? తొమ్మిది మంది వనివోతే – మేము కోరేది ఏమంటే, 11 ఎ.ఎం.వరకు రజకులు గుండుమీద కూర్చొని మా జీవితాలను రక్షించండి. మా జీవితాలను రక్షించండని 6 గంటల వరకు మొరవెట్టుకున్నప్పుడు, స్థానిక ప్రజలు వోయి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుకు వోయి చెప్పారు. రజక కుటుంబాలు కొట్టుకొని వోతున్నాయని అంటే, 'కొట్టుకొని వోతున్నాయా' అని చెప్పి, మొత్తం 4 గేట్లు తెరచారు. ఇంత నిర్లక్ష్యంగా ప్రవర్తించిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీరును డిస్మిస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– టి.ఆర్.ప్రసాద్ అధ్వర్యములో ఎంక్వయిరీ కమిటీని వేశారు. వారు డిటెయిల్డ్ రివోర్టు కూడా ఇచ్చారు. వోలీసు ఎఫ్.ఐ.ఆర్.లో ఎంటర్ అయింది. వోలీసువారు వోయారు. మెకులు పెట్టి పబ్లిసిటీ చేశారు. మూసీరివర్‌కు అటూ, ఇటూ, వేల కుటుంబాలు వుంటాయి. వాళ్లెవరూ చావకుండా, వీళ్లే చావడానికి కారణం ఏమి వచ్చింది? యింకో విషయం ఏమంటే మూసీకి అక్కడా ఇక్కడా...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. ఇంద్రారెడ్డి.– మనుషుల ప్రాణాలతో చెలగాటమాడుతారా? మీరు....

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారాం:– నా మనవి ఏమంటే, 9 మంది వారు వనివోయారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా? ఇవ్వకవోతే ఫ్యామిలీకి లక్ష చొప్పున మంత్రిగారు ఎక్స్‌గ్రేషియా ఇస్తారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఎక్స్‌గ్రేషియా కలెక్టరుగారు ఇచ్చారు. 5 వేలు, 5 వేలు చొప్పున 8 మందికి ఇచ్చారు. ఒకరికి 2 వేలు మాత్రమే ఇచ్చారు. ఎవరయితే వనివోయారో వారి కుటుంబాలకు ఉద్యోగాలు ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగము ఇచ్చే ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

Sri P. Indra Reddy:- The Minister is going on defending the Officers.

Sri T. Seetharam:- Sir,

Sri M. Narasimha Reddy:- Will you please listen to me or not?

Mr. Deputy Speaker:- Do you want answer or not?

Sri M. Narasimha Reddy:- Do you want answer or not? If you want answer let me tell.

(Interruptions)

Sri M. Narasimha Reddy:- If you do not want my answer, I will not answer further.

ఖనిజహక్కుల పన్ను చట్టం

249–

*3093–సర్వశ్రీ వి· శివరామకృష్ణారావు(బద్వేల్), సి· దాస్· (సత్యవేడు), టి·పురుషోత్తమరావు, కె· సాయిరెడ్డి(హుజూరాబాద్):– గనుల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సుప్రీమ్‌కోర్టు ఇంతకుపూర్వము యిచ్చిన తీర్పుననుసరించి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం గనుల హక్కుల పన్నుచట్టాన్ని కొట్టివేసిన విషయము వాస్తవమేనా;

(అ) అయినచో, దీనివలన రాష్ట్రానికి జరిగిన రెవిన్యూ నష్టమెంత;

(ఇ) ఈ దుస్థితిని అధిగమించుటకు ప్రభుత్వము తీసికొన్న చర్యలేమి?

గనులు, భూగర్భ శాఖమంత్రి (శ్రీ ఎమ్· జానకీరాం):–

(అ) అవునండీ·

(అ) సంవత్సరానికి దాదాపుగా రూ· 45 నుండి 50 కోట్లవరకు ఉంటుంది·

(ఇ) హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో చాఇలుచేసిన స్పెషలు లీవు పిటీషనును కొట్టివేసింది· ఎస్·ఎల్·పి·పై జారీఅయిన ఉత్తరువులకు వ్యతిరేకంగా దరిమిలా చాఇలుచేసిన రెవ్యూ పిటీషనును కూడా సుప్రీంకోర్టు అనుమతించలేదు· సెస్సు విధించి వసూలు చేయడానికి ఖనిజ హక్కు పన్ను వసూలు చేయడానికి రాష్ట్రప్రభుత్వానికి వీలు కల్పిస్తూ 1957, గనులు, ఖనిజాల (క్రమబద్ధీకరణ, అభివృద్ధి) చట్టంలోని సంబంధిత నిబంధనలను సవరించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాసింది· అందుకుగాను, ఖనిజాలపై ఏదేని అదనపు దిగుమతి లేదా భూమిపన్ను మొదలైనటువంటి వాటిని రాష్ట్రప్రభుత్వం విధించరాదని కేంద్రప్రభుత్వం తెలియచేసింది· దరిమిలా బొగ్గుపై రాయల్టీ రేటును కేంద్రప్రభుత్వం సవరించింది· ఇందువల్ల రాష్ట్ర ఆదాయం చెప్పుకో తగినంతగా పెరుగుతుంది·

శ్రీ సి·దాస్:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన విషయంలో – ఈ హైకోర్టులో రిజక్టు చేసారు· దానివల్ల సంవత్సరానికి 45 కోట్లనుంచి 50 కోట్లవరకు నష్టం అని చెప్పారు· తరువాత సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసారు· సుప్రీంకోర్టు కూడా రిజక్టు చేసింది· మళ్లీ స్పెషల్ పిటీషను పెట్టారు· అదీ కూడా కొట్టివేసారు· తరువాత గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటును అడిగిందని మంత్రిగారు చెప్పారు· అడిగినప్పుడు వారు ఏమీ చేసారంటే – మీరు ఈ రూల్‌ను మార్చుకోమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది· ఈ రూల్‌ను అమెండు చేసారా? రూలును మార్చుకోమని చెప్పి ఎంతకాలం అయింది· దీనివల్ల ఎంత నష్టం జరిగింది· నా అంచనా ప్రకారం 200 కోట్లు గవర్నమెంటుకు నష్టం జరిగింది· అది వాస్తవమా?

శ్రీ ఎమ్· జానకీరాం:– లేదు· 45 కోట్లనుంచి 50 కోట్ల వరకు జరిగిందని ముందే చెప్పాను· దానికి మళ్లీ కేంద్రప్రభుత్వంవారు రాయల్టీ పెంచడం జరిగింది· ఇదివరకు సింగరేణి కాలరీస్‌లో 40కోట్లు వచ్చేది – సెస్‌లు, రాయల్టీస్ అన్నీ కలిపి· ఇప్పుడు పెంచిన దానివల్ల 125 కోట్లు వస్తుంది· 5 రూపాయలు ఉన్న రాయల్టీని 70 రూపాయలు చేసారు· అదేవిధంగా అన్ని మినరల్సుకు పెంచబోతున్నారని కేంద్రప్రభుత్వంవారు మాకు చెప్పడం జరిగింది· ఈ రాయల్టీ నుంచి కొంత భాగాన్ని గ్రామ పంచాయతీలకు, మునిసిపాలిటీలకు – ఆ లోకల్ బాడీలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌ను డెవలప్ చేయడానికి మేము ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాము·

శ్రీ సి·దాస్:– ఎంత కాలం పడుతుంది?

శ్రీ ఎమ్· జానకీరాం:– అతిత్వరలో

250– సీనరేజ్ ఛార్జీలు వసూలు

*3392–శ్రీ డి· చినమల్లయ్య:– పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విసయములు తెలిపెదరా:

(అ) రోడ్లు, కల్వర్టులు, మొరము, కంకర మున్నగునటువంటి గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సెస్సు, సీనరేజ్ ఛార్జీలు వసూలు చేయుటకు ఏమైనా నియమాలు కానీ, ఆచారం కానీ మనరాష్ట్రంలో ఉన్నవా;

(ఆ) అయినచో, మనరాష్ట్రంలో ఏ పద్ధతిలో వసూలు చేయుచున్నారు;

(ఇ) 1989–90 సంవత్సరములో సెస్సు, సీనరేజ్ ఛార్జీల క్రింద వసూలుచేసిన మొత్తమెంత; ఏ శాతా పద్దుల క్రింద సదరు మొత్తాన్ని జమచేసి, ఖర్చుచేస్తున్నారు?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ జలగం ప్రసాదరావు):–

(అ) అవునండీ, జిల్లా బోర్డు చట్టాలలోని నిబంధనల క్రింద మినరల్ సెస్సు, సీనరేజి రుసుములను వసూలు చేయడం జరుగుతున్నది· ఇలా వసూలు చేసిన మొత్తాలను, రోడ్లు, కల్వర్టులు వంటి వాటికి అదనంగా భవనాల నిర్మాణం, గ్రామీణ డిస్పెన్సరీలు, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి వివిధ కార్యక్రమాలకోసం పంచాయతీరాజ్ సంస్థలు వినియోగిస్తాయి

(ఆ) మినరల్స్, అద్దాలు సీనరేజీ రుసుములపైన సెస్సును ఆంధ్రప్రాంతంలో అయితే రూపాయకి 37 పైసల వంతున, తెలంగాణా ప్రాంతంలో అయితే రూపాయకి 25 పైసల వంతున విధించడమవుతున్నది· దీనిని గనులు, భూగర్భ శాఖ వసూలుచేసి, జిల్లా ప్రజా పరిషత్తు ఖాతాపద్దుకు జమ చేస్తున్నది· ఈ సెస్సును ఆ తర్వాత గ్రామ పంచాయతీలు, మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులకు ఈ క్రింది దామాషాలో కేటాయించడం జరగుతున్నది:

	తెలంగాణా ప్రాంతం		
	ఆంధ్రప్రాంతం	ఆదీలాబాదు, కరీంనగర్, ఖమ్మం·	ఇతర జిల్లాలు
గ్రామ పంచాయతీలు	0·15 పైసా	రూపాయలో 12 శాతం·	0·12 పైసా·
పంచాయతీ సమితులు(ఎంపిపిలు)	0·12 పైసా·	రూపాయలో 28 శాతం·	0·08 పైసా·
జిల్లాపరిషత్తులు (జడ్పిపిలు)	0·10 పైసా·	రూపాయలో 60 శాతం·	0·05 పైసా·
	0·37 పైసా·		0·25 పైసా·

సీనరేజీ రుసుమును సంబంధిత గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులకు 60:40 దామాషాలో కేటాయించడం జరుగుతున్నది·

(ఇ) గనులు, భూగర్భ శాఖ రూ· 6·24 కోట్ల మొత్తాన్ని వసూలు చేసి, జిల్లా ప్రజాపరిషత్తు నిధులు/గ్రామ పంచాయతీ నిధులకు జమ చేసింది· ఈ మొత్తాల నుండి చేసిన ఖర్చుల వివరాలను అన్ని గ్రామ పంచాయతీలు, మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తుల నుండి పొందవలసి ఉంది· వివరాలు పంపవలసిందిగా పై సంస్థలను కోరడమైనది· ఆయా పంచాయతీ రాజ్ సంస్థలనుండి సమాచారం అందిన పిదప దానిని విధిగా అందచేయడం జరుగుతుంది·

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, ఈ సెస్ విషయంలో మంత్రిగారు చెప్పిన సమాధానంతో నేను తృప్తి పడడం లేదు· ఈ సెస్ వసూలు అయ్యేటటువంటి మినరల్ సెస్ క్రింద లెక్క పెట్టుకొంటున్నారు· కాని ప్రత్యేకంగా రోడ్లు, కల్వర్టులు, మొరం, గ్రావెల్ వంటి వాటిపైన గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సెస్సు, సీనరేజీ ఛార్జీలను వసూలు చేస్తున్నారు· దాదాపు 37%, 40% వసూలు చేస్తున్నారు· ఇది మేము తిరిగి గ్రామ పంచాయతీలకు జమ కడతామని చెప్పారు· ఏ ఒక్క గ్రామ పంచాయతీకి లేదా కరీంనగర్ జిల్లా పరిషత్‌కు జమ అయినట్లు మాకు ఏమీ సమాచారం అందలేదు· ఒకవేళ జమ అయినట్లయితే కరీంనగర్ జిల్లాపరిషత్ ఎంత జమ అయింది· అది గ్రామ పంచాయతీలకు ఎంత చేరింది అనేటటువంటి వివరన ఇప్పుడు మీ దగ్గర ఉంటే చెప్పండి లేకపోతే తెప్పించి అయినా మా టేబులుమీద పెట్టించే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను· ఈ

గ్రామ పంచాయతీలకు, మండల ప్రజాపరిషత్‌లకు, జిల్లా ప్రజాపరిషత్‌లకు అక్కడికీ, ఇక్కడికీ చాలా తేడా పెట్టారు. అక్కడ గ్రామపంచాయతీలకు 15 పైసలు ఇస్తే ఇక్కడ 12 పైసలు ఇస్తున్నారు. ఈ తేడా ఎందుకు పెట్టారు? దీనిని తీసివేసి మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఒకే పద్ధతి అన్వయించే ఏర్పాట్లు చేస్తారా? ఇప్పుడు ఏ జిల్లాకు ఎంత వసూలు అయింది. ఏ జిల్లాలో ఎంత జమ అయింది. పంచాయతీలకు ఎంత జమ అయింది. మండలాలకు ఎంత జమ అయింది, జిల్లా పరిషత్‌లకు ఎంత జమ అయింది అనే వివరమైనటువంటి రిపోర్టును మా టేబులు మీద ఉంచుతారా?

శ్రీ జలగం ప్రసాదరావు:– అధ్యక్షా, 1989–90లో కరీంనగర్ జిల్లాకు 2·11 లక్షల రూపాయలు జమ అయింది. ఆంధ్రా స్థాంతానికి, ఇతర ప్రాంతాలకు సీనరేజి రేట్లలో తేడాలు ఉన్నాయి. ఆంధ్రా ప్రాంతంలో 15 పైసలు చొప్పున ఆదిలాబాదు, కరీంనగర్, ఖమ్మంలలో రూపాయికి 12 పైసల చొప్పున, ఇతర జిల్లాలలో 12 పైసల చొప్పున గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరుగుతున్నది ఏ ఏరియాలో అయితే ఖనిజాలు ఎక్కువ ఉన్నాయో ఆ ప్రాంతాలకు ఆ దామాషా ప్రకారం కేటాయించడం జరిగింది జిల్లా పరిషత్‌లకు కేటాయించిన డబ్బు అందలేదని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్‌లకు, మండల ప్రజా పరిషత్‌లకు గ్రామ పంచాయతీలకు ఎక్కడెక్కడ ఏవిధంగా అందించి జిల్లా ప్రజాపరిషత్‌లను లెక్క అడగడం జరిగింది. అది రావడంతో గౌరవనీయులైన శ్రీ వినసుల్లయ్యగారికి పంపస్తానని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వినమల్లయ్య:– అధ్యక్షా, ఇది మినరల్స్ సెస్ అని అనుకొంటున్నారు. మినరల్స్ సెస్ అయితే బొగ్గు గనులు ఉన్నటువంటిచోట ఇతర గనులు ఉన్నచోట వసూలు అవుతుంది. అక్కడ పంచాయతీలకు ఎక్కువ ఇవ్వాలి. నేను అనేది మినరల్స్ సెస్ కాదు. కాంట్రాక్టర్లు పనిచేస్తున అని నేను క్లియర్‌గా చెప్పాను. మొరం, కంకర, కల్వర్టు, రోడ్డు, ఇసుక – ఇటువంటివాటిపైన కాంట్రాక్టరు దగ్గర వసూలు చేస్తున్నారు. అది అక్కడ వసూలు అయ్యే సెస్ కాదు. ఈ సెస్ కాంట్రాక్టర్ల దగ్గర వసూలు చేసేది. కాంట్రాక్టర్లు దివాళా తీస్తున్నారు. పోనీ వారు దివాళా తీస్తున్నారా లేక బాగు పడుతున్నారా అనేది వేరే విషయం. ఆ ఆదాయం ఎక్కడికో పోతున్నదనేది నాకు ఉన్నటువంటి బాధ. ఇది ఇక్కడ జమ చేయడం లేదు. ఇప్పుడు మంత్రిగారు మినరల్ సెస్‌యొక్క అన్నారు ఇచ్చారు. ఈ సెస్ యొక్క అభిప్రాయాన్ని ఏమాత్రం కనుక్కోలేదు. పూర్తిగా వివరాలు సేకరించి మాకు సమాధానం ఇప్పించవలసిందిగా తమద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ ఇన్ఫర్మేషను ఫర్నిష్ చేయండి.

శ్రీ జలగం ప్రసాదరావు:– సీనరేజి సెస్ మొత్తం కలిపి స్టేటుమెంటులో చూపించబడింది. 8·47 లక్షల రూపాయలు దీనిక్రింద వసూలు చేయడం జరిగింది. దీనిని కూడా ప్రత్యేకంగా జిల్లా ప్రజా పరిషత్‌లకు, మండల ప్రజాపరిషత్‌లకు, గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరిగింది. రిలవెంటు వివరాలు మొత్తం ఏ గ్రామ పంచాయతీకి, ఏ మండలానికి, ఏ జిల్లా ప్రజాపరిషత్‌కు ఏవిధంగా కేటాయించింది.....

శ్రీ డి. వినమల్లయ్య:– నేను అనే సెస్ మీరు గమనించండి. మినరల్ సెస్ వేరు. కాంట్రాక్టర్ల దగ్గర వసూలు చేసేది వేరు. ఈ సెస్‌ను గ్రామ పంచాయతీలకు, మండలాలకు జమ కడుతూ ఉంటే ఈ సెస్ యొక్క వివరాలు – రాష్ట్ర లెవెల్‌లో – 23 జిల్లాలలో – తరువాత మా జిల్లాలో – మండలాల, పంచాయతీలతో వివరంగా మా ముందు పెట్టించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ జలగం ప్రసాదరావు:- పేపర్సు టేబుల్‌మీద లెయిడ్ చేస్తాను· 11·0C

ఉ·___

శ్రీ డి· చినమల్లయ్య:- స్పీకరుగారు అన్యాయం జరిగిపోతున్నది· అక్కడ పనులు జరగడం లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమి చేద్దామంటారు?

శ్రీ డి· చినమల్లయ్య:- టేబుల్ మీద పెట్టిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇన్‌ఫర్మేషన్ ఫర్‌నిష్ చేస్తామన్నారు·

19-9-91 తేదీనుండి వాయిదా వేయబడిన ప్రశ్న

BALANCING RESERVOIRS ON SRISAILAM RIGHT BRANCH CANAL

157-

*3175-(B)-Q.- Sri K. Subba Reddy(Koyalkuntla):- Will the CHIEF MINISTER be pleased to state:

(a) whether any Balancing Reservoirs are proposed along the Srisailam Right Branch Canal; and

(b) if so, the places where they are proposed and the time by which the said Balancing Reservoirs are going to be commenced?

Sri K. Rosaiah:-

(a) Yes Sir.

(b) There are (1) Gorakallu Balancing Reservoir between KM 50.22 and KM 53.40 and

(2) Owk Balancing Reservoir between KM 113.234 to KM 116 of Srisailam Right Branch Canal. The work on the balancing reservoirs would be commenced during 1992 after the geo-technical investigations are completed.

శ్రీ కె· సుబ్బారెడ్డి:- శ్రీశైలం రైట్ బ్యాంచ్ కెనాల్‌మీద బ్యాలెన్సింగు రిజర్వాయర్లు నిర్మించాలని - కాలువ త్రవ్వినా ఎగ్గికల్చరు పర్పస్‌కు అవకాశంలేదని - శ్రీశైలం రైట్ బ్యాంచ్ కెనాల్‌మీద బ్యాలెన్సింగు రిజర్వాయర్ల నిర్మాణ నిమిత్తం ఇన్వెస్టిగేషను చేయించి తెలుగుదేశం ప్రభుత్వం క్లియరెన్సు యిచ్చింది· రామభద్రుని చెరువు క్రింద ఇన్వెస్టిగేషను

చేయించి క్లియరెన్సు యిస్తారా ... The reason The answer here is: "The work on the balancing reservoirs would be commenced during 1992 after the geo-technical investigations are completed." సంబంధించి గవర్నింగ్ కౌన్సిల్ పెట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం యివి ఇన్వెస్టిగేట్ చేయించి క్లియరెన్సు యిచ్చింది. గవర్నమెంటు యొక్క చిత్తశుద్ధిని శంకించవలసి వస్తున్నది. బ్యాలెన్సింగు రిజర్వాయర్లు పెండింగులో ఉన్నప్పుడు కాలువలు త్రవ్వుతున్నారు. జీయో టెక్నికల్ ఇన్వెస్టిగేషను రిపోర్టు ఎప్పుడు వస్తుంది. మీ ప్రభుత్వము ఏమి చేయాలనుకుంటున్నది? ఎప్పుడు ప్రారంభిస్తారు? బ్యాలెన్సింగు రిజర్వాయర్ల నిర్మాణము ఎప్పుడు చేపడతారు?

శ్రీ కె. రోశయ్య:– రెండు రిజర్వాయర్లు నిర్మాణము జరుగుతాయి. రెండూ ఉన్నాయి. శ్రీశైలం రైట్ బ్యాంచ్ కెనాల్ టోటల్ స్కీములో యివి కలసి ఉన్నాయి. వారు సరిగా అర్థము చేసికోలేదో – లేక నేను చెప్పడంలో వ్యత్యాసము ఏమైనా ఉందో – గోరకల్లు బ్యాలెన్సింగు రిజర్వాయరు 120 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే పథకం – అది ల్మెమ్నోన్ ఏరియా. అక్కడ వాటరు క్రిందకు వెళ్లిపోతుంది. జీయో టెక్నికల్ ఇన్వెస్టిగేషను రిపోర్టుకోసం ఎదురు చూస్తున్నాము. అయితే వాటి కోసము ఆగకుండా పనులు ఆగకుండా ప్రీ. క్వాలిఫైడ్ టెండర్సు పిలవబోతున్నాము. ఓక్ బ్యాలెన్సింగు రిజర్వాయరుకు సంబంధించి – 15-10-91వ తేదీలోగా టెండర్సు పిలవడం జరుగుతూంది. As far as Owk is concerned, the work will be grounded in May-June, 1992. గోరకల్లు బ్యాలెన్సింగు రిజరర్వాయరు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. వెనుకకు వెళ్తూంది అని అన్నారు. 120 కోట్ల రూపాయలతో నిర్మించే బ్యాలెన్సింగు రిజర్వాయరు విషయంలో తగునైన చర్యలు తీసుకోకుండా చేస్తే రేపు తిరిగి మీరే క్వశ్చను వేస్తారు. అక్కడ ల్మెమ్నోను ఉన్న కారణంగా ఆలస్యము జరుగుతున్నది. జీయో టెక్నికల్ ఇన్వెస్టిగేషను రిపోర్టు గురించి ఆగకుండా ప్రీక్వాలిఫైడ్ టెండర్సును పిలవాలని ప్రభుత్వం ఆలోచన చేసింది.. ఎ.పి. 2 పోగ్రాము క్రింద వరల్డ్ బ్యాంకు నిధులు ఉన్నాయని ప్రభుత్వం జాప్యము చేయదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారెడ్డి:– జీయో టెక్నికల్ ఇన్వెస్టిగేషను రిపోర్టు వ్యతిరేకంగా వస్తే అల్టర్నేటివ్‌గా రామభద్రుని చెరువు రిజర్వాయరు నిర్మాణము చేపడతారా?

శ్రీ కె. రోశయ్య:– రామభద్రుని చెరువు గురించి లేదు. ల్మెమ్నోను ఉన్నదని రిపోర్టు వస్తే దానికి రక్షణ ఎట్లాగు కల్పించాలి. ఏ విధముగా నీరు క్రిందికి పోకుండా ఉంటుందనే విషయాలమీద ఆలోచన చేయడం జరుగుతుంది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఏ విధముగా చేద్దామనే ఆలోచన చేస్తాము.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:– 1981 సంవత్సరములో శాంక్షను అయిన తరువాత యింతవరకు జీయో టెక్నికల్ ఇన్వెస్టిగేషను రిపోర్టు ఎందుకు తెప్పించుకోలేదు? రిపోర్టు తెప్పించుకోవడంలో ఎందుకింత జాప్యము జరిగింది. ప్రభుత్వము ఉద్దేశ్యము ఏదైతే ఉందో– దీనిని పోస్టుపోను చేసుకుంటూ వస్తున్నారు. వౌండేషను నోను ముఖ్యమంత్రిగారు వేసిన తరువాత కూడా చాలా జాప్యము జరిగింది. శ్రీశైలం రైట్ బ్యాంచ్ కెనాల్ మీద అది కాకపోతే – రామభద్రుని గ్రామంవద్ద రిజర్వాయరు కట్టడానికి వీలు ఉంటుంది.

శ్రీ కె· రోశయ్య:– గతములో జాప్యము జరిగితే జరిగి ఉండవచ్చు· యిప్పుడు జాప్యము చేసే ప్రశ్న లేదు· త్వరితగతిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది· రెండింటికి ఎస్టిమేట్ తయారు చేసినారు· రెండింటిలో – గోరకల్లుకు సంబంధించి వీ క్వాలిఫైడ్ టెండర్సు పిలవడం జరుగుతుంది· ఓక్‌కు సంబంధించి టెండర్సు పిలవడం జరుగుతున్నది· 15th October, 1991 is the last date for calling for the Tenders. వర్కు గ్రౌండు చేయడం జరుగుతున్నది·

శ్రీ కె· రాంభూపాల్‌రెడ్డి:– 10 సంవత్సరాల నుంచి ఒక రిపోర్టు రావడానికి టైము తీసుకున్నారు అంటే – ఎట్లాగు? మభ్యపెట్టడానికి చేస్తున్నారు····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యిప్పుడు మంత్రిగారు తొందరగా చేస్తామని చెబుతున్నారు·

శ్రీ కె· రోశయ్య:– 10 సంవత్సరముల నుంచి అని అంటే – 1981 సంవత్సరములో సి డబ్ల్యు సి క్లియరెన్సు రావడం – ఆ తరువాత ఎస్టిమేట్స్ తయారు చేయడం, ఆ తరువాత వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సు తీసుకోవడం జరిగింది· ఈ రిపోర్టు గురించి యిటీవలనే అడగడం జరిగింది· టైమ్‌లోను ఉంది నిర్మాణము జరిగితే నీరు క్రిందకు పోతుందనే భయంతోనే రిపోర్టు అడగడం జరిగిందని మనవి చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టు గురించి 10 ఏండ్ల నుంచి ఉన్నారంటే –

శ్రీ కె· రోశయ్య:– ఇప్పుడు ఈ ప్రభుత్వము జాప్యము చేయదు అని మనవి చేస్తున్నాను· అక్టోబరులోనే రిపోర్టు రావచ్చు· మరల చెప్పి సాధ్యమైనంత తొందరలో రిపోర్టు తెప్పించడానికి ప్రయత్నం చేస్తాను·

శ్రీ కె· రాంభూపాల్‌రెడ్డి:– అక్కడ రెండు ఓల్డ్ టాంక్సు ఉన్నాయి· రెండు పెద్ద వెరువులు గత 50 ఏండ్లుగా ఉంటున్నవి· అందులో నీరు క్రిందికి పోవడంలేదు···గత 50 ఏండ్లుగా నీరు ఉన్నప్పుడు –

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తరువాత ఏదైనా పొరపాటు జరుగుతుందేమోనని ఫీజుబులిటీ రిపోర్టు తెప్పించుకుంటున్నారు···

శ్రీ కె· సుబ్బారెడ్డి:– బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లేకుండా కెనాల్ ఫంక్షన్ చేయదు· 11·10
బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కట్టకుండా, ఇక్కడ ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెచ్చి, ఉ·
కెనాల్‌ను వూరికే త్రవ్వితే ప్రయోజనం లేదు· ఆ విధంగా ఎందుకు చేశారు? ఎన్·ఆర్·బి·సి·
కెనాల్‌ను మైలవరమ్ రిజర్వాయర్‌లో కలుపుతున్నారా లేదా?

శ్రీ కె· రోశయ్య:– ఇందాకనే చెప్పాను· ఎన్·ఆర్·బి·సి· స్కీము మొత్తంలో ఈ రెండు రిజర్వాయర్సు చాలా ముఖ్యమైనవి· ఇది ఇంక్లూడయి వున్నాయి· ఇవి ఇంక్లూడు కాకుండా నిర్మాణం చేసే ప్రశ్నే లేదు·

శ్రీ కె· సుబ్బారెడ్డి:– ఎన్·ఆర్·బి·సి· కెనాల్‌ను జమ్మలమడుగు దగ్గర మైలవరం రిజర్వాయర్‌లో కలుపుతున్నారా లేదా?

Sri K. Rosaiah:- That will be done.

సారాబట్టీలలో కాలుష్య నియంత్రణాపద్ధతులపై రుణసహాయము·

250–ఎ

5446–(ఇ)–సర్వశ్రీ పి· నాగేశ్వరరావు, వి· నారాయణరావు (మునుగోడు), కె· భిక్షం, మహ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్):– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) మన రాష్ట్రంలో కాలుష్యనీయంత్రణ సౌకర్యాలను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ఒక్కొక్క డిస్టిలరీకి రూ· 25·00 లక్షల గరిష్ట పరిమితి మేరకు రుణసహాయం అందజేయడానికి ప్రభుత్వం 10–5–91 తేదీ గల ఎం·ఎస్·నెం· 415 జి·ఓ·లో ఆదేశాలను జారీ చేసిన విషయం నిజమేనా;

(ఆ) పై జి·ఓ·ను అమలు పరచని కారణంగా అనేక కాలుష్య నియంత్రణ ప్లాంట్లు ఇంకా పూర్తికాని విషయం కూడ నిజమేనా?

(ఇ) అయితే పై జి·ఓ·ను అమలు పరచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ కె· రోశయ్య:–

(అ) అవునండీ·

(ఆ), (ఇ) లేదండీ· ఆర్థిక సంస్థలనుండి రుణాలు పొందడానికి వీలుగా డిస్టిలరీలకు మార్జిన్ పైకం క్రింద రుణాలు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వం 10–5–91 తేదీ గల రెవిన్యూ ఎం·ఎస్·నెం· 415 జి·ఓ·లో ఉత్తరువులు జారీ చేసింది· రుణ సౌకర్యాలను వినియోగించుకునేందుకు మార్గదర్శక సూత్రాలను రూపొందించడానికి సంబంధించిన విషయం విడిగా ప్రభుత్వ పరిశీలనతో ఉన్నది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– పొల్యూషన్ కంట్రోల్ ట్రీట్‌మెంట్ ప్లాంటులను అన్ని డిస్టిలరీస్ దగ్గర పెట్టాలని ప్రభుత్వము నిర్ణయానికి వచ్చింది· లేకపోతే, ప్రజలకు అక్కడ అసౌకర్యము కలుగుతుంది పాల్త్ అజార్డ్ విషయంలో· ఎ·పి· డిస్టిల్లరీస్ పొల్యూషన్ కంట్రోల్ ఫండును 1–3–81 నుండి ప్రతి లీటరుకు 5 పైసలు చొప్పున వారి నుండి వసూలు చేస్తున్నారు· They have already collected Rs. 1 lakh. ఈ పైనాన్షియల్ ఇయర్‌లోకి ప్రభుత్వము 2·25 కోట్లు ప్రొవయిడ్ చేయడంకోసము జి·ఓ·ద్వారా ఫండు – ఇది లోను, పాల్త్ అజార్డ్, అర్జెన్సీ వుందని చెప్పిన తరువాత, ఈ ఫయినాన్షియల్ ఇయర్‌లోనే – ఇప్పుడు ఆరు నెలలయిపోయింది· ఇక ఆరు నెలలుంది· అర్జెన్సీని దృష్టిలో పెట్టుకొని ఈ జి·ఓ·ను అమలు చేయడానికి మార్జిన్ మనీ అవన్నీ కోటి 40 లక్షలు కోటి 50 లక్షలతో ట్రీట్‌మెంట్ ప్లాంటు పెట్టడం సాధ్యము కాదు· ప్రభుత్వము వెంటనే లోను ఫెసిలిటీ 2·25 కోట్లు యూజ్ చేయడం కోసము లోను వెంటనే ఇస్తారా?

శ్రీ కె· రోశయ్య:– ప్రభుత్వము కూడా పొల్యూషన్ కంట్రోల్ కోసము చాలా ఆతురతగా వుంది· గవర్నమెంటు ఆఫ్ ఇండియా కూడా చెబుతున్నది· డిస్టిల్లరీస్‌లో తయారయ్యే రెక్టిఫయిడ్ స్పిరిట్‌ను మన ఎరాక్ రిక్వయిర్‌మెంటు కొరకు 90 శాతం వరకు డ్రా చేస్తున్నది· కాబట్టి, ఎట్టి పరిస్థితులలోనూ కూడా మూత పడడం ప్రభుత్వానికి ఇష్టంలేదు కాబట్టి, 2·25 కోట్లతో ఈ వచ్చే సంవత్సరములో రెండు ఏర్పాటు చేయడానికి

జి·ఓ· ఇష్యూ చేయడం జరిగింది· అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేశాము· రెండు అప్లికేషన్స్ వచ్చాయి· మెసర్స్ లిక్కర్ ఇండియా (ప్రై) లిమిటెడ్, హైదరాబాదు, రెండవది, మెసర్స్ ఇండ్రా డిస్టిల్లరీస్ (ప్రై) లిమిటెడ్, తణుకు నుండి వచ్చాయి· ఈ రెండు పరిశీలనతో ఉన్నాయి· మరొకటి కె·సి·పి· లిమిటెడ్· వయ్యూరు వారు వారే వారి ప్లాంటును ఇదివరకు ఎరెక్ట్ చేయడం జరిగింది· అయినా కూడా, మీరు ఇప్పుడు ఆ లోను ఇస్తున్నారు కదా, మాకు కూడా ఇవ్వండనే మాట అన్నారు· ఏమైనా వీటికి కావలసిన గైడులైన్సు తయారు చేస్తున్నారు· కమీషనరు నుండి ప్రభుత్వానికి రావడం జరిగింది· ప్రభుత్వము త్వరలోనే వాటిని పరిశీలన చేసి, గైడ్‌లైన్స్‌ను రూపొందించి, ఈ ఫెసిలిటీని కలుగజేయడానికి ప్రయత్నం చేస్తుంది·

గ్రామీణ క్రీడలు

250–బి

5447–(వి)–సర్వశ్రీ సిపాఇ· జయరాంబాబు (గుంటూరు–2), బి· దుర్గారావు (పోలవరం), జి· చిన్నారెడ్డి (వనపర్తి), టి· జీవన్‌రెడ్డి:– గౌరవనీయులైన క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా:

(అ) రాష్ట్రంలో గ్రామీణ క్రీడల అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారా? అయినట్లయితే, దానిని ఎవరు, ఎప్పుడు ప్రారంభించారు;

(ఆ) ఆ పథకానికి ఈ సంవత్సరం ఎంత మొత్తం కేటాయించారు?

క్రీడల, యువజన శాఖమంత్రి (శ్రీ కన్నా లక్ష్మినారాయణ):–

(అ) అవునండీ· "గ్రామీణ క్రీడా వికాసపథకాన్ని" (ప్రతీ గ్రామంలో క్రీడలు) 1991, మార్చి 17న గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రారంభించారు·

(ఆ) గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను అభివృద్ధి పరచడానికిగాను గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద పంచాయతీరాజ్ శాఖ రూ· 68·40 లక్షల మొత్తాన్ని కేటాయించింది·

శ్రీ సిపాఇ· జయరాంబాబు:– వేలాది గ్రామాలలోని యువకుల క్రీడలకోసము ప్రభుత్వము ఒక పథకాన్ని ప్రారంభించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను· మనకు 1100 మండలాలున్నాయి· వీటికి 68 లక్షలు మాత్రమే కేటాయించారని అంటే, మండలానికి 6 వేలు కూడా కేటాయింపులేదు· ఆ విధంగా గ్రామానికి 300 రూపాయల చొప్పున ఖర్చు చేస్తే, దేనికి సరిపోతుంది? ఏ ఏ క్రీడలను గ్రామ వికాస పథకము క్రింద చేపట్టుతున్నారు· ఈ క్రీడలను ఎప్పటినుండి ప్రారంభిస్తారు? గ్రామీణ స్థాయిలో జరిగే క్రీడలకు అధీపత్యము వహించే ఏజన్సీ ఏది? మనరాష్ట్రములో క్రీడలకోసము స్పోర్ట్స్ కౌన్సిల్ ఒకటుంది· దానికి అధ్యక్షులు, వున్నారు కానీ, దానిలో సభ్యులు లేరు· ఆ యొక్క స్పోర్ట్స్ కౌన్సిల్ యొక్క నిర్మాణాన్ని మార్చడానికి ఏదయినా ప్రతిపాదన ప్రభుత్వము దగ్గరుందా? దానిలో ఎక్కువ మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ కౌన్సిల్లో అవకాశం కల్పించాలని కోరుతున్నాను· అటువంటి ప్రతిపాదనను ప్రభుత్వము చేపట్టుతుందా?

శ్రీ కె· లక్ష్మీనారాయణ:– భారత దేశములోనే మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, గ్రామీణ క్రీడలను, అభివృద్ధి చేయడం కోసము, ఈ పథకాన్ని తీసుకోవడం జరిగింది· మొన్న మమతా బెనర్జీగారు ఈ స్టేట్‌కు వచ్చినప్పుడు, కూడా ఈ స్కీమును చూచి, అప్రిషియేట్ చేసి, భారతదేశములో దాన్ని తీసుకొనడానికి ఆలోచన చేయడం జరుగుతుందని అన్నారు· ప్రస్తుతానికి నోటిఫయిడు గ్రామపంచాయతీకి రు· 500 లు, నాన్ నోటిఫయిడు గ్రామ పంచాయతీకి రు· 250 లు, మండలానికి వెయ్యి రూపాయలు, జెడ్·పి·టి·కి 25 వేలు ఇవ్వడం జరిగింది· కానీ, ఇప్పటికే దాన్ని 400 గ్రామాలలో నిర్వహించడం జరిగింది· ఈ సంవత్సరం ఆఖరికి మరల 600 గ్రామాలలో నిర్వహించడానికి కావలసిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నది· దీన్ని నిర్వహించడం కోసము జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వుండి· ఈ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కమిటీలను వేస్తుంది· అవికూడా అతి తొందరలో డిసిప్లిక్ట్ బోర్డు అథారిటీగా చేయడం జరుగుతున్నది· గౌరవసభ్యులు స్పోర్ట్స్ అథారిటీని పెంజిచేసే ప్రపోజల్ వుందా అని అడిగారు· స్పోర్ట్స్ అథారిటీని చేంజిచేసే ప్రపోజల్ వుంది· అది ఆలోచించడం జరుగుచున్నది· దీనిలో ఎంతోమంది ఏజెన్సీలు స్పోర్ట్స్‌ను ఎంకరేజ్ చెయడం కోసం ముందుకు రావడం జరుగుమున్నది· ఇండస్ట్రియలీస్ట్స్, ఇంకా కొందరు పెద్దలు స్పోర్ట్స్‌ను స్పాన్సర్ చేయడం జరుగుమున్నది· ఈ డి·ఎస్·ఎ·లో స్పోర్ట్స్ వాళ్లకు మెంబర్‌షిప్ కలిగించడం కోసము వాళ్లను ఇన్వాల్వ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది· దాన్ని ఈ సెషన్ అయిపోయిన తరువాత ఆలోచన చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– మొహినాబాదు మండల్‌లో రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ అకాడమీని స్టార్ట్ చేస్తారని పత్రికలలో వచ్చింది· అది ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? అది ఏమైనా పెడుతున్నారా లేదా?

శ్రీ కె· లక్ష్మీనారాయణ:– మొహినాబాదు మండల్‌లో రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ అకాడమీ పేరుమీద 8C ఎకరాల ప్రభుత్వ ల్యాండును ఐడెంటిఫయి చేయడం జరిగింది· That is under serious consideration of the Government. దాన్ని తొందరలో టేకప్ చేస్తాం·

శ్రీ జి· చిన్నారెడ్డి:– గౌరవనీయ మంత్రివర్యులు చెబుతూ, భారతదేశములోని మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ క్రీడల వికాస పథకాన్ని మొదలు పెట్టామని చెప్పారు· దీన్ని మార్చి 15వ తేదీన గౌరవ ముఖ్యమంత్రిగారు రంగారెడ్డిజిల్లాలో ఒకచోట ప్రారంభోత్సవం చేశారు· ఈ పథకంద్వారా ఆంధ్రరాష్ట్రములో వున్న 30వేల గ్రామాలలో అన్నింటిలోనూ సెమల్టేనియస్‌గా వాటిని అమలు చేయవలసిన అవసరం వుంది· ఇంతమించు ఈ వికాస పథకాన్ని ప్రారంభించి 6 మాసాలు అయినప్పటికి కూడా, ఏ గ్రామంలో కూడా ఇంతవరకు అమలు చేయలేదు· అన్ని గ్రామాలలో ఈ వికాసపథకాన్ని అమలు పరచి, దాని తరువాత, మండల్ లెవెల్‌లో, ఆ తరువాత, జిల్లా లెవెల్‌లో, ఆ తరువాత స్టేట్ లెవెల్‌లో స్పోర్ట్స్ యాక్టివిటీస్‌ను కండక్ట్ చేస్తే బాగుంటుంది· 2వ ప్రశ్నకు సమాధానంగా, ఈ డబ్బును పంచాయతీ శాఖకు ఇచ్చామని అంటున్నారు· క్రీడా వికాస పథకాన్ని పంచాయతీ రాజ్ శాఖ అమలు చేస్తుందా? లేక క్రీడలశాఖ అమలు చేస్తుందా?

శ్రీ కె· లక్ష్మీనారాయణ:– గ్రామాలలో గ్రామ సర్పంచికి రు· 250 లు ఇస్తున్నాము· డి·ఎస్·ఏ· స్పోర్ట్స్ మెటీరియల్ కొని గ్రామాలకు ఇస్తుంది· క్రీడల శాఖ గ్రామాలను ఆర్గనైజ్ చేస్తుంది·

శ్రీ జి· చిన్నారెడ్డి:– నా మొదటి ప్రశ్న ఏమంటే, ఆంధ్రప్రదేశ్‌లో 30వేల గ్రామాలున్నాయి· అన్ని గ్రామాలలో ఈ క్రీడా వికాస పథకాన్ని అమలు చేస్తున్నారా?

శ్రీ కె· లక్ష్మీనారాయణ:– రు· 250లకు డి·ఎస్·ఎ· స్పోర్ట్స్ మెటీరియల్ కొని, 30వేల గ్రామాలలోని గ్రామ సర్పంచులకు ఇస్తుంది· లోకల్‌గా గ్రామ సర్పంచ్ అర్గనైజ్ చేస్తారు·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వారి సమాధానంలో రాష్ట్ర 11·20
స్పోర్టస్ కౌన్సిల్ రీ–అర్గనైజు చేయడానికి తగు చర్యలు తీసుకుంటాము అని మనవి ఉ·
చేశారు· అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి ఈ జిల్లా స్పోర్టస్ కౌన్సిల్ కూడ రీ–అర్గనైజు చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అది ఏ ప్రాతిపదికపై· అందులో జిల్లా స్థాయిలోపల ప్రముఖంగా ఆటలపై శ్రద్ధ చూపించేటటువంటి నాన్ అఫీషియల్స్ని మెంబర్స్‌ని అందులో చేర్చి జిల్లా స్పోర్టస్ కౌన్సిల్‌ను రూపొందించే విధంగా రీఅర్గనైజు చేయడానికి చర్యలను తీసుకుంటారా?

శ్రీ కె· లక్ష్మీనారాయణ:– ఇప్పుడు గౌరవసభ్యులు అడిగితే చెప్పడం జరిగింది· రాష్ట్ర స్థాయిలో స్పోర్టస్ అథారిటీ రీ ఆర్గనైజు చేయడానికి ప్రయత్నము చేస్తున్నాము అని· అలాగే జిల్లా స్థాయిలో కూడ గౌరవసభ్యులు ఏదైనా సలహా ఇస్తేకూడ దానిని తీసుకుని ఆ సలహా ప్రకారం అవకాశం ఉన్నంతవరకు దానిని రీఅర్గనైజు చేయడం కోసం డిస్ట్రిక్టు స్పోర్టస్ అథారిటీని ప్రయత్నం చేస్తాము·

సభా కార్యక్రమము

శ్రీ కె· చంద్రశేఖరరావు(సిద్దిపేట):– అధ్యక్షా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చంద్రశేఖర్‌గారూ, మీరు నాకు ఒక లెటరు ఇచ్చారు···to raise certain allegations against a Member. అది రూల్స్ ప్రకారం సాధ్యం కాదు·

శ్రీ కె· చంద్రశేఖరరావు:– ఇప్పుడు ఒక పాయింటు సర్· దయచేసి తమరు దీనిని వినండి· ఇప్పుడు మేము వట్టిగా రెయిజు చేస్తేనేమో, under the rules you should come up అంటారు· ఇది ఇస్తేనేమో డిసెల్లవ్ చేస్తారి· డిసెల్లవ్ చేసిన దానికి రీజన్సు కూడ చెప్పక పోతిరి· విషయం ఏమిటంటే, విషయం లోపలకు పోవడం లేదు· ఎలిగేషన్సు కూడ చెప్పను, విషయం మటుకు ఏమిటి – – –

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రీజన్సు చెప్పినాను· రీజన్సు దానిమీద వ్యాశాను· మీకు కమ్యూనికేట్ కాకపోతే ఇంకా మళ్లీ చెబుతాను· జీరో అవర్‌లో అర్థంటు మేటరు సీరియస్ మేటర్సు ఏవైనా ఉంటే మనం రెయిజు చేయాలి· ఇది ఏనాడో జరిగిన విషయం· అయినప్పటికి మనం చూద్దాము· ఇప్పుడు జీరో అవరు· ఎందుకంటే, it needs a reply from the Member, the concerned Minister. You cannot expect a reply from the Minister మీరు అందుచేత ఏమైనా బాధలో – – –

శ్రీ కె· చంద్రశేఖరరావు:– ఎలిగేషన్సు చెప్పరు· ఎలిగేషన్సు చెప్పడం లేదు, మీరు విషయం వినండి· ఎలిగేషన్సు చెప్పడం లేదు· I am not going to mention any allegation against anybody.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రీజన్స్ చెప్పలేదు అంటే నేను రీజన్స్ చెబుతాను, మీకే కాదు. for the benefit of all the Members, I am saying. If the allegation is made in Zero Hour, there is no possibility of giving a reply. You cannot convert it into a debate. That is why, you have to go through other rules.... Notice to the Speaker and concerned Minister, etc.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– అధ్యక్షా, ఇప్పుడు మెదక్ జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకి సంబంధించి ప్రభుత్వం కొన్ని భూములు ఎక్వయిర్ చేయడం జరిగింది. ఆ భూములకు సంబంధించి నష్ట పరిహారం చెల్లించేటటువంటి ప్రోసెస్‌లో రైతులకు చెందకుండా కొంతమంది, వేరే మంది వ్యక్తులకు ఆ నష్టపరిహారం పోయిందని దానిలో కొంత మంది మెంబర్స్ కూడ అనేకమైనటువంటి అవకతవకలకు పాల్పడ్డారని తద్వారా 40, 50 లక్షల రూపాయలు, 1, 2 కాదు, 40, 50 లక్షల రూపాయలు ఏ పట్టాదారులకు పేదవారు ఏవరయితే కోల్పోయారో నిర్వాసితులు ఎవరైతే వున్నారో వారికి చెందకుండా ఇతరులకు చెందినాయి అని చెప్పి మేము స్పష్టంగా గత శాసనసభలో గత బడ్జెట్ సమావేశములో చెప్పడం జరిగింది. దీనిమీద ఇక్కడ తీవ్రమైనటువంటి వాదోపవాదాలు జరిగినాయి. చాల చర్చలు జరిగినాయి. మరి అప్పుడు ఉన్నటువంటి రెవిన్యూ మంత్రిగారిని వివరకు మేము సభా సంఘాన్ని అడిగాము; జుడీషియల్ ఎంక్వయిరీ కావాలని అడిగినాము ఇవన్నీ కాదని వారు సి.ఎల్.ఆర్. ద్వారా ఎంక్వయిరీ చేస్తాము అని చెప్పడం జరిగింది. సి.ఎల్.ఆర్.గారు ఎంక్వయిరీ చేసినారు. ఎంక్వయిరీ అయిపోయింది. కోర్టుకు వెళ్ళిన కొంతమంది ఉద్యోగస్తులను సస్పెండు చేసినారు వారు. కోర్టుకు వెళ్ళితే గవర్నమెంటు దాని మీద కౌంటరు కూడ కోర్టులో వేయడం జరిగింది వాళ్ళకు వ్యతిరేకంగా. ఇది జరిగింది ఆగష్టులో. ఈ ఆగష్టు కాదు. గత ఆగష్టు. 1990 ఆగష్టు లోనే కమీషనర్ ఆఫ్ లాండు రెవిన్యూ గారు ప్రభుత్వానికి ఆ నివేదికను సమర్పించడం జరిగింది. మరి శాసన సభలో ఇచ్చినటువంటి హామీని కూడ ప్రభుత్వం నిలబెట్టుకోక కేవలం ఏదో వేరే ఉద్దేశంతో ఆ సి.ఎల్.ఆర్.గారి రిపోర్టుని శాసన సభ ముందు ఎందుకు ఉంచడం లేదు? దానిని ఇంత వరకు తొక్కిపెట్టినారు, అందుకు కారణాలు ఏమిటి? అనేది అర్థము కానటువంటి పరిస్థితులలో అధ్యక్షా, మరి తమరికి నోటీసు ఎందుకంటే దానిలో వ్యక్తుల పేర్లు వస్తాయి కాబట్టి. శాసన సభలో ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ, ప్రభుత్వం చేయించినటువంటి ఎంక్వయిరీ తత్ఫలితంగా సస్పెండు అయినటువంటి అధికారుల యొక్క కేసులు, ఇవి అన్నీ జరుగుతూనే ఉన్నాయి. ఏవీ కూడ ప్లాడింగులో లేవు. వివరాలు అన్నీ బయట ప్రజలకు తెలిసే ఉన్నాయి. ప్రభుత్వంపరంగా ఆ సి.ఎల్.ఆర్. నివేదికను, రిపోర్టును శాసన సభ ముందు ఉంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. మరి ప్రభుత్వం ఉంచడం లేదు; ప్రభుత్వం యొక్క ఉద్దేశాలు ఏమిటి అనేది తెలుసుకోవాలి అంటే దీనిలో వ్యక్తుల పేర్లు వస్తాయి కాబట్టి మళ్ళీ వివాదము కాబట్టి మళ్ళీ గొడవ, లేనిపోని గందరగోళానికి దారి తీస్తుంది అనే ఉద్దేశంతోను చట్టప్రకారంగా మన సాంప్రదాయ ప్రకారంగా నేను నోటీసు ఇవ్వడం జరిగింది. దానినేమో తమరు డిజెలె చేస్తిరి, దానిలో ఏమి రీజన్సు కూడ చెప్పలేదు సర్. మరి మేము ఏ విధంగా చెప్పుకోవాలి సర్. రూలు ఫారమ్‌లో వస్తే వద్దు అంటారు.

మిన్టర్ డెప్యూటీ స్పీకర్:– చెప్పాను కదా ఇప్పుడు. I have thoroughly examined the matter and I have explained to you. It is a very

old matter. It cannot be raised in the Zero Hour. అది మనం 11·30
ఎగ్జంప్టు చేద్దాము· రెండవది మీరు మెంబరుకి సంబంధించి ఉంది అన్నారు· మెంబరు ఉ·
మీద ఎలిగేషన్ చేస్తే మెంబరు రిప్లయి చెప్పుకోవాలి, కన్‌సరన్డ్ మినిష్టర్ రిప్లయి చెప్పాలి· దానిమీద ఒక డిబేటు జరగాలి· జీరో అవరులో డిబేటు జరగడానికి వీలులేదు· కాబట్టి, such matters cannot be raised in the Zero Hour.

శ్రీ కె· చంద్రశేఖరరావు:– మేము ముందు నోటీసు ఇచ్చింది ఎందుకు సర్? ఇక ప్రయోజనం ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో డిబేటు ఉండదు· మీకు తెలియదా? డిబేటు జరగాల్సిన విషయాలు జీరో అవర్‌లో తీసుకు రాకూడదు· డిబేటు రూల్సు క్రింద తేవాలి· నోటీసు ఇచ్చినంత మాత్రాన జీరో అవర్‌లో డిబేటు పెట్టలేము· This is only the Zero Hour. We cannot get the reply or expect the reply from the Minister.

శ్రీ కె· చంద్రశేఖరరావు:– నేను ఇచ్చిన నోటీసులో స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశాను· notice may be issued to the concerned. అని చెప్పి నేను రాయడం కూడ జరిగింది· జీరో అవర్‌లో మెన్షన్ చేస్తాను అని వ్రాశాను·

మిస్టర్. డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో డిస్కషన్‌కి వీలులేదు· డిబేటుకి వీలు లేదు· మెన్షనింగు వరకే·

శ్రీ కె· చంద్రశేఖరరావు:– మెన్షన్ చేయనివ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెన్షన్ చేశారు· అయిపోయింది· మెన్షనింగులో You cannot cast aspersions against the Members, because it affects the Member. The Member has to give his reply. To give reply, the Zero Hour is not the proper time. That is why, this matter or issue is mis-fit in the Zero Hour.

శ్రీ కె· చంద్రశేఖరరావు:– అందుకే కదా సర్, నోటీసు ఇచ్చింది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందుకే ఈ సబ్జెక్టు జీరో అవరులో రెయిజు చేయకూడదు అన్నది, చేయడానికి తగినది కాదు అని నేను చెప్పింది because it affects the Member. Zero Hour is not the proper time to have a debate on this issue.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– గవర్నమెంటో రిపోర్టును పెట్టవచ్చును కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు దీనికి ప్రశ్న అడగవచ్చును కదా· అది చేతకాకుండా ఇక్కడ కేకలు వేస్తే ఏమీ లేదు·

శ్రీ కె· చంద్రశేఖరరావు:– రిపోర్టు పెట్టవచ్చు కదా·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రశ్న అడగవచ్చును కదా· You can put a Short Notice Question even. మీరు దీనికి క్వశ్చన్ ఎందుకు అడగలేదు? స్టార్డ్ క్వశ్చన్

అడగవచ్చు. ప్రతిఒక్క దానికి ఇక్కడ కేకలు వేస్తే లాభము లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అది ప్రభుత్వం బాధ్యత అండి. నోటీసు ఎందుకు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తప్పనిసరిగా ప్రతి ఒక్క దానికి నోటీసు ఇవ్వవలసిందే. This matter does not fit in the Zero Hour. This is a matter, which requires notice.

శ్రీ కె. చంద్రశేఖరరావు.- రేపు మీరు 304 క్రింద ఎలా చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 క్రింద ఎట్లా వస్తుంది? అది అరగంటు మేటరా? మీరు స్టారుడ్ క్వశ్చన్ వేయవలసిన ప్రతిదానికి జీరో అవరు వాడుకుంటాము అంటే ఎట్లా?

—

శ్రీ కె. చంద్రశేఖరరావు:- మేము రూలు ఫారమ్‌లో వచ్చినాము. 1990 ఆగస్టులో సి.ఎల్.ఆర్.గారు ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినారు. ప్రభుత్వానికి అంత నిర్లక్ష్యం అయితే ఎట్లా? తమరు స్పీకరుగా ఉన్నారు. తమరు మా రెస్క్యూకి రావాలి. శాసనసభలో చర్చకు వచ్చిన అంశం. ప్రభుత్వం స్పష్టంగా హామీ ఇచ్చిన అంశం. 1990 ఆగష్టులోని సి.ఎల్.ఆర్.రిపోర్టు ఇస్తే ప్రభుత్వం ఇంతవరకు సభముందు పెట్టకుండా అంత నిర్లక్ష్యం ప్రభుత్వంలో ఉంటే ఎవరు సరీ సభకి సమాధానం చెప్పాల్సినది? స్పీకర్‌గా తమరు గవర్న మెంటుకి డైరెక్షన్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు ఇవ్వడానికి వీలు లేదు. రూల్సు ప్రకారం జీరో అవర్‌లో మెన్షన్ చేసినదానికి కంపల్సరీగా రిప్లయి ఇవ్వమని చెప్పడానికి వీలు లేదు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- మీరు ఒక్క నిమిషం వినండి దయచేసి. ఒక్క పాయింటు వినండి. ఎలిగేషన్సు లేవు. దీనిలో వివాదము కూడ లేదు. ఒక సంవత్సరకాలం క్రితం గత బడ్జెట్ సెషన్‌లో ఇక్కడ తీవ్రమైన వాదోపవాదాలు జరిగి ఈ సభకి ప్రభుత్వం హామీ ఇచ్చి, సి.ఎల్.ఆర్. ఎంక్వయిరీ జరిగి రిపోర్టు ఇస్తే ఇప్పటివరకు ప్రభుత్వం పెట్టకపోతే దానికి ఎవరు బాధ్యులు? ఈ సభయొక్క గౌరవం పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్నటువంటి మర్యాద ఎవరు కాపాడాలి? తమరు కాపాడరా సరీ? తమరు డైరెక్షన్ ఇవ్వండి. ఈ సెషన్ లోపల పెట్టమని చెప్పండి. సి.ఎల్.ఆర్. రిపోర్టు ఇప్పటికే ప్రభుత్వం దగ్గర ఉన్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దానికి మీరు స్టారుడ్ క్వశ్చన్ ఇవ్వాలి. డైరెక్షన్ దేనికి పడితే దానికి ఇవ్వడానికి లేదు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- రిపోర్టు పెట్టడానికి ఏమైంది? సభయొక్క గౌరవానికి సంబంధించిన సమస్య ఇది సర్. ఒక సంవత్సరం క్రితము ఇచ్చినటువంటిది ఈ రోజు వరకు దిక్కు లేకపోతే ఎవరికి చెప్పుకోవాలి?

శ్రీ కె. మాధవరెడ్డి:- అధ్యక్షా, ...

(ఇంటరప్షన్సు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అట్లా కాదు. Your activity is wholly unjustifiable.

(ఇంటరప్షన్స్)

Whatever he speaks, should not go on record. This is not in order.రూల్సుకి భిన్నముగా మాట్లాడేది రికార్డులోనికి పోదు. షౌట్ చేసేది రికార్డులోనికి పోదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీకు బాధ కలిగించే ఉద్దేశం లేదు. హౌసులో ఎస్యూరెన్సు ఒకసారి ఇచ్చారు. రిపోర్టు పెట్టిస్తామని. ఆ రిపోర్టు పెట్టమని అడగడంలో ఏమీ తప్పులేదు. మనం అనవసరంగా టైము వేస్టు చేసుకుంటున్నాము. మీకు బాధ కలిగించాలి అనే అభిప్రాయం కాదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇచ్చిన ఎస్యూరెన్సు ఏదో కమిటీ రిపోర్టు ఎసంబ్లీ ముందు పెడతాము అని ఉందా, అటువంటి ఎస్యూరెన్సు ఏడ్నెనా ఉందా, ఒకవేళ అటువంటి ఎస్యూరెన్సు ఇచ్చి ఉన్నప్పటికి దానికి - నాకు అయితే తెలియదు అనుకోండి. మీరు చెబుతున్నారు. మీరు జీరో అవరులో అడిగితే నేను వారిని కంపెల్ చేయలేను కదా గవర్నమెంటుని, పైగా వారు అడిగింది ఆ రిపోర్టును గురించి అనడంలేదు. నేను ఏదో మెంబరుకి సంబంధించి కొన్ని కుంభకోణాలు ఉన్నాయి అని చెబుతాను అన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎస్యూరెన్సు ఇచ్చారు. ఆ రిపోర్టు సభముందు పెట్టమనండి.

Mr. Deputy Speaker:- I hope, if there is any such assurance, the Government will fulfill that.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి(నర్సాపూర్):- అధ్యక్షా, రాష్ట్ర విద్యుత్ బోర్డు ఇప్పటికే 1800 కోట్ల రూపాయలు కోల్ ఇండియా లిమిటెడ్‌కి ఇవ్వవలసి ఉంది. బకాయిలు పెట్టారు. కోల్ ఇండియా లిమిటెడ్, సి.ఐ.ఎల్.కి అడ్వాన్సుగా డబ్బులు కూడ ఇవ్వవలసి ఉంటుంది. లేకుంటే మేము కోల్ మొత్తం ఆపు చేస్తామని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. దాని పర్యవసానంగా మనరాష్ట్ర రంగంలో ఉన్న థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాలు ఆగిపోయే పరిస్థితిలో ఉన్నాయి కాబట్టి వెంటనే రాష్ట్రప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని అసలు మాట్లాడి ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. మన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఆగిపోయే ప్రమాదం ఉన్నది. రాష్ట్రానికి తీవ్రమైన నష్టము సంభవించే పరిస్థితి ఉన్నది కాబట్టి రాష్ట్రప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని దీనిని గురించి కాస్త ఎవరో బాధ్యత గల మంత్రిగారు చెప్పవలసి ఉంటుంది. ఇది చాల ముఖ్యమైనది. 1800 కోట్ల రూపాయలు మనం చెల్లించవలసి ఉన్నది. అదీగాక మళ్లీ ఎడ్వాన్సు కడితేనే మేము కోల్ సప్లయి చేస్తాము అని ఆదేశాలు ఇచ్చారు. కాబట్టి బాధ్యత గల మంత్రిగారు ఈ సమాధానం చెబితే బాగుంటుందని నేను కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- పవరు మినిష్టరుగారికి చెప్పండి. లేకపోతే చీఫ్ మినిష్టరు గారికి చెప్పండి.

Mr. Deputy Speaker:- Power Minister will note.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడు ఖమ్మంలో ఈవేళ నలుగురు గిరిజన యువతులను తొమ్మండుగురు చెరిచినట్టుగా పత్రికలలో వచ్చింది. అసలు దీనిమీద ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఇటువంటివి దిన దినము పెరిగిపోతూ ఉన్నాయి. పేదవాళ్లపైన అందులో గిరిజనులు, హరిజనులుపై జరిగే వాటిని అయినా తీవ్రముగా తీసుకోకపోతే ఎట్లా హోం మినిస్టరుగారు లేరు. ఎవరు అయినా మంత్రిగారు నోటు చేసుకుని చెబుతారా? లేదా? హోం మినిస్టరుగారికి పెర్సనల్‌గా కూడ చెప్పాను. దీనిని ప్రభుత్వము ఇప్పటికే సమాచారము తెప్పించుకునీ ఉండాలి న్యాయంగా, వారు కూడ. ఇది దినచర్యలో ఒక భాగముగా మారినట్టు కనిపిస్తున్నది పరిస్థితి చూస్తుంటే. రోజూ పత్రికలలో చూస్తుంటే మనంకూడ మొద్దుబారి పోతామా అనిపిస్తున్నది. అసలు సమాజం ఎక్కడికి పోతున్నది అనే బాధ కలుగుతున్నది. అందుచేత ప్రభుత్వము ఇట్లాంటి వారిని కఠినంగా శిక్షిస్తే ఈ చర్యలు ఆగుతాయి లేకపోతే లేదు.

డా.టి. రాజేశ్వరరావు:-అధ్యక్షా, ఎన్నోసార్లు ఈ హౌసులో మనం ఈ రాష్ట్రం లోని 80 శాతంగా ఉన్న రైతులు, రైతు కూలీల సమస్యలమీద చర్చించుకున్నాముగాని పరిష్కారం లేకపోగా ప్రభుత్వం నుంచి స్పందన కనబడడం లేదు. ముఖ్యంగా ఎరువుల ధరలు పెరిగినాయి. ఎరువులు ధరలు పెరిగినాయి అంటే అది కేంద్ర ప్రభుత్వం అంటారు సర్. ఇప్పుడు చిన్న, సన్నకారు రైతులకు రాయితీ ఇచ్చినారు. ఆ రాయితీ విషయంలో మరి రైతులకు ఏవిధంగా రాయితీ వచ్చేటట్లుగా ఈ ప్రభుత్వం చేస్తుంది అనేది ఈ ప్రభుత్వం ఎస్యూరెన్సు ఇవ్వలేదు సర్. తరువాత పెద్ద రైతులకు సర్, అధ్యక్షా, తమరు కూడ రైతే. అక్కడ వ్యవసాయమే గిట్టుబాటుగా లేదు. ఈ పరిస్థితులలో ఎరువుల మీద సబ్సిడీ తీసి వేసి బస్తాకి 60, 70 రూపాయలు పెంచడం జరిగింది. దాని వలన ఈవేళ రైతులు ఇబ్బందుల పాలు అవుతూ ఉన్నారు. ఈవేళ రాష్ట్రం మొత్తం మీద రైతులు ఈ ఎరువుల ధర పెరిగిన దానికి, తరువాత ఈ లో వోల్టేజి సమస్య. ప్రతి గ్రామంలో వందలాది కరెంటు మోటార్లు కాలిపోతూ ఉన్నాయి. అదే విధంగా చేనేత పారిశ్రామికుల సమస్యలు అట్లాగే అపరిష్కృతంగా ఉండి పోయినాయి. వర్షాభావము గురించి మనం చర్చించినాము. దీని మీద ప్రభుత్వం ఏమీ హామీ ఇవ్వలేదు. ఇప్పటివరకు 19 ఆకలి చావులు ఈ రాష్ట్రములో చేనేత కార్మికులకు జరిగినట్టుగా పేపరులో వస్తూ ఉన్నాయి. గౌరవనీయులు రోశయ్యగారు కూడ జరిగిన మాట వాస్తవమే అన్నారు. ఈ సమస్యల మీద ఈవేళ ఈ రాష్ట్రములోని రైతులు తరువాత మా పార్టీ బి.జె.పి. కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించుతూ ఉన్నారు. రాష్ట్రం మొత్తం మీద అన్ని ప్రధాన నగరాలు తరువాత గ్రామాలలో కూడ రాస్తారోకో నిర్వహిస్తున్నారు. నిర్వహించే కార్యకర్తలను నిర్బంధం లోనికి తీసుకుని చాల ఇబ్బందులు పెడుతూ ఉన్నారు. శాసన సభలో ఈ సమస్యల మీద లేవనెత్తితే ప్రభుత్వం హామీ ఇవ్వలేదు. బయట అందోళన నిర్వహించి శాంతియుతంగా అందోళన నిర్వహిస్తే కూడ, ఇప్పుడే మాకు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది; పోలీసులు రక రకాలుగా ఇబ్బందులు పెడుతూ ఉన్నట్టు. మరి ఎక్కడ ఏ ఫోరంలో మేము ఇది లేవనెత్తాలి? బయట లేవనెత్తే అవకాశం లేదు. అసంబ్లీలో లేవనెత్తితే దాని మీద సరి అయిన స్పందన లేదు. వీటి మీద ప్రభుత్వం సరిగా హామీ ఇవ్వడం లేదు. రైతుల యొక్క ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని నేను ప్రయత్నం చేస్తూ ఉన్నాను. ప్రభుత్వం రైతులకు రైతు కూలీలకు ఈవేళ హామీ ఇవ్వలేకపోతే చాల ప్రమాదం ఉందని మేము ఇదివరకు చెప్పాము. ప్రభుత్వంలో

ఎవర్నైనా రైతులకు ఫరవాలేదు, మేము సన్న, చిన్న రైతులకు ఎరువులు సబ్సిడీ ధరకు ఇచ్చేటట్లుగా మేము చూస్తాము లో వోల్టేజీ సమస్య మేము పరిష్కారం చేస్తాము· చేనేత కార్మికులు ఆకలి చావులు జరగకుండా చూస్తాము అని ఏ ఉద్యోగి అయినా హామీ ఇవ్వాలి· ఏ ఉద్యోగి హామీ ఇవ్వకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సరే· Government will note it down and will consider.

శ్రీ బి· బాల్‌రెడ్డి (కార్వాన్):– ఇపుడు లో వోల్టేజ్ విషయంలో యిక్కడ జీరో అవర్‌లో చెబుతూ ఉంటే మంత్రులు ఎవరూ పట్టించుకోవడం లేదు· ప్రభుత్వం ఏమైనా స్పందిస్తున్నదా? ఇది రైతులకు సంబంధించిన సమస్య· దీనిమీద ఎవరు యాక్షన్ తీసుకుంటారు? రైతులను అరెస్టులు కూడా చేస్తున్నారు·

Sri P. Ramachandra Reddy – He has mixed three Departmens. If it is Agriculture matter, the Minister for Agriculture or if it is a crime, the Minister for Home will take a note of it. He wants to take three-in-one.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రైతులను అరెస్టులు చేస్తున్నారని సభ్యులు అంటున్నారు· దీనికి సంబంధించిన మంత్రిగారికి విషయం తెలియపరచి దాని విషయం ఏమిటో చూడండి·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట):– అధ్యక్షా, 24 నుంచి కర్ఫ్యూ ఉన్నది· ఎస్·ఎస్·సి· వారికి పరీక్షలు జరుగుతున్నాయి· పాతబస్తీలో పిల్లలు పరీక్షలకు హాజరు కాలేకపోతున్నారు· కాబట్టి వాటిని పోస్టుపోను చేయించండి· The examinations may be held after the curfew is lifted.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రభుత్వం దీనిమీద డెసిషన్ తీసుకోవాలి·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, ఎస్·జి·బి·టి· రిటెన్ పరీక్షలు ఆగస్టు 15వ తేదీ నుండి పెట్టారు· కాని కర్ఫ్యూ మూలంగా వాటిని మార్చారు· ఈ రోజు వరకూ డేట్ ప్రకటించలేదు· వారి మాతృభాష ఉర్దూగా వారు అటెండు అవుతున్నారు· కాబట్టి వారికి డేట్ ఒకటి నిర్ణయించాలని కోరుతున్నాను··

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, వెనుక సీటులో ఉన్నవారికి ఎవరికీ అవకాశం ఇవ్వడంలేదు· డిప్యూటీ స్పీకరుగారు వెనుక బెంచీలో కూర్చున్న సభ్యులకు రక్షణ యివ్వాలి· ఇపుడు నేను చెప్పేది ఏమిటంటే సిరిసిల్లా నియోజకవర్గమునకు సంబంధించి వేములవాడలో అక్కడ ప్రజలు నిరాహార దీక్షలు చేస్తున్నారు· అక్కడ ప్రజలు ఆర్·బి·సి· డివో ఒకటి కట్టాలని, దేవాలయాలకు సంబంధించిన చెరువులకు మరమ్మత్తులు చేయించాలని లేకపోతే చెరువులలో నీరు రాక, దేవాలయమునకు వచ్చే యాత్రికులకు నీరు లేక బాధలు పడుతున్నారని చెప్పడం జరిగింది· ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడం లేదు· తరువాత కరీంనగర్, వరంగల్, ఫ్లోరాబాదు, ఖమ్మం, జిల్లాలలో ఉద్యమాలు జరుగుతున్నాయి· నక్సలైట్లకు యీ ప్రభుత్వం మద్దతు యిస్తున్నదా అనిపిస్తున్నది· ప్రజాస్వామికంగా పోరాడేవారికి యీ ప్రభుత్వం ఏమీ చేయడంలేదు· యీ విషయంలో నేను

మంత్రిగారికి అర్జీలు కూడా యిచ్చినాను. 20, 25 రోజులనుంచి వేములవాడలోని ప్రజలు నిరాహారదీక్షలు ప్రజాస్వామిక పద్ధతులలో చేస్తున్నారు. రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇపుడు తుపాకులు బాంబులు పట్టుకొని వారు ప్రభుత్వం మీదకు రావాలా? దేవస్థానంవారు 21 లక్షల రూపాయలు యిస్తామంటున్నారు. రెండు ఎకరాల స్థలం కూడా యిస్తామంటున్నారు. వారుఒక ఆర్.టి.సి. బస్సు డిపో, కాలవ మరమ్మత్తులు, హాస్పిటల్ కట్టాలని అంటున్నారు. ప్రభుత్వం ఏమీ కదలడం లేదు. ఇపుడు రోశయ్యగారిని, సాంబశివరాజుగారిని నేను కోరేది ఏమిటంటే యీ ప్రజాస్వామ్య పద్ధతులలో కాకుండా ఇంకో మార్గం ఏమైనా వారు వెతుక్కోవాలేమో కనుక్కోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అవేమీ అక్కరలేదు. ప్రభుత్వం చేస్తుంది

శ్రీ కె. రోశయ్య:– గౌరవనీయులైన కృష్ణయ్యగారు వేములవాడ హాస్పిటల్ విషయంలో చెప్పినారు. వారు నాకు ఒక అర్జీ కూడా యిచ్చినారు. కాని మెడికల్ డిపార్టుమెంటు అంతా కూడా ఉదయం నుంచి సాయంత్రంవరకూ యీ ఎసంబ్లీ వరండాలలోనే ఉంటున్నది. వారు 21 లక్షల రూపాయలు 2 ఎకరాల స్థలం యిస్తారని అంటున్నారు కాబట్టి యీ బడ్జెటు సెషన్స్ కాగానే నేను దానిమీద యాక్షన్ తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం):– అధ్యక్షా, ఎస్.టి.లు, జాలర్లు, బి.సి.లు కలసి ఒక పిటిషన్ యిచ్చినారు. వారికి మేలు జరగడం కోసం యీ రాష్ట్ర ప్రభుత్వం దీని మీద రికమెండు చేస్తూ పిటిషనును కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరుతున్నాను.

(పిటిషనును గౌ. ఉపసభాపతికి అందజేశారు).

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):– నేను ఒక ముఖ్యమైన విషయం యీ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గతములో యీ ఫ్లోర్‌లోనే ఆర్థిక శాఖామాత్యులుగా ఉన్న రోశయ్యగారు చెప్పిన విషయం నేను గుర్తు చేస్తున్నాను. ఇపుడు ఎన్.టి.ఆర్.గారు...

శ్రీ ఏ. మాధవరెడ్డి:– పెర్సనల్ ఎలిగేషన్స్ చేసేటపుడు నోటీసుయివ్వాలని రూలింగు యిచ్చారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, యిది చాలా యింపార్టెంటు అయిన విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గత ప్రభుత్వం ఏదైనా చేసినది యిపుడు ఎందుకు? ఈ ప్రభుత్వం చేసేది చెప్పండి. పర్సనల్ మేటర్స్ యిక్కడ రిఫర్ చేయవద్దు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– ఎవరినీ యిక్కడ నిందించడంలేదు. ఎన్.టి.ఆర్. నివాసానికి 13.62 లక్షలు రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. ఆ విషయం రికవరీ నోటీసు యిస్యూచేస్తామని రోశయ్యగారు యిక్కడ చెప్పడం జరిగింది. దాని కొరకు అడుగు
11.50 తున్నాము. అంతేగాకుండా రు. 33 లక్షలు విశ్వామిత్ర సినిమా షూటింగ్‌కోసం ప్రభుత్వ ధనం, ప్రజాధనం దుర్వినియోగం చేయడం జరిగిందని కూడా చెప్పడం జరిగింది. దాని మీద నోటీసు ఇచ్చినట్లు చెప్పారు. ఒక బస్ కండక్టరు ఒక రూపాయి టికెట్ కొట్టకపోతే సస్పెండ్ చేస్తున్నారు. ఈనాడు ఇంత ధనం వారినుండి వసూలు చేశారా లేదా? చెయ్యకపోతే

ను అర్థం చేసుకునేది ఏమంటే ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులతో లాలూచీ పడిందని నుకుంటాను·

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు శ్రీ ఎ· మాధవరెడ్డి, శ్రీ డి· శివరామరాజు, శ్రీ జి· ముద్దుకృష్ణమ నాయుడు, శ్రీ టి· సీతారాం తదితరులు తమ స్థానాలలో లేచి నిలబడి అభ్యంతరం తెలుపుతూ మాట్లాడసాగారు)·

Mr. Deputy Speaker:- The references to the name does not go into the record. Regarding the previous Government only will go into the records.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, It is a clear breach of privilege.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ చెప్పండి·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:- అధ్యక్షా, నో, ఎందుకు రికార్డులోకి పోరాదు? సభలో జరిగింది ఎందుకు పోరాదు? నథింగ్ గో టు రికార్డ్" అంటే ఏమిటి? What for we are running this House Sir?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- We must take rule position into consideration. You cannot make further allegations like that.

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:- అధ్యక్షా, ఆ విషయం ఏ పరిస్థితిలో ఉందో వివరించాలి· రోశయ్యగారు ఉన్నారు· ఈ రోజు ప్రజాధనం అంతా కలసి దుర్వినియోగం చేస్తున్నారు· వారిని చెప్పమనండి·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి· నేను విద్యాధరరావుగారికి పర్మిషన్ ఇచ్చాను· మీకు అవకాశం ఇవ్వలేదు· కూర్చోండి·

శ్రీ పి· కృష్ణమూర్తి:- అధ్యక్షా, ఏది రికార్డులోకి పోరాదన్నారు? పేరు వెళ్లరాదా? రికవరీ ఆఫ్ ఎమౌంట్ గురించి వెళ్లరాదా? చెప్పండి·

Mr. Deputy Speaker:- The subject matter only goes into the record without any reference to the name.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- క్లారిఫికేషన్ సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, మీరు మాట్లాడండి·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:- రికవరీ చేశారా? లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రఘువీరారెడ్డిగారు మీరు కూర్చోండి. మీరు ఏం మాట్లాడినా రికార్డులోకి పోదు. ఛైర్ చెప్పింది పాటించాలి. కూర్చోండి. ఆ విధంగా డిమాండు చేయడానికి వీలులేదు. You just obey the direction (ఇంటరప్షన్స్) of the Chair. Please resume your seat. No - you cannot demand like that. సీరియస్‌గా తీసుకోవలసి వస్తుంది. దయచేసి కూర్చోండి. Or I have to view seriously unless you resume your seat.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన అంశం కొంత వరకూ రికార్డులోకి పోయింది. పేరు మాత్రం పోలేదు. గౌరవసభ్యులు ఆ అంశం గురించి ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. వారు రోశయ్యగారితో చెబితే, వారే ప్రభుత్వ పరంగా స్టేట్‌మెంట్ ఇవ్వవచ్చు కదా? దీనికి సభా సమయాన్ని వృధా చేయ్యడం ఎందుకు?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఈ విషయాన్ని రెఫర్ చేసిన గౌరవ సభ్యులు నన్ను కలవడం చాలా తక్కువ. కలవరు. విద్యాసాగరరావుగారు చాలాసార్లు కలుస్తారు. నేను కూడా వారి టేబుల్ దగ్గరకు వెళ్లి కలుస్తాను. ఇకముందు ఏదయినా ప్రస్తావన ఉంటే నాతో చెబితే చెప్పమనండి. టైం వృధా కాకుండా, ఆరోగ్యం చెడిపోకుండా ఉంటుంది. నేను ఎటెండ్ అవుతాను. వారు సలహా ఇచ్చారు. రోశయ్యగారికి చెబితే చెబుతారనీ. నాకేం సంబంధం లేదు. నేను ఏ కెపాసిటీతో ప్రకటన చెయ్యాలి? It has nothing to do.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కాంగ్రెస్‌పార్టీలో సభ్యులకు ఒకరికొకరు సంబంధం లేదనుకుంటే నాకేం అభ్యంతరం లేదు. బేసిక్ క్వశ్చన్ అడుగుతున్నాను. ఆ అంశాన్ని సమర్థవంతంగా కాంగ్రెస్‌పార్టీ వారే ఓపెన్ స్టేట్‌మెంట్‌తో రావచ్చుకదా? మాకు కూడా విషయాలు తెలుస్తాయి అనే బాధతో చెప్పాను. పార్టీలో వారికి ఒకరికొకరికి సంబంధం లేదనుకుంటే అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య:– ఆయన న్యాయవాది అయితే సరే కానీ ఎక్కడికక్కడ విడదీసి చెబితే ఎట్లా? ఇందాక అన్నారు. రోశయ్యగారు మంత్రిగా చెప్పవచ్చు అన్నారు. ఇప్పుడేమో కాంగ్రెస్ పార్టీలో కూర్చుని మాట్లాడుకోవాలి అన్నట్లు చెబితే – మేము ఏం మాట్లాడుకోవాలో, ఏం వద్దో ఆయన సలహా అవసరం లేదు. మేము ఏం మాట్లాడుకోవాలో, మాట్లాడుకుంటాము. ఇక్కడ ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నాను. నా శాఖకు సంబంధించి ఉంటే చెబుతాను. ఇందాక కృష్ణయ్యగారు చెబుతున్నారు. బయట వినిపరిగెత్తుకుని వచ్చాను, చెప్పాను. మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించి రెఫర్ చేస్తే జవాబు చెప్పాలి. చెబుతాను. అంతవరకే.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మీరు కొన్ని నిర్దిష్టమైన రూలింగ్స్ ఇచ్చారు. ఏ వ్యక్తి మీదయినా ఆరోపణ చెయ్యాలంటే జీరో అవర్‌లో చెయ్యడానికి వీలు లేదు అన్నారు. మేము నోటీసు కూడా ఇచ్చాము. అది సక్రమంగా లేదని రెఫర్ చెయ్యడానికి వీలు లేదని అన్నారు. రికార్డులోకి పోరాదు అన్నారు. హౌస్ కమిటీ రిపోర్టు, హౌస్‌కి ఇచ్చిన ఎస్యూరెన్సు మీద చర్చించడానికి ఎలవ్ చెయ్యలేదు. కాని ఈరోజు పేరు మాత్రం ఎక్స్‌పంజ్

వేస్తూ, సబ్జెక్ట్ మేటర్ రికార్డులోకి పోవచ్చు అన్నారు· Without a proper notice to the House and to the concerned Minister, can a Member raise the issue? But whereas you gave a ruling - you said "No". Then Sir, the matter raised by Mr. Raghuveera Reddy is a matter pertaining to the certain allegations already made or on certain statements made by the Government previously. It is the Government to take action. But that issue, that matter cannot raised in the Zero Hour, as per your own ruling, which you have given previously. Even today when our member raised about the subject which was kept on the Table of the House, you have directed "it cannot be discussed in the Zero Hour". What I wanted to tell you is sir, it is something pertaining to the samething. How can that be allowed to go into the Records Sir? అటువంటప్పుడు ఇది కూడా అదే విధంగా ఉంది· రికార్డులోకి ఎట్లా పోనిస్తారు? గతంలో రూలింగ్ ఇచ్చారు· నిష్పక్షపాతంగా ఇచ్చారు· అదేవిధంగా whatever Mr. Raghuveera Reddy, M.L.A., has raised, please see that it is expunged from the records, irrespective of the names and also the subject.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, ·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి· పర్మిట్ చెయ్యలేదు· నేను చెప్పవలసింది చెప్పాలి కదా?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, నిన్నటిరోజు విద్యాధరరావుగారు మాట్లాడుతూ టీరో అవర్‌లో ఏదయినా మాట్లాడుతాము అన్నది గుర్తు ఉంది· అన్‌పార్లమెంటరీ, కాంట్రవర్సీ ఉంటే తీసేయండి అన్నారు· తనకి ఒకటి· ఇంకొకరికి ఒకటా? రామారావుగారి మీద దురుద్దేశంతో వేస్తున్న విమర్శ కాదు· కేవలం ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య భావం చెబుతున్నాను· దాదాపు రు· 40 లక్షల ప్రభుత్వ ధనం ఈవిధంగా పోతుంటే ఎట్లా? ఆర్థికశాఖ మంత్రిగారు ఉన్నారు· వారు మా రెస్పాన్స్‌కి రావాలి·

Mr. Deputy Speaker:– I have not permitted you. Whatever he speaks will not go into the records. Each Member cannot have his own way. Please resume your seat·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· యానాదిరెడ్డి (కావలి):– అధ్యక్షా, కావలి నియోజక వర్గంలో···

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎప్పుడూ అడగని వారు అడుగుతున్నారు· యానాదిరెడ్డిగారూ చెప్పండి· ముందు వారిని చెప్పనివ్వండి· మిగతావారికి కావాలంటే తరువాత అవకాశం ఇస్తాను·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా,....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. హౌసు ఆర్డర్‌లో పెట్టడం ఎంత డిఫికల్టీనో దానిని రెచ్చగొట్టడం అంత తేలిక. అంతా కో ఆపరేట్ చేయాలి. Particularly to the Floor Leaders - I request you to help me in bringing the House into order.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇప్పుడు తోటి శాసనసభ్యుడు రఘువీరా రెడ్డిని చూస్తుంటే మాకు చాలా బాధ అనిపిస్తున్నది. మేము ప్రతిరోజూ అరచి అరచి డిమాడు చేస్తున్నాము. ఏదయితే యాక్షన్ తీసుకోమంటున్నామో, దుర్వినియోగం జరుగు తోందని చెబుతున్నామో, వాటిపైన యాక్షన్ తీసుకునే సమర్థత ప్రభుత్వానికి లేదని తోటి శాసన సభ్యులకు తెలీయదు కాబట్టి పాపం వారు అడుగుతున్నారు. ఒకసారి క్లియరు చేస్తే అయిపోతుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, ... జవాబు లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పారు కదా - దానిని గురించి - క్లారిఫై చేసారు కదా?

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు దయచేసి ఏదయితే చెప్పారో మొత్తం నేను కోరేది దయచేసి రికార్డునుంచీ ఎక్స్‌పంజ్ చేయండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి. కూర్చోమంటే ఏమిటండీ. దయచేసి అందరూ కూర్చోండి.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we have been misquoted Sir, we do not mind if all the expenditure of all the Chief Ministers are tabled in this House. We don't mind at all. We are not against that. Sir, the question is that - we have been misquoted. Whenever a mention is made under rule 281 and has given to you to do something. As though the Hon'ble Member has given you notice under 281 and if he has given it, have you given notice to the Leader of the Opposition Mr. N.T. Rama Rao? Then, you can please permit it on the record. If you have not done that on either this side or the Government side. Then the whole thing should be expunged Sir.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పనివ్వండి మీకు యడ్వర్స్‌గా చెప్పలేదు.

(అంతరాయం)

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- పిటిషన్ సర్....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఒక్క నిముషం సర్...

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి.- పాయింటాఫ్ ఆర్డర్ సర్.

Sri K. Rosaiah:- It is with Legislature Dept., తమరు చెబితే మళ్ళీ కాపీస్ తీసి ఇస్తారు. స్వాట్యుటరీగా డిమాండ్సుతో పెట్టవలసిన నోటు సర్క్యులేట్ చేయడం జరిగింది. అది కాకుండా ఇతరత్రా ఏమైనా మీ సలహాలు తీసుకొనడం కాని ప్రభుత్వ ఆలోచనలు చెప్పడం కాని డిస్కషను ఉన్నప్పుడు సాధ్యం అవుతుంది. డిస్కషను లేకుండా వేరే ప్రత్యేకమైన నోటు ఏ ప్రొవిజను క్రింద పెట్టమంటారు? అది కాదు. ఎక్సయిజు మీద ఒకరోజున డిస్కషను జరిగింది. దురదృష్టవశాత్తు ఆ రోజున శ్రీ రాఘవ రెడ్డిగారు లేరు. మిగిలినటువంటి సభ్యులు ఉన్నారు. వారందరికి నేను చేకటి పడేంతవరకు జవాబు చెప్పాను. కనుక ప్రత్యేకంగా మరల ఇంకొక నోటు తయారుచేసి మరల ఎక్కడ సర్క్యులేట్ చేస్తాము అధ్యక్షా.

Mr. Deputy Speaker:- The note of information on the subject can be provided.

Sri K. Rosaiah:- Sir, that is with the Legislature Department.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, అది టేబులుమీద పెట్టమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది సమయం కాదు. సందర్భం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అసలు వారి పాలసీ ఇవ్వకూడదా? ఇదెక్కడి అన్యాయం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోట్ ఆఫ్ ఇన్ఫర్మేషనులో పాలసీ కూడా ఉంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రాలేదు. మీకు వదివి వినిపించమని అంటే నేను వదివి వినిపిస్తాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, in the Demands, every year, the Excise Department brings out a policy statement. It is nothing new to be prepared. Generally it is attached with the demands. This year, in the Demands they said, "Same as the last year". They have not given that statement. That is the problem. He (Mr. N.Raghava Reddy) is asking for a copy of it. He (Sri K. Rosaiah) can place it on the Table of this House Sir. It is not a confidential document. Sir, literally, it is in the hands of every Excise Constable also. Because, they otherwise do not know what to do.

Mr. Deputy Speaker:- The substance is there in the note.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, it is not in the note. It is not in this note. They just said "Same as last year" - but they have not mentioned it, as they do it normally. That is the only thing Sir. If that Statement is placed on the Table of the House, everything will be over Sir.

Mr. Deputy Speaker:- The substance of the notes may be given to him.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- లాస్ట్ ఇయర్ ఎట్లాగ ఉందో అదే ఉందని అయినా చెప్ప మనండి·

Sri P. Ashoka Gajapathi Raju:- Just it is mentioned therein as "Same as last year" but not.....

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, శ్రీ అశోకగజపతిరాజుగారు కూడా 6, 7 సంవత్సరాలు మంత్రిగా పనిచేసారు· వారికి అనుభవం ఉంది· గత సంవత్సరం ఉన్నటువంటి పాలసీ - అదే పాలసీ కొనసాగుతుంది అంటే, మళ్ళీ అది రిపొడ్యూస్ చేయాలా? If there is any change it has to be indicated - that is one thing Sir. నాకు ఏ స్థితిలో కూడా అభ్యంతరం లేదు· నేను మొదట్లోనే చెప్పాను· Secondly I was eager to have discussion on this Demand. But, time was not provided. What is it that I can do Sir? వారు లేనటువంటి రోజున - మిగిలినటువంటి ప్రతిపక్ష నాయకులను అడగండి· There was a thorough discussion on Excise and I have replied it. దురదృష్టం ఏమిటంటే - ఆ రోజున శ్రీ రాఘవరెడ్డిగారు లేరు· వారు కూడా ఉంటే వారి సలహాను తీసుకొని ఉండేవాడిని· వారు అనుభవం ఉన్నటువంటి వారు· వారు లేకపోవడం జరిగిందే తప్ప డిస్కషను జరగలేదు· పాలసీ ఆఫ్ గవర్నమెంటు చెప్పలేదు అనేమాట కరక్టు కాదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- పాలసీ డిస్కషను జరిగింది· ఆ పాలసీ డిస్కషనే కాకుండా ఆ పాలసీ ప్రకారంగా ఆక్షన్సు జరిగిపోతున్నాయి· అందులో అవకతవకలు జరిగాయని మేము చెప్పడం కూడా జరిగింది· కాని ఇదంతా చర్చ చేసేకన్నా రేపు ఉదయం ఒక కాపీ పంపించండి· కనీసం అడుగుతున్న సభ్యులకు అయినా పంపిస్తే అయిపోతుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లాస్ట్ ఇయర్‌ది అయినా ఒక కాపీ సర్కులేట్ చేయండి·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we are also sorry that we have lost an opportunity of discussion on so many Demands. It is not that we are not sorry about it. Because it is for our advantage. It was mentioned as "Same as last year" Those who are well versed with the last year's Policy, it is ok- but to Members who are not well versed, a copy may kindly be provided.

శ్రీ కె· రోశయ్య:- శ్రీ అశోక్ గజపతిరాజుగారు అర్థం చేసుకోవడం లేదు· లాస్ట్ ఇయర్ పాలసీ కాపీ నాకు పంపించండి అంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు కాని మీరు ఇక్కడ స్టేట్‌మెంటు చేయలేదు· మీ లాప్స్ ఉందనే మాటను నేను అంగీకరించడం లేదు·

శ్రీ పి· అశోకగజపతి రాజు:- లాప్స్ కాదు సార్·, but for the information of the Members and they want to know. Because therein, it was mentioned as "Last Year" I have also seen it.

Mr. Deputy Speaker:- That copy of the Policy will also be circulated and placed on the Table of the House.

Now, the Question is:

1. "That the Government be granted a sum not exceeding Rs. 40,19,36,724 for the excess expenditure incurred in the year 1981-92 as per the heads of Demands shown in the notice dated 21st September, 1991."

2. "The the Government be granted a sum not exceeding Rs.32,20,08,552 for the excess expenditure incurred in the year 1982-83 as per the heads of Demands shown in the notice dated 21st September, 1991."

3. "That the Government be granted a sum not exceeding Rs.14,54,29,648 for the excess expenditure incurred in the year 1983-84 as per the heads of Demands shown in the notice dated 21st September, 1991."

(Pause)

Motions are adopted and the expenditure for the Demands are granted.

సభా కార్యక్రమము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 రేపటికి పోస్ట్‌పోన్ అయింది· రాఘవరెడ్డిగారు 12·50 టైమ్ యివ్వడంలేదంటే చెప్పాను· నా రెస్పాన్స్‌కు రావాలని· నాన్ అఫీషియల్ డే అయినా మీరంతా, రాఘవరెడ్డిగారు డిమాండ్ చేసినప్పుడు···· Now, we shall go to the Private Members' business.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, Tomorrow's business is very, very important and if you can agree, the Question-Hour can be cancelled.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తీసివేసి 304 తీసుకుందామంటారా? We can consider that suggestions.

Sri P. Ashoka Gajapathi Raju:- O.K.

అనధికార బిల్లు

Sri Ch. Vidyasagara Rao:- sir, I beg to move.

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 1991."

Mr. Deputy Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendments) Bill, 1991."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

సభా కార్యక్రమము —

Sri Ch. Vidyasagara Rao:- Sir, on behalf of Smt. G. Aruna, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition of Ragging in Educational Institutions Bill, 1991."

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్యాబినేట్ జాయింట్ రెస్పాన్సిబిలిటీ కాబట్టి వారికి ఉంది అది.

Sri Ch. Vidyasagara Rao:- Sir, when the official Bills are, moved by other Ministers why cannot we move our private members' bills?

Mr. Deputy Speaker:- As far as possible, with regard to the private members bills, only the concerned Members have to move.

Sri Ch. Vidyasagara Rao:- We take the Joint responsibility. Otherwise, it will not be printed as a Bill. I request the Hon'ble Deputy Speaker to invoke his extraordinary jurisdiction of powers and allow me to move the Bill.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- పేజీ 21, సెక్షన్ 41 చూడండి. 'Questions which have been admitted shall be entered in the list of questions for a day and not more than two questions given by the same member shall ordinarily be put on list of business unless the Speaker otherwise directs.' మీరు ఈ అన్‌స్టార్డ్ క్వశ్చన్ లిస్ట్ చూడండి. మొత్తం కొంతమంది సభ్యులవే ఉన్నాయి కాని ఎవరివీ లేవు. అన్‌స్టార్డ్ క్వశ్చన్ చూస్తే ఒక్కొక్క సభ్యుడు 12, 12 కూడా యిచ్చారు మీకు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్‌స్టార్డ్ క్వశ్చన్ కాదండీ. స్టార్డ్ క్రిందకు వస్తుంది. యూడ్ అయింది కానీ. As and when answers are given they will be published.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- వారానికి ఒకసారి పెడతారు క్వశ్చన్స్ యిచ్చాము· ఎలా చేసేదానికి మీకు ఒక పద్ధతి ఉండాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- శ్రీనివాసుల్ రెడ్డిగారివి ఎక్కువ ఉన్నాయి·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- సేమ్ క్వశ్చన్ మేము వేస్తే డిసెలా చేశారు· ఇంకొకరు వేస్తే ఎలా చేశారు· క్వశ్చన్స్ ఎలాచేయడంలో పద్ధతి లేదు· స్టార్డ్ ఒక మెంబరుకు 15 యిచ్చారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్స్టార్డ్ క్వశ్చన్స్‌కు లిమిట్ లేదు· ఆన్సర్ ఎప్పుడు ఉంటే అప్పుడు ప్రింట్‌చేయడం జరుగుతుంది·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- ఇచ్చేది 20, 30 ఒక్కరికే ఆన్సర్ యిస్తే మిగిలినవాళ్లు ఏమవుతారు? ఇన్ఫర్మేషన్ అడిగేవాళ్కు మాకు కూడా ఉంది· ఈరోజు యిచ్చిన అన్స్టార్డ్ ప్రశ్నలలో ఒక సభ్యునికి 7 వున్నాయి· అంటే మూడవ వంతు ఒక్క సభ్యునికే యిస్తే ఎట్లా? మీరు డెసిషన్ తీసుకోవాలి· దీనిని సవరించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్స్టార్డ్ క్వశ్చన్స్‌కు రూల్ వర్తించదు: రిప్లై ఎప్పుడు వస్తే, ఎన్ని క్వశ్చన్స్‌కు వచ్చినా యివ్వడం జరుగుతుంది· మెంబర్షిప్ పంచి ఎడ్మిట్ చేయడం రూల్ కాదు· పబ్లిక్ ఇంపార్టెన్స్‌ను బట్టి, సాధారణంగా నేను ఎడ్మిట్ చేసే సమయం వచ్చినప్పుడు అందరు మెంబర్స్‌కూ సమానంగా యివ్వడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను· పబ్లిక్ ఇంపార్టెన్స్‌ను బట్టి, క్వశ్చన్ ఫారమును బట్టి, క్వశ్చన్ వెలిడిటీని బట్టి వుంటుంది· ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవడం ఉంటుంది· As and when answers come they will be printed. At the same time, as far as possible, all Members are given equal opportunities. ఆన్సర్ ఎప్పుడు వస్తే అప్పుడు ప్రింట్ చేస్తారు· ఎవరికి ఎట్లా ప్రింట్ చేయాలని లేదు· మీవి కూడా వస్తాయి· సెషన్ ఎండ్‌లోపల మీవే ఎక్కువగా ఉండవచ్చు· ఇక్కడ శ్రీనివాసుల్ రెడ్డిగారితో ఘర్షణ పడవలసి వస్తుంది·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, it does not matter. After you have admitted an ordinary question, within 21 days the Government has to answer it. But, that is not happening and that is the reason why after admission, our questions are getting lapsed. Therefore, Sir, if you can see that the Government answers the questions as per the rules of the House, our problems are automatically solved. Kindly do that.

Mr. Deputy Speaker:- Yes, we shall try for that.

శ్రీ టి· సీతారాం:- రెగ్యులర్ క్వశ్చన్‌లు అన్ని పార్టీలకు ప్రపోర్షనేట్‌గా ఎలా చేస్తామని అన్స్టార్డ్ క్వశ్చన్‌ను కన్వర్షన్ యిస్తున్నారు· ఆ ప్రతిపదికగా చూసుకుంటే అందరికీ జస్టిస్ జరగడం లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ డెసిషన్ తీసుకోండి ఆ విధంగా చేస్తాము· It is a matter to be moved and to be decided

-భూముల బినామీ లావాదేవీలు అరికట్టుటకు గరిష్ఠ పరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు చేయుటకుద్దేశించిన తీర్మానము:

in the Business Advisory Committee meeting and if the BAC agrees for the such proposal I have, absolutely no objection to implement it.

శ్రీ టి. సీతారాం:- మేము అనేది డిస్‌పారిటీ లేకుండా మూడాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అలాగే.

Sri P. Ashokagajapathi Raju:- Just see that the rules are followed sir.

అనధికార తీర్మానము:

భూములు, బినామీ లావాదేవీలు అరికట్టుటకు గరిష్ఠ పరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు చేయుటకుద్దేశించిన తీర్మానము.

Mr. Deputy Speaker:- Yes. Now, discussion on Non-Official Resolution.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, మన సభముందు సుప్రీంకోర్టు తీర్మానాన్ని అనుసరించి భూసీలింగ్ చట్టానికి సవరణ తెచ్చి బూసంస్కరణలు ప్రగతిశీలకంగా అమలు జరపాలని తీర్మానం రాజగోపాల్ ప్రతిపాదించారు. దీనిమీద మొదటిసారి గౌరవసభ్యులు ఓంకార్‌గారు మాట్లాడారు. నేను తరువాత వాణ్ణి. చాలా సంతోషం. ఇది వర్చుకు వచ్చింది. తమరు అంగీకరించారు. ఈ తీర్మానాన్ని ఇది ప్రభుత్వానికి సూచిస్తూ చేసిన తీర్మానం వివరించే ముందు తగిన బ్యాక్‌గ్రౌండ్ చెప్పదలచుకున్నాను. ఈ భూసంస్కరణ అనేది ఎవరికో ఒక పార్టీకి కానీ, వ్యక్తికి గానీ, కొంతమందికి గానే సంబంధించింది కాదు. మొత్తం మన జాతి అందరికీ సంబంధించింది. మనజాతి యావత్తూ ఆర్థిక సంవిధానం ముందుకు పోయే దానికి ఉపయోగపడే విధంగా దీనికి ఇంత ప్రాముఖ్యత ఈదేశంలో వచ్చింది. మొదట మీకు తెలుసు. దీనిని తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంగా, ఈ భూసంస్కరణలు మనదేశంలో అమలు జరుపవలసిన అవసరం గురించి అజెండాలో వచ్చింది. దీని తరువాత గౌరవసభ్యులు తీర్మానాలు చేశారు. దీనిని అనుసరించి ఈ భూసీలింగ్ చట్టాలు వచ్చాయి. కానీ యిది జాతీయ ఉద్యమ కాలంనుండీ దున్నే వానికే భూమి కావాలని దేశంలో ఈ భూ కేంద్రీకరణ భగ్నం చేయాలి జాతీయ కాంగ్రెస్ దాదాపు 1931లోనే కరాచీ ఉద్యమంలో అనుకున్న ప్రకారం ఈ తీర్మానం చేయడం జరిగింది. అది మన రైతాంగానికి ఉత్తేజాన్ని కలిగించింది. ఆనాటి తీర్మానం తరువాత అధికారానికి వచ్చిన కాంగ్రెసు పార్టీ చెప్పాలంటే, ఆ తీర్మానము తుంగలో కూరుకొని పోయింది. కొంతకాలం. ఆ తరువాత, తెలంగాణా పోరాటము వచ్చింది. చట్టాలు చేశారు. 1968లో మహాల నబీస్ కమిటీ అంచనాల ప్రకారం 6 కోట్ల ఎకరాలు మిగులు తేలుతుందని మొదట్లో ప్రకటించారు. అది అఖరికి దిగజారి 4 కోట్ల ఎకరాలకు మిగులు తేలుతుందని 1979వరకు తేల్చారు. అందువల్ల ప్రభుత్వము చట్టాలను చేసింది గానీ, అమలు చేసే విషయంలో ఎటువంటి శ్రద్ధ తీసుకోలేదు. అంచనా సరిగ్గాలేదు. అమలు చేయలేదు. మన రాష్ట్రానికి వస్తే, మొదట్లో 4లక్షల 44 వేల మంది భూకామందులు డిక్లరేషన్స్ ఇచ్చారు. దాని ప్రకారం, 20 లక్షల ఎకరాలు మిగులు తేలుతుందని మొదట ప్రకటించారు. కానీ ఈనాటికి 10 లక్షల ఎకరాలు మిగులు తేలుతుందనీ చెప్పారు. అందులో 4 లక్షల 60 వేల ఎకరాలు మాత్రమే ప్రభుత్వము

-భూముల బినామీ లావాదేవీలు అరికట్టుటకు
గరిష్ఠపరిమితి చట్టానికి అవసరమైన సవరణలను
ప్రవేశ పెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు
చేయుటకుద్దేశించిన తీర్మానము:

స్వాధీనము చేసుకొంది. 3 లక్షల ఎకరాలు పంపిణీ అయింది. ఇదివరకు ప్రభుత్వము చెప్పిన లెక్కల ప్రకారం తేలుతున్నది. పంపిణీ అయినదానిలో 22వేల ఎకరములు మాత్రమే మాగాణీ భూమిగా ఉంది. అందువల్ల మన రాష్ట్రములో భూసంస్కరణల చట్టము అమలు, సీలింగ్ చట్టము అమలు ఎంత లోపభూయిష్ఠంగా జరిగిందో తమకు తెలుసు. బినామీ మార్పుల ద్వారా చాలా భూమి రావలసింది రాలేదు. చట్టానికి పెద్ద రంధ్రాలు పడిపోయాయి. ఈ రంధ్రాలద్వారా 10 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమై పోయింది. చట్టాన్ని అమలు చేసామని చెప్పే పరిస్థితికి వచ్చింది. అందువల్ల 1979లో ఈ రాష్ట్రములో వ్యవసాయ కూలీల సంఘాలురెండు బలీయమైనవి ఉన్నాయి. ఆ రెండు సంఘాల ఆధ్వర్యమున 1979లో, ఈ రంధ్రాలన్నీ పూడ్చండి. బినామీ మార్పులను అమలు చేయవద్దు. అని చెప్పి ఒక మహోధ్యమము 1979లో రాష్ట్రమంతటా జరిగింది. ఆనాడు, గౌరవ ముఖ్యమంత్రిగా వున్న ఇప్పటి జనార్ధనరెడ్డిగారు రెవిన్యూ మంత్రిగా వున్నారు. నాకు జ్ఞాపకము. నేను కామ్రేడ్ సుందరయ్యగారు, రాజేశ్వరరావుగారు మేమంతా వారి దగ్గరకు వెళ్ళాము. ఫలాని ఫలాని పోట్ల ఇంతింత భూమిదాచి పెట్టుకొన్నారు. మీరేమో చట్టము అమలు జరిగిందని చెబుతున్నారు. అది తప్పు. మేము చెప్పిన లెక్కల ప్రకారం, మీరు పరిశీలన చేయండి. మిగులు భూమిని పంపించడం మేము కోరాం. దానికి తగిన విధంగా వారు స్పందించలేదు. అందువల్లనే ఆ రోజు జనవరి, మార్చి నెలల్లో ఒక పెద్ద ఉధ్యమం ఈ రాష్ట్రములో జరిగింది. బినామీ క్రిందవున్న భూములను బయటకు లాగడానికి ఉధ్యమం జరిగింది. నెల్లూరు జిల్లాలో కొవ్వూరు, నెల్లూరు తాలూకాలోని గ్రామసీమల్లో తాలూకాలు తాలూకాలుగానే 144 సెక్షన్ విధించిన సెక్షన్ అంతకు ముందు ఎప్పుడూ లేదు. భూ పోరాటం సందర్భంగా బినామీ భూములను బయటికి లాగే సందర్భంగా మేము చెప్పాం. మేము అక్కడకు వెళ్ళి ఆక్రమణ చేయలేదు. ఇది మిగులు భూమి. దొంగ లెక్కలతో దాచివున్న భూమి పోయినందుకు సెక్షన్ 144 పెట్టి, ఆ రోజు పెద్ద నిర్భంధ విధానము సాగించారు. తుపాకులు కాల్చారు. 1 - 2 - తిరువేలు అనే హరిజనుడు చనిపోయాడు. నరసయ్య అనే ఆయనకు చేయి విరిగింది. నరసమ్మ అనే ఆమెకు చేయి ఎగిరిపోయింది. ఆనాడు సుందరయ్యగారు అపోజిషన్‌లో వున్నారు. అప్పుడు కాంగ్రెసు పార్టీవుంది. జనార్ధనరెడ్డిగారు రెవిన్యూ మంత్రిగా వున్నారు. అప్పుడు ప్రకటించారు- ఆ పోరాటము యొక్క ప్రభావంవల్ల ప్రభుత్వము పునరాలోచనచేసి చట్టాన్ని మేము తీసుకొని వస్తాము, జిల్లా కలెక్టర్లకు సువోమోటోగా ఎక్కడ బినామీ ఉందో దాన్ని విచారణ చేసే హక్కును చట్టములో రూపొందించడానికి సవరణ తెస్తామని హామీ కూడా ఇచ్చారు. కానీ ఆ హామీ ఇప్పటివరకు ఆ ప్రభుత్వాలు చేయలేదు. 7 సంవత్సరములున్న తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయలేదు. మీరు చెప్పినట్లుగా చేతల్లో భూసంస్కరణలు అమలు జరగలేదు.

ఈ దేశంలో భూమి కొద్దిమంది చేతుల్లో వున్నంతకాలం దేశం ఆర్థికంగా ఒక అడుగు ముందుకు పోదు. అందువల్ల మనం ఇంకా దరిద్రంలోకి కూరుకొని పోయే పరిస్థితి వస్తుంది. మన ప్రజాశీకా సంఘాల లెక్కలే చెబుతున్నాయి. ప్రజాశీకా సంఘాలు కానీ, ఇంకా ఎవరు ఏమి చెప్పినా ప్రభుత్వము "వూ" అని అనడం తప్ప, ఏమీ పాటించడం లేదు. ఈ ప్రభుత్వములో భూకామందులుగా వున్నవారు అందరూ వుండడంవల్లనే వారినే ప్రభుత్వాలు ఎన్నుకొంటున్నారు తప్ప జాతి ప్రయోజనాలను ఎంచుకోవడం లేదు. అది

అనధికార తీర్మానము:
-భూముల బినామీ లావాదేవీలు అరికట్టుటకు గరిష్ఠ పరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు చేయుటకుద్దేశించిన తీర్మానము:

వున్నంతకాలం ఈ ప్రభుత్వము ఒక అడుగు ముందుకు వోదు. ఈ పరిస్థితి వోవాలన్నదే మా అభిప్రాయం. ప్రగతిశీలమైన కొన్నివేల ఎకరాలు తెల్లకాగితాల మీద వ్రాసుకొన్నారు. తెల్ల కాగితాల మీద వ్రాసుకొన్న బినామీ మార్పులు చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఆ విధంగా చట్టాన్ని సవరించాలని మేము అభిప్రాయపడుతున్నాము. చట్టాన్ని సవరించేటప్పుడు, సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకోవలెను. గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి ఇది తెలుసు. వారు భుసంస్కరణల మంత్రిగా ఉన్నారు. ఆ రోజు. మేము

(శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానములోవున్నారు.)

అడిగినప్పుడల్లా, మంచిదీ చూద్దాం అని అనేవారు. మేము గత మార్చిలో 27, 28 తేదీలలో ఇక్కడే పెద్ద వ్యవసాయ ప్రదర్శనను జరిపి ముఖ్యమంత్రి గారినీ మేము ఆహ్వానించాము. వారు వచ్చారు. ఆ సందర్భంలో మేము మెమోరాండం కూడా ఇచ్చాము. తప్పకుండా చూస్తామని అన్నారు. కానీ ప్రభుత్వము ఏమీ ఆ విషయం గురించి ఆలోచించడం లేదు. అసలు మీరిప్పుడు చట్టాన్ని సవరించి, సుప్రీంకోర్టుకు తీసుకొని వోయే భాగమొకటి. ఇప్పుడు పంపకము కొన్నిచోట్ల జరుగుతున్నది. అప్పెన ఎస్సెన్‌మెంటు కమిటీలలో మిగులుభూమి పాసవుతుందండి. చివరకు ఆ పట్టా భూమి కాగితం భూమిలేని పేదవాని చేతుల్లోనే వుండివోతుంది తప్ప, భూమిని వానికి చూపించరు. భూమి మాత్రం భూకామందుల చేతుల్లోనే సాగు చేయబడుతూ ఉంటుంది. ఇటువంటి కేసులు అనేకం మహబూబ్‌నగర్, వరంగల్ తక్కిన జిల్లాలలో వున్నాయి. ఈ సమాచారము గతములో ఇంతకు ముందు ప్రభుత్వానికి ఇచ్చివున్నాము. కానీ వాటిమీద ఎటువంటి చర్యలు లేవు.

1.10 చైర్మన్:- ఎక్కడయినా జరిగివుంటే వుండవచ్చు కానీ, నాట్ ఇన్ టూ టో. జనరల్‌గా
మ. జరిగేది ఏమిటంటే ఎసయిన్‌మెంట్ కమిటీలలో మనము బెనిఫిషియరీ పేరు ఎనౌన్స్ చేయడం వాడికి ఫిజికల్‌గా భూమిని హాండోవర్ చేయడం జరుగుతుంది. మీరు జనరల్మెడ్ చేయవద్దు.

శ్రీ పి. రామయ్య:- ఉత్తమాటలు ఏమీ మేము ఇప్పుడు చెప్పడంలేదు. ప్రాక్టికల్‌గా మా అనుభవంలో మా దృష్టికివచ్చి మేము ఉద్యమాలు నడుపుతున్నటువంటి కేసులనే మేము చెబుతున్నాము. వాటిని ప్రభుత్వదృష్టికి తెచ్చాము. వ్రాతపూర్వకంగా. వాటిమీద చర్యలు తీసుకోవడం లేదు. ఈ సందర్భంగా మేము కోరేది ఏమిటంటే ఇటువంటివి అది కూడ మీరు ఎస్సెన్‌మెంటులో పాస్ చేసి ఇచ్చినటువంటి ఆ పట్టాదారులకు ఆ పేదలకు భూమి దఖలు పరచి వాళ్ళు సాగు చేసేటటువంటి ఏర్పాట్లు రక్షణ కూడ మీరు కల్పించాలని మేము ప్రభుత్వం నుంచి కోరుతున్నాము. అంతకంటే ఎక్కువ మేము ఏమీ కోరడం లేదు. అందువల్లనే అప్పుడు ఈ సబ్‌కోర్టు తీర్పును అనుసరించి మీరు ఈ 73లో అమలులోనికి వచ్చిన సీలింగు చట్టానికి సవరణలు తేవాలి. ఆ సవరణలు తెచ్చిన తరువాత కలెక్టర్లు మనం చెప్పింది వారి దృష్టికి తీసుకురాగా ఆయన ఫలానా చోట ఫలానా భూమి యజమాని ఇటువంటి దొంగ డిక్లరేషన్లు ఇచ్చి వున్నాడు అని కలెక్టరు భావించితే ఆయన నేరుగా విచారణ జరిపి ఆ భూమినీ బయటికి లాగేటటువంటి అధికారం కూడ ఆ సవరణలో ఉండాలి. ఆ విధంగా భూమి సంస్కరణలకు ఒక ప్రగతిశీలమైనటువంటి సవరణలు ఎటువంటివి భూమి దొంగ లెక్కలతో

–భూముల బినామీ లావాదేవీలు అరికట్టుటకు
గరిష్ఠపరిమితి చట్టానికి అవసరమైన సవరణలను
ప్రవేశ పెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు
చేయుటకుద్దేశించిన తీర్మానము:

బినామి లెక్కలతో జోరబడి పోకుండా దాచకుండా ఉండేటటువంటి, ఆ రంధ్రాలు లేకుండా ఉండేటటువంటి చట్టాన్ని దాన్ని బిగించాలి. ఆ సుప్రీము కోర్టు తీర్పును అనుసరించి అనేదే ఈ తీర్మానము యొక్క ఉద్దేశం. ఈ ఉద్దేశం మీరు కూడ గమనించండి. అందువల్ల ఈ హౌసులో ఉండేటటువంటి గౌరవ సభ్యులు అందరికి కూడ పార్టీల విభేదము లేకుండా, ఎందువల్లనంటే ప్రతి ఒకరిని ఈ రోజు భారతదేశంలో మనంకోరుతూ ఉన్నాము. ప్రతి పార్టీ ప్రతి ఒకరు ఈ రోజు భూ సంస్కరణలు ఈ భూమి పంపకం అనేది జరగక పోతే ఈ దేశంలో పరిశ్రమలు కూడ ముందుకు పోవు. కారణం ఏమిటంటే పరిశ్రమలు పెట్టాలి అనుకుంటే మన పరిశ్రమలలో ఉత్పత్తి అయ్యే సరుకు అంతా ఎవరు కొనాలి అధ్యక్షా, మన ప్రజలు కొనాలి మన గ్రామ సీమలలో ఉన్నటువంటి కోటానుకోట్ల మంది ప్రజలు కొనుక్కో గలిగితేనే ఆ పరిశ్రమ అక్కడ నిలబడుతుంది ఆ ప్రజలకు కొనుగోలు శక్తి కావాలి. ఈనాడు ఉన్న పరిస్థితిని బట్టి ఆ విధంగా కొనుక్కోగలిగిన శక్తి రోజు రోజుకి క్షీనిస్తూ ఉంది. కోటానుకోట్ల మంది ప్రజలకు. అటువంటి శక్తి గ్రామీణ పేదలకు రావాలి వారి చేతిలో కుంటో సెంటో కాస్తభూమి లేకపోయినట్లయితే కాస్త గజము గుడ్డ కొనుక్కోవడమో నెత్తికి ఇంత చమురు పెట్టుకోవడమో వారి బిడ్డకి ఇంత స్థలము కొని ఇవ్వడమో అటువంటివి అన్ని కూడ కొనుక్కోగలిగిన శక్తి వాడికి వస్తుంది. ఆ విధంగా మన ప్రజలను మనం నిలబెట్టుకోగలుగుతాము. ఆ విధంగా మన జాతి ఆర్థిక పరిస్థితి మెరుగు పడేటటువంటి అవకాశం ఉంటుంది. గ్రామ సీమలయొక్క పరిస్థితి ఒక ఆరు నెలలు అయిన కడుపునిండడ కూడు తినేటటువంటి పరిస్థితి వాడికి ఏర్పడుతుంది. అందువల్ల దాని ప్రాధాన్యత గురించి ఇంకా ఎక్కువగా చెప్పనక్కరలేదు. అన్ని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అన్ని రాజకీయ పార్టీల నాయకులు చెబుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలు తీర్మానాలు చేస్తూ ఉన్నాయి. అందువల్ల ఇది ఎవరికి వ్యతిరేకమైనటువంటి విషయం కాదు. అందు వల్ల ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ప్రభుత్వానికి సిఫార్సుచేస్తూ ఆమోదించాలని చెప్పి సభ్యులందరికి నేను విజ్ఞప్తి చేస్తూ సవినయంగా తమద్వారా నేను కోరుతూ ఉన్నాను.

శ్రీ సిపెచ్. వితల్‌రెడ్డి:– అధ్యక్షా, మన కామ్రేడ్ డి. రాజగోపాల్‌గారు ఈ భూ సంస్కరణ చట్టమునకు సుప్రీముకోర్టు తీర్పు ప్రకారంగా సవరణ తీసుకు రావాలని వారి తీర్మానం ప్రవేశ పెట్టారు. దీన్ని మేము బలపరుస్తున్నాము. జాతీయ పోరాటంలో భూ సంస్కరణలు సినాదం అనేది ప్రధానమైన పాత్ర వహించింది. ఈ భూసంస్కరణల గురించి అన్ని రాష్ట్రాలలో వీరోచితమైన పోరాటాలు చేసిన సంగతి తమకు తెలిసిన విషయమే. అంతే గాక తెలంగాణా పోరాటాలలో కూడ నిజాం నవాబుకి వ్యతిరేకంగా జాగీర్దార్లకు వ్యతిరేకంగా జమీందారులకు వ్యతిరేకంగా వీరోచితమైన తెలంగాణా పోరాటం అనేది భారతదేశంలో ఒక చరిత్రను సృష్టించారు. దాని పర్యవసానంగానే ఏ ప్రభుత్వము ఉన్నప్పటికి భూసంస్కరణలు తీసుకురావడం అనివార్యము అనే పరిస్థితులు వచ్చినాయి. మీకందరికీ తెలిసిన విషయమే. అందుకే. పివి. నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ఆర్డినెన్సు ఇస్యూ చేశారు. ఆర్డినెన్సు ఏమిటి? పది ఎకరాలు వెట్ లాండు ఎవరికి ఉంటే వారు ఎలాంటి అన్యాక్రాంతము చేయడానికి గాని పంపిణీ చేయడానికి గాని వీలులేదు. 20 ఎకరాలు డ్రై లాండు ఉండినా కూడ వారు కూడ విక్రయించడానికి వీలు లేదు. రిజిష్టరు చేయడానికి

-భూముల బినామీ లావాదేవీలు అరికట్టుటకు గరిష్ఠ పరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు చేయుటకుద్దేశించిన తీర్మానము:

వీలు లేదు అని ఆర్డినెన్సు తీసుకురావడం జరిగింది· పి·వి· నరసింహారావుగారు ఆర్డినెన్సు తీసుకురావడం జరిగింది· తరువాత భూసంస్కరణల చట్టము ప్రవేశపెట్టడం జరిగింది· ఆర్డినెన్సు ఇష్యూ చేసిన తరువాత కూడ భూస్వాములు తమ భూములను దక్కించుకునేందుకు అన్యాక్రాంతము చేశారు· రికార్డులో మార్పు చేశారు· అంచగొండి అధికారులను ఉపయోగించుకుని ఈ భూసంస్కరణల చట్టమును విఫలము చేసేందుకు అప్పటి నుండి ప్రయత్నం ప్రారంభం అయింది· అందుకే అసలు మనకు 12 లక్షల ఎకరాల భూమి లభించేది గాని 4, 5 లక్షల ఎకరాల భూమే మనకు లభించినది· ఒకవేళ ఆర్డినెన్సును సక్రమంగా అమలు జరిపినట్లయితే, చిత్తశుద్ధి ఉన్నట్లయితే మనకు 12 లక్షల ఎకరాల అన్యాక్రాంతము లేకుండా మనకు భూమి లభించేది, మన గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారం అయ్యేది· పేద వాళ్లకు భూమి దొరికేది ఈనాడు మనదేశ సంపద పెరిగేది· రాష్ట్ర సంపద పెరిగేది, మనకు ఒక పుష్కరంగా మన రాష్ట్ర ఆదాయంను పెంచుకునే అవకాశం వచ్చేది· కాని అది అప్పుడే విఫలము చేసుకుంటూ వచ్చారు· ఇది రాష్ట్రప్రభుత్వము యొక్క నిర్లక్ష్య భావము, చిత్తశుద్ధిలేని పర్యవసానంగానే ఇది జరిగిందని మీ ద్వారాగా నేను చెప్పదలచుకున్నాను· అందుకే మీకు తెలుసు అధ్యక్షా· తెలంగాణా పోరాటం వీరోచితమైన పోరాటం· 4 వేల మంది క్రియాశీలక శక్తులు పెద్ద నాయకులు ఆ నిజాం గుండులకు గురి కావడం జరిగింది· అయినప్పటికి కూడ అనివార్య పరిస్థితులలో చట్టము తెచ్చారు· ఆ చట్టము కూడ అమలు జరుపుటకు సంపూర్ణముగా విఫలమయినారు· కాని ఎన్నో సారులు చెప్పాము· కమ్యూనిష్టు పార్టీ ఈ స్టేట్‌మెంట్ ఎసెంబ్లీలో చెప్పాను· తరువాత అన్యాక్రాంతములు ఎట్లా జరుగుతున్నాయో చెప్పాము· అన్యాక్రాంతము ఆపమని చెప్పాము· కాని ప్రభుత్వము వాగ్దానము చేసుకుంటూ వచ్చినది· మీకు తెలుసు· చెన్నారెడ్డి గవర్నమెంటు వచ్చిన తరువాత కూడ భూసంస్కరణల సవరణ తెస్తాము అని చెప్పారు· రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు సమరసింహారెడ్డి గారు చెప్పారు· సమరసింహారెడ్డిగారు ఇప్పుడు రెవిన్యూ పోస్టులో లేరు కాబట్టి మరి ఆ పరిస్థితి వచ్చింది· మరి ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు కూడ తాము ముఖ్యమంత్రి పదవి చేపడుతూనే సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారము మేము ఎమెండ్‌మెంటు తెస్తాము మేము పేదవాళ్లకు భూమి ఇస్తామని మొన్ననే ప్రకటించారు· ఆయన రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు నేను భూసంస్కరణల చట్టానికి ఎమెండుమెంటు తెస్తాను అని పది సార్లు చెప్పారు· కాని అమలు మాత్రం లేదు· తెలుగుదేశం గవర్నమెంటు ఉన్నప్పుడుకూడ ఎన్·టి·రామారావుగారు కూడ మేము భూ సంస్కరణలకు సవరణ తీసుకువస్తాము అని చెప్పారు· ఒక సవరణ తీసుకువచ్చారు· కాని అందరు కూడ వ్యతిరేకించారు· దానిలో సవరణ అనేది సక్రమంగా లేదు· అది భూస్వాములకు అనుకూలంగా ఉన్న సవరణ కాబట్టి ఈ సవరణ మీరు కూడ వ్యతిరేకించారు· అనాడు ఇక్కడ ప్రతిపక్షంగా ఉన్న మీరు కూడ వ్యతిరేకించారు· మీరు కూడ బాగాలేదని చెప్పారు అధ్యక్షా· కాని అదేవిధంగా మెజారిటీ ప్రకారం పాస్ చేశారు· కాని గవర్నరు మాత్రం ఇది సక్రమంగా లేదని తెరిగి వాళ్ళు ఎమెండు చేసిన చట్టమును వాపసు చేయడం జరిగింది· కాబట్టి ఈ ప్రభుత్వంపైన గురుతర బాధ్యత ఉన్నది అని గ్రహించవలసిన అవసరం ఉన్నది·

భూముల టినామీ లావాదేవీలు అరికట్టుటకు
గరిష్ఠపరిమితి చట్టానికి అవసరమైన సవరణలను
ప్రవేశ పెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు
చేయుటకుద్దేశించిన తీర్మానము:

భూసంస్కరణలు సుప్రీముకోర్టు తీర్పు ప్రకారంగా మీరు సవరణ తీసుకురావలసిన బాధ్యత మీపైన ఉన్నది. ఇది ప్రధానమైన సమస్య. గ్రామీణ ప్రాంతంలో పేద వాళ్లకి భూమి దొరికే సమస్య. ఆర్థిక పరిస్థితులు బాగుపడే సమస్య. ఈ సమస్య న్యాయమైన సమస్య కాబట్టి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి మీరు ఎమెండుమెంట్లు తెచ్చేందుకు సిద్ధముగా ఉన్నారా లేరా? ఇప్పుడు ఉన్న యువకుడు అయిన రవీంద్రారెడ్డిగారు స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. ముఖ్యమంత్రిగారు కూడ స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. మీరు సవరణలు తెస్తారా, తేరా, పేద వాళ్లకి దక్కవలసినది అన్యాక్రాంతం అయిన భూములు అన్ని రద్దుచేస్తారా, లేదా అనేది మీరు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉన్నదని, అది మీ గురుతర బాధ్యతగా ఉన్నదని గుర్తించవలసిన అవసరం ఉన్నది. చాల మంది అంటారు భూస్వాములు లేరు. భూస్వాముల దగ్గర భూములు లేవు, వారు ఎప్పుడో అమ్ముకున్నారు, పేద వాళ్ల చేతిలో భూములు ఉన్నాయి ఇప్పుడు ఏమి ఎమెండుమెంటు తీసుకువచ్చి ఏమి ఉపయోగము అని కొంతమంది వాదన చేస్తున్నారు. అన్యాక్రాంతము చేసినట్లుగా చేసి భూములు తమ అధీనంలో పెట్టుకొన్న ఉదంతాలు ఎగ్జాంపుల్ చెబుతాను. మెదక్ జిల్లాలో హకింపేట అని ఉన్నది. అక్కడ మహబూబ్అలీ అనే అతను పెద్ద భూస్వామి కుటుంబము. ఆయనకు రెండువేల ఎకరాల భూమి అన్యాక్రాంతం చేశాడు. అట్లాగే మరొక 10,000 ఎకరాలు ఉంది. మొత్తం దానిని దీనిని కలిపినట్లయితే ఆయన కుటుంబంలో 12వేల ఎకరాల భూమి ఉంటుంది. మా హకింపేటలో పేదవాళ్ల అధీనంలో ఉన్న భూమి రక్షిత కౌలుదారీ భూమి 2000 ఎకరాలు అన్యాక్రాంతం చేయడం జరిగింది. ఆర్థికనెన్సుకి వ్యతిరేకంగా . అదేవిధంగా మా ప్రాంతంలో దొంతి దేశ్‌ముఖ్ ఉన్నాడు. మరి ఆయన దగ్గర 20వేల ఎకరాలు భూమి ఉండేది. కాని 30 -ఇ సుమారు 2, 3 వేల ఎకరాలు పట్టాలు అయినాయి. 4 వేల ఎకరాలు రక్షిత కౌలుదారులు ఉన్నారు. పేదవారు ఉన్నారు.. కాని ఇప్పుడు కూడ ఆయన అధీనంలో ఉన్న భూమి కూడ అన్యాక్రాంతం చేసినట్లు కుటుంబంలో పంపిజీ చేసినట్లు లేకుంటే మధ్య-ఆసియాలో ఉన్న వారి పేరిట కాగితాలు సృష్టించి వెయ్యి ఎకరాలు అన్యాక్రాంతం చేశాడు. ఇప్పటికైనా, ఆయన అధీనంలో 8వేల ఎకరాల భూమి ఉన్నది. కానీ మీరు ఆ భూమిని ఏ విధంగా తీసుకుంటారో అర్థము కావలసిన అవసరం ఉన్నది నేను చెప్పాను. ఎంతో విచారకరమైన విషయం అద్యక్షా, భూ సంస్కరణలకు మీరు ఏమి ప్రాముఖ్యత ఇస్తున్నారు? కంది అనే విలేజీ ఉన్నది సంగారెడ్డిలో పాట్యాల మహారాజుగారు 149 ఎకరాల 20 సెంట్ల భూమి సరెండరు చేశారు. గవర్నమెంటు తీసుకున్నది. తీసుకున్న తరువాత ఆ లాండు ఎవరో వచ్చి ఆక్రమించి మాకు ఇమ్మినాడు అని చెప్పి మొత్తం ఆక్రమణ చేశాడు. దీనిని బట్టి భూసంస్కరణల పట్ల మీకు ఉన్న చిత్తశుద్ధిని శంకించవలసి వస్తున్నది. అధ్యక్షా, యిప్పుడు నేను చెప్పేది ఏమిటంటే సర్వే నెం. 30లో 730 ఎకరాల భూమి ఉంది. కాని అది గవర్నమెంటుకు స్వాధీనము చేయవలసిన భూమి అయితే, యీనాడు నారాయణరావుగారు అనేవారు వచ్చి ఆ 730 ఎకరాల భూమిని ఆక్రమించినారు. ఈ ప్రభుత్వము ఏమి చేస్తున్నదని అడుగుతున్నాను. ప్రభుత్వం తరఫునుంచి మన మంత్రిగారు అర్థం చేసుకోవలసినది మరొకటి ఉంది. అదేమంటే సర్వే నెం. 162/270 ఎకరాలు భూమి యిద్దరి పేరుతో

1·20

అనధికార తీర్మానము:
-భూముల బినామీ లావాదేవీలు అరికట్టటకు గరిష్ట పరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు చేయుటకుద్దేశించిన తీర్మానము:

అన్యాక్రాంతము చేశారు. అందులో 20 మంది పేర్లతో ఉన్నారు. వారు హైదరాబాదులో లేరు. మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా లేరు. వారి పేరుమీద భూమి మాత్రం ఉంది. మనుషులు అయితే లేరు. ఆ సర్వే నెంబరులో 1000 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని అధీనంలో పెట్టుకొన్నవారు భూసంస్కరణల చట్టాన్ని అనుసరించి డిక్లేర్ చేయవలసిన భూమి ఉంది. అది వారు డిక్లరేషన్స్ ప్రభుత్వమునకు యివ్వడంలేదు. వీటన్నింటిమీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకొందని అడుగుతున్నాను. వీటన్నింటిమీద ప్రభుత్వం చర్య తీసుకుంటే ప్రభుత్వానికి పేదలకు పంపడానికి 20,000 ఎకరాలు లభిస్తుందని మనవి చేస్తున్నాను.

దీనికి ఇంకా కొన్ని ఉదాహరణలు చెబుతున్నాను. ఈనాడు 4, 5 రకాల భూములు మనకు లభించాలంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీమ్‌కోర్టువారు యిచ్చిన తీర్పు ప్రకారంగా, మీరు భూసంస్కరణల చట్టానికి ఒక ఎమెండుమెంటు తీసుకురండి. ఆ విధంగా మీరు చేయగలిగితే యీ ప్రభుత్వానికి 10 లక్షల ఎకరాల భూమి లభించే అవకాశం ఉంది. కాబట్టి ఈ భూ సంస్కరణల చట్టానికి ఒక చిన్న ఎమెండుమెంటు తీసుకురావాలని కోరుతున్నాను. ఇపుడు, యిక్కడ కొంతమంది సభ్యులు అంటున్నది ఏమిటంటే 4 ఎకరాలు ఉన్న పేదవారు ఉన్నారు కదా వారి భూములు ప్రభుత్వం తీసుకుంటే వారిగతి ఏమిటంటున్నారు మీరు ఎగ్జమ్షన్ ఇవ్వండి. 3, 5 ఎకరాలు వారిని మినహాయించి మిగతావారికి ఉన్న భూములను వారి దగ్గరనుంచి డిక్లరేషన్స్ తీసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. కాని గతములో అన్యాక్రాంతము జరిగిన భూములకు స్వాధీనంలోనికి తీసుకోవాలంటే యిపుడు యీ ప్రభుత్వం యిపుడు ఉన్న యాక్టుకు అమెండుమెంటు తీసుకురావలసిన అవసరం ఉంది. రెండవది భూ సంస్కరణల చట్టానికి ఏవిధంగా అమలు జరపాలి అనే దానికి ఒక ఎమెండుమెంటు తీసుకురావాలి. ఎవరైనా మూడు తరములనుంచి ఆ భూమిని అనుభవిస్తూ హోల్డింగ్సులో ఉంటే వాటిని ఏవిధంగా వారు తమ అనుభవంలో ఉంచుకుంటున్నది చెప్పదలచుకున్నాను. ఎవరు అయినా మూడు ఫామిలీ హోల్డింగ్స్ కలిగినపుడు భర్త చనిపోతే ఆ భూమి ఏది అయితే ఉందో అది భార్యకు వెళ్ళాలి. మండూరు విలేజ్‌లో ఒక పెద్ద కుటుంబము ఉంది. వెంకటరెడ్డి అనే ఆయనకు యిద్దరు కొడుకులు ఉండి వారి అధీనంలో భూమి ఉంది. వెంకటరెడ్డి చనిపోయినారు. వెంకటరెడ్డి భార్యకూడా చనిపోయినది. మూడు ఫామిలీల హోల్డింగ్సు పెట్టుకుని యిద్దరు కొడుకులు ఆ భూమిని అనుభవిస్తున్నారు తప్ప వారు డిక్లరేషన్స్ యిచ్చినట్లు చేసి ప్రభుత్వంవారు వారి భూమిని స్వాధీనం చేసుకోవడంలేదు. రెండవది ధర్మసాగర్ విలేజ్ ఉంది. పెద్ద భూస్వామి కృష్ణారెడ్డి ఉన్నారు. ఇద్దరు కొడుకులు ఉన్నారు. వారు యిద్దరూ చనిపోయినారు. వారికి ఉన్న కొడుకులు ఆ భూమిని అనుభవిస్తున్నారు తప్ప వారు డిక్లరేషన్స్ యివ్వలేదు. యీ విషయంలో నేను సుమారు 20 ఉత్తరాలు ప్రభుత్వమునకు వ్రాసాను. సమాధానం రాలేదు. ఈ ప్రభుత్వం ఎంత దిగజారిపోయింది? నేను మనవిచేస్తున్నది ఏమిటంటే యీనాడు కూడా యిది 304 క్రింద వచ్చింది మరల రేపటికి అది వాయిదాపడింది. నేను చెప్పేది ఏమిటంటే ఇపుడు చట్టాలలో ఉన్న అడ్డంకులను తొలగించి వారి అధీనంలో ఉన్న భూములను లాక్కోవాలి. పెద్ద భూస్వాములనుంచి ఇపుడు వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు వారి గ్రామాలలో కూడా యీ విధంగా చాలా భూములు అన్యాక్రాంతం అయి ఉన్నాయని చెప్పారు కాబట్టి ప్రభుత్వంవారు వెంటనే తగు చర్య తీసుకొని ఆ భూములను ఆ భూస్వాములనుంచి

స్వాధీనపరచుకుంటే ఆ భూములను పేదలకు యీ ప్రభుత్వం పంచిపెట్టగలుగుతుందని మనవి చేస్తున్నాను. చినమల్లయ్య గారు కూడా యీ విషయంలో చాలా ప్రాంతాల విషయం చెప్పారు. నేను యిపుడు చెప్పదలచుకున్నవి చాలా ఉన్నా టైము యివ్వడంలేదు. నేను సింపుల్‌గా వచ్చేది ఏమిటంటే ప్రభుత్వమునకు చిత్తశుద్ధి అనేది ఉంటే యీ విధంగా జరగదని మనవిచేస్తున్నాను. అది లేదు.

నేను మరొకటి చెప్పి ముగిస్తాను. భూములు ఎవ్వరు అయితే తమ అధీనంలో పెట్టుకొన్నారో వారి దగ్గరనుంచి మీ అధికారాలు ఉపయోగించి భూ సంస్కరణల చట్టాన్ని అమలుచేసి ఆ భూములను స్వాధీనము చేసుకోవాలని కోరుతున్నాను. నేను ఒక సూచన 1.30 చేస్తున్నాను. మీరు అఖిలపక్ష కమిటీలువేయండి. వేసి, ప్రతి గ్రామానికి పోయి మ. వాస్తవంగా భూసంస్కరణలకు అనుగుణంగా వున్న భూములను మీరు విడిచి పెట్టండి. ఎక్కువ భూములు వుంటే మీరు తీసుకుని చట్టబద్ధమైన అఖిలపక్ష కమిటీలను వేసి వాటి ద్వారా భూములను పంపిణీ విధానాన్ని చేపట్టండి. మనరాష్ట్రంలో 12 లక్షల ఎకరాల భూమి లభించే అవకాశం ఉంది. దీనికి అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నారా? మీకు చిత్తశుద్ధి ఉన్నదా? మీరు ఎమెండుమెంటు చేస్తారా? కాస్త యువకుడు, రెవిన్యూ మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసి వుంటుంది. ఇంతకన్నా పూర్వం వున్న మంత్రులు వాగ్దానం చేశారు. వాగ్దానం సంపూర్ణంగా విఫలం అయింది. కనీసం మీరు అయినా ఏమి వాగ్దానం చేస్తారో చెప్పండి? ముఖ్యమంత్రిగారు కూడా నేను భూసంస్కరణలకు అనుకూలంగా ఉన్నవాన్ని, లెఫ్ట్ భావాలు కలవాన్ని, నేను పేదవారు, బలహీన వర్గాల వైపు వుండేవాన్ని నేను దీన్ని సంపూర్ణంగా అమలు చేస్తారనే వాగ్దానం చేసి ఆచరణలో చూపవలసిన సమయం ఆసన్నమైందని యీ తీర్మానం ఏది అయితే వారు ప్రవేశపెట్టారో మీరు ఏకగ్రీవంగా ఆమోదించి, మీరు ఎమెండుమెంటు తీసుకురావడానికి అంగీకరించి మీయొక్క చిత్తశుద్ధిని చూపించాలని కోరుతున్నాను పేద ప్రజలకు భూమి యివ్వడానికి ధైర్య సాహసాలతో ముందుకు రావాలని మీద్వారా కోరుతూ యీ అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేయుచున్నాను.

ఛైర్మన్:- సభ తిరిగి సాయంత్రం 5 గంటలకు సమావేశమగుటకు వాయిదా పడుతున్నది.

(The House then adjourned at 1.05 P.M. to meet again at 5.00 P.M.)

(సభ తిరిగి సాయంత్రం గం. 5.00 లకు సమావేశమయింది.)
(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు).

ప్రభుత్వ బిల్లు:

1991, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ బిల్లు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు హోంమినిస్టర్‌గారు మోషన్ మూవ్ చేస్తారు.

శ్రీ కె: విద్యాధరరావు:– అధ్యక్షా, ఈ బిల్లు తరువాత పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ, ఎలక్ట్రిసిటీపై చర్చ మిగిలిపోయింది· ఉదయం చెప్పాము· టేకప్ చేయ్యండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బిల్లు తరువాత చెబుతాను·

హోంమంత్రి(డా· ఎం·వి· మైసూరారెడ్డి):– ముందు బిల్లు కావాలి· తరువాత లా అండ్ ఆర్డర్ ఉంటుంది· ఆ తరువాత ఎజెండాలో మిగిలిపోయినవి చూడవచ్చును· ముందు బిల్ తీసుకుందాము·

Sir, I beg to move that- Sir, I beg to move that - -

"The Andhra Pradesh Special Protection Forece Bill, 1991 be taken into consideration"

Mr. Deputy Speaker:- Motion moved.

లెఫ్టోవర్ సబ్జక్టు మీద ఇరిగేషన్ అవీ ఉన్నాయి· అవీ తీసుకుందామా, లేక బిల్ తీసుకుందామా?

5·10 సా·— శ్రీ కె· విద్యాధరరావు:– ఇరిగేషన మినిస్టర్‌గారు లేరు· విప్‌గారితో చెప్పి వారిని పిలిపించండి·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– స్పీకర్ సర్, ఇది చాలా చిన్న బిల్లు· ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వెపన్ ఇన్‌స్టలేషన్ అయితేనేమి, ప్రాజెక్టు అయితేనేమి, భారీ పరిశ్రమలకయితేనమి వాటికి సంబంధించిన వాటిలో అభివృద్ధి కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వాటికి అభివృద్ధి కలిగించడానికి ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అని చెప్పి ఒక యంత్రాంగం ఉంది· అలాగే రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి వెపన్ ఇన్‌స్టలేషన్స్, బ్రిడ్జిలు, బ్యాంక్స్, భారీ పరిశ్రమలు, విద్యుత్ కేంద్రాలు, ఆర్·బి·సి· మొదలగు చాలా సంస్థలున్నాయి· వాటిని ప్రొటెక్ట్ చేయడానికి వాటి ఆస్తులకు రక్షణ కల్పించడానికి, అందులో పని చేస్తున్నటువంటి ఉద్యోగులకు రక్షణ కల్పించడానికి మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకమయిన ఫోర్స్ లేదు· ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌ని అడిగితే వారు వారి రంగాలకు కావలసిన భద్రత కల్పించేందుకు వారి దగ్గర ఫోర్స్ తక్కువ ఉందని చెప్పి మన రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన సంస్థలకు ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌తో భద్రత కల్పించేందుకు ముందుకు రాలేకపోతున్నారు· అందువల్ల మన ప్రభుత్వం ఆలోచన చేసి మన ఇన్‌స్టలేషన్స్, మన బ్రిడ్జిలు, మన బ్యాంక్స్, పరిశ్రమలలో, ప్రాజెక్టులలో భద్రత కలిగించేందుకు సెపరేట్ ఫోర్స్ ఉంటే బాగుంటుందని ఆలోచన చేసి ఈ బిల్లు మీ ద్వారా గౌరవ శాసనసభ్యుల ముందు పెట్టడం జరిగింది కన్సిడరేషన్స్‌కు· ఈ బిల్లులో ఇంతకు ముందు లేని ప్రాసస్త్యం ఏమంటే బ్రిడ్జిలకు, ప్రాజెక్టులకు, పరిశ్రమలకు మన కానిస్టిట్యూలరీని లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడానికి పెట్టడం జరిగింది· కానిస్టెబులరీని పెట్టడం వల్ల లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్స్‌లో సఫిషియంట్ స్ట్రెంగ్త్ లేకపోవడంవల్ల కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయి· మన యొక్క కానిస్టేబులరీకి మన యొక్క పోలీస్ ఫోర్స్‌కు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడానికే ట్రైనింగు ఇచ్చారు· భద్రత కలిగించడానికి స్పెషల్ ట్రైనింగు ఇవ్వలేదు· కాబట్టి భద్రత

కలిగించడంలో కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఒక్కొక్కప్పుడు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడానికి అవసరం అయితే ఆ భద్రత కలిగించడానికి సంస్థల నుంచే ఎవరి నయినా డ్రా చేసినట్లయితే ఆ సంస్థల యొక్క అభివృద్ధి లేకుండా పోవడం జరుగుతున్నందు వల్ల రెండు విధాల ఇబ్బందులు కలుగుతున్నందున స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ ఉంటే కనుక అభివృద్ధి కలిగించడానికి బాగుంటుందని ఈ బిల్లు ఇక్కడ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో మానిటరీగా ప్రభుత్వం చాలా తక్కువగా మార్జినల్‌గా ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంటుంది. మీగతా డబ్బు ప్రభుత్వరంగ సంస్థలకు రక్షణ అభివృద్ధి కలిగించమని కోరుతున్నవాళ్లు ఇస్తారు కాబట్టి మనకు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసేదానికి కొంత ఎల్‌బోర్న్ కొంత స్ప్రెంతెన్ జరుగుతుంది. వీటికి ప్రత్యేకమయిన ఫోర్స్ ఉంటే. అందువల్ల ఈ బిల్ కన్సిడర్ చేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కి. ముద్దుకృష్ణమనాయుడు:- వీళ్లకు పవర్స్ ఎట్లా ఇస్తున్నారు? పోలీసుకి ఇచ్చే మాదిరిగా వీళ్లకు కూడా ఇస్తారా; టెంపుల్స్ ఉన్నాయి. ఉదా: తిరుమల తిరుపతి దేవస్థానంలో దాదాపు వందలాది కోట్ల రూపాయల ఆస్థులున్నాయి. మొన్ననే హౌసు కమిటీ కూడా స్పెషల్ కమెండోస్‌ను పెట్టమని రికమెండు చేసారు. ఎందుకంటే వందలాది కోట్ల ఆస్థి ఉంది. దానికి మామూలు పోలీసు ఫోర్స్ సరిపోదు.స్పెషల్ కమెండోసని పెట్టమన్నారు. అటువంటి వాళ్లు కూడా ఈ బిల్ క్రింద వచ్చే దానికి అవకాశం కల్పిస్తున్నారా? ఎందుకంటే ఉత్సవ విగ్రహాలలాగా కాకుండా, వాచ్‌మన్‌లాగా కాకుండా, స్పెషల్ పవర్స్ ఇస్తున్నారా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- డిస్కషన్ చేస్తారా? క్లారిఫికేషన్స్ అడుగుతారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇందులో పెద్ద డిస్కషన్ ఏమి ఉంటుంది. క్లారిఫికేషన్స్ అడుగుతారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- క్లారిఫికేషన్స్ అడిగితే నేను చెబుతాను.

శ్రీ ఎం. ఓంకార్:- మేము చర్చలో పాల్గొంటాము.
శ్రీ పి. ఇంద్రారెడ్డి:- క్లారిఫికేషన్స్ అయిన తరువాత మినిస్టరుగారినీ చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిస్కషన్ అంటే డిస్కషన్ అయిన తరువాత క్లారిఫికేషన్స్.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అసలు ఈ బిల్లు ఉద్దేశ్యం మినిస్టరుగారు చెప్పిన దాని ప్రకారం చూస్తే స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ అన్న దానిమీద ఇప్పుడు ఉన్నటువంటి స్టేట్ పబ్లిక్ సెక్టార్స్, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్స్, అటానమస్ బాడీస్ మీద ఇప్పుడున్నటువంటి ఫోర్స్‌కు ఏ రూపంగా భిన్నంగా ఉంటుంది, అన్నది ఈ బిల్లులో చెప్పలేదు. అంతే కాకుండా ఈ బిల్లులో ప్రమాదమయిన అన్‌డెమాక్రటిక్ యాక్ట్ Sir, sub-clause(I) of Clause 10 reads: "Any member of the Force, may without any order from a Magistrate and without a warrant arrest, It means he has got wide powers to arrest without warrant. He can arrest any invidiaual without any warrant. అధ్యక్షా, ఇదేమిటి

అధ్యక్షా, అసలు విచారణ లేకుండా, కంప్లెయింట్ లేకుండా అనుమానం లేకుండా ఎవరయినా అరెస్ట్ చేయవచ్చు. ఈ క్లాజ్ 10 పేజీ నెం. 7 లో ఉంది చాలా ప్రమాదమయిన క్లాజు, ఈ సందర్భంగా మినిస్టరుగారి దృష్టికి తెచ్చేది – పవర్ టు సెర్చ్ విథౌట్ వారంటీ – ఆ బిల్లు మాస్టంటే అత్యవసర పరిస్థితి 1975లో ప్రభుత్వం విధించినటువంటి చట్టాలను తీసుకువస్తున్న పరిస్థితి కనపడుతోంది. మాలాంటి యువ శాసన సభ్యులు భావించవలసి వస్తోంది. పేజీ 8 లో Power to search without warrant. Under this " ..... he may detail the offender and search his personal belongings and premises forthwith and he thinks proper, arrest any person whom he has reason to believe to have committed the offence." ఈ చట్టం ఎప్పుడూ క్రిమక్రిమేణా రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాల ఇళ్లమీద దాడిచేసే ప్రమాదం ఉంది. మ్మెసూరారెడ్డిగారూ మా బాధ వినండి. మేము ఊహించే పరిస్థితి ఉంది. కాబట్టి చట్టాలను ఈ రూపంగా తీసుకు వచ్చి..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంద్రారెడ్డిగారూ ఎవరినీ బడితే వాళ్లని అని కాదు. He can arrest any person who voluntarily causes hurt to or attempts voluntarily to cause hurt to ..... This is all very clearly put in the rules. ఇక్కడ గందరగోళం చేసి వయొలెన్స్ సృష్టించే వాళ్లన్నా అని.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– దీనిమీద మినిస్టరుగారిని డిస్కైన్ చేసుకోమనండి. సంతోషిస్తాను. దీనిలో ఇంకొకటి కూడా ఉంది.

7(1) The Director-General shall be the Principal Administrative Officer of the force subject to the overall control of the Government. దినిమీద మళ్లీ మీరు ఇంకోకటి కూడా చూడాలి. ఫర్ ఎగ్జాంపుల్ సెంట్రల్ పబ్లిక్ సెక్టార్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. బి.హెచ్.ఇ.ఎల్. ఐ.డి. ఎల్. హెచ్.ఎం.టి. ఇ.సి.ఐ.ఎల్. ఏరోనాటిక్స్, ఆయుధ కర్మాగారం కూడా ఉంది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు భిన్నంగా మనం ఇది తీసుకు వస్తున్నాము. స్టేట్ పబ్లిక్ సెక్టార్స్, అటానమస్ బాడీస్ లాగా రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు కూడా వస్తాయి. పంచాయతీరాజ్ సంస్థలు కూడా వస్తాయి. ఇప్పుడు ముద్దుకృష్ణమ నాయుడు గారు చెప్పినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేకంగా యాక్ట్‌క్రింద ఉన్న ఇన్‌స్టిట్యూషన్ కూడా వస్తుంది. ఎప్పుడయినా సరే సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్స్ పర్చుక్కులర్స్ ప్రాపెక్ట్స్‌లు కావాలన్నప్పుడు వాళ్ల రిక్విజిషన్ మీద ఫలానా అధికారి కావాలని విజ్ఞప్తి పెట్టుకున్నప్పుడు ఆ విజ్ఞప్తి మేరకు రక్షణ ఇస్తే బాగుంటుంది. దీనిని జనరలైజ్ చేయడం జరిగింది. ఒక పోలీస్ క్రింద అధికార దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉంటుంది. దీనిమీద మినిస్టరుగారు స్పెసిఫై చేయాలి. పర్చుక్కులర్ డిపార్ట్‌మెంటులో స్టేట్ పబ్లిక్ సెక్టార్స్, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటు, ఆ హు చుస్ ఇన్‌స్టిట్యూషన్స్ యూనివర్సిటీస్ ఉన్నాయి. మనరాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు. భారత రాజ్యాంగం ప్రకారం ఒక అటానమస్, ఒక స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలలో కూడా స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ తెచ్చి పెట్టే అటానమస్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఒక రాజకీయ ఫోర్స్‌తో అటానమస్

ఇన్సిన్యూషన్స్‌ను దెబ్బతీసే పరిస్థితి – ఇలాంటి చట్టాలు కలిగించే ప్రమాదం ఉంటుంది. కాబట్టి అటానమస్ బాడీస్ అంటే కూడా డిఫెన్స్ చేయాలి. ఈ రోజు ఉన్న పరిస్థితిలో స్టేట్ సెక్యూరిటీ ఫోర్స్‌కన్నా స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ తెచ్చి ఆర్థిక నేరాలు, రాజకీయపరంగా నడుస్తున్న నాన్‌డెమక్రటిక్ సెటప్ ఉన్న బయట విధంగా చేస్తున్న శాఖలను కంట్రోలు చేయడానికి, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎఫెక్టివ్‌గా, డైనమిక్‌గా కంట్రోలు చేయడం కోసం ఈ కార్యక్రమం తీసుకువస్తున్నారని అనుకున్నాము. కానీ ఇందులో ఉన్న ప్రొవిజోలో కానీ, చట్టంలో కానీ ఏమాత్రం కూడా అలాంటి ఉద్దేశ్యం కనపడడం లేదు. ప్రజాసంపాతంగా ఉన్నటువంటి సంస్థలను ప్రత్యక్షంగా, నేరుగా ప్రభుత్వ పోలీసు ఫోర్సును పెట్టి ప్రజాసంపాతంగా నడిచే సంస్థలను, ఆ విధంగా నడవనివ్వకుండా చేయడానికి, ఏ సంస్థలో ఉన్న వ్యక్తి అయినా, ప్రభుత్వం ఇష్టం లేనప్పుడు విథౌట్ వారెంట్, ఏమీ ఎలిగేషన్ లేకున్నా కూడా అరెస్టు చేయడానికి ప్రమాదమయిన బిల్లును మెహబూబ్‌రెడ్డిగారు ప్రవేశపెడుతున్నారు.. ఈ అనుమానం క్లియర్ చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, యీ స్పెషల్ సెక్యూరిటీ ఫోర్సు బిల్లు అనేటటువంటిది 5 2C
మన హోమ్ శాఖామాత్యులు యీ హవుస్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు ఎందుకు సా.
ప్రవేశపెట్టారో తెలియదు కాని ఇది చాలా ప్రమాదకరమైనది. యీ బిల్లువల్ల యింతకు ముందు ఉన్న పవర్‌వల్ల పోలీసువ్యవస్థ తెలీసే తెలీయని అమాయకులను కూడా అరెస్టు చేసి లాకప్‌లో పడవేస్తున్నట్లు మనం వార్తలలో చూస్తున్నాము. అసలు ఉన్నటువంటి సెక్షన్సును మిస్‌యూజ్ చేస్తూ అనవసరమైన అరెస్టులు చేస్తున్నారు. ఇపుడు యీ స్పెషల్ ఫోర్సును క్రియేట్ చేసినట్లయితే చాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. ఆ విధంగా పోలీసు వ్యవస్థ పాడై యిపుడు యీ అటానమస్ బాడీల చేతులలో యీ స్పెషల్ ఫోర్సును పెట్టినట్లయితే యింకా మిస్‌యూజ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇపుడు యీ స్పెషల్ సెక్యూరిటీ ఫోర్సు అనేది, బ్యూరోలకు, బ్యాంకులకు పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌కు కాపలాకు కావాలని మంత్రిగారు చెబుతున్నారు. ఈ స్పెషల్ సెక్యూరిటీ ఫోర్సుకు రిక్రూట్‌మెంటు చేసిన తరువాత లా అండ్ ఆర్డర్ పోలీసువారు చేసే పనులు వారు చేయవలసి ఉంటుంది కాబట్టి వారికి మరల ట్రయినింగు యివ్వాలి. బ్యాంకులవారు, ఇండస్ట్రీలు అటానమస్ బాడీలు కాబట్టి సెక్యూరిటీ ఫోర్సును వేసినపుడు వారికి ట్రయినింగు యిచ్చి వేసుకోవడానికి ఒప్పుకుంటారా? ఇపుడు ఈ స్పెషల్ పోలీసు ఫోర్సు యీ బ్యూరోలు, బ్యాంకులు, యూనివర్సిటీలు చేతుల్లో పెట్టి లా అండ్ ఆర్డర్‌ను వారు చూసుకోమని చెప్పి ప్రభుత్వం యొక్క కంట్రోలు లేకుండా యీ అటానమస్ బాడీలకు యిస్తున్నప్పుడు యిందులో రాజకీయంగా కొన్ని శక్తులు ప్రవేశించి అనవసరమైన ఇంటర్‌ఫియరెన్సు చేసే అధికారం వారికి యిస్తున్నారు. కాబట్టి ఈ అధికారాలు యిచ్చే సెక్షను ఏవి అయితే ఉన్నవో ఆ సెక్షన్సును యీ చట్టాలనుంచి తొలగించాలని కోరుతున్నాను. ఇంకొకటి ఏమిటంటే యీ అటానమస్ బాడీల్లోని యూనివర్సిటీలలో పోలీసు ఫోర్సు లేకుండా ఉన్నప్పుడే యీ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్.....

శ్రీ ఇబ్రాహీం-బిన్-అబ్దుల్లా మస్కతి:– అధ్యక్షా, తమరు ఆర్డరును పాస్ చేసిన తరువాత కూడా ఉరుదూ కాపీని మాకు యివ్వలేదు. ఉరుదూ కాపీ యివ్వకపోతే ఎట్లాగు?

శ్రీ ఎం.వి. మైసూరారెడ్డి:– ఉరుదూ కాపీని కూడా సర్కులేట్ చేసినాము.

శ్రీ ఇబ్రాహీం-బిన్-అబ్దుల్లా-మస్కతి:- ఉరుదూ కాపీలు ఎక్కడ డిస్ట్రిబ్యూట్ చేసారు?

డా· ఎం·వి· మైసూరారెడ్డి:- మంత్రిని ఆ విధంగా ఎక్కడ కాపీలు యిచ్చారని అంటే ఎట్లాగు; తమరు సీనియర్ సభ్యులు· హౌసీజరు ప్రకారంగా ఆఫీసువారికి ఉరుదూ కాపీలు యివ్వడం జరిగింది· అవి అందరకపోతే అధ్యక్షులవారిని అడగాలి కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాపీలు టేబులుమీద పెట్టడం జరిగింది· ఎపుడూ సభ్యులకు కూడా అందజేయడం జరుగుతున్నది·

శ్రీ ఇబ్రాహీం-బిన్-అబ్దుల్లా మస్కతి:- నేను దినదినము చెబుతున్నాను· ఉరుదూను ఖతమ్ చేసినారా? అంతేకాకుండా మేము ఉరుదూలో మాట్లాడుతూ ఉంటే కూడా ఆ గడ్డము అయన అక్కడ ఉండడం లేదు· ఎవరూ వ్యాసుకోవడం లేదు? ఇది ఏమి పరిస్థితి; నేను చాలా దినములనుంచి చెబుతున్నాను· ఉరుదూ భాషను ఈ ఎసంబ్లీలో ఖతము చేసినారా చెప్పండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టేపు చేయబడి ఉంటుంది· మీకు మీ స్పీచ్‌లు వస్తాయి·

శ్రీ డి· రాజగోపాల్:- తరువాత అధ్యక్షా, యీ బిల్లులో 10వ సెక్షనులో పవర్ టు అరెస్టు అనేది క్లాజు ఉంది· ఇండస్ట్రియల్ ఎస్టేట్సు, ఇనిస్టిట్యూషన్స్, భద్రతకోసము ఆ క్లాజు పెట్టామని మంత్రిగారు అంటున్నారు· సి·ఆర్·పి·సి· సెక్షన్‌లో ఉన్న క్లాజులను యిందులో పెట్టాము అంటే ప్రత్యేకంగా, రాజకీయంగా యిందులో తప్పక ఇంటర్‌ఫియరెన్సు ఉంటుంది· అందుచేత యీ బిల్లు మంత్రిగారు మంచి ఉద్దేశ్యంతో తీసుకువచ్చినా ఇంప్లిమెంటేషన్‌లో వచ్చేసరికి యిందులో ఉన్న కొన్ని సెక్షన్సు మూలంగా చాలా ప్రమాదకరమైన ఫలితాలు సంభవిస్తాయి? కాబట్టి యీ బిల్లును సెలక్టు కమిటీ వారికి పంపాలని కోరుతుఆన్నను· ఆ సెలక్టు కమిటీలో స్పెషల్ ఫోర్సు యీ బ్యాంకులు, బ్రిజరీలు, ఇండస్ట్రియల్ ఎస్టేట్సు, యూనివర్సిటీలు మొదలైన వాటిలో ఎంతవరకు ఈ స్పెషల్ ఫోర్సు ఉపయోగపుడుతుంది? వారికి ఏ విధంగా అధికారాలు యివ్వవచ్చును అనేటటు వంటివి విధించే అధికారాలుయివ్వవచ్చును అనేటటువంటిది చర్చించవచ్చును· ఎందుకంటే ఇపుడు యూనివర్శిటీలను తీసుకుంటే ఏ పోలీసు ఫోర్సును అక్కడ పెట్టినా కాని అనుకోని ఫలితాలు అక్కడ రావచ్చును? సెక్యూరిటీ ఫోర్సువారు యీ యూనివర్శిటీ అధారిటీస్‌మీద పెత్తనం చేసే అవకాశం ఉంది· ఇపుడు యూనివర్శిటీలలో యిప్పటికే డిస్ట్రిబెన్సెస్ ఉన్నాయి· అక్కడ ఎన్నికలు అనేవి జరపలేకపోతున్నారు· హైదరాబాదులో అయితే గవర్నమెంటు యిక్కడే పవర్‌లో ఉంది కాబట్టి కొంతవరకు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌ను అటానమస్ బాడీలతో కలిసి తట్టుకోవచ్చును గాని యితర చోట్ల యీ ఫోర్సెస్ ఏ విధంగా పని చేస్తా యనేది ఆలోచించాలి· కాబట్టి యివన్నీ క్షుణ్ణంగా పరిశీలించడానికిగాను యీ బిల్లును సెలక్టు కమిటీకి రిఫర్‌చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, యీ బిల్లు హోమ్ శాఖామంత్రిగారు చెబుతున్నట్టు ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫర్ ప్రొటెక్షన్ అటానమస్ బాడీస్‌కు అని చెబుతున్నారు· కాని అటానమస్‌బాడీస్ ఎలక్ట్రిసిటీ బోర్డువంటి సంస్థలలో యిప్పటికే సెక్యూరిటీ ఫోర్సు ఉంది· వారు అప్పాయింటు చేసుకున్నారు· కనీసం 30 మంది దాక ఎలక్ట్రిసిటీ బోర్డులో పని చేస్తున్నారు· ఆ సెక్యూరిటీ గార్డులకు ప్రొటెక్షన్ ఏవిధంగా కలగజేస్తారు? వారిని

అబ్సార్బ్ చేసుకుంటారా? ఈ విషయంలో మంత్రిగారు యిక్కడ హామీ యివ్వాలని కోరుతున్నాను.

డా॰ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):- అధ్యక్షా, యీ బిల్లు 1991 సంవత్సరం 22వ బిల్లుగా మంచి సదుద్దేశ్యంతో మంత్రిగారు యీ సభలో ప్రవేశపెట్టారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఇండస్ట్రియల్ ఎస్టేట్సు పెరుగుతున్న దృష్ట్యా యీ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌ను తట్టుకోవడానికి అటానమస్‌బాడీస్‌కు సెక్యూరిటీ యివ్వడానికి యీ స్పెషల్ సెక్యూరిటీ ఫోర్సు బిల్లు మంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగింది. ఇపుడు పెరుగుతున్న క్రయిమ్స్ దృష్ట్యా, యీ పోలీసు డిపార్ట్‌మెంటు ఉన్న పోలీసు ఫోర్సు యీ ఇండస్ట్రియల్ యూనిట్స్‌ను కూడా కాపలా కాయడం చాలా కష్టంగా ఉంది. అట్లాగే యీ యూనివర్సిటీలలో వి.ఐ.పి.లు రక్షణకు కూడా స్పెషల్ సెక్యూరిటీ ఫోర్సు అవసరం ఉన్నమాట నిజమే. ఈ బిల్లు వల్ల ప్రభుత్వంకు కూడా సెక్యూరిటీ చేయడం విషయంలో కొంత బర్డెను తగ్గుతుంది. ప్రభుత్వము మీద కూడా బర్డన్ తగ్గుతుంది. ఇంత మంచి బిల్లును తీసుకొని వస్తూవున్నారు. కనుక, ఇందులో కొన్ని పొరపాట్లున్నాయి. దీన్ని పార్షియల్‌గా మేము ఒప్పుకుంటున్నాము. ఇంతకుముదు సభ్యులు చెప్పినట్లుగా, This power 'to search without warrant'అందులో un-constitutional. You cannot override Cr. P.C. సి.ఆర్.పి.సి.ని ఓవర్‌స్కెడ్ చేయడంవల్ల, ఇది టోటల్‌గా అన్‌కానిస్టిట్యూషనల్, అన్‌డెమొక్రాటిక్. కోర్టులో ఛాలెంజి చేస్తే నిలవదు. ఈ పోలీసు వారి సమస్యలను ఆలోచన చేస్తే, ఈ చిన్న విషయంలో పొరపాట్లు చేయడంవల్ల, కోర్టులో వీగిపోతే ,బిల్లు పనికిరాకుండా పోతుంది. దీన్ని పూర్తిగా, సంపూర్ణంగా, ప్లగ్‌గా తీసుకొని రావడానికి సెలెక్ట్ కమిటీకి పంపించండి. ఆ కమిటీలో పరిపూర్ణంగా ఇన్‌డీటియల్ క్వాడ్రేటీ డిస్కస్‌చేసి, తప్పులు లేకుండా చూచి బిల్లును తీసుకొని వస్తే బాగుంటుంది. ఏవిధంగా రిక్రూట్‌మెంట్‌ను చేస్తారు: ఇప్పుడు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌ను వేసేస్తారు. It is totally unconstitutional and undemocratic. You have to draft police force from different organisations. అటువంటి వారికి ఎటువంటి ట్రెయినింగూ వుండదు. అటువంటి వాళ్లను రక్షణ కలిగించమని అంటే, ఏవిధంగా మీరు ఏ ఇన్‌స్టిట్యూషన్‌ని అయినా ప్రొటెక్ట్ చేయగలుగుతారు? రిక్రూట్‌మెంట్ కూడా ప్రాపర్‌గా జరిగేది వుంది. వాటిని గురించి సరియైన అవగాహనతో చర్చించి, పరిపూర్ణమైన బిల్లును తీసుకొని రావలనని అందువల్ల ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపవలెనని కోరుతున్నాను. 5.30 సా.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మొత్తం రాష్ట్రములో మనకున్న పోలీసు ఫోర్స్ చాలా తక్కువ. అదనంగా మనకు పోలీసు ఫోర్స్ కావలెను. దానికొరకు మీరు ఈ బిల్లును తీసుకొని వచ్చారు. ఈ బిల్లుయొక్క ముఖ్యోద్దేశము మంచిదే అయినప్పటికీ, ఇందులో కొన్ని సెక్షన్స్ రాజగోపాల్‌గారు చెప్పినట్లుగా, సెక్షన్స్ 11/1, 10వ పరిచ్ఛేదం దీన్ని పరిశోధనచేస్తే, ఇక ముందు ఏ మనిషిపైన అనుమానము వేసినా, లేదా మీకు వ్యతిరేకమని తోచినా ఉదాహరణకు అనేక బ్రేడ్ యూనియన్స్, బ్రేడ్ యూనియన్ నాయకులు, మిల్స్‌న్నాయి. ఏ యూనియన్‌ను అణచాలన్నా, తీసివేయాలన్నా, మీకు ఇష్టము లేని పార్టీని బొందపెట్టాలన్నా, మీరు ఏమి చేయదలచుకొన్నా, మీరు ఈ సెక్షన్‌ను ఉపయోగించినట్లయితే, స్కోప్ చేసే అవకాశముంది. రిక్రూట్‌మెంట్‌ను ఏవిధంగా చేస్తారు? దీని పరిధులు ఏమి? ఇందులో ఎలా నడుచుకోవాలో ఇందులో పూర్తిగా చూపలేదు. నా ముందు

మీత్రులు చెప్పినట్లుగా, దీన్ని ఆమూలాగ్రంగా చర్చించాలంటే, – ఇంత తొందరలో పెట్ట వలసిన అవసరం ఏమి వచ్చింది? దీన్ని సెలెక్ట్ కమిటీకి పంపండి· కమిటీలో వివిధ పార్టీలకు చెందిన సభ్యులుంటారు· సమన్వయంగా ఆలోచించి, ఆమూలాగ్రంగా ఆలోచిస్తే బాగుంటుంది· కనుక సెలెక్ట్ కమిటీకి పంపించండి·

శ్రీ పి· చలపతిరావు (ఎలమంచిలి):– అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెట్టడంలో ప్రభుత్వ ఉద్దేశముకానీ, హోం మినిస్టరుగారి ఉద్దేశము కానీ, మంచిది అయితే అయి వుండవచ్చు· కానీ, స్వయం ప్రతిపత్తికలిగించే విశేషాధికారాలను కల్పించడం అంటే – అసలు మన పోలీసు వ్యవస్థ గురించి మనం మాట్లాడుకొన్నాము, వింటున్నాము· అలాంటి పరిస్థితులలో మన నెత్తిన మనమే చేయి పెట్టుకున్నట్లు అవుతుంది· ఆ పరిస్థితికి రావచ్చు· దీర్ఘంగా ఆలోచన చేయవలసిన అవసరముంది· తగిన సూచనలు చేయవలసిన అవసరముంది·

పేజీ 9, క్లాజ్ 13 చూడండి·

'No suit or prosecution shall be entertained in any Court against the force or against any officer or....'

Dr. M.V. Mysoora Reddy:- Which Clause are you referring to Chalapathi Rao garu?

Sri P. Chalapathirao:- Page 9, Clause 13. ఏ కోర్టులోనూ వేయడానికి వీలు లేదు· వాళ్లు ఏమి చేసినా – అయితే అక్కడ ఒకటి వ్యాఖ్యానించండి· Protectioin of acts done in good faith. అని వుంది· అదంతా జరుగుతుందని మాకు ఇప్పుడు విశ్వాసమున్నా, ఇప్పుడున్న ఈ పోలీసు వ్యవస్థలో ఇది చాలా ప్రమాదకరమైన క్లాజ్‌గా హోం మినిస్టరుగారి దృష్టిలో తీసుకొని వస్తున్నాను· ఎలాంటివి చేసినా ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితిని తీసుకొని రాకుండా చేయాలని కోరుతున్నాను· గౌరవ ప్రతిపక్ష సభ్యులు చెప్పినట్లుగా ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలి· దీనిమీద సమగ్రమైన చర్చ జరిగిన తరువాత, ఈ బిల్లును పెడితే మంచిదని నా ఉద్దేశము·

శ్రీ సివాచ్· జయరాంబాబు:– అధ్యక్షా, హోంశాఖ మంత్రిగారు రాష్ట్రములోవున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలకు, టెక్నిజరీలు వీటి రక్షణ కోసము సాయుధ పోలీసు వ్యవస్థను బలపరుస్తూ, కేంద్రములో కూడా సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అని (సి·ఐ·ఎస్·ఎఫ్) పెట్టడం జరిగింది· ఈ సంస్థలను, కేంద్ర సంస్థలను, ఈ సాయుధ దళాలు కాపాడుతున్నాయి· కొన్ని ప్రభుత్వరంగ సంస్థలలో ఈనాడు అశాంతి వుంది· మేనేజిమెంటు రక్షణకోసమే కాకుండా, కార్మిక సంఘాలలో వ్యతిరేకతవల్ల, కార్మిక సంఘాలలో పోట్లాడుకోవడం జరుగుచున్నది· ఉదాహరణకు – హైదరాబాదులోనే గత సంవత్సరంలోనే ఒక యూనియన్ వారు యింకో యూనియన్ వారిమీద దాడిచేసి 13 మందిని చంపారు· అటువంటి పరిస్థితులలో సాయుధ పోలీసులుంటే, శాంతిని కాపాడడం కోసము ఈ ప్రొటెక్షన్ ఫోర్స్ అవసరమవుతుంది· 13 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ చాలా అవసరం· ఇండస్ట్రియల్ గ్రోత్, నిరుద్యోగుల కోసము చాలా పరిశ్రమలు

రాబోతున్నాయి. ప్రభుత్వము కూడా జాయింట్ వెంచర్ పెట్టబోతున్నది. శాంతి లేనిదే ఇటువంటి జాయింట్ వెంచర్స్‌ను పెట్టడానికి ముందుకు-రారు. శాంతిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వము మీదుంది. ఈ బిల్లును సమర్థిస్తూ దీన్ని ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- అధ్యక్షా, మనము ఎటువెపు ప్రయాణము చేస్తున్నామో తెలియకుండా వుంది. ఈ బిల్లు ప్రమాదకరమైనదిగా మనముందుకు వచ్చింది. నాకు అర్థం అయిందేమంటే, ఇంటర్‌నేషనల్ మానెటరీ ఫండుకు భారతదేశము ఇటువంటి ప్రయత్నాలకు అంగీకరించిందా? 40 సంవత్సరాల స్వాతంత్ర్యమని చెప్పుకొంటున్నాము. కాని రోజు రోజూ ప్రజాస్వామ్య హక్కులు పెరగడానికి బదులుగా, వాటిని ధ్వంసం చేసే విధంగా పోలీసు అధికారులు కూడా కాదు. సాధారణమైన పోలీసు కానిస్టేబుల్ కూడా ఇంత విస్తారమైన ఈనాడున్న పరిస్థితులలో ఎక్కడ చూచినా చిత్రహింసలు, అనేక రకాలైన పోలీసు ఎక్సెస్ గురించి మనము ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరం లేదు. ఇంతకు ముందు రామవందారెడ్డిగారు పోలీసులు ఎంత ఎక్సెస్ పోతున్నారో మన దృష్టికి తెచ్చారు. ఈనాడు మరల ఈ బిల్లును పెట్టడం చూస్తే, ఇది ఏమైనా, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ కానీ, లేకపోతే ప్రపంచ బ్యాంకు కానీ, వాటి షరతులకు లొంగి, ఏమైనా ప్రవేశ పెడుతున్నారా ఏమి? Please refer to 'Power to arrest without warrant' 'Power to search without warant' 'Procedure to be followed after arrest' 'Protection of acts done in good faith', 'Cognizable offences', 'Members of the force to be considered always or duty and liable to be employed anywhere in the State and outside the State.' అంతేకాకుండా, ఫనిష్‌మెంట్ అండ్ ఎపీల్స్ దాదాపు పూర్తిగా జుడీషియల్ పవర్స్‌లో కూడా న్యాయస్థానం ఇవ్వవలసిన అన్నిటిని కూడా మొత్తం వీళ్లకు తగలబెట్టి, మొత్తం ఈ దేశములోకార్మికులు కానీ, మిగిలిన ప్రజాస్వామ్య సంస్థలు కానీ, ఏమైనా కానీ, ఒక సమ్మె కానీ, ఆందోళన కానీ, ఏదీ తీసుకొని రాకుండా, నిర్దాక్షిణ్యంగా ఈ రోజు ఈ ప్రభుత్వము ఈ బిల్లును తీసుకొని వస్తున్నందుకు నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. దీన్ని సెలక్ట్ కమిటీకి కూడా కాకుండా, దీన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

5.40 సా.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, కాలాలు మారినవి. పరిస్థితులలో కూడా చాలా పెద్ద మార్పు వచ్చింది. ఈ రోజు ఎక్కడ చూచినా అరాచకశక్తులు, విధ్వంసక శక్తులు కేవలం తుపాకులు చేత పట్టుకొని, కర్రలు, కత్తులు చేత పట్టుకొని, వారిష్టం వచ్చినట్లు స్వైరవిహారం చేస్తూ సామాన్య పౌరులకు లేకపోతే పరిశ్రమలయొక్క పరిస్థితులకు అన్నింటికి కూడా భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నారు. దాదాపుగా ఏ రకమైనటువంటి ప్రజాస్వామ్యవుండాలి. ఏ రకమైనటువంటి పౌరసత్వ హక్కులు వుండాలి అని శాసించేది వారే. కోర్టులు లేవు. చట్టాలు లేవు, ప్రభుత్వాలు లేవు. తుపాకులు పట్టుకున్న వాడిదే ప్రజాస్వామ్యం, తుపాకి పట్టుకున్నవాడిదే పౌరసత్వపు హక్కు, తుపాకి పట్టుకున్న వాడే యిదంతా నడిపిస్తున్నాడు. కార్మికులలో యిదివరకు ప్రొఫెషనల్ బ్రోడ్ యూనియన్స్ వుండేవి. వాటి నాయకత్వాన నడుస్తుంటే ఆందోళనల స్వరూపం, స్వభావం వేరుగా వుండేవి. ఈరోజు బ్రోడ్ యూనియన్స్‌లో కూడ ఆ రకమైనటువంటి అరాచకపు హింసాత్మక మైనటువంటి శక్తులు దూరి కార్మికుల యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాలను కాపాడే

దృష్టితో కాకుండా కేవలం ఒక దుందుడుగుతనంతో వ్యవహరిస్తూ యావత్తు కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగించడం, పారిశ్రామిక అస్థిత్వానికే భంగం కలిగించడం జరుగుతున్న రోజులు·, మొదటి నుండి మేము పోలీసు ఫోర్స్ పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాల ప్రభుత్వాలకు, భూస్వాములకు, దోపిడీవర్గాలకు అనుకూలంగా వుండి ప్రజా ఉద్యమాలను అణచివేస్తున్నారని చెబుతూ వచ్చాము· మా వాదనలో యింతవరకు మార్పు ఏమీ లేదు· కాని మరొక మార్పు కొత్తగా వచ్చింది· మేము కూడ పోలీసుల రక్షణతో బ్రతుకవలసినటువంటి రోజులు వచ్చినవి· ఎక్కడ పోయినా పోలీసులను అడుక్కుని పోవలసిన పరిస్థితి వచ్చింది· అందుకని ఈ బిల్లును తీసుకొని రావడం మంచిదే· ఇది తప్పు అనడం లేదు· ఇది బలపర్చవలసిన బిల్లు· యిది వుండవలసిన బిల్లు· అయితే కొన్ని సీరియస్ విషయాలు యిందులో వున్నవి· మొదటి విషయం ఏమంటే – యీ రోజు కూడా చాలా చోట్ల మిల్లు యజమానులు గాని, ఫ్యాక్టరీ యజమానులు గాని – అది పెద్ద యిండస్ట్రీ గానీ చిన్న యిండస్ట్రీ గాని –కార్మికులు తమకు వచ్చిన యూనియన్‌ను పెట్టుకుంటామంటే పెట్టుకోనీయకుండా వారి గూండాలను పోలీసులను వుపయోగించి అణచి వేస్తున్నారు· అందుకని, యీ ఇండస్ట్రియల్ పొటక్షన్ ఫోర్స్ ఏదైతే వుందో అది వారి సమ్మెలు అణచడానికి ఉపయోగించకుండా తగిన కట్టుదిట్టాలు యిందులో వుండవలసిన అవసరం వుంటుంది· అది వుండాలంటే సెక్షను 10లో జాగ్రత్తతో కూడిన మార్పు రావలసి వుంటుంది· ఏ రకమైనటువంటి అరెస్టు వారంటు లేకుండా సోదా చేయడం గాని పట్టుకోవడం గాని అనేది వుండే దాని విషయములో కొంత పరిమితి మాత్రము ఖచ్చితంగా వుండాలి· ఏదో ఒక రకమైన అడ్డంకిట్టు అక్కడ వేయకపోతే మాత్రము లాభం లేదు· అదేవిధంగా సెక్షన్లు 13, 14 లలో ఏ కోర్టు కూడ వీరిని ఏమీ అనడానికి వీలు లేదు· ఏ కోర్టులో వీరిని ఛాలెంజి చేయడానికి వీలు లేదు అని పెట్టారు· ఇది ఎక్కడి న్యాయం? మామూలుగా ప్రభుత్వ ఫర్మిషను లేకుండా డి·ఎస్·పి·సి· కోర్టుకు యీడ్వడానికి ఒక పౌరుడికి హక్కు వుంది· కంప్లైంటు పిటిషను యివ్వవచ్చు· ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులోకి తేసుకు రావచ్చు· ఆ రకంగా వుంటే, వీరిని అతీతులుగా చేయడం అనేది ఏ రకంగా చూచినప్పటికీ అది సమర్థనీయం కాదు· వీరిని కూడ కోర్టుకు ప్రజలు యీడ్వడానికి వీల్లైన అవకాశం యిందులో వుండాలి· అయితే ప్రిక్షనరీ మెజర్‌గా మీరు 151 క్రింద అరెస్టు చేయవచ్చు· ఇంకొక రకంగా చేయవచ్చు· మీరు చెప్పారు యిక్కడ ఎటువంటి పరిస్థితులలో అరెస్టు చేయవచ్చునో – ఎనీ పర్సన్ అని 1, 2, 3 యీ రకంగా యిందులో యిచ్చారు· కాని యిదే సమయములో వారికి పూల్‌ఫ్రూఫుగా యీ రకమైనటువంటి బ్లాంక్ చెక్ యివ్వడం మంచిది కాదు· ఇది మారవలసిన అవసరం వుంటుంది· అట్లాగే సెక్షను 17లో వీరు ఏ రకమైనటువంటి అసోసియేషను పెట్టుకోవడానికి వీలులేకుండా నిషేదాజ్ఞలు విధించారు· ఒక విషయములో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను· బ్లాక్ యూనియన్, మిగతా కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా బ్లాక్‌యూనియన్ పెట్టుకొని కోట్లాడే హక్కు గనుక యిస్తే గోవిందా– ఇక మిగిలేది ఏమీ వుండదు· మనం కూడ పోవలసిందే· అది వద్దు ఖచ్చితంగా డిసిప్లిన్ మెయింటేన్ చేయవలసిందే· కాని యీ రోజు పరిస్థితులు ఎలా వున్నాయంటే ఎంత డిసిప్లిన్ ఫోర్స్‌లో అయినా తమ గ్రీవెన్సెస్ వెలిబుచ్చుకోడానికి ఏదైనా ఒక ఫోరం కావాలి· తమ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దగ్గరకో, పై అధికార్ల దగ్గరకో రాయబారం నడపడానికి ఏదైనా మార్గం వుండాలి· ఇప్పటికే మన పోలీసులు హైకోర్టు వరకు వెళ్లడం ఎసోసియేషను పెట్టుకోడానికి – హైకోర్టు అంగీకరించడం, పోలీసు ఎన్·జి·ఓ·ల సంఘం, పోలీసు ఆఫీసర్ల సంఘం ఐ·పి·ఎస్· ఆఫీసర్ల సంగం యివి అన్ని కూడ ఉండడం

ప్రత్యేక రక్షణ బిల్లు.

మనం చూస్తున్నాము. అలాంటప్పుడు ఇక్కడ మనము కృత్రిమంగా వారి ఊపిరి మెసలకుండా బిగించడం మాత్రం మంచి పద్ధతి కాదు. సవరణ చేయాలి. అయితే యీ సవరణ ఎలా చేస్తారు? ఒక విషయం తమ దృష్టికి తెస్తున్నాను. ఈ బిల్లును మొన్న పెట్టారు. ఇవాళ అప్పుడే మంత్రిగారు లాంగ్ టైటిల్‌కు ఒక సవరణ చేశారు. క్లాజు 8లో ఒక సవరణ చేశారు. క్లాజు 10లో రెండు సవరణలు చేశారు యిప్పటికిప్పుడే – అందుకని కాస్త దీని వర్కింగ్ మార్చడానికి నా రిక్వెస్ట్ ఏమంటే – మీరు ఒక సెలక్ట్ కమిటీని పెట్టి నెల రోజుల గడువు పెట్టి రిపోర్టు యివ్వమనండి, నెల కాకపోతే రెండు నెలల టైమ్ యివ్వండి. అయితే అయిదారు నెలల వరకు దీనిని పొడిగించడానికి వీలు లేదు. ఇప్పటికే ఆలస్యం అయిపోయింది. నేను, యీ బిల్లు త్వరగా రావలసిన అవసరం వుందని నొక్కి చెబుతున్నాను. కాని అదే సమయములో యీ రకమైనటువంటి ప్రొటక్షన్ను వుండవలసిన అవసరం వుంటుంది.

పోతే యీ సందర్భాన్ని పురస్కరించుకొని – మళ్లీ పరిస్థితి ఎలా వుంటుందో – ఎలాగు పోలీసు డిమాండు మీద చర్చ జరుగలేదు – పోలీసుల గురించి రెండు విషయాలు చెబుతాను. మొదటిది ఏమిటంటే – యివాళ మన పోలీసుల పరిస్థితికి సంబంధించిన వివరాలు అన్ని చెబితే చాలా దారుణంగా ఉంటుంది. వారి వెహికల్స్ పరిస్థితి గాని, కమ్యూనికేషన్ను పరిస్థితి గాని పర్సనల్ యొక్క స్ట్రెంథ్ గాని యివి అన్ని కూడ మన అవసరాలకు చాలా తక్కువగా ఉన్నవి. ఈనాడున్న పరిస్థితులలో పోలీసు ఫోర్సును అన్నిరకాల స్ట్రెంథన్ చేయవలసిన అవసరం వుంది. వాహనాలను కూడ చాలా పెద్ద సంఖ్యలో సమకూర్చవలసిన అవసరం వుంది. కమ్యూనికేషన్స్ సిస్టమ్‌ను బలపర్చవలసిన అవసరముంది. వారి సంక్షేమ కార్యక్రమాలను కూడ బలపర్చవలసిన అవసరముంది. వీటి కొరకు ఎంత లేదన్నా సుమారు 110 కోట్లు అవసరమౌంటుంది. ఈ 110 కోట్లను మీరు ప్రత్యేకించి యివ్వక పోతే మీరు, మేము, పీపుల్స్‌వార్ గ్రూప్ హింసాత్మక చర్యలను అణచివేస్తామనేది వట్టి మాట. ప్రజలకు శాంతిభద్రతలు కల్పిస్తామనేది వట్టిమాట అవుతుంది. తగిన డబ్బు యివ్వడమే కాదు. ఆ డబ్బుతోపాటు ఆ డిపార్టుమెంట్‌లోని ఉన్నతాధికారులకు కొన్ని అధికారాలు యివ్వవలసి వుంటుంది. ఉదాహరణకు, ఒక పోలీసు అధికారి చనిపోతాడు. కానిస్టేబులు చనిపోతాడు. అతని కొడుకుకో, భార్యకో ఏదైనా ఉద్యోగం యివ్వాలా, ఎవరి చుట్టూ తిరగాలి? డి.ఎ.డి. చుట్టూ, ముఖ్యమంత్రి గారి చుట్టూ తిరుగవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వారి చేతికి ఎందుకు అధికారం యివ్వకూడదు వెంటనే తాము ఏదో ఉద్యోగం యిచ్చేటట్లుగా – అట్లాగే వారికేదో యిన్సెంటివ్ యివ్వవలసి వుంటుంది. ఆ యిన్సెంటివ్ ఆర్థిక రూపములో యివ్వవచ్చు. ప్రమోషను రూపములో ఇవ్వవచ్చు. ఆ అధికారము వారి చేతిలో లేదు. మళ్లీ జి.ఎ.డి. చుట్టూ, సి.యం. చుట్టూ తిరుగాలి, ఫైనాన్స్ డిపార్టుమెంటు చుట్టూ తిరగాలి. ఇది మంచిది కాదు. అంతేగాదు. దాని నిర్మాణములోనే చాలా మార్పులు చేసుకోవలసి వస్తుంది. లేకపోతే యీనాడు వున్నటువంటి అత్యవసర పరిస్థితిని ఎదుర్కొడానికి మన డిపార్టుమెంటు సిద్ధంగా లేదు. ఒక రకంగా సివిల్ వార్ అంచుల్లో మనము వున్నాము. దాదాపుగా ఆ పరిస్థితులలో మనము వుంటున్నాము. ఎంతో కఠినమైనటువంటి చర్య పెద్ద ఎత్తున తీసుకుంటే తప్ప లాభం లేదు. దానికి డబ్బు లేకుండా చేయగలిగింది ఏమీ లేదు. నేను మొదట చెప్పినట్లుగా దీనికి సవరణలు తీసుకురండి. దీనికొరకు సెలక్ట్ కమిటీని వేయండి. అదే సమయములో యిప్పుడు ఇనరల్‌గా, మన పోలీస్ ఫోర్సుకు ఏరకంగా డబ్బు అవసరమో, డి.జి.

మిగతా ఉన్నతాధికారులకు అధికారాలు కూడా ఎలా అవసరమో, అవి అన్ని చెప్పాను· అంతేగాదు· ఆశ్చర్యకరమైనటువంటి విషయం ఏమంటే కేవలం పి·ఐ·పి·ల· రక్షణ కొరకే సుమారు పదికోట్లు ఖర్చు అవుతుంది సంవత్సరానికి· ఎక్కడి నుండి తెస్తారు పోలీసులు· ఇవాళ మామూలుగా పోలీసు స్టేషనుకు వెళ్లి ఏదైనా అప్లికేషను వ్రాయాలంటే కాగితం గతి లేదు· ఆ కాగితం కూడ బయట నుండి కొనుక్కోవలసిన పరిస్థితి ఉంది· ఎక్కడి నుండి వస్తాయి యివన్నీ? అందుకని డబ్బు యివ్వకుండా అటు పరుగెత్తండి, యిటు పరుగెత్తండి అంటే లాభం లేదు· నేను యింకొక విషయము మీ దృష్టికి తెస్తున్నాను·ఏమంటే, యివాళ పోలీసులలో తీవ్రమైనటువంటి అసంతృప్తి ఉంది· వారికి యివ్వబడిన వేధులు శక్తికి మించి వుంటున్నది· వారిలో చాలా అసంతృప్తి పెరుగుతున్నది· రెండవది· వారి వెల్ఫేరు యాక్టివిటీస్ అన్నీ పూర్తిగా స్తంభించి వున్నవి· అందుకని పోలీసు ఎసోసియేషను వారు మీకు వివరమైనటువంటి మెమోరాండం యిచ్చారు వారి కోరికలు గురించి· వారు చెప్పినవి అన్ని మీరు అంగీకరించవలసిన పని లేదు· కొన్ని అయినా ఒకసారి పరిష్కరించండి· మరొక సారి మరి కొన్ని పరిష్కరించి మొత్తంమీద పోలీసులు తిరుగుబాటు చేసే స్టేజీకి మాత్రం వారిని నెట్టకండి· పరిణామాలు చాలా తీవ్రముగా వుంటున్నాయి· అవతల పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్స్ట్లు బెడద, రెండవవైపు అనేక రకాల యిబ్బందులు – యిటు గణేశ్ నిమజ్జనోత్సవాల సందర్భములో, అటు మత కలహాల సందర్భములో, మరొక సందర్భములో వీవరకు అసెంబ్లీ జరుగుతున్నప్పుడు వారు కదలకుండా వుండడం యి అన్ని జరుగుతున్నవి· కనుక మీ పని వత్తిడి నుండి వారికి కాస్త, మేము మనుష్యులమే అని ఫీల్ అయ్యే విధంగా పరిస్థితిని కల్పించడం అవసరము· కనీసం 110 కోట్ల రూపాయలను మామూలు బడ్జెటుకు మించి యివ్వండి· ఇప్పుడున్నటువంటి బడ్జెటు కేవలం వారి జీత భత్యాలకే సరిపోతుంది తప్ప మిగలదు· ఇప్పుడు యిచ్చిన బడ్జెటు 251 కోట్ల 79 లక్షలు· ఇందులో జీతాల క్రింద 181 కోట్లు పోతున్నాయి· 71 కోట్లు కంటిన్‌జెన్సీ క్రింద పోతున్నాయి·· అసలు మిగిలేది ఏమీ లేదు· అందుకని మీరు 110కోట్లు యి సంవత్సరము వారికి ఇస్తే ఏదైనా పని నడుస్తుంది· సెలవు·

5·50 సా· శ్రీ కర్రా సుబ్బారెడ్డి:– అధ్యక్షా, ఈ బిల్లుయొక్క ఉద్దేశాలు చాలా లాడబుల్‌గా ఉన్నాయి· కాని వోం డిపార్ట్‌మెంటువారు, పోలీసువారు ఈ ఫోర్సు పేరిట ప్రత్యేక ఫోర్సును పెట్టి దాని ముసుగులో ఎన్ని లొసుగులు అయినా చేయడానికి అవకాశం ఉంది· ఈ బిల్లుయొక్క ఉద్దేశం – గవర్నమెంటు ఇండస్ట్రీస్‌ను, సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటు ప్రాపర్టీస్‌ను, ప్రయివేటు ఇండస్ట్రీస్‌ను, ప్రయివేటు ప్రాపర్టీస్‌ను రక్షించడానికి అని అంటున్నారు· అయితే ప్రయివేటు ఇండస్ట్రీస్‌ను కాని ప్రయివేటు ప్రాపర్టీస్‌ను కాని రక్షించే విషయంలో వారు డిపార్ట్‌మెంటును ఎప్రోచ్ అయి కోరితే, కొంత ఛార్జి నిర్ణయిస్తారు· దానికి కొంత అమౌంటు ఛార్జి చేస్తారు· అది చెల్లిస్తే అక్కడ రక్షణ ఇస్తారు· జనరల్‌గా It is the duty of the Government to protect the public properties we well as invidıdual properties, private industries as well as public industries. A new psychology, a new philosophy is introduced by this Bill. It is a deviation. It is against the Constitution. That is my submission. It is a deviation in the sense that Government wants to charge the private properties who seek protection from Police

force. ఒకవేళ ఈ గవర్నమెంటువారు ఈ బిల్లు పాస్ చేసుకొని ఈ స్పెషల్ ప్రొటెక్షను ఫోర్సు ఉండాలనే ఉద్దేశంతో ఉంటే ఈ స్పెషల్ ప్రొటెక్షను ఫోర్సును హోం డిపార్టుమెంటుకు ఎటాచ చేయవద్దు. ఈ డిపార్టుమెంటు పేరు పెండింగులో స్పెషల్ ప్రొటెక్షను పోలీసు ఫోర్సు అని పెట్టలేదు కనుక పోలీసునుంచి దీనిని దూరం పెట్టడం చాలా మంచిది. ఆ డిపార్టుమెంటును జి.ఎ.డి. పోర్టుఫోలియో క్రింద కాని ఇండస్ట్రీస్ పోర్టఫోలియో క్రింద కాని తీసుకొని రావడం ముదావహంగా ఉంటుందని నా ఉద్దేశం. డెపినిషన్సులో డిఫైన్ చేశారు. సెక్షను 2లో ఒ – 'Strategic and vital installations' means all such vulnerable points or areas as specified by the Government from time to time, and declared essential for the maintenance of the life of the community and which require special protection against sabotage; కమ్యూనిటీ అంటే ఒక కుల వ్యవస్థ కాని మత వ్యవస్థ కాని ప్రొటెక్షనును అడగడానికి అవకాశం ఉంది. కనుక ఈ క్లాజును సక్రమంగా డిఫైన్ చేయమనండి. ఇక్కడేముందంటే Declared essential for he maintenance of the life of the community and which require special protection against sabotage; అంటే దీనికిందర రెలిజియస్ ఇనిస్టిట్యూషన్సు కాని కులాలు కాని మత సంస్థలు కాని ప్రొటెక్షను కావాలని అడిగే అవకాశం వుంది. డబ్బులు చెల్లించి పోలీసు రక్షణ తీసుకునే అవకాశం ఉంది. దేవాలయాలు, మసీదులు, చర్చిల రక్షణకు కూడా దీనిలో అవకాశం ఉంది. ఇంతే కాకుండా 4, 5 కుంటుంబాలు కలిసి మాకు రక్షణ కావాలని రక్షణ తీసుకొని దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అటువంటిది లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అందుచేత ఈ క్లాజును స్పష్టంగా డిఫైన్ చేయవలసిన అవసరం ఉంది. తరువాత సెక్షను 3లో సబ్‌క్లాజు 3 చూడండి. The Headquarters of the force shall be at Hyderabad or at such other places as may be specified by the Government from time to time. ఈ హెడ్ క్వార్టర్స్ ఎక్కడ పెట్ట దలచుకున్నారో చెబితే బాగుంటుంది. అది కూడా Kindly spell out. తరువాత సెక్షను 9 చూడండి. సెక్షను 9–బిలో If the Director-General is of the opinion that he circumstances necessitating the deputation of the members of the force in relation to the institution autonomous body, an industrial undertaking and assets or strategic and vital installations under sub-cluase (a) have ceased to exist, he may withdraw the members of the Force so deputed without assigning any reason thereof; మనం డబ్బులు తీసుకొని పోలీసు ప్రొటెక్షను ఇస్తున్నాము. అటువంటప్పుడు డైరెక్టరు జనరలుకు ఇష్టం వచ్చినప్పుడు విత్‌డ్రా చేయడమనేది అంత బాగుండదు. వారు ఊరికే డబ్బులు ఇవ్వరు. వారికి కొన్ని సందర్భాలలో అత్యవసరం ఉండి డబ్బులు పే చేసి ప్రొటెక్షను తీసుకుంటారు. కనుక ఈ క్లాజు అంత సముచితంగా లేదు. దీనిని గురించి ఆలోచించి అది తొలగిస్తే బాగుంటుంది. ఈ క్లాజు వల్ల నెగోషియేట్ చేసుకొని ఖరమ్ము డిక్టేట్ చేసే అవకాశం ఉంది. కనుక ఈ క్లాజు లేకుండా ఉంటే బాగుంటుందని నా ఉద్దేశం.

తరువాత సెక్షన్ను 10(2)లో· బెయిస్పాస్కు సంబంధించిన విషయాలు, అరెస్టు చేసే విషయాలు ఉన్నాయి· ఒకవేళ కార్మికులకు, పారిశ్రామిక యాజమాన్యానికి తగవులాట వస్తే – వారు నిజంగా శాంతియుతంగా సత్యాగ్రహాలు చేస్తున్నా తమ ప్రిమిసెస్లోకి పోయారనో, తమ ప్రాపర్టీని ముట్టుకున్నారనో అన్యాయంగా అరెస్టుచేసి జైలుకు పంపించే అవకాశాలు ఉన్నాయి· కనుక These clauses are curtailing the rights of the Labour Unions. So this is against industrial policy, labour policy. ఇది కొంచెము జాగ్రత్తగా కానిస్టిట్యూట్ చేస్తే బాగుంటుంది· సెక్షను 11కు వస్తే ఈ పోలీసు ఫోర్సు ఎవరిని అయినా సెర్చ్ చేసే అవకాశం ఉంది· సెక్షను 12 క్రింద సెర్చ్ చేసినవారిని వితవుట్ కాజింగు అన్నెసెసరీ డిలే పోలీసు స్టేషనుకు పంపించాలి· ఇక్కడ చాలా హంబగ్ జరిగే అవకాశం ఉంది· కిరికిరి జరిగే అవకాశం ఉంది· ఈ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సు వారు సెర్చ్ చేసే అవకాశం వుంది· దీనిని ఉపయోగించుకొని రెగ్యులర్ పోలీసువారు వారి పేరు పెట్టి ప్రొటెక్షను తీసుకొని ఇండిపెండంటుగా ఎవిడెన్సు క్రియేట్ చేయడానికి అవకాశం-ఉంది· ఇప్పుడు వీరి సాక్ష్యం ఏ కోర్టు నమ్మడం లేదు· ప్రొటెంటు పోలీసు యాక్షను నమ్మడం లేదు· ఇది ఎడ్వాన్టేజీ తీసుకొని ఈ స్పెషల్ ఫోర్సువారితో కండక్టు చేయించినట్లు వ్రాయించి అందులో వీరు కోర్టులో సాక్ష్యులుగా ఉపయోగపడతారు· ఇప్పుడు ఈ పోలీసువారు కాండక్టు, వారి చరిత్ర అంతా మూసి ప్రిజుడీస్ అయి ఉన్నారు· వారు దీనిని అడ్డం పెట్టుకొని అన్యాయంగా శిక్ష ఇప్పించడానికి అవకాశం ఉంది· కనుక Any member of the Force making an arrest under this Act, shall without unnecessary delay, make over the persn so arrested to a police officer..... సెర్చ్ చేసే అధికారం పెట్టారు· సెర్చ్ చేసే అధికారం క్రింద ప్రజంటు పోలీసు సిబ్బందికి అప్పగించుతారు· So, the present police people want to take help from those people and they want to conceive special police protection force. ఫోర్సులో కనిస్టేబుల్స్గా ఉన్నవారి మీద డైరెక్టుగా కోర్టులో కంప్లయింటు చేయడానికి వీలు లేదు· గవర్నమెంటు పర్మిషను తీసుకుని చేయాలి గెజిటెడ్ ఆఫీసర్సు అయితే, డైరక్టుగా కానిస్టేబుల్స్గా ప్రొటెక్ట్ చేయడానికి చేస్తున్నారు· This is going to create havoc in the disposal of justice. So, I am totally opposing this Clause. They have to be removed. Coming to Section 14. 'No court shall take cognizance of an offience against any member of the Force with regard to any act done by him while discharging or purporting to act in the discharging of his duty except with the prior sanction of the Government.' This is too much. That is also to be changed. సెక్షను 17లో యిక్కడ వారు స్పెషల్ పోలీసు ప్రొటెక్షన్ ఎంప్లాయీస్ యూనియన్ పెట్టుకోవడానికిగాని, ఎసోసియేషను పెట్టుకోవడానికి గాని వీలు లేకుండా ప్రొహిబిట్ చేస్తున్నారు· ఇది మంచి పద్ధతి కాదు· యిది పోలీసు ఫోర్సు కాదు· యిది ఎసెన్షియల్ సర్వీసు కాదు· క్వాసీ పోలీసు ఫోర్సు· వారి హక్కులు కోసము యూనియన్ ఏర్పాటు చేసుకుని డిమాండు చేయడానికి అవకాశం కల్పించాలని నేను సబ్మిట్ చేస్తున్నాను· పోలీసు ప్రొటెక్షను ఫోర్సు పంపాలంటే సెక్షను 21 రూల్సు క్రింద చేయవచ్చును·

6·00 సా.

Section 21 (j) the trms and conditions subject to which the members to the Force may be deputed under Section 9 and the charges thereof' రూల్సులో చేస్తున్నారు. రూల్సులో పవరు యిచ్చేదానికి బదులుగా ఏక్టులో పెట్టుకుంటే బాగుంటుంది. ఎట్లాంటి చార్జెస్ చేస్తారో మెంబరు తెలుసుకోవాలి. అప్పుడు కన్‌సెంట్ యివ్వాలా లేదా అనేది తెలుస్తుంది. ఈ విధంగా నో మెనీ క్లాజెస్ ఉన్నాయి. డీప్‌గా పరిశీలన చేయవలసి వుంది. మెంబర్సు చెప్పినట్లుగా క్షుణ్ణంగా పరిశీలించి ఇంప్రూవ్ చేసేందుకు సెలక్టు కమిటీని వేసి ఆ కమిటీకి పంపించండి ఈ బిల్లును. మీకు రోడ్డు రోలరు మెజారిటీ ఉంది పాసు చేసుకుంటాము అంటే మేమే చెప్పేది ఏమీ లేదు.

My request is that this special protection force should not be kept under Home Department. It should be attached to the Industries Portfolip or General Administration.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, ఈ రోజున హోం మినిస్టరుగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లులోని అంశాలు పరిశీలన చేసిన అనేక సభ్యులు అనేక అభిప్రాయాలు తెలియచేశారు. మనం లా అండ్ ఆర్డర్‌ను స్టేట్ గవర్నమెంటు లిస్టుగానే మెయిన్‌టెయిన్ చేయాలి. లా అండ్ ఆర్డరు రాష్ట్రములో మెయిన్‌టెయిన్ చేయడానికి ఈవాళ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు, స్పెషల్ పోలీసు యివన్నీ కలిపి లా అండ్ ఆర్డరు మెయిన్‌టెయిన్ చేస్తారు. గవర్నమెంటు టెర్రరిస్టుగాని, అనేక ఇండస్ట్రియస్‌గాని సెక్యూరిటీఫోర్సు క్రియేట్ చేస్తున్నామని చెబుతున్న ఈ బిల్లు ఉద్దేశ్యములో చాలామంది సభ్యులు ఈ బిల్లు పెట్టడం మంచిదికాదని సెక్షను చూసినట్లయితే కొంత ఆలోచన చేయవలసి ఉంటుందని, అనేక మంది సభ్యులు వ్యక్తము చేసినట్లుగా కొన్ని ఎమెండుమెంట్సు తీసుకుని రావలసి ఉంటుందని, దీనిని సెలక్టు కమిటీకి పంపించాలి అని అభిప్రాయాలు వెలిబుచ్చారు. ముఖ్యంగా సెక్షను 10 (1) Any member of the force, may without any order from a Magistrate and without a warrant arrest:- (1) any person, who voluntarily causes hurt to or attempts voluntarily causes hurt ... అరెస్టు చేయవచ్చునని ఉంది. ఎనీ మెంబరు ఆఫ్ ఫోర్సు అనీ పెట్టకుండా ఉండవలసింది సి సి సి ఎట్లాగు ఉంది. సి.పి.సి. క్రింద అరెస్టు చేయాలంటే అరెస్టు వారంటు లేకుండా అరెస్టు చేయాలంటే దాని క్రింద సెక్షను 41,55లు ఉన్నాయి. సి.పి.సి. క్రింద – హౌసు బ్రేకు చేసినా – ఎక్కడైనా ఎమర్జన్సీ ఉన్నప్పుడైనా అరెస్ట్ చేసే అధికారం సి.పి.సి.లో వుంది. ఎక్కడైనా ఎవరినైనా అరెస్టు చేయాలంటే అంతకన్నా తక్కువ రేంకు వారిని పంపాలనుకున్నప్పుడు వారికి రీజన్సు తెలియచేస్తూ రిటన్‌గా వారికి ఆర్డరు పంపాలి. అఫిషియల్‌గా నాట్ లెస్ దెన్ ది రాంకు అని అమెండుమెంటు అఫిషియల్ అమెండుమెంటు ఒకటి మూవ్ చేయండి. అక్కడ సబ్ ఇన్‌స్పెక్టరును పెట్టినాము కాబట్టి ఈక్కడ ఎవరిని పెడితే బాగుంటుందో ఆలోచన చేయండి. రాంకు లేకుండా వారంటు లేకుండా చేసే పద్ధతి మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. Any member of the force can arrest ...ఏ ఆర్.టి.సి. బస్సు తగుల బెట్టడమో, లేకపోతే ఏ ఏజిటేషను వస్తుంది. ఎవర్నైనా అక్కడ ఉంటే నా యిష్టము అని

చెప్పి అరెస్టు చేస్తారు· వేస్టెడ్ పవర్సు, వేస్టెడ్ ఇంటరెస్ట్ పనిచేస్తాయి· దీనిని అఫీషియల్ ఎమెండుమెంటు తీసుకుని రండి· Not less than the cadre, not less than the rank...అదేవిధముగా సెర్చ్ చేసేవిషయంలో వారెంటు లేకుండా అనేది మంచిది కాదు· యిష్టము వచ్చినట్లుగా సెర్చి చేస్తారు· ఆ పద్ధతి మంచిది కాదు· దీనికి కూడా ఎమెండుమెంటు అఫిషియల్‌గా తీసుకుని రావాలి· సెక్షను 7లో చూసినట్లయితే ··· discharge his functions under the general supervision, direction and control of the authority incharge of the institutions, autonomous bodies or strategic and vital installations and Managing Directors of Industrial Undertakings.' డి·ఐ·జి· గాని, గవర్నమెంటు గాని ఏమ్నైనా ఆర్డర్సు యిచ్చినప్పుడు ఫోర్సుకు తెలియచేయడం జరుగుతుంది· సెక్షను 7లో చెప్పడం జరిగింది· Under the general supervision, direction and control of the authority incharge of the institutions, authonomous bodies or strategic and vital installations and managing director of industrial undertakings.' దానిప్రకారంగా మేనేజింగు డైరెక్టరుకు కూడా ఆర్డర్సు యివ్వడానికి అవకాశం ఉంటుంది· యిక్కడ డ్యూయల్ పవర్సు యివ్వడం జరిగింది· డ్యూయల్ పవర్సుతో పని చేయాలంటే కష్టము· మేనేజింగు డైరెక్టరు సూపర్విజను లేకుండా పోతుంది· అందువలన ఏమి చేయాలంటే – ఏమ్నైనా ప్రాబ్లమ్సు వచ్చినప్పుడు మేనేజింగు డైరెక్టరు రిఫరు చేసినప్పుడు వీరు ఏక్టు చేయాలి· - On matters referred to... అని అఫీషియల్ ఎమెండుమెంటు తీసుకుని రావాలి· డ్యూయల్ పవర్సు ఉండడం వలన వీరు చెప్పింది చేయాలా, వారు చెప్పిందీ చేయాలా అనే కన్‌ఫ్యూజను వస్తుంది· అటువంటి కన్‌ఫ్యూజను వచ్చినప్పుడు అన్‌మేటర్సురిఫర్డ్‌టు మేనేజింగు డైరెక్టరు ఇష్యూ ఉంది· ఈ ఇష్యూ మీద ఏక్టు చేయండి· అది కూడా Within the powers given by the supervisors. అని ఏదైనా పెట్టి ఉంటే
5·10 ప్రత్యేకంగా బాగుండేది···· ఓంకార్‌గారు చెప్పారు· No suit or prosecution
సా· shall be entertained in any Court against the Force or against any officer or member of the force ... సెక్షన్ 13లో ఉంది· ఇది చాలా చీకాకుగా ఉంది· ఎందుకంటే··· which is in good faith done.... ఈవాళ ఎట్సాసిటీస్ ఎలా జరుగుతున్నాయో మీకు తెలుసు· ఫోర్సెస్‌లో కూడా జరుగుతున్నాయి· ముఖ్యంగా కాగ్నిజిబుల్ అఫెన్స్‌లో కూడా ఈవాళ వాళ్లమీద కేసులు పెట్టాలని అనుకొన్నప్పుడు ప్రభుత్వ పర్మిషన్ కావాలంటే అది అంత ఈజీగా రాదు· అటువంటి పరిస్థితులలో ప్రొటెక్షన్ ఇవ్వడం తప్పని అనం· అయినప్పటికి కూడా ఈ యొక్క కాగ్నిజిబుల్ అఫెన్స్ అయినా కూడ With the prior permission and sanction of the Government... అనేది విత్‌డ్రా చేస్తే బాగుంటుంది· ఈవిధంగా అనేక ఎట్సాసిటీస్ వున్నాయి· అదేవిధంగా సెక్షన్ 12 లో Any Member of the Force making an arrest under this Act, shll, without unceseaary delay.... అని వుంది· అన్‌సెససరీ డిలే అన్నది లిమిట్ చేయలేదు· ఎందుకంటే ఈవాళ పోలీసు ఆఫీసరు ఎవరినైనా అరెస్టు చేస్తే 24 గంటలలో ఆ యొక్క మేజిస్ట్రేటు దగ్గర పెట్టాలని రూలులో ఉంది· 24 గంటలు–దాటింది· అనుకొన్నప్పుడు ఆ అఫెండరును తీసుకొని వెళ్లడానికి అయ్యే టైంను కలుపుకోవలెనని రూలులో వుంది· అలాగా టైం ఫిక్సేషన్

ఉండాలి. ఎందుకంటే సాధారణంగా అక్కడ ఈ వర్డింగ్ సి.ఆర్.పి.సి.లో కూడా ఉంది. ఎందుకంటే అటువంటి వాళ్లను ఎవరినయినా అరెస్టు చేసేటప్పుడు విత్‌ఔట్ వారెంట్ అరెస్టు చేసేటప్పుడు వితిన్ రీజనబుల్ టైంలో డిలే లేకుండా వాళ్లను తీసుకొని వెళ్లి అప్పజెప్పాలని సి.ఆర్.పి.సి.లో వుంది. ఆ వర్డింగ్ వున్నప్పటికి కూడా ప్రాయివేటు ఇండివిడ్యువల్‌కు ఏ మాత్రం ప్రొటెక్షన్ వుండదు. వీతవుట్ ఎనీ డిలే ఆయనను తీసుకొని వెళ్లి పోలీసు స్టేషన్‌కు అప్పజెప్పి, తన బాధ్యతను సిడ్ చేసుకొనడానికి ప్రయత్నం చేస్తాడు. కాని 'Any member of the Force making an arrest under this Act, shall, without unnecessary delay....' అన్‌నెససరి డిలే అన్నప్పుడు, ఆ అన్‌నెససరీ డిలే అనేది సబ్జక్టు టు ఇంటర్‌ప్రిటేషన్ – ఆ ఇంటర్ ప్రిటేషన్ ఏమంటే అయనను తీసుకొని రావడానికి కమ్యూనికేషన్ లేదని, ట్రాన్స్‌పోర్ట్ లేదని, ఇంకేదో లేదని, ఇంకేదో లేదని చెప్పడానికి అవకాశం వుంటుంది. ఈనాడు పోలీసు ఆఫీసరు ఎవరిన్నైనా సరే అరెస్ట్ చేసేటప్పుడు, ఆ మేజిస్ట్రేట్ దగ్గరకు తీసుకొని వెళ్లి 24 గంటలలో పెట్టాలి. అదే విధానంలోనే ఇక్కడ కూడా మనం ఎవరినయినా అరెస్టు చేసేటప్పుడు ఈ బ్లాంలోపల ఇన్ని గంటలలోపల ఆయన్ను తీసుకొనిపోయి ఆ పోలీసు ఆఫీసరుకు అప్పజెప్పాలని అన్నటు వంటిది ఒక ఎనాక్ట్‌మెంట్‌ను తీసుకొని వస్తే – ఇందాకా ఓంకార్‌గారు చెప్పారు. ఎందుకంటే ఈ ఆక్ట్ వచ్చిన తరువాత, అనేక అమెండ్‌మెంట్స్ మూవ్‌చేయడం జరిగింది. మనం కాస్త హేస్టీగా తీసుకోకుండా, అన్నది చేస్తే, ఖచ్చితంగా లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేసేది రాష్ట్రప్రభుత్వము కాబట్టి అనేక కఠినమైన చర్యలు తీసుకొంటామని ప్రభుత్వము అంటున్నది.

ఈవాళ అన్‌రెస్ట్ అనేది పరిశ్రమలలో వుంది. ముఖ్యంగా పరిశ్రమలలో అన్‌రెస్ట్‌ను నిర్మూలించడానికి వుపయోగపడే యాక్ట్ కాదనేది నా అభిప్రాయం. ఎక్కడయినా సరే స్ట్రాయిల్ చేయడానికి ప్రయత్నము చేసేటప్పుడు ఎవరయినా సరే ఎటాక్ ఇచ్చినప్పుడే వీళ్లు చర్చలు తీసుకొనడానికి వీలుంటుందనేది నా తాలూకు అండరస్టాండింగ్. ఈ యాక్ట్‌లో అనేక లూప్‌హోల్స్ ఉన్నాయి. Section 10, 11 - - The power to search without warrant... ఈవాళ చెప్పాలంటే ఎక్కడయినా వారెంట్ లేకుండా సర్చ్ చేసే అధికారం లేదు. ఎవరయినా మాజిస్ట్రేట్ ఈ ఆర్టికల్స్, ఈ నోట్లన్ ఆర్టికల్స్ వున్నాయని మీరు ఎరెస్ట్‌చేయండని డైరెక్షన్ ఇస్తేనే, సెర్చ్ చేయడానికి అవకాశముంటుంది. ఇందులో డిఫినిషన్‌లో ఒకటే ఇచ్చారు. ఈవెన్ కానిస్టేబుల్ కాని, హెడ్‌కానిస్టేబుల్ కానీ కూడా ఆఫీసరని చెప్పి, తెలియజేయడంవల్ల, Any Officer or any Member of the force ..అన్నది చేస్తున్నారు కాబట్టి, ఈ సర్చ్ వారంటుకు వాళ్లకు ఇష్టం వచ్చినట్లు దొరబడి, రేపు వాళ్లు సరియైన విధంగా పవర్ ఉపయోగించకపోతే భాధపడడానికి అవకాశ ముంటుంది. కనుక నేను కోరేది ఏమిటంటే, ఈ అమెండ్‌మెంట్‌ని బాగా ఆలోచన చేయాలి. ఈవాళ లా అండ్ ఆర్డర్ ఖచ్చితంగా రాష్ట్రప్రభుత్వము రెస్టోర్ చేయాలి. దానికోసము ప్రభుత్వము మంచి చట్టాలను తీసుకొనివస్తే తప్పనిసరిగా సహకరిస్తాం.

ఈ రోజు సి.ఆర్.పి.సి.ని కాస్త స్కడీ చేసి, పి.ఆర్.పి.సి.లో ఇవ్వని అధికారాలను మనం ఇక్కడ ఇస్తే, ముందు ముందు సమస్యలు రావడానికి అవకాశముంటుంది. ఇవన్నీ ఆలోచించి కట్టుదిట్టంగా బిల్లును తయారుచేయడానికి ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపితే మంచిదని మా పార్టీ అభిప్రాయాన్ని మిద్వారా తెలియజేస్తున్నాను. లేకపోతే అఫీషియల్ అమెండ్‌మెంట్‌ని అయినా, సమరసింహారెడ్డిగారు వాళ్లంతా బాగా లా తెలిసిన వాళ్లు కాబట్టి

కాస్త ఆలోచన చేసి సరియైన అమెండ్‌మెంట్‌ను తీసుకొని రావలెనని కోరుతూ, ఈ అవకాశ మిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను·

శ్రీ సి·వి· శేషారెడ్డి (సర్వేపల్లి):- అధ్యక్షా, హోంశాఖ మాత్యులు గరుకు, మరుక్కైన మ్నెసూరారెడ్డిగారు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రత్యేక పోలీసు బలగం బిల్లు నెం· 22, 1991 బిల్లును బలపరుస్తున్నాను· మారిన కాల పరిస్థితులలో, ఇప్పుడున్న వాతావరణములో ఈ బిల్లును ప్రతిపక్ష నాయకులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు· లక్షల రూపాయలు ఖర్చు చేసి ·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిల్లును వ్యతిరేకించడం లేదు· కొన్ని సవరణలు చెబుతున్నారు·

శ్రీ సి·వి· శేషారెడ్డి:- తమరికి తెలుసు· మానవులు మానవులుగా టీవించలేని ఈ పరిస్థితులలో అనేక వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన శాసన సభ్యులకు కూడా రక్షణో రామచంద్రా అని అల్లాడే ఈ రోజుల్లో ఈ బిల్లును ఎందుకు వ్యతిరేకిస్తున్నారో నాకు అర్థము కావడం లేదు· రాజకీయంలో ఎంతో అభివృద్ధి పొంది, ప్రతివాడూ పారిశ్రామికంగా అభివృద్ధి పొందిన ఈ పరిస్థితులలో, ప్రతిదానికి రక్షణ కావాలని ప్రతియొక్కరూ ఈ రోజు రక్షణ కొరకు అల్లాడుతున్నారు· అటువంటి పరిస్థితులలో ప్రతిదానికి పోలీసు బలగాలను అడ్డము పెట్టుకొని, ప్రతి చిన్న విషయానికి పోలీసులు కావాలని కోరే పరిస్థితులలలో, పోలీసులు అన్ని రంగాలలో ప్రవేశపెట్టి, వాళ్ల అడ్మినిస్ట్రేషన్‌లో శాంతియుతంగా వుండే పరిస్థితులు లేకుండా వున్నప్పుడు, అక్కడకు, ఇక్కడకు తిప్పకుండా ప్రత్యేకంగా ఒక రక్షణ బలగాన్ని ఏర్పాటుచేసి, రక్షణ కల్పించడంలో తప్పులేదని మనవి చేస్తున్నాను· ఈ రోజుల్లో దేవాలయాలలో విగ్రహాలను, బీరలను సహితం దొంగిలిస్తున్నారు· జీల్లా బ్రాంచీలు, సబ్ బ్రాంచీలు, బ్యాంకులు, విద్యుచ్ఛక్తి, సబ్ స్టేషన్స్, పబ్లిక్ వ్యవస్థలకు అన్నింటికి ప్రత్యేక రక్షణ బలగాన్ని కోరడంలో తప్పులేదు· ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను·

Sri A. Veerappa (Nallamada):- This legislation is a welcome feature and I am supporting the Bill. ఈ రకంగా ప్రత్యేక మైన రిక్రూట్‌మెంట్ చేయడం చాలా ముదావహమైన విషయం· అందులోనూ, ఇప్పుడున్న పరిస్థితులలో ఎక్కడ చూచినా బ్యాంకుల గల్లంతు, దోపిడీలు లక్షల కొలది నష్టము వాటిల్లడం జరుగుచున్నది· అంతేకాకుండా, బ్రాంచీలైతేనేమి, ఎటువంటి సంస్థలైతేనేమి, పబ్లిక్ రంగ సంస్థలైతేనేమి, ప్రభుత్వ రంగములోనైతేనేమి అనేకమైన వీటికి రక్షణ చాలా అవసరంగా వుంది· అందులోనూ మనకు తెలుసు· ఎక్స్‌ప్రిమిస్ట్‌ల ఒక వైపు, ఇతర రౌడీ ఎలిమెంట్స్ మరొకవైపు· అనేకరకాలైన మనుషులు, ఇపుడు ఆర్థికపరమైన సంస్థలు వీటిపై పడి దోచుకొంటున్న తరుణములో కనీసం ఇప్పుడున్న పోలీసు స్టేషన్స్‌పై పడి రాళ్లువేస్తే, నిలుపుకొనే పరిస్థితి లేని తరుణములో, ఎప్పుడో బ్రిటీషువారు ఏర్పాటుచేసిన పోలీసు స్టేషన్స్‌తప్ప, అప్పుడు పెట్టిన సర్కిల్స్‌తప్ప, జనాభా దినదినానికి పెరుగుతున్న పరిస్థితులలో, ఆర్థిక రంగములో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు ఒకవైపు కొనసాగుచున్న తరుణములో, అనేక సమస్యలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుచున్న తరుణములో పోలీసులను చాలా పెంచవలసిన అగత్యము ఎంతయినా వుంది·

ఈ విషయం గురించి లా అండ్ ఆర్డర్ పై మాట్లాడవలసిన అవసరం వచ్చినప్పుడు, ఇక్కడ వుంటానో లేనో అనే పరిస్థితిని కూడా చెప్పడం జరుగుతున్నది. ఇట్లాగే ఒక లెజిస్లేషన్ ఎక్స్పిరిమిస్ట్స్‌కు కూడా స్పెషల్‌గా రిక్రూట్‌మెంట్ చేసి, స్ట్రెంగ్థెన్ చేస్తే తప్ప, వున్నటువంటి పరిస్థితులలో కొనసాగడం కష్టము. అట్లాగే కనీసాలిడేటెడ్ పే క్రింద స్పెషల్ రిక్రూట్‌మెంట్ – ఎక్స్పిరిమిస్ట్స్ ఒకవైపు దినదినానికి లేని జిల్లాలలో ఎక్స్పిరిమిస్ట్స్ ప్రాబ్లం వస్తున్నాయి; లేనిచోట్ల ఇవి స్ప్రెడ్ అవుతున్నాయి. అలాంటి పరిస్థితులలో పోలీసు స్టేషన్స్‌లో ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక ఎస్.ఐ., ఇద్దరు కానిస్టేబుల్స్ వుంటే, తనను తాను రక్షించుకొనే పరిస్థితులలో లేనప్పుడు, పోలీసు బలగాన్ని అన్నివిధాలా పోత్సహించవలసిన విషయం వుంది. ఇప్పుడు కనీసం, ఇక్కడ వినాయకచవితినాడు ప్రొసెషన్ జరుగుతూవుంటే, అన్ని ఇతర ఏరియాలలో వున్న పోలీసులందరూ ఇక్కడకు రావలసి వస్తున్నది. అప్పుడు అక్కడి పరిస్థితి ఏమి? అక్కడ ప్రజలను ఎత్తుకొని పోయినా, బ్యాంకులను దోచుకొనిపోయినా, అడిగే వారు లేరు. ఒక ప్రొసెషన్ కదిరిలో జరిగింది. కదిరి దగ్గరకు అనంతపురం జిల్లాలోవున్న పోలీసులంతా అక్కడకు రావాలి. అక్కడ ఎస్.పి.గారు, డి.ఎస్.పి.గారు వుంటారు. మొత్తం పోలీసు బలగం ఇక్కడకువస్తే, అక్కడ కంట్రోల్ ఏవిధంగా వుంటుంది? అక్కడ కంట్రోలు వుండాలి. ఈ పబ్లిక్ రంగంలో 6.20 ఉన్న సంస్థలకు కనీసం మినిమం ప్రొటెక్షను అయినా లేకపోతే చాలా అన్యాయం జరిగిపోతుంది. ఈ మీనమేషాలు లెక్కపెట్టే, టెక్నికల్ పాయింట్సు ఎక్కువగా చెప్పే కాలం కాదు. ప్రొటెక్షను అవసరం. అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రొటెక్షను. దానికోసం మనం ఎంతైనా పెట్టించాలి దానికోసం మనం ఎంతైనా రిక్రూట్‌మెంటు చేయాలి. దానికోసం వారికి సోఫిస్టికేటెడ్ వెపన్సు, వెహికల్సు, కావలసిన సౌకర్యాలు అన్నీ ఇవ్వాలి. అవన్నీ ఇవ్వకుండా మా తాతగారి టైములో ఉన్నటువంటి గన్ ఇచ్చి ఎ.కె. 47 ఉన్నవారితో ఫైట్ చేయాలంటే ఇక్కడనుంచి సాధ్యం అవుతుంది. అక్కడ పోలీసువాళ్లు ఎక్కువమంది చనిపోతున్నారు. ఈ పరిస్థితులలో ప్రొపర్టీని ప్రొటెక్టు చేయడం కోసం ఒక చట్టం తీసుకొని వస్తే దానిని ఆహ్వానించి ఒప్పుకోవలసిన అవసరం ఉంది. నక్సల్స్ట్లు వ్యాపిస్తూ ఉంటే పరిస్థితులలో పోలీసు సెక్షన్సు స్టేషన్సు చేసి సర్కిల్సు స్ట్రెంగ్థెన్ చేసి తగు చర్యలు తీసుకోవాలి. ఈ ఇండస్ట్రీస్ ప్రొటెక్షనుకు వేరే పోలీసులను కనీసాలిడేటెడ్ పే మీద రిక్రూట్ చేసి వారికి ట్రెయినింగు ఇచ్చి తరువాత పే ఫిక్సేషను మొదలైనవి జరిగితే మంచిదని నేను మనవిచేస్తున్నాను. ఈ బిల్లులో ప్రత్యేకంగా ఏమీ లేదు. ఇండస్ట్రీస్ ప్రొటెక్షనుకోసం ఒక పోలీసు వ్యవస్థను ఏర్పాటుచెస్తున్నాము. ఇప్పుడున్నటువంటి బలగాన్ని వాటి రక్షణకు ఇచ్చే అవకాశం లేదు. ఒక బ్యాంకులో ఒక కానిస్టేబులును ఉంచే పరిస్థితి కూడా ఇప్పుడు మనకు లేదు. ఒక్కొక్కసారి పోలీసు స్టేషనుకు ఫోనుచేస్తే సెంట్రీకూడా ఉండడు. ఇటువంటి పరిస్థితులలో | వీటికన్నింటికీ ఇప్పుడున్న పోలీసులు జవాబుదారీగా ఉండాలి. రైళ్లు పడిపోయినా పోలీసు వారినే అడుగుతారు. – ఇది ఎట్లాగ పడిపోయింది. ఏమి కథ, ఏమి జరిగిందని. ఇప్పుడు ఒక్కొక్క మనిషికి ఇద్దరు గన్‌మెన్‌లను ఇస్తే ముగ్గురు నలుగురు కావాలని అసెంబ్లీలో అరుస్తున్నారు. ఇద్దరు గన్‌మెన్ చాలరు నలుగురు కావాలని అంటున్నారు. నలుగురు కాకపోతే అరుగురు కావాలని అంటున్నారు. అక్కడ ఆస్థులను పదిలపరిచి పోలీసులను పద్దని ఇక్కడకు వస్తే ఇది చాలా అన్యాయమైన విషయం. దీనిప్రకారంగా దీనిని గౌరవించి ఆమోదించాలని మనవి చేస్తున్నాను.

నర్సల్నెట్టు. ఎక్స్ప్రిమిసుఎ బారినుంచి తప్పించడానికి ప్రత్యేకమైన రిక్రూట్‌మెంటును చేయవలసిందిగా మనవిచేస్తూ ఈ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):- అధ్యక్షా, ఈ బిల్లు విషయంలో ఏవిధ మైనటువంటి ఆక్షేపణలు లేవు కాని మంత్రిగారినుంచి కొన్ని వివరణలు కోరుతున్నాను. మిత్రులు శ్రీ ఎన్.వి. కృష్ణయ్యగారు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు కండిషన్సువల్ల మీరు ఈ విధంగా పెడుతున్నారా లేకపోతే ఏషియన్ బ్యాంక్ కండిషన్సువల్ల ఈ విధంగా పెడుతున్నారా అని అన్నారు. ఇది ప్రపంచ బ్యాంకుకు సంబంధం లేదు. ఏషియన్ బ్యాంకుకు సంబంధం లేదు. ఈనాడు మన రాష్ట్రంలోని పోలీసు ఫోర్సుమీద ఉన్నటువంటి బర్డన్ గత 20 సంవత్సరాలనుంచి చూస్తే ఎనారమస్‌గా పెరిగిపోయింది. దానివల్ల వారు అసలు ఇన్‌జనరల్ ఏవిధులైతే నిర్వర్తించవలసి ఉందో వాటిని కాకుండా మిగిలిన డ్యూటీస్‌కు వారిని ఎక్కువగా యుటిలైజ్ చేయడంవల్ల, ఈవేళ రాష్ట్రంలో కావలసినటువంటి పోలీసు ఫోర్సు చాలా తక్కువగా ఉండడంవల్ల ఒక ఎక్స్‌క్లూజివ్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సును ప్రభుత్వం కాంట్‌బట్ పరిస్థితులలో రెయిజ్ చేయవలసిన మాట వాస్తవం. ఈవేళ జపాన్‌లాంటి దేశాలలో చూస్తే – శ్రీ ఎన్.వి. కృష్ణయ్యగారు అంటున్నారు. ప్రపంచ బ్యాంకు కండిషన్సు పెట్టారా? మరొకటి అని అంటున్నారు. కారణం ఏమిటంటే – ఇండస్ట్రియల్ అన్‌రెస్టు ఏర్పడితే – ఏ ఇండస్ట్రీ అయితే మనకు అన్నం పెడుతుందో ఆ ఇండస్ట్రీలో ఉన్నటువంటి మెషినరీనే తగులబెట్టేటటువంటి మానసిక దౌర్బల్యం ఈవేళ బాగా పెరిగిపోతున్నది. దానిని ప్రోత్సహించేవారు ఎక్కువ అవుతున్నారు. ఎక్కడైనా స్ట్రయికు వచ్చినా, గొడవ వచ్చినా అన్‌సోషల్ ఎలిమెంట్సు అన్నీ ఇంటర్‌ఫియర్ అయి అక్కడున్నటువంటి మెషినరీనంతా, దేశంయొక్క సంపదనంతా నాశనం చేసే పరిస్థితులు వస్తున్నాయి. ఇవన్నీ చెక్ చేయాలంటే ఒకస్పెషల్ ఫోర్సు అవసరం అనే విషయంలో ఎటువంటి అనుమానం లేదు. ఈ సందర్భంగా నేను మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకొని వస్తున్నాను. స్పెషల్స్ ఈ రిక్రూట్‌మెంటులో యంగర్ జనరేషనుకు మనం బాగా అవకాశం ఇవ్వాలి. ఈనాడు మగకు వేలాదిమంది ఎన్‌సిసి క్యాండిడేట్సు – బి సర్టిఫికేట్ హోల్డర్సు, సి సర్టిఫికేట్ హోల్డర్సు ఉన్నారు. వారు బాగా ఫిజికల్ డ్రిల్ విషయంలోను, ఆరమ్సు ట్రెయినింగు విషయంలోను, బాక్సింగు విషయంలోనూ ట్రెయినింగు అయినటువంటివారు. కనుక వారిని కేసుకుంటే ట్రెయినింగు బర్డెన్ కూడా తగ్గుతుంది. పిరియడ్ ఆఫ్ ట్రెయినింగు తగ్గే అవకాశం ఉంది. అందుచేత ఎన్‌సిసి బాయిస్‌కు, బి సర్టిఫికేట్ హోల్డర్సును, సి సర్టిఫికేట్ హోల్డర్సును మనం అవకాశం ఇవ్వాలి. అలాగే మంచి స్పోర్ట్స్ పర్సన్‌మెన్ ఉన్నారు. అటువంటి స్పోర్ట్స్‌మెన్‌కు కూడా ఎక్కువగా అవకాశాలు ఇవ్వాలి. అలాగే మిలిటరీలో జస్ట్ 42 ఇయర్సుకు 43 ఇయర్సుకు రిటైర్ అయినవారు ఉంటారు. అటువంటివారు They are all already well-trained in that particular area. కనుక అటువంటివారికి మనం ఎక్కువ అవకాశం ఇస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. అలాగే హెడ్‌క్వార్టర్సు విషయంలో – హైదరాబాద్‌లోనే కాకుండా – ఈస్ట్రన్ కోస్ట్‌లో విశాఖపట్టణం ఇండస్ట్రియల్ బాగా ఎడ్వాన్సు అవుతున్నది. ముఖ్యంగా కృష్ణా – గోదావరి బేసిన్‌లో గ్యాస్ రావడంవల్ల అనేకమైన గవర్నమెంటు ఫ్యాక్టరీలే కాకుండా సెమీ గవర్నమెంటు, ప్రైవేట్ అసిస్టెన్సు పొందిన యూనిట్సు ఇక్కడ వస్తున్నాయి. ఇండస్ట్రియల్ గ్రోత్ బాగా ఎక్కువగా పెరిగే ప్రదేశం కనుక విశాఖపట్టణంలో

ఇది పెడితే బాగుంటుంది. అట్లాగే ఒక్కొక్క యూనిట్‌లో ఎమర్జన్సీ గొడవ వచ్చినప్పుడు ఆ యూనిట్‌లో, ఆ ఇండస్ట్రీలో ఇటువంటి ఫోర్సు సరిపోతే కనుక ఇన్‌కేస్ ఆఫ్ ఎనీ ఎమర్జన్సీ మరొక చోటకు ఎక్స్‌ట్రా మాన్ పవర్ మొబిలైజు చేయడానికి అనుకూలంగా ఉండేవిధంగా స్పెషల్ రిజర్వు ఫోర్సు, కొంత ట్రెయినుడ్ ఫోర్సు పెడితే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. ఎక్స్‌కూడివ్స్ ఎన్‌సిసిలో ట్రెయినింగు అయిన వారికి 5%, 10% అని కాకుండా హోంగార్డులో పనిచేసినటువంటి వారికి, ఎన్‌సిసి బాయిస్‌కు, ఎసిసిలో ట్రెయినింగు అయి సర్టిఫికేట్సు ఉన్నటువంటి వారికి, ఈ రకంగా సోషల్ సర్వేసులో బాగా ఇంట్రెస్టు చూపించే స్టూడెంట్సుకు అవకాశం ఇవ్వాలి. అలాగే స్పోర్ట్సుమెన్‌కు కూడా బాగా అవకాశాలు ఇవ్వాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి అభినందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Dr. M.V. Krishna Rao (Ichapuram):- sir, though this Bill 6.30 seems to be very legitimate no proper attention has been paid సా. to various clauses which are of serious nature. ఈ అన్‌నెససరీ డిలేను స్పెసిఫై చేయకపోతే చాలా కష్టము. ఏన్నెనా 24 గంటలలోపల కోర్టులో హాజరు పరచాలని పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. లేకపోతే పోలీసువారు ముద్దాయిని అనవసరంగా ఎక్కువకాలం లాకప్‌లో ఉంచే ప్రమాదం ఉందని కూడా మనవి చేస్తున్నాను.

"Clause 12. Any member of the Force making an arrest under this Act, shall, without unnecessary dealy, make over-the person so arrested to a police officer, or, in the absence of a police officer, take such person or cause him to be taken to the nearest police station together with a report of the circumstances occassioning the arrest."

It may lead to any danger. It may be one week, one month or any length of detention. It should be "within 24 hours".

"Clause 13, No suit or prosecution shall be entertained in any Court against the Force or against any officer or member of the Force or against any person acting under the order or direction of the Force of any officer or member of the Force for anything which is in good faith done or intended tobe done under this Act or any rules made thereunder".

"Clause 14. No Court shall take cognizance of an offence against any member of the Force with regard to any act done by him while discharging or purporting to act in the discharge of his duty except with the prior sanction of the Government." He can do any act. Even if he commits murder, no action can be taken. Here also, it may be clear and more specific otherwise, it may lead to so many results. అందువల్ల నేను మంత్రి గారికి మనవి చేసేది ఏమిటంటే యీ బిల్లును సెలక్టు కమిటీకి రిఫర్‌చేస్తే యిందులో ఉంచిన

క్లాజులను క్షుణ్ణంగా పెరిఫై చేసిన తరువాత మనం బిల్లు పాస్ చేయవచ్చును· Please refer this Bill to the Select Committee and see that such discrepancies are corrected.

శ్రీ బి· బాల్‌రెడ్డి:– అధ్యక్ష, యీ బిల్లును నేను వ్యతిరేకించడంలేదు· మా పార్టీ తరఫున నేను సమర్పిస్తున్నాను· ఇపుడు రెండు విషయలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను· ఇపుడు అరెస్టు వారంటు లేకుండా అరెస్టుచేయకూడదు· ఇదివరకే పోలీసులకు చాలా అధికారాలు ఉన్నాయి· ఎన్నో చట్టాలు ఉన్నా కానీ బెయిల్ యివ్వకుండా ఉండడం జరగడం లేదు· అటువంటి పరిస్థితులలో మనము యీ చట్టము చేసినపుడు వారెంటు లేకుండా అరెస్టు చేయడానికి అవకాశము యిస్తున్నాము· కాబట్టి యీ బిల్లును హవుస్ కమిటీకి పంపించి దీనిమీద క్షుణ్ణంగా చర్చించిన తరువాత యీ బిల్లును యీ హవుస్‌లో తరువాత ప్రవేశపెట్టిన తరువాత చట్టము చేయాలని కోరుతున్నాను·

శ్రీ పి· పెంచలయ్య:– అధ్యక్ష, యిపుడు ప్రభుత్వం యీ హవుస్‌లో ఇంటర్‌డ్యూస్ చేసిన స్పెషల్ ప్రొటెక్షన్ యాక్టు చాలా సమంజసమైనటువంటిది· దీని ఎయిమ్స్ అబ్జక్టులు చూసినట్లయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో సెక్యూరిటీ లేకుండా ఉంటే ఇండస్ట్రీస్‌లో ప్రశాంతత లేకుండా ఉంది· ఇపుడు పెరుగుతున్న అశాంతి వాతావరణం, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌ను దృష్ట్యా మనకు ఇండస్ట్రీస్‌ను కాపాడేందుకు గాను స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్సు చాలా అవసరం· ఈ చట్టము మనము ఒక్కరమే కాకుండా యితర రాష్ట్రాలవారు కూడా యిటువంటి స్పెషల్ పోలీసు ఫోర్సును ఏర్పాటుచేసుకోవడం జరిగింది· అయితే యీ బిల్లులో క్లాజ్ 10లో చూసినట్లయితే పవర్ టు అరెస్టు వితౌట్ వారంటు అనే క్లాజును పెట్టారు· ఈ క్లాజును యీ పోలీసువారు మిస్‌యూజ్ చేసే అవకాశం ఉంది· తరువాత సెక్షన్ 13లో క్లాజు 3 విషయంలో కూడా ప్రభుత్వంవారు దానిని ఇంప్లిమెంటేషన్‌లో చాలా జాగ్రత్తపడాలి· ఆ సెక్షనుకు పోలీసు వారు మిస్‌యూజ్ చేయకుండా జాగ్రత్త పడాలని చాలా కోరుతున్నాను· ఈ రెండు విషయాలు తప్పితే యీ బిల్లు చాలా ఉపయోగ కరమైనది కాబట్టి దీనిని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను· దీనిని సెలక్టు కమిటీకి పంపాలని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్ష, ఈ బిల్లు పూర్తిగా అభివృద్ధి నిరోధకమైన బిల్లుగా చెప్పవలసి ఉంటుంది· ప్రజా వ్యతిరేకమైనది కూడా· ఎందుకంటే ప్రజా వ్యతిరేకులైన ఇండస్ట్రియల్ ఎస్టేట్సులోని వ్యాపారస్థులు కొంతమంది చేతులలోకి యీ స్పెషల్ పోలీసును వారి అధీనంలో ఉంచడం ద్వారా యీ బిల్లుద్వారా యీ ప్రభుత్వ అధిపత్యం అంతా కూడా వారి అధిపత్యంలోనికి పోతున్నది· ఈ యజమానులు యీ స్పెషల్ పోలీసులద్వారా అక్రమంగా కార్మికులను వారంటు లేకుండా అరెస్టు చేయించే అధికారము యిస్తున్నారంటే అది చాలా ఆలోచించవలసిన విషయం· ఇపుడు అరెస్టు అయిన తరువాత 24 గంటల లోపల కోర్టుముందు హాజరుచేయాలి· కానీ పోలీసులు ఆ విధంగా హాజరు పరచడానికి యీ బిల్లులో ప్రొవిజన్ లేకపోవడం కూడా శోచనీయమైన విషయం· రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా యీ బిల్లు ఉంది· వారెంటు లేకుండా అరెస్టు చేయడం కోర్టుకు డెమ్ము లోపల హాజరు పరచాలని చెప్పకపోవడం వల్ల ప్రజాస్వామ్యం విలువలను యీ ప్రభుత్వం మంటగలుపుతున్నదని చెబుతూ యిపుడు యీ బిల్లుద్వారా ఎక్కడలేనివారిని సోదా చేసే అధికారం యిస్తున్నారు· మాకు చేతకాక యీ ఇండస్ట్రియలిస్టులకు యిస్తున్నామని

మీ అధికారాన్ని వ్యాపారస్థులకు యిస్తున్నట్లు కనపడుతున్నది· ఇపుడు ఉన్న పోలీసులు లా అండ్ ఆర్డర్‌ను స్టేటులో ఏమీ సీలపలేక పోతున్నారు· అందువల్ల యీ స్పెషల్ పోలీసు రిక్రూట్‌మెంటు చేసి ఇండస్ట్రీస్‌ను కాపాడతామంటున్నారు· వారంట్ తీసుకోవాలని 6·4C
తప్పనిసరిగ పెట్టండి· కనీసం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు వారెంట్ అన్నా తీసుకోమనండి· సా· ఎవరూ లేకుండా, ఇండస్ట్రియలిస్ట్ చెబితే, ఎవరిని పడితే వారిని పట్టుకుంటామంటే ఎట్లా? ట్రేడ్ యూనియన్‌వారు మస్తానో, కార్మికుడు సమ్మె చేస్తానో, ఇండస్ట్రియలిస్టులు చెబితే లాకప్‌లో పెడతారు· ఎవరూ నోరెత్తడానికి వీలులేని పరిస్థితులు సృష్టించబడతాయి· ఇది అభివృద్ధి నిరోధకం కాక అభివృద్ధి ఎట్లా అవుతుంది? సెలక్ట్ కమిటీకి ఎందుకు అడుగుతున్నామో అర్థం చేసుకోండి· అవసరం లేదు· వివరాలు ఇస్తాము అని మంత్రిగారు అంటున్నారు· ఎన్ని చెప్పినా రాతలో లేకపోతే, మాటలకు వింతాకు విలువ కూడా ఉండదు· చట్టాలు చేసి, మమ్మల్ని జైలులో పెట్టినా అనుభవించాము· ఆ అనుభవాల దృష్ట్యా చెబుతున్నాను· ఇంతవరకూ ప్రయివేటు పారిశ్రామికవేత్తలకు కోరలు లేవు· ఇప్పుడు విషపు కోరలు వస్తాయి· ఇది చాలా ప్రమాదకరమైనది· పౌరులకు ఉంచబడిన రాజ్యాంగ పరమైన హక్కులను హరిస్తుంది ఈ బిల్లు కనుక దీనిని ముందు సెలక్ట్ కమిటీ ముందు పెట్టి, సభ్యుల అనుమానాలు తీర్చకుండా ఈ బిల్లు తేవడం సమంజసం కాదు· పారిశ్రామిక వేత్తలు ఇద్దరు ఆఫీసర్లు కూర్చుని చేసిన బిల్లు ఇది· మంత్రిగారూ, ప్రభుత్వం చేసింది కాదు· వాస్తవాలు చూసి ఆలోచించాలి·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– ఈ బిల్లు ఉద్దేశాన్ని గురించి చాలామంది సభ్యులకు చాలా అపోహలు ఉన్నట్లుగా కనిపిస్తోంది· కానీ ఇది చాలా చిన్న బిల్లు· వారు ఊహించినంత ప్రమాదకరమైనది కాదు· రాజకీయ కక్షలకు కానీ, ఇతరత్రా ఉపయోగించడానికి కానీ ఈ ఫోర్స్ ఉండదు· ఇది అప్రజాస్వామికం కాదు· కేవలం ఇది గవర్నమెంట్ ఇన్‌స్టలేషన్స్, గవర్నమెంట్ అండర్‌టేకింగ్స్‌లో, బ్యాంకులలో రక్షణ కల్పించడం ప్రధాన ఉద్దేశం· ఉదాహరణకు చెప్పాలంటే, చాలా ప్రయివేటు ఇండస్ట్రీలు వారి ఇండస్ట్రీలో రక్షణ నిమిత్తం ఎక్స్ మిలిటరీ వారిని సెక్యూరిటీ గార్డులుగా పెట్టుకునేందుకు వారికి కాంట్రాక్టు ఇచ్చి, రక్షణ కల్పిస్తున్నారు· వారికి ఏ ఆయుధాన్ని కలిగి ఉండే వీలు లేదు· కేవలం వాచ్ అండ్ వార్డ్ స్టాఫ్‌గా పని చేస్తున్నారు· స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు చట్ట ప్రకారం హక్కు ఉంటుంది· సెక్యూరిటీ గార్డులను కాంట్రాక్టు బేసిస్ మీద తీసుకుంటే ఎటువంటి హక్కూ లేదు· కేవలం వాచ్‌మెన్‌గా ఉండాలే తప్ప, అంతకుమించి చేయడానికి లేదు· స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అయితే, ఈ బిల్లుద్వారా వస్తే, కొన్ని హక్కులుంటాయి· ఆయా ఫ్యాక్టరీల ప్రాపర్టీని రక్షించడానికి సదవకాశం ఉంటుంది·· అంతవరకే, ప్రజలమీద డ్రెకోనియన్ మాదిరిగా ఉపయోగించడానికి తేసుకువచ్చినట్లుగా అపోహపడుతున్నారు· ఇది డ్రెకోనియన్ లా కాదు· స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అంటే అదేదో భయంకరమైన ఈ ఫోర్స్ తెచ్చి ప్రజలమీదకు తోలినట్లు అపోహపడుతున్నారు·

శ్రీ కె· విద్యాధరరావు:– మంత్రిగారు చెప్పేది భయంకరంగా ఉంది· చేతులూపుతూ, సఫారీ డ్రెస్‌లో ఆయన మాట్లాడుతుంటే, ప్రమాదకరంగానే ఉంది·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– హోంమినిస్టర్ అంటేనే వారు భయపడుతున్నట్లు ఉంది· అంతకంటే ఏమీ లేదు· మన గవర్నమెంట్ ఇన్‌స్టలేషన్స్‌లో, బ్యాంకులలో, వారికి కావలసిన ప్రొటెక్షన్ కోసం డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ పోలీసు నుంచి, ప్రభుత్వానికి వ్యాసి వారికి

కావలసిన భద్రత కల్పించుకోవలసి వస్తుంది. డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ ఫోర్సును ఎ.పి.ఎస్.ఇ.బి.కో ఇతరత్రా వాటికి రక్షణ కల్పించడానికి ఇస్తే, లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసే విషయంలో ఇబ్బందులు వస్తున్నాయని కనుక ఇబ్బంది లేకుండా ఒక స్పెషల్ పొ్రటెక్షన్ ఫోర్సును క్రెట్ చేస్తే బాగుంటుందనీ, ఎప్పుడయినా కల్లోలాలు వచ్చినప్పుడు లా అండ్ ఆర్డర్ పరిస్థితిని చక్కదిద్దడానికి ఇబ్బంది ఉండదనీ ఈ విధంగా చేయవలసి వచ్చింది. ఇటువంటి పరిస్థితులలో ఆ ఫోర్సును లా అండ్ ఆర్డర్‌కు విత్‌డ్రా చేస్తే, అక్కడ భద్రత లేకుండా, ఎక్స్‌పోజ్ అవుతుందనే కనుకనే బ్యాంకులలో కానీ, పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో కానీ వెడర్ ఇన్స్టిట్యూషన్‌లో స్టేట్ గవర్నమెంట్, పబ్లిక్ అండర్‌టేకింగ్స్ రక్షన కల్పించడానికి ఈ ఫోర్సు క్రెట్ చెయ్యడం జరుగుతుంది. ఈ ఫోర్సుని కూడా ఏ ఇండస్ట్రీ మీదా బలవంతంగా రుద్దడం జరగదు. ఏ ఇండస్ట్రీ వారో, ఆర్.టి సి. వారో, ఎ.పి ఎస్.ఇ.బి.వారో తమకు రక్షణ కావాలి అంటే, స్పెషల్ పొ్రటెక్షన్ ఫోర్సును పోయి, అంచనా వేసి వారి ఇన్‌స్టలేషన్స్ రక్షించడానికి ఎంత ఫోర్స్ అవసరం ఉంటుందనేది, దొంగతనం జరగకుండా, బ్రేక్‌పాసర్స్ రాకుండా మూడడానికి, శేబటేజ్ కాకుండా చెయ్యడానికి ఎంత ఫోర్స్ కావాలి అనేది అంచనా వేస్తారు. ఎలక్ట్రిసిటీ బోర్డులో థర్మల్ స్టేషన్స్ చాలా ఉన్నాయి వాటి రక్షణ కోసం, ఇక్కడ నుంచి ఒక ఆఫీసర్ వెళ్లి చూసి అంచనా వేస్తారు. ఇక్కడ ఇన్ని గేట్లు ఉన్నాయి, రెండు మాత్రమే ఉండాలి. రెండింటి వద్దా ఇంత మంది ఉండాలి. జనరేటర్ ఉంది, ఎవరూ దీనిని శేబర్టేజ్ చెయ్యడానికి వీలు లేకుండా సెక్యూరిటీ ఉండాలి, దొంగతనాలు జరగకుండా చూడాలి. కనుక ఒక 100 మంది ఉండాలి సెక్యూరిటీకి అంటే, అక్కడి మేనేజిమెంటు 100 మంది అయితే ఎక్కువ ఖర్చు అవుతుంది కనుక 50 మంది కావాలంటారు. దానిమీద ఆఫీసర్, మేనేజిమెంటు కలసి అంచనా వేసి, 70, 80 మంది అయితేరక్షణ కల్పించడానికి సరిపోతారు అనుకుని డెప్యుటేషన్ మీద అక్కడకు పంపుతారు. వారు ఆ ప్రకారం రక్షణ కల్పిస్తారు. దీనిలో సౌలభ్యం ఏమంటే? వీరికి ట్రాన్స్‌ఫర్స్ ఉంటాయి. వారే స్వంతంగా కల్పించుకుంటే ట్రాన్స్‌ఫర్స్ ఉండవు. దాంతో వెస్టెడ్ ఇంటెర్స్ట్ డెవలప్ అయి, చేయవలసిన వాచ్ చేయకుండా, సర్దిన రక్షణ కల్పించ లేరు. మూడు సంవత్సరాలకు ఒకసారి ట్రాన్స్‌ఫర్ అవుతారు కనుక స్పెషల్‌గా రిక్రూట్ చేసుకుంటే వెస్టెడ్ ఇంటెర్స్ట్ డెవలప్ కావు. కేవలం ఆ ఫ్యాక్టరీలో రక్షణకోసమో కానీ ప్రజలను శిక్షించడానికి, అరెస్టు చెయ్యడానికి కాదు. ఆయుధం ధరించే హక్కువరకు ఉంటుంది. ఆ ఫ్యాక్టరీలో ఎవరయినా దొంగతనం చేసినా, శేబర్టేజ్ చేసినా, వెంటనే అరెస్టు చేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు హ్యాండోవరు చేస్తారు. కామన్ మేన్ అయినా ఎవర్నైనా దొంగతనం చేస్తే, పట్టుకుని, పోలీసు స్టేషనుకు అప్పగించవచ్చును. ఈ బిల్లులో కూడా అంతవరకే ఉంది. ఇన్వెస్టిగేట్ చేయడానికో, మరొక కేసు నమోదు చెయ్యడానికో, ఛార్జిషీలు ఫైలు చెయ్యడానికో లేదు. పోలీసు యంత్రాంగం చేసిది వీరి కుండదు కేవలం ఆయుధం కలిగి, ఆఫ్యాక్టరీలో రక్షణ కల్పించడం, దొంగతనం చేసిన వ్యక్తినే వెంటనే పట్టుకోవడం వరకే చాలామంది చెప్పారు. వారెంట్ తీసుకుని వారిని పట్టుకోవాలి అంటే ఎట్లా సాధ్యమవుతుంది? వారు ఆ వ్యక్తిని పట్టుకుని, పోలీసు స్టేషన్‌లో హ్యాండోవర్ చేస్తారు అంతే

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు.— మంత్రిగారు ఊహించి చెప్పరాదు. వెంటనే దొంగతనం చేస్తే పట్టుకుంటారంటే, పట్టుకోడానికి ముందే దొంగతనం చేస్తారా? నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోడానికి ఈ బిల్లు ఉంది.
శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– దానికే ఈ బిల్లు ఉందా?
మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సెక్షన్ 10లో ఉంది కదా? అది చదవండి సరిపోతుంది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– రెడ్ హ్యాండెడ్ కాకపోతే, దొంగసొత్తు గల ఇంటిని సోదాచేసి, మెటీరియల్ దొరికితే పట్టుకుని ఆ వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు హ్యాండోవర్ చేస్తారు. ఫలానాది జరిగిందని కంప్లయింట్ చేస్తారు. కామన్‌మేన్ కూడా అదే చేస్తారు. అంతకంటే ఏమీ లేదు. అటువంటి హక్కులే ఈ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు ఉన్నాయి. అంతకు మించి కాదు. ఇది కేవలం రాష్ట్రప్రభుత్వానికి వచ్చిన ఆలోచన కాదు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలకు, ఇండస్ట్రీలకు మొదల్నెన వాటికి కావలసిన ప్రొటెక్షన్ చెయ్యడానికి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అని ఉంది. దానికి సంబంధించి ఒక యాక్ట్ ఉంది. చాలా రోజులనుంచీ ఉంది. 1969లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ రెజిస్టేశారు. కేంద్రప్రభుత్వరంగ సంస్థల రక్షణ కోసం వేశారు. ఆ యాక్ట్ ప్రకారంగా, తూచా తప్పకుండా పెట్టాము. అందువల్ల దీనిని సెలక్ట్ కమిటీకి పంపే అవసరం లేదు. కేవలం రక్షణ కల్పించడానికే తప్ప, ఇతరత్రా కాదు. ఇది కేవలం హోండిపార్ట్‌మెంట్ క్రింద ఉంటుంది. పోలీసుకు సంబంధించింది కాదు. ఇంద్రారెడ్డిగారు చెప్పారు. రాజకీయ నాయకులమీద కక్ష తీర్చుకోడానికి మాత్రమే సెక్షన్ 12 6·5(ఉందన్నారు. I will read out tne Section 12. స్రా.

'Any member of the force making an arrest under this act shall, without unnecessary delay, take over the person so arrested to a Police Officer or in the absence of a Police Officer take such a person or cause himto be taken to the nearest Police Station together with a report of the circumstances causing the arrest.' అంటే ఈ స్పెషల్ ప్రొటెక్షన్‌ఫోర్స్ అయా ఫ్యాక్టరీలలో, సంస్థలలో ఏదయినా జరిగినప్పుడు వెంటనే వారిని అరెస్ట్ చెయ్యాలి. సోలెన్ ప్రాజర్ట్ ఇంట్లో ఉంటే, ఆ ప్రాపర్ట్‌ని, ఆ వ్యక్తినే పోలీసు స్టేషనుకు అప్పగించాలి. ఎస్. ఐ. పోలీసు స్టేషనులో లేకపోతే కంప్లయింట్ ఇచ్చి, అప్పగించాలి. అంతవరకే, రాజకీయ నాయకులమీద ఉపయోగించేది కాదు. రాజకీయ కక్షలు తీర్చుకోడానికి ఉపయోగించేది కాదు. కేవలం ప్రభుత్వ రంగ సంస్థలను, వెస్టెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ని, బ్యాంకులనూ మొదల్నెన వాటికి రక్షణ కల్పించడం కోసమే. వాటిలో ఏదయినా దొంగతనం జరగినా, ఏదయినా కానీ వెంటనే అరెస్టుచేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు అప్పగించాలి. ఇది నాసాకాదు. మీసా కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, 12వ సెక్షన్‌నులో పట్టుకుని పోలీసు స్టేషనుకు అప్పగించాలి. ఎన్ని గంటలలో? అది లేదు. ఇన్ని గంటలలోగా అనేది ఉండాలి కదా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– డీటెయిన్ చేసే కెపాసిటీ లేదు. దొంగతనం జరిగితే, ఆ వ్యక్తినే అరెస్టు చేసి వెంటనే సబంధిత పోలీసు స్టేషనుకు అప్పగించాలి. ఇది సామన్య వ్యక్తికి కూడా ఉంటుంది. ఎఫ్.ఐ.ఆర్ బుక్ చెయ్యడం, కేసు, ప్రొసీజర్ పోలీసు స్టేషనుకే ఉంటుంది.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఇమ్మీడియెట్ అని ఎక్కడుంది? అది పెట్టి మనండి·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– (వీతవుట్ అన్నెససరీ డిలే) అంటే అదే-

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– నెససరీ డిలే చేయవచ్చు కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం ప్రయివేటు వ్యక్తిని అరెస్టు చేసే విషయంలో, పోలీసు స్టేషనుకు ప్రొడ్యూస్ చేసే విషయంలో, ఈ మాట అక్కడ కూడా ఉంది· దొంగతనాన్ని పట్టుకుంటే, ఆ వ్యక్తిని పోలీసుస్టేషనుకు అప్పగించే హక్కు కామన్ మ్యాన్‌కు కూడా ఉంది· అదే అరెస్టు అంటారు· అన్నెససరీ డిలే లేకుండా అన్నారు కదా? అదే ఇక్కడ వాడారు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– పోలీసు స్టేషనుకు అప్పగించడానికి తక్షణమే అనో, ఇన్ని గంటలలోగా అనో పెట్టమనండి· వారెంట్ లేకుండా అరెస్టు అన్నారు· అలస్యం చేసిన దానికి కోర్టుకు పోవడానికి వీలు లేదన్నారు· వేరే చేతులు కట్టివేయడమే కాక ఇంకేమిటి? ప్రయివేటు యజమానుల చేతిలో పోలీసులను పెట్టారు· వారి ఆర్డర్‌ను పాటించాలంటారు· ఎట్లా చెబితే అట్లా వీనాలన్నారు· వారెంట్‌లేకుండా అరెస్టు చేయవచ్చంటే, కార్మికుడినీ, కార్మిక నాయకుడినీ పట్టుకోకుండా ఉంటారా?

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– ఇంత ఇన్వెస్టిగేటింగ్ అధారిటీ కాదు· రాఘవరెడ్డిగారినో, మరోకరినో అరెస్టు చేసి తీసుకెళ్లవచ్చు· అరెస్టు అంటే పోలీసు వారి అరెస్టు కాదు· అరెస్టు అంటే పట్టుకోవడం· ఎవరయినా దొంగతనం చేస్తుండగా చూస్తే కామన్ మ్యాన్ కూడా అరెస్టు చేసి, పట్టుకెళ్లి, పోలీసు స్టేషనుకు ఇవ్వవచ్చును·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్· హోం శాఖ మంత్రిగారు ఎవరయినా ఎవరివయినా అరెస్టు చేయవచ్చు అంటున్నారు· ఇదేక్కడి అన్యాయం?

Mr. Deputy Speaker:– If an offence is being comitted aγainst him.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారు అర్థం చేసుకోవాలి····

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– మంత్రిగారికి బాగానే అర్థమయింది· వారికి అర్థం కాకే అవస్థ పడుతున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మాకు అర్థం అయేటట్లు చెప్పండి· ఏ వ్యక్తి అయినా ఎవరినయినా అరెస్టు చేయవచ్చని ఎక్కడుంది?

డా·ఎం·వి· మైసూరారెడ్డి:– ఎవరయినా అఫెన్స్ చేస్తే, అరెస్టు చేసి, పోలీసు స్టేషన్‌కు తీసుకువోవచ్చును·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మర్డర్ చేసినా, దొంగతనం చేసినా, పోలీస్‌కు ఇన్‌ఫాంచేయవచ్చును. అరెస్టు చేయడానికి వీలు లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాదు, మీరు కంట్రోల్ చేయవచ్చును. కంట్రోల్ చేసి, పోలీసు స్టేషనులో అప్పగించవచ్చును.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇదెక్కడి అన్యాయం? ఈ బిల్లు పెడితే పెట్టండి కానీ ఉన్న సి.ఆర్.పి.సి సి ఖూనీ చేస్తామంటారేమిటి?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అరెస్టు అంటే డిక్షనీరిలో చూడమనండి. అర్థం తెలుస్తుంది. మనిషిని పట్టుకొవడమే అరెస్టు. తెలుగు అర్థం కూడా నేను ఎట్లా చెప్పను? నేను తెలుగు పండితుడిని కాను. డాక్టరును.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఏమిటండి ఇది? భర్త భార్య చెయ్యి పట్టుకుంటే అరెస్టు అంటారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కంట్రోల్‌లో పెట్టి, తీసుకువెళ్లడం....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు కూడా అట్లా అంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సి.ఆర్.పి.సిలో ఉంది. మీకు తెలుసు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నేరం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి, పోలీసు స్టేషనుకుతీసుకెళ్లి, అప్పగించవచ్చును.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఏ వ్యక్తి అయినా మర్డర్ చేస్తే, అతడిని పట్టుకోడానికి, చట్టాన్ని నా చేతిలోకి తీసుకొవడానికి హక్కు ఉందా?

